వాస్తు
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
13-8-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 193 పేజీలు: 16 వెల: 6.50

## జస్టిస్ వర్మ అభిశంసన ప్రక్రియ మొదలు

5లో

## బంగ్లా జనపనార ఉత్పత్తులపై భారత్ నిషేధం

# సాఫీగా 'స్త్రీ శక్తి'

### మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి అంతా సిద్ధం

### ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు

### సిబ్బందికి పూర్తి సాంకేతిక శిక్షణ

### 15 నుంచి ప్రారంభం కానున్న కొత్త పథకం: సిఎం చంద్రబాబు



మంగళవారం సచివాలయంలో స్త్రీశక్తి సన్నద్ధతపై అధికారులతో సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్ట్ 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఎపిఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం 'స్త్రీశక్తి' సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సిఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేయాలని, అందుకు తగ్గట్టు సామర్థ్యం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సిఎం నిర్దేశించారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు. సమస్యలు వెంటనే పరిష్కరించేలా ఈపోస్ మిషన్లకు జిపిఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజిఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్ధంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలిగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్‌నాటికి పూర్తికావాలి. అవసరమైనచోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటుచేయాలి. ప్యాసింజర్లకు >>2



మంగళవారం పులివెందులలో ఓటు వేయడానికి వచ్చిన స్థానికులు

# బాక్సుల్లో తీర్పు భద్రం

## ప్రజాస్వామ్యం గెలిచిన రోజు

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



**మంగళగిరి, ఆగస్టు 12:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉపఎన్నికలు రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక చారిత్రాత్మక మలుపు అని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఈ రెండు ప్రాంతాల్లో నిజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. గతంలో నామినేషన్ వేయడం అంటే ప్రాణాలను పణంగా పెట్టినట్టే. అభ్యర్థుల పత్రాలు లాక్కో వడం, రోడ్లపై దాడులు, ఇళ్ల వద్ద >>2

## ప్రశాంతంగా ముగిసిన జడ్పిటిసి ఉప ఎన్నికలు

### పులివెందులలో ఎంపి అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ హౌస్ అరెస్టు

### ఒంటిమిట్టలో ఉద్రిక్త వాతావరణం

**కడప, ఆగస్టు 12, ప్రభాతవార్త బ్యూరో:** స్వల్ప ఘటనల మినహా మంగళవారం పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలపోలింగ్ ప్రశాంతంగాముగిసింది. పులివెందులలో ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా కడప ఎంపి అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి లను హౌస్ అరెస్టు చేయగా ఒంటిమిట్టలో వైఎస్సార్సీ నేతలు వర్సెస్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నట్టుగా పోలింగ్ జరిగింది. పులివెందులలో పోలింగ్ ప్రశాంతంగా జరగగా, ఒంటిమిట్టలో మాత్రం కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కొన్ని చోట్ల వైసిపి, టిడిపి నేతలు పరస్పర వాగ్వాదం చేసుకున్నారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సాలాబాగులోని 29, 30 పోలింగ్ కేంద్రాలకు వెళ్లారని తెలుసుకున్న రాజంపేట ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ మంత్రి అంజాద్‌బాష, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు అక్కడకు చేరుకోవడంతో ఘర్షణ వాతావరణం తలెత్తింది. ఎస్పీ రంగప్రవేశం చేసి అక్కడ >>2

## రెండు స్థానాలు టిడిపివే: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

2లో

## హాస్టళ్ల నిర్వహణకు రూ. 300 కోట్లు విడుదల

### -మంత్రి వీరాంజనేయ స్వామి

**విజయవాడ. ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** హాస్టల్స్ నిర్వహణ, నూతన హాస్టల్స్ నిర్మాణాలకు రూ. 300 కోట్లు విడుదల చేసినట్లు సంక్షేమ, వికలాంగుల సీనియర్ సిటిజన్ సంక్షేమం, సచివాలయం, గ్రామ వాలంటీర్ల వ్యవహారాల మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. హాస్టల్స్‌లో తమ పిల్లలను చేర్పించే విద్యార్థుల తల్లితండ్రుల్లో భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని. విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రీజనల్ కాన్ఫరెన్స్‌ను మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ వసతి గృహాల మరమత్తుల నిమిత్తం రూ. 143 కోట్లు, నూతనంగా నిర్మించే హాస్టల్ భవనాలకు రూ. 100 కోట్లకు పైగా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి దాదాపు రూ. 50 కోట్లు విడుదల చేయడం జరిందన్నారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకుంటున్నా >>2

## గాజాలో మారణహోమానికి పాల్పడుతున్న ఇజ్రాయెల్: ప్రియాంక

5లో

# 31 నామినేటెడ్ పోస్టుల భర్తీ

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సీనియర్లకు సంతృప్తి కలిగిస్తూ ప్రభుత్వం నామినేటేడ్ పదవులను కట్టబెట్టింది,గత శాసనసభ ఎన్నికలో అధిష్టానం ఆదేశాల మేరకు ఎన్నికల బరినుంచి తప్పుకున్న పలువురు టిడిపి ప్రముఖులకు ఈ పర్యాయం అవకాశం లభించింది.మొదటి నుంచి టిడిపిని నమ్ముకున్న ప్రముఖుల్లో పార్టీ తెలుగుదేశం సామాజిక మధ్యమం, తెలుగునాడు విద్యార్థి సంఘంలో చురుగ్గా పనిచేసిన నాదెండ్ల బ్రహ్మంకు కమ్మ కార్పోరేషన్ పదవి దక్కింది.అమరావతి ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన పోతుల బాలకోటయ్య నామినేటెడ్ పదవి దక్కింది.ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ లిమిటెడ్ పదవి బుచ్చి రామ్ ప్రసాద్ (గుంటూరు వెస్ట్)కు దక్కింది. కూటమి పక్షాల్లో జానపద కళలు సృజనాత్మకత అకాడమీ - వంపూరు గంగులయ్య - పాడేరు - జెఎస్పి దక్కింది, ఎస్సీ కారోషన్ బాధ్యత టిడిపి వీరవిదేయుడు ఆకే పోగుకు దక్కింది. ఎపిలో 31 నామినేటేడ్ పోస్టు ప్రభుత్వం భరీ చేసింది.ఆ మేరకు ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది, ఒసి 6, బీసీ 17, ఎస్సి 4, ఎస్టీ 1, మైనార్టీ 2 కేటాయించారు.ఇందులో టిడిపికి 26, జనసేనకి 3, బిజెపికి 2 పదవులను ఇచ్చింది.అయితే టిడిపికి కేటాయించిన ఒక నామినేటేడ్ పదవిని చివరి క్షణంలో అమరావతి బహుజన ఎజెఎసికి చెందిన బాల కోటయ్యకు కేటాయించింది. గత ఎన్నికల్లో ఆయన తిరువూరు టిడిపి సీటును ఆశించి భంగపడ్డారు.ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కాస్ట్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఆకేపోగు ప్రభాకర్ - కొడుమూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు - పోతుల బాల కొట్టయ్య - నందిగామ,ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ అధ్యక్షునిగా బ్రహ్మం చౌదరి - గురజాల, ఆంధ్రప్రదేశ్ ముదలియార్ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - సి.ఎస్. త్యాగరాజన్ - చిత్తూరు,ఆంధ్రప్రదేశ్ బొందిలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - డి. విక్రమ్ సింగ్ - కర్నూలు, హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్‌కి దాసరి శ్రీనివాసులు - తిరుపతి బిజెపికి కేటాయించారు. ఆంధ్ర ప్రదేశ్ వడ్డీ అభివృద్ధి కార్పొరేషన్ - గుంటసల వెంకట లక్ష్మి దెందులూరు - జెఎస్పి ఆంధ్ర ప్రదేశ్ ఆరెకటిక / కటిక / ఆరె సూర్యవంశీ సంక్షేమ,అభివృద్ధి సంఘం - హరికృష్ణరావు హనుమంతకరి - తాడిపత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - కమ్మరి పార్వతి - పాణ్యం- టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటి వక్కలిగ,వక్కలిగర, కుంచిటిగ సంక్షేమఅభివృద్ధి సంఘం - లక్ష్మీనారాయణ - మడకశిర ఆంధ్రప్రదేశ్ నగరాలు సంక్షేమ >>2

### కూటమి సర్కార్‌లో టిడిపి విధేయులకే ఎక్కువ పదవులు

### నాదెండ్ల బ్రహ్మాం, పోతుల బాల కోటయ్య, కమ్మరి పార్వతి ప్రభృతులకు చోటు

### బిజెపికి దక్కిన తెలుగు, సంస్కృత అకాడెమీ చైర్మన్ పదవి

### జనసేనకు జానపదకళల అకాడెమీ

## ప్రైవేటు స్కూళ్లలో ఉచిత విద్య

### విద్యాహక్కు చట్టం కింద కోటా సీట్ల భర్తీకి అదనపు నోటిఫికేషన్

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలోని పేద విద్యార్థులకు తీపి కబురు తెలిపింది. ఆర్థికంగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు చెందిన విద్యార్దులకు ప్రైవేట్ స్కూళ్లలో ఉచితంగా విద్యను అభ్యసించేందుకు ఎపి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఇందులో భాగంగా విద్యా సంవత్సరం 2025-26కు సంబంధించి విద్యాహక్కు చట్టం కోటా సీట్లభర్తీకి అదనపు నోటిఫికేషన్‌ను విద్యాశాఖ విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టంకింద పేద, బలహీన వర్గాల పిల్లలకు ఉచితంగా విద్యనందించేందుకు 25శాతం సీట్లను కేటాయిస్తుంది. అయితే, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ >>2

## తిరుపతి కేంద్రంగా ఆధ్యాత్మిక కారిడార్

### బిజెపి రాష్ట్ర చీఫ్ మాధవ్

**తిరుపతి, ఆగస్టు12. ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమలుచేస్తున్న సంక్షేమపథకాల స్పూర్తితో ఎపిలో బిజెపిని సంస్థాగతంగా బలపరచడానికి ఒక రోడ్‌మ్యాప్ రూపొందిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తెలిపారు. రాష్ట్రంలో పార్టీకోసం పనిచేస్తున్న కార్యకర్తల శ్రమ వృధాకానివ్వబోనని భరోసా నిచ్చారు. రాష్ట్రరాజధాని అమరావతిని స్మార్ట్ సిటీ పథకం క్రింద అభివృద్ధి చేయడానికి, అమలుకు కేంద్రప్రభుత్వం అనుమతిమంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో ఆధ్యాత్మికనగరం తిరు పతిని కేంద్రాంగా చేసుకుని ఆధ్యాత్మిక కారిడార్ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్యమత ఉద్యోగులను ఇతర >>2

## రాష్ట్రానికి కొత్తగా సెమీ కండక్టర్ ప్రాజెక్టు

### ఒడిశా, పంజాబ్‌లోనూ ఏర్పాటు

### కేంద్ర కేబినెట్ నిర్ణయం



**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటుచేయాలని కేంద్ర మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల్లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మొత్తంగా రూ.4594కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు తెలియజేశారు. ఏపీలో అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ సంస్థ రూ.468 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.

దేశంలో సెమీ కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ కేంద్ర కేబినెట్ నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటికే దేశంలో ఆరు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. తాజాగా ఆమోదించిన నాలుగు కొత్త ప్రాజెక్టులతో ఈ సంఖ్య మొత్తంగా 10కి చేరింది. తద్వారా 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకంగా మారనున్నాయని కేంద్రంతెలిపింది. ఎలక్ట్రానిక్‌తయారీ ఎకో >>2

# జగన్ కనుసన్నల్లోనే లిక్కర్ కొనుగోళ్లు!

### ఎసిబి కోర్టుకు సమర్పించిన అనుబంధ ఛార్జిషీటు-2లో సిట్

### అప్పటి ఇంటెలిజెన్స్ డిజి పిఎస్ఆర్ ఆంజనేయులు పాత్ర కూడా..

### పలు డిస్టిలరీలతో జరిపిన చర్చల వివరాలు వెల్లడించిన సిట్

**విజయవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లిక్కర్ స్కామ్‌లో మాజీ సిఎం జగన్ పాత్ర ఉందని స్పష్టం చేసింది. ఈ కథంతా ఆయన ఆదేశాలతో, ఆయన అనుమతి జరిగిందని వాదిస్తుంది. సోమవారం సిట్ అనుబంధ చార్జ్‌షీట్-2ను విజయవాడ ఎసిబి కోర్టుకు సమర్పించింది.ఈ నివేదికలో జగన్ కనుసన్నల్లోనే లిక్కరు కొనుగోళ్లు జరిగినట్లు ప్రస్తావించింది. ఆధారాలను నిందితులు పక్కాప్రణాళికతో ధ్వంసం చేసినట్లు సిట్ గుర్తించింది. దీంతో మాజీ సిఎం జగన్‌కు ఉచ్చుబిగుస్తుంది. అప్పటి ఇంటెలిజెన్స్ డిజి పిఎస్ఆర్ ఆంజనేయులుకు ఇందులో పాత్ర ఉన్నట్లు అనుబంధ ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఫోన్ నంబర్ల ఫోరెన్సిక్‌విశ్లేషణలోనూ నిందితులమధ్య జరిగిన సంభాషణలు, సంక్షిప్త సందేశాలు, ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ సమావేశమైందనేదిసైతం బహిర్గతమైంది. ఎవరికి ఎంతెంత మద్యం ఆర్డర్లు ఇచ్చారనే వివరాలు తెలియజేసే ఓఎస్ దస్త్రాలు, అనుబంధ పత్రాలు మార్చేయడం, అందులోని వివరాలను ధ్వంసం చేయడంపై చర్చించేందుకు 2023 నవంబరు 2న వడ్డేశ్వరంలో కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సత్యప్రసాద్, అప్పటి ఇంటెలిజెన్స్ డిజి పిఎస్ఆర్ ఆంజనేయులు, బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి,నాటి సిఎం కార్యదర్శి ధనుంజయరెడ్డి, ఓఎస్‌డి కృష్ణమోహన్‌రెడ్డి కలుసుకున్నారని సిట్ తన నివేదికలో పేర్కొంది. గోవిందప్ప బాలాజీ ఫోన్ నంబరుతోనూ లొకేషన్ పరిశీలించగా 2023 సెప్టెంబరు 14 న జూబ్లీహిల్స్ పెద్దమ్మగుడి సమీపంలో వైఎస్సార్సీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, అవినాష్, వెంకటేశ్‌నాయుడుతో గోవిందప్ప బాలాజీ ఉన్నారు. ఏ1గా ఉన్న రాజ్ కెసిరెడ్డి పిఎ మల్లేశ్ ఫోన్‌ను ఫోరెన్సిక్ విశ్లేషణ కోసం పంపగా ఎస్ఓఎం డిస్టిలరీస్, బ్రూవరీస్ అధ్యక్షుడు దివాకరన్‌తో జరిపిన సంభాషణలు బయటకు వచ్చాయి. వీటి ఆధారంగా మద్యం కుంభకోణంలో రాజ్ కెసిరెడ్డి ప్రభావవంతమైన వ్యక్తిగా తేలింది. బూనేటి చాణక్య, విజయసాయిరెడ్డి బెదిరింపుల కారణంగా ముడుపులు చెల్లించాల్సి వచ్చిందని ఓం సన్స్ లిమిటెడ్ డిస్టిలరీలో పనిచేసే జయరాం ఫోన్ సంభాషణతో బయటపడింది. ఓం సన్స్ ఉన్నత కార్యనిర్వాహకులతో జయరాం చేసిన వాట్సప్ చాట్‌లను పునరుద్ధరించగా నిందితుల ఒత్తిడి కారణంగా వారికి భారీ మొత్తంలో నగదు ఎలా అందజేశారో తేలింది. రాజ్ కెసిరెడ్డి, అతని సహచరుల నుంచి ముడుపుల స్వీకరణ, ఆర్థిక అవకతవకలు, ముడుపులు దాచడానికి ప్రయత్నించారు. అంతేకాకుండా అధికారిక మద్యం సరఫరా ఆర్డర్లను తారుమారు చేసేందుకు, నాశనం చేయడానికి వ్యూహాలపై చర్చించడానికి తాడేపల్లిలో 2024 జనవరిలో సమావేశాలు నిర్వహించారు.

ఈ సమావేశాలకు ధనుంజయరెడ్డి హాజరైనట్లు సెల్‌టవర్ డేటా, సాక్షుల వాంగ్మూలాల ద్వారానిర్ధరించారు. ప్రభుత్వ రికార్డులను తారుమారు చేసేందుకు ప్రణాళికరూపకల్పన, అమలులో ఆయన ప్రమేయంఉంది. వైఎస్సార్సీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి మద్యం ముడుపుల వార్‌రూమ్‌లో ఉన్నారని >>2

## షెడ్యూలు ప్రకారం పోలవరం పనులు

### - మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టును అందుబాటులోకి 2027 డిసెంబర్ నాటికి తీసుకొచ్చేలా చురుకుగా పనులు జరుగుతున్నాయని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. తెలిపారు. గత ప్రభుత్వం ముంచేసిన పోలవరం ప్రాజెక్టు పనులను గాడిలో పెట్టి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు షెడ్యూల్ విడుదల చేశారని, ఆయన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు ప్రాజెక్టు పనుల్లో కీలకమైన గ్యాప్2 దయా ఫ్రంవాల్‌ను 1396 మీటర్ల పొడవున నిర్మించాల్సి ఉండగా మంగళవారం నాటికి 500మీటర్ల పొడవున నిర్మాణ పనులు పూర్తిచేశామనిస్పష్టం చేశారు. >>2

## రికార్డు వ్యవధిలో రాజధాని పనులు

### నిర్మాణాల పురోగతిపై సమీక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ. ఆగస్టు 12 ,ప్రభాతవార్తప్రతినిధి:** రికార్డు టైమ్‌లో రాజధాని అమరావతి నిర్మాణ పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువు కంటే ఆరు నెలల ముందే పనుల్ని పూర్తి చేసి నగర నిర్మాణం పూర్తవ్వాలని సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాజధాని నిర్మాణ పనుల పురోగతి సహా, వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు తదితర అంశాలపై సిఎం సిఆర్‌డిఎ, ఎడిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, సీఆర్డీఏ, ఎడిసి అధికారులతో పాటు రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచంలో అత్యుత్తమ నివాసనగరంగా అమరావతి నిర్మాణం జరగాలని సిఎం >>2

## వచ్చే ఐదు రోజులు భారీ వర్షసూచన

### వాయుగుండం ఏర్పడే అవకాశం

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాబోయే ఐదు రోజుల్లో పలు ప్రాంతాల్లో భారీ వానలు పడే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది.బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఆ తర్వాత అది వాయుగుండంగా బలపడి శనివారం నాటికి తీరం దాటొచ్చని ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్, ఇతర వాతావరణ మోడళ్లు అంచనా వేస్తున్నాయి. బుధవారం నుంచి శనివారం వరకు కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. మంగళవారంఅల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పలు చోట్ల సాధారణ నుంచి భారీ వర్షాలు కురిసాయి. సోమవారం రాత్రి నాటికి కాకినాడ జిల్లా రౌతలపూడిలో అత్యధికంగా 42.2 మిల్లీమీటర్లు, అల్లూరి జిల్లా పెద బయలులో 41 మిల్లీమీటర్లు, అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 40.2మిల్లీ మీటర్లు, గుంటూరు జిల్లా బేతపూడిలో 38 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం దాములూరు శివారుకు కూడలి వద్ద వైరా, కట్టలేరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కూడలి పల్లంపల్లి లో లెవెల్ కాజ్వే మీదుగా వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిపివేశారు. ఖమ్మం జిల్లాలో కురిసిన వర్షాలకు వైరా ఏటికి భారీగా వరద నీరు >>2

13-08pg2exHMNWJQE.qxd:13-08pg2exHMNWJQE.qxd 1/1/02 8:50 AM Page 1





మంగళవారం పార్లమెంటు వద్ద నిరసన ప్రదర్శన జరిపిన కాంగ్రెస్ ఎంపి సోనియా గాంధీ, డిఎంకె ఎంపి టిఆర్ బాలు, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలె ప్రభృతులు

# సాఫీగా 'స్త్రీ శక్తి'

>> సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్‌లో అందుబాటులో ఉండాలి.

**బ్రేక్ డౌన్లు తలెత్తకుండా..**

రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఐందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సిఎం సూచించారు.



కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మంగళవారం న్యూఢిల్లీలో 'హర్ ఘర్ తిరంగా ర్యాలీ'లో పాల్గొన్న దృశ్యం

# బాక్సుల్లో తీర్పు భద్రం

>> నుండి ఇరువర్గాలవారిని పంపించారు. ఉదయం నుండి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పులివెందులలో 15 పోలింగ్ కేంద్రాల యందు 10601 ఓట్లు ఉండగా 80 శాతం పోలింగ్ నమోదైంది. కొన్ని చోట్ల అధికార పార్టీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారని వైఎస్సార్సీ నేతలు విమర్శించారు. కొన్ని బూతుల్లో వైఎస్సార్సీ వర్గీయులు రిగ్గింగ్ చేస్తున్నారన్న సమాచారంతోనే తాము బూతుల వద్దకు వెళ్లాం తప్ప ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదని టిడిపి నేతలు మీడియాకు వివరించారు. పులివెందులలో మొదటిసారి ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం చర్చనీయాంశంగామారింది. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలన్నింటి లోను ఇక్కడ ఏకగ్రీవాలు జరిగేవి. ఈసారి అందుకు భిన్నంగా ఎన్నికలు జరగడం చర్చనీయాంశం అయింది. కర్నూలు రేంజ్ డిఐజి ప్రవీణ్ పులివెందులలో మకాం పెట్టి ఎన్నికలను పర్యవేక్షించారు. కడప ఎస్పీ అశోక్‌కుమార్‌తో కలిసి పులివెందులలోని వైఎస్సార్సీ కార్యాలయానికి వెళ్లి అక్కడున్న ఆ పార్టీ కార్యకర్తలను వెళ్లిపోవాలని హుకుం జారీ చేయడంతో కార్యకర్తలు తిరగబడ్డారు. దీంతో కొంతసేపు గందరగోళం ఏర్పడింది. గత సాధారణ జిల్లా పరిషత్ ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాలు ఏకగ్రీవంగా కాగా ఈ ఉప ఎన్నికలు మాత్రం పోలింగ్ సజావుగా సాగింది. పోలింగ్ సరళిని పరిశీలిస్తే అధికార పార్టీకి రెండు చోట్ల విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# జగన్ కనుసన్నల్లోనే లిక్కర్ కొనుగోళ్లు!

>> తేలింది. వైఎస్సార్సీ తరఫున ఎన్నికల్లో డబ్బులను పంచేందుకు రాజ్ కెసిరెడ్డి నుంచి లంచాలు స్వీకరించారని సిట్ తన నివేదికలో తెలిపింది. మద్యం వ్యాపారం విషయంలో సత్యప్రసాద్‌తో రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి సంబంధం కలిగి ఉన్నట్టు ఫోన్ కాల్‌డేటా, సంక్షిప్త సందేశాలు రుజువు చేశాయి. మరో సందేశంలో ధనుంజయరెడ్డికి వాసుదేవరెడ్డి, వెంకట సత్యప్రసాద్‌కి మధ్య జరిగిన సంభాషణ ప్రధానంగా వెలుగుచూసింది. ఫోన్ నంబరు ఆధారంగా ధనుంజయరెడ్డి లోకేషన్లను పరిశీలించగా 2023 జులై 1న సైమన్ ప్రసన్న, పురుషోత్తం వరుణ్‌కుమార్, పైలా దిలీప్‌తో హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 56లో సమావేశమైనట్లు తేలింది.

అదే రోజు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 72 లో వైఎస్సార్సీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, పురుషోత్తం వరుణ్‌కుమార్, ముప్పిడి అవినాష్‌రెడ్డి, బూనేటి చాణక్యలను ఆయన కలిసినట్లు తేలింది. పెళ్లకూరు కృష్ణమోహన్‌రెడ్డి 2023 ఆగస్టు 6న హైదరాబాద్‌లోని మెహదీపట్నం, ఆసిఫ్ నగర్ ప్రాంతంలో వెంకటేశ్ నాయుడుతో కలిసి ఉన్నట్లు స్పష్టమైంది. సరిగ్గా అదేరోజు హైదరాబాద్‌లోని రేతిబౌలిలో బూనేటి చాణక్యతో ఉన్నారు. మద్యం వ్యాపార విషయంలో సత్యప్రసాద్‌తో రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి సంబంధం కలిగి ఉన్నట్లు ఫోన్ కాల్‌డేటా, సంక్షిప్త సందేశాలు రుజువు చేశాయి. మరో సందేశంలో ధనుంజయరెడ్డికి వాసుదేవరెడ్డి, వెంకట సత్యప్రసాద్‌కి మధ్య జరిగిన సంభాషణ ప్రధానంగా వెలుగుచూసింది. ఫోన్ నంబరు ఆధారంగా ధనుంజయరెడ్డి లోకేషన్లను పరిశీలించగా 2023 జులై 1న సైమన్‌ప్రసన్న, పురుషోత్తం వరుణ్‌కుమార్, పైలా దిలీప్‌తో హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 56లో సమావేశమైనట్లు తేలింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 72లో వైఎస్సార్సీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, పురుషోత్తం వరుణ్‌కుమార్, ముప్పిడి అవినాష్‌రెడ్డి, బూనేటి చాణక్యలను ఆయన కలిసినట్లు తేలింది. పెళ్లకూరు కృష్ణమోహన్‌రెడ్డి 2023 ఆగస్టు 6న హైదరాబాద్‌లోని మెహదీపట్నం, ఆసిఫ్ నగర్ ప్రాంతంలో వెంకటేశ్ నాయుడుతో కలిసి ఉన్నట్లు స్పష్టమైంది. సరిగ్గా అదేరోజు హైదరాబాద్‌లోని రేతిబౌలిలో బూనేటి చాణక్యతో ఉన్నారు.

# ఆధ్యాత్మిక కారిడార్

>> శాఖలకు బదలీ చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర బిజెపి చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా మంగళవారం ఉదయం 'సారథ్యం'కార్యక్రమంలో పాల్గొనేందుకు మాధవ్ తిరుపతికి చేరుకున్నారు. ఉదయం ఆయన నగరంలోని బైరాగిపట్టెడలో ఉన్న బాబూ జగజ్జీవన్‌రామ్ ఉద్యానవనం వద్దకు వచ్చారు. ఆయనకు బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, మాజీ ఎంపి డాక్టర్ వరప్రసాద్, బిజెపి నాయకులు చంద్రారెడ్డి, గుండాల గోపీనాథరెడ్డి, కోలా ఆనంద్,మునిసుబ్రమణ్యం, సైకం జయచంద్రారెడ్డి, పృధ్వీరెడ్డి, వరప్రసాద్, పొనగంటి భాస్కర్, గాలిపుష్పలత, సింగంశెట్టి సుబ్బరామయ్య, పిసి రాయల్,రాటకొండ విశ్వనాథ్, అక్కినపల్లి మునికృష్ణయ్య తదితరులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన లీలామహల్‌కూడలికి చేరుకున్నారు. అక్కడ కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసిపుష్పాంజలి ఘటించారు. అక్కడ నుండి నగరవీధుల్లో భారీప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కచ్చపి ఆడిటోరియంలో జరిగిన సభలో పార్టీ నాయకులు,కార్యకర్తలనుద్దేశించి మాధవ్ మాట్లాడారు. తిరుపతిని పూర్తిస్థాయిలో కేంద్రం 100కోట్ల రూపాయలు స్మార్ట్‌సిటీ నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.

# ప్రజాస్వామ్యం గెలిచిన రోజు

>> బెదరింపులు, పోలీసులు చూడనట్టు చూడటం! ఇవన్నీ సాధారణమైపోయిన కాలమని గుర్తుచేశారు. పులివెందులలోనే 11 మంది, ఒంటిమిట్టలో పలువురు అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేయడం ప్రజాస్వామ్యం మళ్లీ శ్వాస తీసుకున్న సంకేతమని ఆయన అన్నారు.వైఎస్సార్సీ 'లక్కీ నంబర్' అని చెప్పుకునే 11 నామినేషన్లు పులివెందులలో రావడం, ప్రజలు ఇక భయంకి లోబడరనే స్పష్టత ఇస్తోంది అన్నారు. ఓటమి భయం ముందే పసిగట్టి వైఎస్సార్సీ అడ్డగోలు ఆరోపణలకు దిగిందని, ఎన్నికల కమిషనర్ టిడిపికి అనుకూలంగా వ్యవహరించారనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నీలం సాహ్ని గారు వైఎస్సార్సీ ప్రభుత్వంలోనే నియమితులైనవారు ఈ వాస్తవం మర్చిపోకూడదు అని గుర్తుచేశారు.ప్రజల ఓటు హక్కును కాపాడడంలో ఈసారి పోలీసులు తటస్థంగా, ధైర్యంగా వ్యవహరించారని ప్రశంసించారు. ఎక్కడా భయభ్రాంతులులేకుండా దాదాపు 85శాతం పోలింగ్‌జరగడం ప్రజల్లోని ఉత్సాహానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్యం గెలిచిన రోజు. వైఎస్సార్సీ ఏకగ్రీవ పాలనకు ముగింపు పలికిన రోజు. పులివెందుల, ఒంటిమిట్టలో టిడిపి అభ్యర్థుల ఘన విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఇదిఆరంభమని, పార్టీశ్రేణులు మరియు ప్రజాస్వామ్యవాదులందరికీ అభినందనలు తెలిపారు.

# వర్షసూచన

>> చేరింది. బాపట్లజిల్లా చీరాలలో భారీ వర్షం దంచికొట్టింది. చీరాల, వేటపాలెం ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన జోరున వర్షం కురిసింది. దీంతో చీరాల పట్టణంలోని ప్రధాన రహదారులోకి భారీగా వర్షపునీరు చేరి చెరువులను తలపించాయి. ఉత్తర కోస్తాంధ్ర మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో రేపు పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. ఎల్లుండి వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడేందుకు అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. దీని ప్రభావంతో బుధ, గురు వారాల్లో కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందని తెలిపారు. సహాయక చర్యల కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీనెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలని కోరారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు

# ప్రైవేటు స్కూళ్లలోఉచిత విద్య

>> సీట్ల భర్తీకోసం గతంలో ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, 1వ తరగతిలో కేటాయించిన 25శాతం సీట్లలో మిగిలిన ఖాళీల భర్తీకి అదనపు నోటిఫికేషన్ విడుదలైంది. విద్యాహక్కు చట్టం- 2009 ప్రకారం.. 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలి. ఈ చట్టంలోని సెక్షన్ 12(1)(సీ) ప్రకారం.. ప్రైవేట్ స్కూళ్లు తమ 1వ తరగతి సీట్లలో 25 శాతం సీట్లను వెనుకబడిన వర్గాల (ఎస్సీ,ఎస్టీ.బీసీ), ఆర్థికంగా బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్), అనాథలు, హెచ్ఐవి బాధితులు, దివ్యాంగ పిల్లల కోసం రిజర్వ్ చేయాలి. ఈ సీట్ల కేటాయింపు లాటరీ విధానం ద్వారా జరుగుతుంది. ఇది పారదర్శకతను నిర్ధారిస్తుంది. ఈ పథకం ఆంధ్రప్రదేశ్‌లో 2022-23 నుంచి అమలులో ఉంది. మరోవైపు ఎపి ట్రిపుల్ ఐటి నోటిఫికేషన్ 2025 కూడా విడుదలై.. దరఖాస్తు ప్రక్రియ కొనసాగు తోంది. రాష్ట్ర సిలబస్ స్కూళ్లకు జూన్ 1, 2025 నాటికి ఐదు సంవత్సరాలు పూర్తి కావాలి. సీబీఎస్ఇ, ఐసీఎస్ఇ, ఐబీ స్కూళ్లకు ఏప్రిల్ 1, 2025 నాటికి 5 సంవత్సరాలు ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2.5లక్షలకు మించకూడదు.

**దరఖాస్తుదారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాశ్వత నివాసిగా ఉండాలి.**

ఆన్‌లైన్‌లో ధరఖాస్తుకు ముఖ్యమైన తేదీలు,దరఖాస్తుల స్వీకరణ వివరాలు ఇలా ఉన్నాయి,ఈ రోజు నుంచి ఈ నెల 20వరకు అర్హత నిర్ధారణ, 25న ఫలితాలు వెల్లడిస్తారు, 31న అడ్మిషన్ ఖరారు చేస్తారు,

# రికార్డు వ్యవధిలో రాజధాని పనులు

>> స్పష్టం చేశారు. రాజధానిలో ఎల్పీఎస్ లే అవుట్లలో అభివృద్ధి పనుల పురోగతి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఉద్యోగులు, న్యాయమూర్తుల నివాస భవనాలు, రహదారులు, డక్టులు లాంటి ట్రంక్ ఇన్ఫ్రా, వరద నియంత్రణ పనులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాజధానిలో ప్రస్తుతం ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని 74 పనులు ప్రారంభమయ్యాయని అధికారులు సిఎంకు వివరించారు. కాంట్రాక్టు సంస్థలు ఆయా పనుల్ని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చి చెప్పారు. రాజధానిలో చేపడుతున్న నిర్మాణ పనుల ప్రగతి ప్రజలకు కనిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ నెలా అమరావతి పనుల పురోగతిపై సమీక్ష చేస్తానని సిఎం అన్నారు. సమయం ప్రకారం పనులు పూర్తి కాకపోతే ఎందుకు కాలేదన్న అంశంపై సదరు కాంట్రాక్టు సంస్థతో పాటు అధికారులు కూడా బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. దీంతో పాటు రియల్ టైమ్ లో పనుల పురోగతిని కూడా పర్యవేక్షిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఆటో పైలట్ మోడ్ లో పనులు జరగాలని సూచించారు.

**రైతులకు ఇబ్బంది లేని రీతిలో ప్లాట్ల బదిలీ**

రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో రైతుల విజ్ఞప్తులను పరిశీలించి మాస్టర్ ప్లాన్ కూడా ప్రభావితం కాకుండా ఆయా సమస్యల్ని పరిష్కరించాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ వారం రోజుల్లోగా ఈ అంశాన్ని కొలిక్కి తెస్తామని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని పనులు జరగక పోవటంతో నిర్మాణానికి తెచ్చిన ఇనుము, సామాగ్రి తుప్పు పట్టి పోయిందని కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నిర్మాణం కోసం సేకరించిన ఇసుక నిల్వల్ని కూడా గత పాలకులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఇసుకను భర్తీ చేయాల్సిందిగా మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

# పోలవరం పనులు

>> మూడు ట్రెంచ్ కట్టర్లు, మూడు గ్రాబర్లతో గ్యాప్2 డయా ఫ్రంవాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేసేలా, అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. వరదల సమయంలో సైతం డివాటరింగ్ చేస్తూ శరవేగంగా పనులు జరుగుతున్నాయని, ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యాం నిర్మాణ పనులు సైతం 90శాతంకు పైగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాన్ని చక్క దిద్దామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని తెలిపారు.అనుకున్న లక్ష్యానికి అనుగుణంగా ధయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తవుతుందన్నారు.

# రెండు స్థానాలు టిడిపివే: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**కడప కార్పొరేషన్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లాలో నిర్వహించిన రెండు జడ్పిటిసి స్థానాలను టిడిపి కైవసం చేసుకుంటుందని రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల ఇన్చార్జిగా తనను నియమించారని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని తాము ప్రజలను కోరామని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలం తెలంగాణకువెళితే, ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. రెండు జెడ్పిటిసి స్థానాలు గెలిచి సిఎంకు కానుకగా ఇస్తామని పేర్కొన్నారు. కొన్ని మీడియా ఛానళ్లలో మంత్రి రౌడీయిజం చేస్తున్నాడని ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. టిడిపి కార్యకర్తకు ఆపద వస్తే పార్టీ తరపున తాము ఆదుకుంటామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఉంది కాబట్టే వైఎస్సార్సీ అభ్యర్థులు నామినేషన్ వేశారని గుర్తుపెట్టుకోవాలన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో మూడు కోట్లకు పైగా ఓటు హక్కు ఉన్న స్థానాలను ప్రత్యర్థులను భయపెట్టి ఏకగ్రీవం చేశారని, ప్రస్తుతం 35 వేల ఓట్లు ఉన్న స్థానానికి మాత్రమే ఇక్కడ ఎన్నికలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎవరి హయాంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారో దీనిని బట్టి స్పష్టమవుతుందని తెలిపారు. అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయించలేదని చెప్పారు. ప్రేమ, అనురాగాలతో ఓటు అడిగాము తప్ప, ఎక్కడ రాజీ, లాలూచీ తాము పడలేదని పేర్కొన్నారు. టిడిపి ఏజెంట్లపై వైఎస్సార్సీ మూకలు రౌడీయిజం, దుర్భాషలాడడం చేశారని తెలిపారు. పెన్షనర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళితే వైఎస్సార్సీ మూకలు బెదిరించాలని చెప్పారు. ఎమ్మెల్యే ఆర్కే పార్టీ అమర్నాథ్ రెడ్డి మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఇక్కడ ఏం పని అనడం హాస్యాస్పదమన్నారు.

## బాలికతో అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో కేసు

### విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘటన

**విశాఖ క్రైమ్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** పదిహేడేళ్ల బాలికతో అసభ్యంగా ప్రవర్తించివ్యక్తిపై విశాఖ స్టీల్ ప్లాంట్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు.పోలీసుల కథనం ప్రకారం..స్టీల్ ప్లాంట్ ప్రాంతానికి చెందిన బాలిక మంగళవారం సాయంత్రం షటిల్ ఆడుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో పార్కింగ్ దగ్గర స్టీల్ ప్లాంట్ ఉద్యోగి కిరణ్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. అసభ్య పదజాలాలతో బాలికతో అనుచితంగా ప్రవర్తించడంతో బాధితురాలు తల్లిదండ్రులకుతెలియజేసింది. బాలిక తల్లిదండ్రులు స్టీల్ ప్లాంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.. ఈ నేపథ్యంలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగి కిరణ్‌పై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# విడుదల

>> మన్నారు. అలాగే వసతుల మెరుగుపై దృష్టి సారించామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో అహ్లాదకరంగా ఉంటూ చదువుపై దృష్టి నిలిపేలాచర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో నూతనంగా హాస్టల్ భవనాలు నిర్మాణాలు చేపడుతున్నామని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి చెప్పారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో మెనూలో నాణ్యమైన బియ్యం అందిస్తున్నాము. ఈ ఏడాది నుండి పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు కార్పెట్, టవల్స్, బెడ్ షీట్స్ కూడా అందిస్తున్నామన్నారు.

# దోడా జిల్లాలో 1508 మీటర్ల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ



**దోడా,ఆగస్టు 12:** జమ్మూకశ్మీర్‌లోని దోడా జిల్లాలో సోమవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సుమారు 1508 మీటర్ల పొడవైన జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఆ భారీ త్రివర్ణ పతాకంతో .. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. తిరంగా ర్యాలీలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దోడా జిల్లా డిప్యూటీ కమిషనర్ హర్విందర్ సింగ్ నేతృత్వంలో మెగా తిరంగా ర్యాలీ జరిగింది. జాతీయ జెండాను ప్రదర్శించిన విద్యార్థులు తమ దేశభక్తిని చాటుకున్నారు. వెల్కమ్ దోడా ఎంట్రీ గేటు నుంచి కమ్యూనిటీ హాల్ వరకు ఈ తిరంగా ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు తమ స్ఫూర్తిని, ఐకమత్యాన్ని చాటారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు చెందిన విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు కూడా ఈ ఈవెంట్‌కు హాజరయ్యారు. దేశభక్తికి చెందిన గీతాలు పాడారు, నినాదాలు చేశారు. జిల్లాలోని ఇతర పట్టణాల్లో కూడా ర్యాలీ చేపట్టారు

## వారం - వర్జ్యం

13-08-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
చవితి ఉ.6.36, పంచమి తె.4.24
ఉత్తరభాద్ర ఉ.10.32
వర్జ్యం : రా.9.48-11.19
దు.ఉ.11.48-12.39
శుభసమయం: ఉ.6.45-7.30, సా.6.30-7.10
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి.

**వృషభం :** వివాహ, ఉద్యోగ యత్నాలు సాగిస్తారు. సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మిథునం:** కుటుంబ సభ్యులందరి ప్రోత్సాహం లభిస్తుంది, ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం :** శుభకార్యాలలో బంధు, మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తు లాభం.

**సింహం:** నూతన గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**కన్య :** ఆర్థికపరమైన లావాదేవీలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్థలాలు కొనుగోలు చేస్తారు.

**తుల :** సంఘంలో గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. అపురూపమైన వస్తువులు సేకరిస్తారు.

**వృశ్చికం:** ఇంటియందు శుభకార్యాల ప్రసాత్వన వుంటుంది. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఓర్పు, నేర్పులతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు.

**మకరం:** భూములు, స్థలాలు కొనుగోలు చేస్తారు. బంధువ నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**కుంభం:** రావలసిన పాతబాకీలు వసూలవుతాయి. నూతన పెట్టుబడులకు అనుకూలమైన కాలం.

**మీనం :** సన్నిహితులనుండి శుభవార్తలు అందుకుంటారు. నూతన కాంట్రాక్టులు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సీమలో తొలి రైల్వే లోకోపైలట్‌గా అమల కుమారి

## 29మందికి లోకోపైలట్ పదోన్నతులు



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 12,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో ఇటీవల జరిగిన లోకో పైలట్‌ల పదోన్నతులలో అమల కుమారి అనే మహిళ సైతం రైల్వే లోకోపైలట్‌గా ఎంపికయ్యారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా, సీనియర్ డిఇఇ (టిఆర్ఎస్ఓ) సి వీరయ్య, డిపిఓ కోఆర్డినేషన్ హెచ్ఎల్ఎన్ ప్రసాద్‌లు అమల కుమారికి లోకోపైలట్ నియామక పత్రాలు అందచేశారు. ఆర్ఆర్‌బి 2019బ్యాచ్‌కి చెందిన అమల కుమారి శిక్షణ అనంతరం 2020 ఏప్రిల్ 20న సహాయ లోకో పైలట్‌గా తనకెరీర్‌ను ప్రారంభించారు. అహర్నిశ శ్రమ, కృషి,వృత్తి పట్ల నిబద్ధతను ప్రదర్శించి తాజాగా జరిగిన లోకోపైలట్ పదోన్నతుల ప్రక్రియలో 29మంది అభ్యర్థులు ఎంపిక కాగా వీరిలో గుంతకల్లు డివిజన్‌లో తొలి మహిళా లోకోపైలట్(గూడ్స్)గా అమల కుమారి పదోన్నతి పొందారు.

**ప్రమాదాన్ని నివారించిన లోకో పైలట్‌కు అవార్డు :** గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని గుత్తిలో లోకో పైలట్‌గా పనిచేస్తున్న నరేంద్రకుమార్ మీనా సమయస్ఫూర్తి చాకచక్యంతో వ్యవహరించి రైలు ప్రమాదాన్ని నివారించేందుకు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైల్వే ఉద్యోగి వృత్తి పట్ల బాధ్యతగా భావించి విధులు నిర్వర్తించాలని కోరారు.

# రాష్ట్రానికి కొత్తగా సెమీ కండక్టర్ ప్రాజెక్టు

>> సిస్టమ్‌కు ఉత్ప్రేరకంగా పని చేయడం ద్వారా ఇవి పరోక్షంగా అనేక ఉద్యోగాల కల్పనకు దోహదపడతాయని కేంద్రం పేర్కొంది. డేటా సెంటర్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, టెలికాం, ఆటోమోటివ్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ నాలుగింటిని కొత్తగా ఆమోదించామని వివరించింది. నూతన సెమీ కండక్టర్ ప్రాజెక్టులు దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలో స్వావలంబన సాధించడంతో పాటు ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం వెల్లడించింది. నిత్య జీవితంలో వాడే సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఎల్ఇడి టీవీలు, వైద్య పరికరాలు, స్మార్ట్ వాహనాలు ఇవన్నీ సులభంగా పనిచేయడానికి సెమీ కండక్టర్ టెక్నాలజీయే కీలకం. జర్మేనియం, సిలికాన్, గేలియం ఆర్సెనైడ్ వంటి పదార్థాలను సెమీ కండక్టర్లుగా ఉపయోగిస్తుంటారు. వీటితో ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ (ఐసీ) లేదా మైక్రోచిప్స్‌ను తయారు చేస్తారు. ఇవి ఎలక్ట్రానిక్ వస్తువులకు మెదడులా పని చేస్తాయి. సాంకేతికత పురోగతిలో సెమీ కండక్టర్ల ప్రాధాన్యం పెరుగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), నానో టెక్నాలజీ, 5జీ కమ్యూనికేషన్, అంతరిక్ష, రక్షణ పరిశోధనలు, గ్రీన్ హైడ్రోజన్ ఇంధన తయారీ, ఎలక్ట్రిక్ వెహికల్స్ వంటి రంగాల్లో వీటి పాత్ర కీలకంగా మారుతోంది.

**ప్రధానికి సిఎం కృతజ్ఞతలు**

రాష్ట్రానికి సెమీకండక్టర్ పరిశ్రమ కేటాయించిన ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. చిప్ ప్యాకేజింగ్‌తో బ్యాకెండ్ సెమీకండక్టర్ తయారీ సామర్థం పెరుగుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎపిలో పూర్తి ఎలక్ట్రానిక్స్ పర్యావరణ వ్యవస్థను పెంపొందిస్తుందన్నారు.

**మంత్రి నారా లోకేశ్ హర్షం**

ఆంధ్రప్రదేశ్‌కు సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌నేతృత్వంలో సెమీకండక్టర్‌తయారీ ఎపికి వస్తోందని చెప్పారు. ఈ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# 31 నామినేటెడ్ పోస్టుల భర్తీ

>> మరియు అభివృద్ధి కార్పొరేషన్ - మరుపిల్ల తిరుమలేశ్వరరావు - విజయవాడ వెస్ట్ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాల ఏకరి, ఏకిల, వ్యాకుల, ఏకిరి, నాయనివారు, పాలెగారు, తోలగారి, కవలి సంక్షేమ .అభివృద్ధి సంఘం - నాగేశ్వర నాయుడు కందూరి - రాయచోటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్బాష / దుదేకుల కార్పొరేషన్ - నాగుల్ మీరా కాసునూరి - విజయవాడ వెస్ట్ - టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురకుల, పొందర సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - నరసింహులు దామోదర - నరసన్నపేట - టిడిపి ఆంధ్రప్రదేశ్ వికలాంగులు మరియు వృద్ధ పౌరుల సహాయ కార్పొరేషన్ - నారాయణ స్వామి - రాప్తాడు - టిడిపి ఆంధ్రప్రదేశ్ కనీస వేతన సలహా బోర్డు - పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి - కోవూరు - టిడిపి, మాంసం అభివృద్ధి కార్పొరేషన్ - ప్రకాశ్ నాయుడు - సింగనమల . తెలుగు మరియు సంస్కృత అకాడమీ - ఆర్. డి. విల్సన్ - నెల్లూరు సిటీ - బిజెపి, ఆంధ్రప్రదేశ్ సగర / ఉప్పర సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - ఆర్. వెంకటరమణప్ప - పెనుకొండ - టిడిపి ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - రామనారాయణ రావు ఎరుబోతు- విజయవాడ సెంట్రల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాళింగ కోమటి/ కాళింగ వైశ్య సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - రమేష్ మొదలవలస- ఆమదాలవలస, సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ - రవి మందలపు- రాజమండ్రి సిటీ - టిడిపి ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక కార్పొరేషన్ - రెడ్డి అనంత కుమారి - కొత్తపేట, ఆంధ్రప్రదేశ్ బెస్తా సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - శ్రీధర్ బొమ్మన - సుల్లూరుపేట ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ - షేక్ రియాజ్ -జెఎస్పి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత, లింగబలిజ సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - స్వప్న - అనంతపూర్ అర్బన్ - టిడిపి, ఆంధ్రప్రదేశ్ కృష్ణ బాలిజ / పూసల సహకార ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్ - త్రిమూర్తులు గంట - భీమవరం - టిడిపి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జంగం సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - వి. చంద్రశేఖర్ - పీలేరు - టిడిపి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - వెంకట రత్నాజీ పొత్నూరు - శృంగవరపుకోటలను నామినేట్ చేసారు.

13-08Pg3exHMNWJQETCRK.qxd:13-08Pg3exHMNWJQETCRK.qxd 1/1/02 7:28 AM Page 1



# 'ఫాస్టాగ్' ఉంటేనే

## అలిపిరి టోల్‌గేట్‌లో వాహనాలకు అనుమతి!



15నుండి కొత్త నిబంధనలు విధిగా అమలు

భద్రత, రద్దీ నియంత్రణకోసమే టిటిడి నిర్ణయం

**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశం నలుమూలల నుండి తమ సొంత వాహనాల్లో, ట్యాక్సీల్లో తిరుమలకు విచ్చేస్తున్న యాత్రికులు "ఫాస్టాగ్"తప్పనిసరిగా ఉంటేనే అలిపిరి టోల్‌గేట్‌లో వాహనాలను అనుమతించనున్నారు. ఈ నూతన నిబంధనలు ఆగస్ట్ 15వతేదీ శుక్రవారం ఉదయం నుండి అమలులోకి వస్తున్నాయి. ఫాస్టాగ్ లేని వాహనాలకు అలిపిరి టోల్‌గేట్‌వద్దే ఐసిఐసిఐ బ్యాంక్ సహకారంతో ప్రత్యేక ఫాస్టాగ్ జారీకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎవరైనా యాత్రికులు తమ వాహనాలకు ఫాస్టాగ్ సదుపాయం లేకుంటే ఈ కేంద్రంలో తక్కువ సమయంలోనే ఆ సదుపాయం పొంది ,ఆ తరువాత వాహనాల్లో తిరుమలకు చేరుకునేలా చూస్తారు. వాహనాల రద్దీని నియంత్రించడం, భక్తులకు మెరుగైన భద్రతా ప్రమాణాలు కల్పించడంకోసం పారదర్శకమైన సేవలు అందించడమే టిటిడి నిర్ణయం తీసుకున్నట్లు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. ప్రతిరోజూ తిరుమలకు దేశం నలుమూలల నుండి సరాసరి 10వేలవరకు యాత్రికుల వాహనాలు...6వేలకుపైగా ట్యాక్సీలు, స్థానికుల వాహనాలు, కొండపై వ్యాపారుల వాహనాలు ఇలా 20వేలవరకు తిరుమలకు చేరుతున్నాయి. వాహనాలకన్నిటికీ దాదాపు ఫాస్టాగ్‌సౌకర్యం కలిగిఉంటారు. తక్కువ సంఖ్యలో వాహనాలకు ఫాస్టాగ్ లేకుండా డిజిటల్ విధానంలో టోల్‌గేట్‌లో ఫీజు చెల్లింపులు జరుగుతున్నాయి. ఇకపై ఆ విధానం కూడా స్వస్తిపలికి తప్పనిసరిగా ప్రతి వాహనం ఫాస్టాగ్ ఉంటేనే తిరుమలకు అనుమతించాలని టిటిడి తాజా ఉత్తర్వులు వెలువడించింది. దేవదేవుని దర్శనం కోసం తిరుమలకు సొంత వాహనాలేగాక ట్యాక్సీలు కాడా యాత్రికులు వస్తున్నారు. ఇదేగాక 450వరకు ఆర్టీసి బస్సులు అలిపిరి టోల్‌గేట్ దాటుకుని వస్తుంటాయి. అక్కడ సప్తగిరి తనిఖీ కేంద్రం లో 12,13 లేన్ల వర కు వాహ నాలను అను మ తిని స్తు న్నా రు. వాహ నా లను తనిఖీ చేసుకోవడమేగాక వాటికి టోల్‌ఫీజు కూడా చెల్లించడం తప్పనిసరి. దీనివల్ల వాహనాలు కిలోమీటర్లు బారులుతీరుతున్నాయి. టోల్‌గేట్‌లో వాహనాలకు ఫాస్టాగ్ అమలుచేస్తే మరింత త్వరగా వాహనాలు తిరుమలకు కదిలే వీలుంటుందని టిటిడి భద్రత వర్గాలు సూచించాయి. ఎక్కడ నుండైనా తిరుమలకు వచ్చే వాహనాలకు ఫాస్టాగ్ సౌకర్యం తప్పనిసరి చేస్తూ టిటిడి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నిబంధనలు ఆగస్ట్ 15నుండి అమల్లోకి వస్తున్నాయి. ఫాస్టాగ్ లేని వాహనాలను తిరుమల ఘాట్‌లో ఎట్టిపరిస్థితు ల్లోనూ అనుమతించడం జరగదని ఛైర్మన్ నాయుడు తెలిపారు. టిటిడి తీసుకున్న మార్పులను భక్తులు కూడా పాటించి టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తిరుమలకు వాహనాల్లో వచ్చే భక్తులు తమ వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీ అన్నప్రసాదం, గోసంరక్షణ ట్రస్ట్‌లకు భూరి విరాళం

### - రూ.1.10కోట్ల రూపాయలు అందజేసిన దాత



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమ వంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదం ట్రస్ట్‌కు ,గోసంరక్షణ ట్రస్ట్‌కు ఓ దాత 1.10కోట్ల రూపాయలు విరాళాలిచ్చాడు. హైదరాబాద్‌కు చెందిన కాప్టన్‌సర్వీసెస్ సంస్థ అధినేత కొడాలి శ్రీకాంత్ భారీ విరాళాలకు సంబంధించి చెక్కులను అందజేశాడు. మంగళవారం ఉదయం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి ఆలయంలోపల రంగనాయకుల మండపంలో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు కోటిరూపాయలు, గోసంరక్షణకు 10లక్షలు విరాళాలను అందించాడు.

## టిటిడికి రూ.11లక్షల బ్యాటరీ బగ్గీ వాహనాలు విరాళం



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులను రాంభగీచా అతిథిగృహాల వద్దనుండి ఆలయం వరకు, తిరిగి అదే స్థానానికి చేర్చేందుకు వీలుగా ఓ దాత రెండు బ్యాటరీతో నడిచే బగ్గీ వాహనాలు విరాళమిచ్చారు. 11లక్షలు రూపాయలు విలువైన రెండు,ఆరు సీటర్ల బ్యాటరీ వాహనాలను బెంగుళూరుకు చెందిన చంద్రశేఖర్ భక్తుడు అందించాడు. ఈ వాహనాలకు మంగళవారం ఉదయం ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంకు వాహనాల రికార్డులు, తాళాలు అందజేశారు. టిటిడి అధికారులు దాతను అభినందించారు.

## విజయవాడలో 24న జాతీయ స్థాయి ఆరోగ్య సదస్సు!

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:**వైద్యరంగం ప్రైవేటీకరణ ప్రభావాలుపరిష్కారాల్తు అనే అంశంపై ఈ నెల 24న విజయవాడ ఎంజీ రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ స్థాయి ఆరోగ్య సదస్సు నిర్వహించనున్నట్లు ప్రజారోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి రమణయ్య, టి కామేశ్వరరావు పేర్కొన్నారు. సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం బాలోత్సవ భవన్‌లో పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజారోగ్యం ప్రైవేటీకరణ అంశంపై లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాఫికల్ మెడిసిన్, ఐసిఐహెచ్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రొఫెసరు జివిఎస్ మూర్తి, కేన్సర్ల తీవ్రతనివారణ అంశంపై హైదరాబాద్‌లోని ఎంఎన్‌జె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ప్రొఫెసరు రఘునాథరావు, హైదరాబాద్ సెయింట్ థెరిసా హాస్పిటల్, ఎఎస్‌విఐఎన్‌ఎస్ హాస్పిటల్ నుంచి డి లీల హాజరవుతారని తెలిపారు. వైద్యరంగంలో ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణల వల్ల ఈ రంగం తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యాన 10 మెడికల్ కళాశాలలను ప్రైవేటు వారి చేతిలో పెట్టడం, ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో పబ్లిక్‌ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) నమూనాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆందోళనను రేకెత్తిస్తోందన్నారు. గవర్నమెంటు మెడికల్ కళాశాలల్లో సెల్ఫ్‌ఫైనాన్స్ పేరుతో 107, 108 జిఓలను తెచ్చి సగం సీట్లను అమ్ముకుంటున్నారని, ఈ పద్ధతిలో రిజర్వేషన్లు సగం తగ్గిపోతాయని రమణయ్య, కామేశ్వరరావు తెలిపారు. ఫలితంగా అణగారిన వర్గాలు, దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వర్గాల విద్యార్థులు డాక్టర్లు అయ్యే అవకాశం బాగా తగ్గిపోతుందన్నారు. ఏడాదికి రూ.15 వేలు చెల్లించాల్సిన ఫీజు సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో రూ.20 లక్షలు చెల్లించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రజారోగ్యవేదిక డిమాండ్ చేస్తోందన్నారు.

ఇప్పటికే ఫిబ్రవరి 23న బలమైన ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించామని, పలు నగరాల్లో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు సెమినార్లు నిర్వహించామన్నారు. 24న విజయవాడలో జరిగే జాతీయ సదస్సుకు నగరంలోని డాక్టర్లు, మేథావులు, ప్రజలు, విద్యార్థులు, ప్రజా సంఘాలు, వివిధ రంగాల్లోని నిష్ణాతులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని ప్రజారోగ్య వేదిక నేతలు విజ్ఞప్తి చేశారు.

# రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం

### - వైభవంగా ఉత్తరారాధన వేడుకలు - స్వామివారికి వసంతోత్సవం



పూజలందుకున్న రాఘవేంద్రస్వామి, రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న భక్తుల దృశ్యాలు

**మంత్రాలయం, ఆగస్టు12, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మహా రథోత్సవం మంగళవారం కన్నుల పండువగా జరిగింది. జయ హో... రాఘవేంద్ర నమో నమ మీ అంటూ భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. శ్రీ రాఘవేంద్రస్వామి 354వ సప్త రాత్రోత్సవాల్లో భాగంగా ఉత్తరారాధన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగం గా స్వామివారి బృందా వనానికి ఉదయం నుంచే పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, రాయర పాదపూజ, మహా మంగళహారతి తదితర పూజ లు చేశారు. అనంతరం వసంతో త్సవం నిర్వహించారు. రంగులు చల్లుకుంటూ తమ భక్తిని చాటుకున్నారు. పీఠాధిపతి భక్తులకు భవిష్యవాణి వినిపించారు. లక్షల సంఖ్యలో భక్తుల మధ్య జయహో రాఘ వేంద్ర అంటూ మహా రథోత్స వం నిర్వహించారు. ఈ రథోత్స వంలో పీఠధిపతి హెలికాప్టర్లఓ పుష్పాలను రథంపై అభిషేకిం చారు. ఉత్స వాల సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డిలు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. తరలివచ్చిన భక్తులకు శ్రీ మఠం ఆధ్వర్యంలో అన్న దానం, పార్కింగ్ సౌకర్యం, తాగునీరు, వైద్య సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో పండిత కేసరి రాజా ఎస్. గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్‌లు శ్రీనివాసరావు, సురేష్ కోణాపూర్, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనే జర్ ఐపీ నరసింహామూర్తి, పీఆర్వో వ్యాస రాజ ఆచారి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తిరుపతి స్మార్ట్‌సిటీ అభివృద్ధి బిజెపిదే!

### రూ.100కోట్లు నిధులు విడుదల చేసిన కేంద్రం

### - తిరుపతిలో బిజెపిరాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



తిరుపతిలో ఛాయ్‌పే చర్చలో బిజెపి చీఫ్ మాధవ్

**తిరుపతి రవాణా,ఆగస్ట్ 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో తిరుపతిని స్మార్ట్‌సిటీగా వంద కోట్ల రూపాయలు నిదులు విడుదల చేసి అభివృద్ధి చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని నగరాలు, పట్టణా లను పూర్తిస్థాయిలో అభివృద్ధికి మోదీ కంకణబద్దుల య్యారని అన్నారు. బిజెపి రాష్ట్రఅధ్యక్షుడుగా నియామకమైన తరు వాత మంగళవారం ఉదయం తిరుపతికి వచ్చారు. సారధ్యంయాత్రలో భాగంగా తొలుత ఛాయ్‌పే కార్యక్రమానికి తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్‌తో కలసి ఆయన ద్విచక్రవాహనంపై సాధారణ వ్యక్తిలా హాజరయ్యారు. వాకర్స్ అసోసియేషన్ నాయకులతో కలసి ఆయన ఛాయ్ తాగుతూ తిరుపతిలో సమస్యలు తెలుసుకున్నారు. తిరుపతిని కేంద్రం,బిజెపి చేసిన అభివృద్ధి గురించి చర్చించారు. రాష్ట్రంలో పార్టీ పగ్గాలు చేపట్టిన తరువాత సారథ్యం యాత్రపేరుతో ప్రధాని మోదీ స్ఫూర్తితో చేపట్టానన్నారు. ఛాయ్‌పేలో స్థానికుల నుండి సమస్యలు తెలుసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. రాష్ట్రరాజధాని అమరావతిని స్మార్ట్‌సిటీ పథకం అమలుకు కేంద్రప్రభుత్వం అనుమతిమంజూరు చేసిందన్నారు. తిరుపతిలో సాంస్కృతిక వైబవం గురించి తెలుసుకున్నారు. వాకర్స్‌కు సౌకర్యాలు కల్పించాలని బిజెపి నాయకులు, సీనియర్ సిటిజన్స్ వినతి పత్రాలు అందించారు. చాయ్‌పే చర్చలో బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, మాజీ ఎంపి డాక్టర్ వరప్రసాద్, బిజెపి నాయకులు చంద్రారెడ్డి, గుండాల గోపీనాథరెడ్డి, కోలా ఆనంద్,మునిసుబ్రమణ్యం, సైకం జయచంద్రారెడ్డి, పృథ్వీరెడ్డి, వరప్రసాద్, పొనగంటి భాస్కర్, గాలిపుష్పలత, సింగంశెట్టి సుబ్బరామయ్య, పిసి రాయల్,రాటకొండ విశ్వనాథ్, పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యతపై మోడీ చేసిన కుట్ర



మీడియాతో మాట్లాడుతున్న డాఆర్ఎస్ రత్నాకర్

**విజయవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యతపై మోడీ, బిజెపి జాతీయస్థాయిలో చేసిన అతిపెద్ద కుట్ర కు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలంటూ మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షుడు డా ఆర్ఎస్ రత్నాకర్ మాలల జాతికి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు నాటి కాంగ్రెస్ పార్టీ పంజాబ్, హర్యానాలో బీజం వేస్తే నేడు మోడీ దేశం మొత్తం అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వందలో కేవలం నలుగురుకి మాత్రమే వర్గీకరణ ఫలాలు దేశవ్యాప్తంగా వున్న 1108 కులాలకు మోడీ, అదేవిధంగా నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులలకు చంద్రబాబు, రేవంత్‌రెడి ఎలా పంచుతారని ప్రశ్నించారు. ఇది దళితుల ఐక్యతపై కుట్ర అన్నారు. చంద్రబాబు మాల సామాజికవర్గంపై పగ తీర్చుకుంటుంటే దానిపై జగనన్న ముద్దులతో సరిపెట్టేశాడు తప్ప నేటికి స్పందన కరువైందని ఇలా అన్ని రాజకీయ పార్టీలు టార్గెట్ చేసి మాలలను అణచివేస్తుంటే చెంచాగిరికి అలవాటు పడ్డ మాల ప్రజా ప్రతినిథులు నోరు మెదపకపోవడం మాల జాతి ప్రజలు గమనిస్తూనే వున్నారని హెచ్చరించారు.

## స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్రపై పోటీలు

### - 10వ తరగతి ఉర్దూ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

### - న్యాయ,మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**సచివాలయం,ఆగష్టు 12,ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య పోరాటంలోఉర్దూ భాష పాత్ర అనే అంశం పై రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో వ్యాసరచన,వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.ఆగస్టు 15వ తేది 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తున్నట్లు మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు.ఏపి ఉర్దూ అకాడమి నేతృత్వంలో రా ష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ,విద్యాశాఖల సంయుక్త నిర్వహణలో భారత స్వాతంత్ర పోరాటంలో ఉర్దూ భాష పాత్ర అంశంపై పోటీలను 13,14వ తేదీల్లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లాల మైనార్టీ సంక్షేమశాఖ అధికారులను నోడల్ అధికారులుగా నియమించి పర్యవేక్షణకు ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్ర రెండవ అధికారిక భాష ఉర్దూను ప్రోత్సహించడానికి,అభివృద్ధి చేయడానికి మైనార్టీ సంక్షేమ శాఖ అమలు చేస్తున్న కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వ్యాసరచన,వక్తృత్వ పోటీల నిర్వహణతో భాష అభివృద్ధి చెందడమే కాకుండా,ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల్లో దేశభక్తి భావాలు కూడా పెంపొందుతాయని మంత్రి ఫరూర్ పేర్కొన్నారు.కుల,మత ప్రాంతీయ భాషా బేధాలకు అతీతంగా నేడు మనం అనుభవిస్తున్నస్వేచ్ఛను స్వాతంత్రోద్యమంలో భారతీయుల ఐక్యతతో కూడిన పోరాటాలే మనందరికీ స్వాతంత్ర్య ఫలాలను అందించాయన్నారు.ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో ఉర్దూ భాష పాత్రపై వ్యాసరచన,వక్తృత్వపోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మొదటి,రెండవ,మూడవ బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## బసవ ఎక్స్‌ప్రెస్‌లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న ఆర్‌డిఎస్‌ఓ




బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేకింగ్ సిస్టమ్ చిత్రం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 12,ప్రభాతవార్త** వారం రోజుల నుంచి రైల్వే యంత్రాంగానికి విశ్రాంతి లేకుండా చేసిన బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేక్‌ప్రెషర్ డ్రాఫ్ట్ సమస్యను రైలు యాంత్రిక, సాంకేతిక లోపాలను గుర్తించేందుకు లక్నోలోని రీసెర్చ్ డిజైన్డ్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్(ఆర్‌డిఎస్‌ఓ) రంగంలోకి దిగింది. రాయలసీమ జిల్లాల మీదుగా మైసూర్-బాగల్‌కోట్-మైసూరు మధ్య తిరిగే 17307/08 బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడిన యాంత్రిక, సాంకేతిక సమస్యల కారణంగా గత వారం రోజులుగా ఈ నెల 5వ తేదీ నుండి రైల్వే యంత్రాంగానికి ముఖ్యంగా యాంత్రిక విభాగానికి అంతుబట్టని సమస్యగా మారింది. బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేకింగ్‌లో లోపంలో బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్ రేక్‌ను రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాలతో హుబ్లీ డివిజన్ కోచింగ్ డిపోకు తరలించారు. జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక,సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన లింక్ హాఫ్ మెన్ బుష్(ఎల్ఎహెచ్‌బి) బోగీలు కలిగిన బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్‌లో 50కి.మీల వేగానికి చేరుకోగానే బ్రేక్ షెఫర్డ్ డ్రాప్ కావడం రైలు మొరాయించడం/ఆగిపోవడం సమస్యలతో ప్రయాణికులు, రైల్వే సిబ్బంది పడ్డ ఇబ్బందులు వర్ణణాతీతం. రైల్వే అధికార యంత్రాంగం ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో బోర్డు ఆదేశాల మేరకు లక్నోలోని ఆర్‌డిఎస్‌ఓ కోచింగ్ డైరెక్టర్, డైరెక్టరేట్ బృందం బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేకింగ్ విధానంలో ఏర్పడిన లోపాన్ని గుర్తించే పనిలో పడ్డారు. ఇందులో భాగంగా సోమవారం నైరుతి రైల్వే హుబ్లీ కోచింగ్ డిపోలో బసవ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 21ఎల్‌హెచ్‌బి బోగీల ఫార్మేషన్ బ్రేకింగ్ విధానంలో బ్రేకింగ్ కంట్రోల్ ప్యానెల్, పైప్‌లైన్లు,బ్రేక్‌ప్రెషర్,ఎఫ్‌పి,బ్రేకింగ్ డిస్క్‌లను,అలారం చైన్ పుల్లింగ్(ఏసిపి),ఫేయిలూర్ ఇండక్షన్ బ్రేక్ అప్లికేషన్(ఫిబా),ఫైర్ డిడక్షన్ యూనిట్(ఎఫ్‌డియు),బ్రేక్ అగ్జిలేటర్ యూనిట్(బిఏసి), ఏఎల్‌పి/టీఎంఆర్ ఎమర్జెన్సీ,ఎయిర్ సప్లై యూనిట్(ఏఎస్‌పి) వంటి కీలక విషయాల పనితీరును ఇప్పటికే గుంతకల్లు రైల్వే డివిజన్ సిబ్బంది శ్రమించిన ఫలితం లేకపోయింది. ప్రస్తుతం హుబ్లీ కోచింగ్ డిపోలో బసవ ఎక్స్‌ప్రెస్ రైలు రేక్‌ను ఆర్‌డిఎస్‌ఓ కోచింగ్ డైరెక్టర్,డైరెక్టరేట్ బృందం,హుబ్లీ సిఅండ్‌డబ్ల్యూ అధికారులు, నిపుణులైన స్కిల్డ్ ఆర్టిజాన్‌లు టెక్నీషియన్స్ సిబ్బంది రైలులో ఏర్పడిన లోపాన్ని గుర్తించేందుకు బోగీల వారిగా శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు.

## అమరావతిలో నేడు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి శంకుస్థాపన

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతిలో బసవతారకం ఆసుపత్రికి 21 ఎకరాల కేటాయింపు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరుకానున్న బాలకృష్ణ, కుటుంబ సభ్యులు తొలి దశలో 300 పడకల సామర్థంలో ఆసుపత్రి నిర్మాణం అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. తుళ్లూరు అనంతవరం గ్రామాల మధ్య ఈ ఆసుపత్రిని నిర్మించబోతున్నారు. బసవతారకం ఆసుపత్రి కోసం 21 ఎకరాల భూమిని సీఆర్డీయే కేటాయించింది. రేపు ఉదయం 9.30 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ఎమ్మెల్యే, బసవతారకం ఆసుపత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ, కుటుంబ సభ్యులు హాజరుకానున్నారు. అమరావతి బసవతారకం ఆసుపత్రిని తొలి దశలో 300 పడకల సామర్థంతో నిర్మించనున్నట్టు సమాచారం. ఆ తర్వాత దీన్ని వెయ్యి పడకలకు విస్తరించనున్నారు. వాస్తవానికి 201419 మధ్య కాలంలోనే అమరావతిలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి అడుగులు పడ్డాయి. అప్పట్లోనే ప్రభుత్వం ఆసుపత్రికి భూమిని కేటాయించింది. అయితే 2019లో వైసీపీ విజయం సాధించడంతో ఆసుపత్రి నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. ఇప్పుడు మరోసారి ప్రభుత్వం స్థలం కేటాయించడంతో... ఆసుపత్రి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని భావిస్తున్నారు.

# దేశ రక్షణలో సైనికుల సేవలు మరువలేం

### - హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్



:మాజీ సైనికుల సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన సదస్సులో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:**దేశ రక్షణలో సైనికుల సేవలు మరువలేమని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ అన్నారు. మాజీ సైనికోద్యోగులకు డ్రోన్ల వినియోగంతో మరోసారి దేశానికి, సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ తెలిపారు. మంగళవారం హోటల్ మినర్వాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ హాజరయ్యారు.జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ మాట్లాడుతూ దేశానికి సేవలు అందించిన మాజీ సైనికోద్యోగులు డ్రోన్ల వినియోగంతో మరోసారి సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందన్నారు. దీని ద్వారా వాళ్ళ ఉపాధి పొందుతూ కొద్దిమందికి స్వయం ఉపాధి అవకాశాలను కూడా కల్పించవచ్చొన్నారు. రాష్ట్రప్రభుత్వంలో సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉందని, మాజీ సైనికోద్యోగులకు ఎంతో సేవలు అందిస్తుందన్నారు. అంతేకాకుండా వారికి ఇంకా ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనాఉందన్నారు. దేశ రక్షణకు పాటుపడిన వారికి ఎన్ని అవకాశాలు కల్పించినా తక్కువేనన్నారు. డ్రోన్ల వినియోగంలో కోరమాండల్ కల్పిస్తున్న అవకాశాలను వారు ఉపయోగించుకోవాలని, ఇది ఆరంభం మాత్రమేనన్నారు.

కోరమాండల్ కంపెనీ, మాజీ సైనికోద్యోగులు ఇద్దరూ దీన్ని ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాధారిత రాష్ట్రమని రైతులు ఎరువులు, పురుగు మందుల వినియోగానికి డ్రోన్ల ద్వారా స్ప్రే చేయడంతో తక్కువ సమయంలో పని పూర్తి చేయవచ్చన్నారు.

## రాష్ట్రంలో మద్యం దుకాణాలకు అనుసంధానంగా పర్మిట్ రూమ్‌లు

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మద్యపాన ప్రియులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీ ఎక్సైజ్ రూల్స్ 2024ను సవరణ చేస్తూ.. ఏపీలో పర్మిట్ రూమ్‌లు అనుమతించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ మీనా జీవో ఎంఎస్ నెంబర్ 273కి అనుమతించింది. పర్మిట్ రూమ్‌కు సంబంధించి నియమ నిబంధనలను ఉత్తర్వుల్లో వెల్లడించింది.మద్యం దుకాణాలకు అనుసంధానంగా గదులు లేకపోవడంతో మద్యం ప్రియులు రోడ్లపై చేరి అల్లరు చేస్తున్నారు.అనేక సమస్యలు సృష్టిస్తున్నారు.ఈ క్రమంలో ప్రభుత్వం పర్మిట్ రూమ్‌లకు అనుమతినిచ్చింది.

## ఆశా వర్కర్లకు 6 నెలలు ప్రసూతి సెలవులు

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి :** ఆశా వర్కర్లకు సంబంధించి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఆశా వర్కర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం మూడు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. తాజాగా ప్రభుత్వం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. మొదటి రెండు ప్రసవాల కోసం 180 రోజులు (6 నెలలు) పూర్తి జీతంతో ప్రసూతి సెలవులు ప్రకటించింది. ఆశా వర్కర్ గా పనిచేయడానికి గరిష్ట వయసు 62 సంవత్సరాలుగా నిర్ణయించింది. సంవత్సరానికి నెలవారీ గౌరవ వేతనం 50 శాతం అంటే రూ.5,000 చెల్లింపు చేపట్టనుంది. గరిష్టంగా మొత్తం 1,50,000 వరకు చెల్లింపు చేపట్టనుంది. రిటైర్మెంట్ తరువాత ఆర్థిక భద్రత ఉద్దేశంగా ప్రభుత్వం నిర్ణయం.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

"e"-Procurement Tender Notice

The VMRDA Visakhapatnam invites RFP Bids on "e" Procurement Platform for following works

| Name of the Project | Tender Notice Nos | Last Date |
|---|---|---|
| Development of the Land Parcel Located in Madhurawada Heights, Visakhapatnam on Area-Share Model through PPP Mode. | 34/2025-26/ CE/SE-I/EE-I/ VMRDA Dt: 08-08-2025 | 09-09-2025 03.00 PM |

For further details please logon to www.apeprocurement.gov.in METROPOLITAN COMMISSIONER, VMRDA

చేయకుండానే చేశాననేవాడు అధముడు, కొద్దిగా చేసి కొండంత చేశానని చెప్పేవాడు గర్వపోతు. ఎంతో చేసి కొంచెమే చేశానని చెప్పేవాడు సజ్జనుడు.

-ఆది శంకరాచార్యులు

# బురద వరద!

వానొచ్చే.. వరదొచ్చే.. కాదు కాదు ఈసారి బురదను కూడా వెంటబెట్టుకొని వచ్చింది. ఏదో ఉత్తరాఖండ్‌లో పెద్దఎత్తున వరద బురదను కూడా తీసుకొచ్చింది. ఎన్నో ప్రాంతాలను ముంచెత్తింది. ఎన్నో జీవితాలను అతలాకుతలం చేసిందని పత్రికల నిండా వార్తలే. ఎన్నో ప్రత్యక్ష కథనాలూ చూశాం. కాగా ఇప్పుడు హైదరాబాద్‌లో కూడా కుండపోత వర్షాలకు బురద కొట్టుకొని వచ్చిందని కొన్ని ప్రాంతాల వార్తా కథనాలు. ఉత్తరాఖండ్‌లో బురద పొంగి పొర్లటానికి అక్కడ క్లౌడ్‌బరస్ట్ వల్లనే అలా జరిగిందని వాతావరణ శాస్త్రజ్ఞులు ముందే చెప్పారు. అలాగే జరిగింది. కాగా హైదరాబాద్‌లో కూడా ఆది,సోమవారాల్లో కురిసిన భారీ వర్ష తదనంతర పరిస్థితులను చూసి ఇక్కడా క్లౌడ్ బరస్ట్ జరిగిందని నగరవాసులు చర్చించుకుంటున్నారు. చిన్నపాటి వర్షానికే జంటనగరాల్లో మురికి కాల్వలు పొంగుతాయి. చెరువులన్నీ నిండుతాయి.లోతట్టు ప్రాంతాలూ మునుగుతాయి. భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ గురించి పలుసార్లు అనుకుంటాంగానీ హైదరాబాద్ అనగానే చెరువులే కదా? అందుచేత నీరు నిండిపొర్లుతున్నప్పుడు కొద్దిసేపు నీరు రోడ్ల మీద నిల్వ ఉండడం వాన ప్రక్రియే. జంట నగరాల్లో వరదనీరు సాఫీగా వెళ్లే మార్గాలు లేకనే రోడ్ల మీద 3,4 అడుగుల మేరకు నీరుతో నిండిపోతోంది. గొలుసుకట్టు చెరువులునూ నీటి ప్రవాహానికి ఆటంకం వలన కూడా రోడ్ల మీద నీళ్లు ఎక్కువసేపు నిలిచిపోతున్నాయి. దీని కారణంగానే నాలాల్లోకి త్వరత్వరగా నీరు తీసుకోలేకపోవడమే భారీ వర్షాలనంతరం జనజీవనానికి అడ్డంకులు ఏర్పరుస్తోంది. వందేళ్లలో మూసీ ఆక్రమణలు ఇంతింత కాదు. అవి కూడా వరద కాల్వల్లో ఏటా పూడిక తీయలేకపోవడమూ భాగ్యనగరానికి ముప్పే! వరద నీరు ఇంకే ఇంకుడు గుంతలే ప్రతి ఇంటికి శ్రీరామరక్ష. అయినా ఈసారి వచ్చిన వర్షాలు ఆగమాగం చేస్తున్నాయి. వారం పదిహేను రోజులుగా దేశమంతటా ఇదే పరిస్థితి. వరుణుడు విరుచుకుపడ్డాడనే అనుకుంటున్నాం. కానీ ఇప్పటి వానలు కర్షకుడికి హర్షం తెప్పించేవే. నిన్న మొన్నటి వర్షాలకు నగరం చిగురుటాకులా వణికిపోయింది. జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. అపార్టుమెంట్ల సెల్లార్లన్నీ చెరువుల్ని తలపిస్తున్నాయి. నాలాలు నోర్లు తెరుచుకున్నాయి. డ్రెయినేజీల మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లాయి. కార్లు, స్కూటర్ల వంటి వాహనాలు వరద నీటిలో మునిగాయి. కొట్టుకుపోయి అల్లంత దూరానికి వెళ్లిపోయాయి. ఇవన్నీ వానొచ్చినప్పుడల్లా ప్రత్యక్షమయ్యే దృశ్యాలు.గోదావరి పొంగినప్పుడు మాత్రమే వరద, బురద దృశ్యాలు తలపిస్తాయి.అప్పుడు కూడా వరద ముందొచ్చి బురద తర్వాత చేరుతుంది. నీరు ఇంకిపోయినప్పుడు మాత్రమే బురదపైకి పేరుకుపోయి కాళ్లకు అడ్డం పడుతుంది. కానీ మొన్న ఉత్తరాఖండ్‌లో ధరాలీ గ్రామం ఉత్తరకాశీలో కురిసిన కుండపోత వానలు,కొండచరియలు విరిగిపడన ఘటనల్లో చిక్కుకున్న వారిని స్నైపర్ శునకాలు, డ్రోన్లు వెంటవెంటనే రంగంలోకి దిగి దాదాపు 650 మందిని చావుకు దూరంగా తీసుకొచ్చాయి. ఆగ్రామం సగానికి సగంబురదలో కూరుకుపోయింది.అడుగు తీసి అడుగువేయగల సత్తా లేని పరిస్థితి ఏర్పడింది. మానవాళి ఇలాంటి ప్రత్యేక పరిస్థితులు చవిచూసిన సందర్భాలన్నీ చేదు అనుభవాలే. ఇవి తర్వాతి తరానికి మార్గదర్శకాలు కావాలి. ఇలాంటి సూచనలు పాటిస్తే ప్రకృతి విలయాల్లో ప్రమాదాలొచ్చినప్పుడు చాకచక్యంగా బయటపడొచ్చు. ధరాలీ గ్రామంలో పలు ప్రాంతాల్లో భారీగా 7,8 అడుగుల మేర బురద, రాళ్లు పేరుకుపోయాయి. వరదొచ్చి వారం రోజులైనా తేరుకోలేదు. ఇవన్నీ ఇలా ఉంటే మరో 3,4రోజులు భారీ వర్షాలను తట్టుకోవాల్సి ఉంటుందని స్థానిక వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజాగా పశ్చిమ మధ్య బంగాళాఖాతం, సమీప ప్రాంతంలో ఈనెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు ఉండనే ఉన్నాయి. ప్రస్తుతం తూర్పు ఆగ్నేయదిశలో ఈశాన్య బంగాళాఖాతం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోంది.మరోవైపు దక్షిణ ఆంధ్రకోస్తా తీరం వద్ద సగటు సముద్ర మట్టం నుంచి 3 కి.మీలోపు మధ్య భాగాన ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈనేపథ్యంలో వాతావరణంలో ఏర్పడిన మార్పులు, మరికొద్ది రోజులు జనజీవనాన్ని భయభ్రాంతులు చేస్తాయి.మరో ఐదురోజులు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశంఉందని వాతావరణ కేంద్రాలు హెచ్చరిస్తున్నాయి. ఉరుములు, మెరుపులు, పిడుగులు,ఈదురు గాలులు ఇవన్నీసామాన్య ప్రజానీకా నికి అవరోధాలుకల్పించేవే. గతంకన్నా ఇప్పుడు తేడాగా భారీ వర్షసూచనలకు కొనసాగింపుగా అత్యవసరం అయితేనే బయటకు రావాలని మధ్యాహ్నం మూడుగంటల్లోగా ఇళ్లకుచేరుకోవాలని హెచ్చరికలు చేస్తున్నారు. ఇదంతా వర్ష తీవ్రతను తెలుపుతున్నాయి. వానలు, వరదలు, సునామీలు, తుఫానులు, వాయుగుండాలు, భూప్రకంపనలు, వంటి అన్నిరకాల ప్రకృతి బీభత్సాలను చవిచూసిన జనానికి కొత్తగా వరద వెంట తెచ్చిన బురదల గురించి తెలుసుకోవాల్సి వచ్చింది. ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాల్లో చాలా ప్రాంతాల్లో వర్షాభావం ఉన్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు వార్తలందాయి. సాధారణంగా ఈ యేడాది నైరుతి రుతుపవనాలు మాటతప్పి ముందస్తుగానే వచ్చేశాయి. అయినా ఎండలు మండే సమయంలో వర్షాలు, వర్షాలు కురిసే సమయంలో రైతుకుపనిలేకుండా పోయింది. ముఖ్యంగా రాయలసీమలోనూ, ఉత్తరాంధ్ర వర్షాభావం ఉంది. రుతుపవనాల సీజన్‌లో విశాఖపట్నం జిల్లాలో 38.9 శాతమే వర్షం కురిసింది. ఆ ప్రాంత రైతుకు మాత్రమూ సరిపోదు.

కొంత మందిని అదృష్టం వరిస్తుంది. చిత్రమేమిటంటే వారెప్పుడూ అదృష్టంపై ఆధారపడే వారు కాదు.



ఫ్రాంక్లిన్

సాధన లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ల కోసం వెతకడం వంటిది.



విశ్వేశ్వరయ్య

# ప్రజావాక్కు



### మాతృభాషలో విద్యకు ప్రాధాన్యం

భారత విద్యావ్యవస్థలో రోటు లెర్నింగ్ పద్ధతి ఇంకా ప్రబలంగా ఉంది. విద్యార్థులు పాఠ్యాంశాలను కంఠస్థం చేయడంలోనే పరిమితం అవ్వడంతో,వారి ఆలోచనాశక్తి, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు పరిమితమవుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు సృజనాత్మకత, లేటరల్ థింకింగ్, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి అత్యవసరం. విద్య పరీక్షల మార్కులకు మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థులమేధోవికాసానికి దోహదపడేలాఉండాలి. ప్రపంచంలోని ఉత్తమ విద్యావిధానాలు వ్యక్తిత్వ వికాసం, స్వతంత్ర ఆలోచన, సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇస్తున్నాయి.భారతవిద్యలో కూడా ఇలాంటి మార్పులు అవసరం. పాఠ్యాంశాల్లో సృజనాత్మక ప్రాజెక్టులు, ఆవిష్కరణాత్మక పనులు, సమస్యల పరిష్కారంపై ఆధారపడి ఉన్న కార్యకలాపాలు ఉండాలి. పుస్తకాలతో పాటు ప్రాక్టికల్ అనుభవం ఇవ్వడం ద్వారా నేర్చుకున్న విషయాలను జీవితంలో అన్వయించగలిగే సామర్థ్యం పెరుగుతుంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రమాదం అంచుల్లో దేశ సంస్కృతి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కంపు అన్నిదేశాలకు వెదజల్లుతూ ఉన్నది.అదానీని కాపాడ్డానికి మోడీజీమనల్ని మాయ చేస్తున్నారని ఒక దుష్ప్రచారం జరుగుతూ ఉన్నది. ప్రపంచంలో తెలివైన ప్రజలు అమెరికాలో స్వేచ్ఛ విహంగంలో కొత్త ప్రపంచంలో జీవిస్తూ ఉన్నారు. అన్ని దేశాల ప్రజలను శాసిస్తూఉన్నారు.అందులో అనుమానం ఏమీలేదు. సమానత్వం స్వేచ్ఛ ఒక ఒరలో ఇమిడేవి కావు. సమానత్వం సాధించడానికి స్వేచ్ఛను అడ్డుకోవాలి.అది కొంత వరకు అవసరమే కానీ మితిమీరిన స్వేచ్ఛ ప్రమాదం. ఆప్రమాదం అంచుల్లోసంస్కృతి సంప్రదాయాలున్నాయి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### కుంటలను తవ్వించాలి

వర్షాలు పడుతున్నాయి. ఈసంవత్సరం 25శాతం తక్కువ వర్షపాతం ఇప్పటి దాకా నమోదు అయిన నేపథ్యంలో ఇప్పుడు మగ పుగాలో అల్పపీడనం వల్ల వర్షపాతం పెరుగుతుంది అని వార్తలు వస్తున్న నేపథ్యంలో నీటిని ఒడిసి పట్టే చర్యలు చేపట్టాలి. 11వ శతాబ్దంలోనే 75వేల చెరువులు తవ్విన కాకతీయుల వారసత్వాన్ని ఇప్పటికైనా కొనసాగించాలి.

- భారత అవినాష్, జనగామ

### దుర్మార్గపు ఆలోచనలు మానాలి

పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీమ్ మనీర్ అమెరికా నుంచి భారత్ పై అణుబాంబులేసి నాశనంచేస్తామని ప్రగల్భాలు పలకడం ట్రంప్‌ను సంతోష పరచడానికా లేక భారత్‌ను భయ పెట్టడానికా? భారత్‌ను మెరిసే మెర్సిడెస్ గా పొగుడుతూ ఫెరారిలా అమిత వేగంగా పరిగెత్తేకారులా భావిస్తూ పాక్‌ను రాళ్ల రప్పలతో నిండిన చెత్తను మోసే భారీ ట్రక్కుగా పేర్కొంటూ దీనితో ఆ కారుని గుద్దితే తుక్కు తుక్కు అవుతుందని ఓ ఛండాలపు ఉదాహరణతో పోల్చడం ఆయన తన మనోగతాన్ని వెళ్లగక్కాడు. పాక్ ట్రక్కు ఎప్పటికి ఫెరారీ కారు వేగాన్ని అందుకోలేదు. పెహల్గామ్ క్రూర దాడిలా రాంగ్ రూట్‌లో వచ్చి ఫెరారీని ఢీకొట్టాలి. అదే జరిగితే ఆపరేషన్ సిందూర్‌కు పదింతలపైన అనుభవించక తప్పదు. ఈ ప్రేలాపలన్నీ ట్రంప్ అండదండలతో వాగినవని అందరికి తెలుసు. మేం మునిగితే సగం ప్రపంచాన్ని మాతో తీసుకెళ్తాం అన్న దుర్మార్గపు ఆలోచనను అన్ని దేశాలు తీవ్రంగా ఖండించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఆంగ్ల భాషతో ఉపయోగం

ప్రభుత్వ కార్యాలయాల్లో బ్యాంకుల్లో ఏ చిన్న అప్లికేషన్ పూర్తి చేయాలన్నాకాస్తోకూస్తో ఆంగ్లభాషతో పరిచయం ఉండి తీరాలి. లేకుంటే అప్లికేషన్‌లో ఉన్న వివరాలు అర్థంకాక తికమక పడటం పక్కన ఉన్నవారి సహాయం అర్థించడం జరుగుతుంది. అయితే ఒక్కబ్యాంకులు,ఆఫీసుల్లోనేకాదు ప్రతిచోటా ఆంగ్లభాష ఉపయోగంలో ఉంది. ఈ భాష ప్రపంచమంతా వ్యాపించి ఉంది.అన్ని దేశాల ప్రజలు ఆంగ్లభాషను మాట్లాడతారు. ఆంగ్ల భాషను కొందరు చులకన చేస్తున్నారు. పరాయి భాష, విదేశీ భాష అని తీసి పారేస్తున్నారు. ఇది చాలా తప్పు. ఆంగ్ల భాషా పరిజ్ఞానం ఎంత ఎక్కువగా ఉంటే అంత మంచిది. ప్రాంతీయ భాషలు ఆయా రాష్ట్రాలకే పరిమితమై ఉంటాయి.

- మిథునం, హైదరాబాద్

### గురుకులాలకు ప్రభుత్వ సెలవులు ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్రంలోనిఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ గురుకులాలకు ప్రభుత్వ సెలవులను తప్పనిసరిగా వర్తింపజేయాలి. టీచర్స్, లెక్చరర్స్ నైట్ స్టడీ ,హాలిడే డ్యూటీలు చేయడం వలన నిత్యం గురుకులాలలో సొంత పనులు చేయలేకపోతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన క్యాజువల్ సెలవులు, ఆప్షనల్ సెలవులు, ఆన్యూటీ సెలవులు తప్పకుండా వినియోగించుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'బ్రిక్స్'తో బహుళ ధృవ ప్రపంచం సాధ్యమా?

**ముడి చమురును ఇతర దేశాలకు సరఫరా చేయడంలో రష్యా ప్రధాన పాత్ర వహిస్తున్నది. సోవియట్ యూని యన్ మనుగడలో ఉన్నప్పుడు,అమెరికా వైపు కొన్నిదేశాలు, సోవియట్ వైపు మరికొన్ని దేశాలు మద్దతుగా నిలబడేవి. అప్పట్లో ద్విధృవ ప్రపంచం అస్థిత్వంలో ఉండేది. ఇరు అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం(కోల్డ్‌వార్) కొనసాగేది. సోవియట్ యూనియన్ పతనం తర్వాత అమెరికా సారథ్యంలో ఏకధృవ ప్రపంచం (యూనీ పోలార్ వరల్డ్) ఏర్పడింది. రష్యా ఎప్పుడూ భారత్‌కు అండగా ఉంటూ నిజమైన స్నేహానికి దర్పణంగా నిలిచింది. చైనా, భారత్‌లు చాలాకాలం మిత్రదేశాలుగా చెలామణి కాబడ్డాయి. అయితే 1962లో జరిగిన భారత్, చైనా యుద్ధం కారణంగా ఇరు దేశాలు కత్తులు దూసుకుంటున్నాయి. ఇప్పటికైనా చైనా వైఖరి మారి, భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలపై అనవసర వివాదానికి స్వస్తిచెబితే ఇండో, చైనాలు ప్రపంచంలో బలమైన దేశాలుగా ఏర్పడి అమెరికా ఆధిపత్యానికి చరమగీతం పలకవచ్చు. అయితే ఇది సాధ్యమా? చైనా ఇందుకు సహకరిస్తుందా? రష్యా చొరవ తీసుకుని భారత్, చైనాల మధ్య సయోధ్య కుదుర్చుతుందా? వేచి చూడాలి.**



సుంకవల్లి సత్తిరాజు

అమెరికా ఫస్ట్,మేక్ అమెరికా గ్రేట్ అండ్ గ్లోరియస్ అగైన్ అంటూ అధ్యక్ష ఎన్నికల సందర్భంగా ప్రచారం చేసిన ట్రంప్ అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టిన తర్వాత, అందుకోసం విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇందుకోసం ట్రంప్ ఎంచుకున్న మార్గం అనైతికంగా, అనుచితంగా ఉంది. ఇతర దేశాలను వాణిజ్య సుంకాల పేరుతో భయపెట్టి, లాభపడాలనుకోవడం హర్షించదగ్గ పరిణామం కాదు. ఇటీవలి కాలంలో ట్రంప్‌లో కాఠిన్యం పెరిగిపోతున్నది. తన విజయానికి బాటలు వేసిన ఎలాన్ మస్క్‌ను సాగనంపడం, భారత్ వంటి మిత్ర దేశాలను దూరం చేసుకోవడం, పాక్‌కు మద్దతుగా మాట్లాడడం ట్రంప్ దిగజారుడుతనాన్ని ప్రస్ఫుటం చేస్తున్నది. ఇప్పటికే పలు దేశాలు అమెరికా ధోరణి నచ్చక ఎదురు తిరుగుతున్నాయి. ప్రపంచ వాణిజ్య నిబంధనలకు వ్యతిరేకంగా భారత్ పై అమెరికా వాణిజ్య పరమైన యుద్ధానికి దిగడం తగని పని. ఈ కారణంగానే బ్రిక్స్‌దేశాలు అమెరికా అహంభావంపై సమరనాదం మోగించడానికి సిద్ధమోతున్న సూచనలు గోచరిస్తున్నాయి. అమెరికా ఆధిపత్యానికి బ్రిక్స్‌దేశాలు చెల్లు చీటీ ఇవ్వనున్నాయా? అనే మాటకు అవుననే సమాధానం వస్తుంది. ట్రంప్ మొండితనం, భారత్ పట్ల అర్థం లేని అసూయ చివరికి ప్రపంచంలో అమెరికా స్థానాన్ని అధఃపాతాళానికి దిగజార్చే విధంగా ఉంది. బ్రిక్స్ దేశాలు అమెరికా వాణిజ్య సుంకాలపై, ట్రంప్ దుందుడుకు ధోరణిపై ద్వంద్వ ప్రమాణాలపై ఐక్యంగా పోరాడే అవకాశాలున్నాయి. త్వరలో భారత ప్రధాని మోడీ చైనా పర్యటనకు వెళ్లనున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ సందర్శనకు రానున్నారు. ఇప్పటికే బ్రెజిల్‌తో భారత్ ద్వైపాక్షిక,వాణిజ్య సంబంధాలు నెలకొల్పుకున్నది. అమెరికా డాలర్ ప్రపంచాన్ని శాసిస్తున్న వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో బ్రిక్స్ దేశాలు డాలర్‌కు ప్రత్యామ్నాయంగా నూతన కరెన్సీ రూపొందించుకోవాలని గతంలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్ సూచించారు. అయితే బ్రిక్స్ దేశాల పట్ల ట్రంప్ అక్కసు వెళ్లగక్కుతూ ప్రతీకార సుంకాలు విధిస్తానని గతంలోనే ప్రకటించారు. ఇప్పుడు భారత్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడానికి ప్రతీకార సుంకాలను విధించడం అర్థరహితం. ట్రంప్ చర్యల వలన భారత్ కొంతవరకు వాణిజ్య పరంగా, ఆర్థిక పరంగా దెబ్బతినే అవకాశాలు లేకపోలేదు. అమెరికా టారిఫ్‌ల వలన భారత్‌లో ఫార్మా, ఆక్వా, ఎలక్ట్రానిక్ రంగంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశముంది. భారతదేశం అమెరికాకు సుమారు 90బిలియన్ డాలర్ల వస్తువులను ఎగుమతి చేస్తున్నది. అల్యూమినియం, ఆభరణాలు, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువులు, బాసుమతి బియ్యం, దుస్తులు మొదలైనవి వీటిలో ఉన్నాయి. అమెరికాకు భారత్ సుమారు 8 లక్షల కోట్ల వస్తూత్పత్తులు,సేవలను అందిస్తున్నది. యూరోపియన్ దేశాలతో పాటు యు.కె, పాకిస్థాన్ వంటి దేశాలకు అమెరికా తక్కువ సుంకాలతో వస్తువులను అందిస్తున్నది. అమెరికా దేశానికి పెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌పై ట్రంప్ నిర్దాక్షిణ్యంగా సుంకాలు విధించడం అసమంజసం. అయితే ట్రంప్ దుందుడుకుచర్యలతో అమెరికా కూడా తీవ్రంగా నష్టపోయే అవకాశాలున్నాయి. అమెరికా ఆర్థికవ్యవస్థలో భారత్ కీలక పాత్ర వహిస్తున్నది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ముందు అతి తక్కువ శాతం ముడి చమురును రష్యానుండి భారత్ దిగుమతి చేసేది. అయితే రష్యా,ఉక్రెయిన్ యుద్ధం వలన ప్రపంచంలో చమురు కొరత ఏర్పడింది. ఆర్థిక మాంద్యం తాండవించింది. ఈ పరిణామాలను గమనించిన భారత్,రష్యా నుండి భారీగా ముడిచమురు దిగుమతి చేసుకుని,శుద్ధిచేసి పశ్చిమ దేశాలకు విక్రయిస్తున్నది. చైనా,టర్కీ దేశాలు కూడా రష్యా నుండి చమురు దిగుమతులు చేసుకుంటున్నాయి. ఏ దేశంపైన విధించని టారిఫ్‌లనుఅమెరికా భారత్‌పై విధించడం క్షంతవ్యం కాదు. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ తన ఆర్థిక, వాణిజ్య వ్యూహాలకు పదును పెట్టాలి. చైనా, రష్యాలతో వ్యూహాత్మక రక్షణ, వాణిజ్య,ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచుకోవాలి. భారత్,రష్యా,చైనాలు ఏకమైతే బహుళ ధృవ ప్రపంచాన్ని ఆవిష్కరించవచ్చు. గాల్వాన్ సంఘటన జరిగిన సుదీర్ఘ విరామం తర్వాత మోడీ చైనాలో పర్యటించడం షాంఘై కో ఆపరేషన్‌సదస్సు సందర్భంగా జిన్‌పింగ్, మోడీ, పుతిన్‌ల మధ్య వాణిజ్య పరమైన సంభాషణలు జరగబోవడం హర్షదాయకం. రష్యా ఇండియా, చైనాలు కలిసికట్టుగా ఉంటే అమెరికా సారథ్యంలోని ఏక ధృవ ప్రపంచం అంతమై మల్టీ పోలార్ ఆర్డర్‌కు దారితీయవచ్చు. బ్రిక్స్ కూటమి బలపడవచ్చు. వైజ్ఞానిక, వాణిజ్య, సాంస్కృతిక, రాజకీయ సంబంధాలను మెరుగుపరచుకుని, తమ తమ ఆర్థిక వ్యవస్థలను పటిష్టం చేసుకోవడానికి, శాంతి సుస్థిరతలకు నెలకొల్పుకోవడానికి, బహుళ ధృవప్రపంచ నిర్మాణానికి బ్రిక్స్‌దేశాలు పనిచేయాలి.బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలతో ఏర్పడిన బ్రిక్ సౌత్ ఆఫ్రికా రాకతో బ్రిక్స్‌గా మారింది. ఈజిప్టు, ఇతియోపియా, ఇరాన్, ఇండోనేషియా, సౌదీ అరేబియా, యు.ఏ.ఇ లతో కలిసి ప్రస్తుతం బ్రిక్స్ కూటమిలో 11 దేశాలున్నాయి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైనప్పటికీ, ఇప్పటికీ రష్యా అగ్రదేశంగా కొనసాగుతున్నది. ఆయుధ పరంగాను, సాంకేతిక పరంగాను, ఇతర రంగాలలోను రష్యా శక్తిసంపన్నమైన దేశం. ముడి చమురును ఇతర దేశాలకు సరఫరా చేయడంలో రష్యా ప్రధాన పాత్ర వహిస్తున్నది. సోవియట్ యూనియన్ మనుగడలో ఉన్నప్పుడు,అమెరికా వైపు కొన్నిదేశాలు, సోవియట్ వైపు మరికొన్ని దేశాలు మద్దతుగా నిలబడేవి. అప్పట్లో ద్విధృవ ప్రపంచం అస్థిత్వంలో ఉండేది. ఇరు అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం(కోల్డ్‌వార్) కొనసాగేది. సోవియట్ యూనియన్ పతనం తర్వాత అమెరికా సారథ్యంలో ఏకధృవ ప్రపంచం (యూనీ పోలార్ వరల్డ్) ఏర్పడింది. రష్యా ఎప్పుడూ భారత్‌కు అండగా ఉంటూ నిజమైన స్నేహానికి దర్పణంగా నిలిచింది. చైనా, భారత్‌లు చాలాకాలం మిత్రదేశాలుగా చెలామణి కాబడ్డాయి. అయితే 1962లో జరిగిన భారత్, చైనా యుద్ధం కారణంగా ఇరు దేశాలు కత్తులు దూసుకుంటున్నాయి. ఇప్పటికైనా చైనా వైఖరి మారి, భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలపై అనవసర వివాదానికి స్వస్తిచెబితే ఇండో, చైనాలు ప్రపంచంలో బలమైన దేశాలుగా ఏర్పడి అమెరికా ఆధిపత్యానికి చరమగీతం పలకవచ్చు. అయితే ఇది సాధ్యమా? చైనా ఇందుకు సహకరిస్తుందా? రష్యా చొరవ తీసుకుని భారత్, చైనాల మధ్య సయోధ్య కుదుర్చుతుందా? వేచి చూడాలి. •



# వేతన జీవుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం!

తరిగోపుల నారాయణస్వామి

ఆంధ్రప్రదేశ్‌లో వేతన జీవుల పరిస్థితి ఏ ప్రభుత్వంలోనూ పెద్దగా మారలేదు. గత ప్రభుత్వ కాలంలోనూ, తాజాగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలోనూ ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు యథాతథంగానే కొనసాగుతున్నాయి. ముఖ్యంగా వేతన సవరణ, కరువు భత్యం విషయాల్లో ప్రభుత్వ వైఖరి నిరాశ కలిగిస్తోంది. గత ప్రభుత్వం అమలు చేసిన వేతన సవరణ పద్ధతి ఉద్యోగులకు ఎలాంటి ఆర్థిక లాభం ఇవ్వలేకపోయింది. వాస్తవానికి, ధరల పెరుగుదలతో పోలిస్తే వేతనాలు పెరగాల్సిన చోట, పెరుగుదల గణనీయంగా తక్కువగా ఉండటంతో ఉద్యోగుల కొనుగోలు శక్తి తగ్గిపోయింది. ఈ పరిస్థితి వేతన జీవుల దైనందిన జీవితంలో మరింత ఆర్థిక ఒత్తిడిని తెచ్చింది. కేంద్ర ప్రభుత్వం, ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కరువు భత్యం పెంచి, ఉద్యోగులకు అందిస్తోంది. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చట్టబద్ధంగా ఇవ్వాల్సిన కరువు భత్యాన్ని తరచూ వాయిదా వేస్తూ వస్తోంది. ఫలితంగా ఉద్యోగుల వేతనాలు ధరల పెరుగుదలకు అనుగుణంగా పెరగడం లేదు. వేతనాలు స్థిరంగా ఉండగా, కూరగాయల నుండి ఇంధన ధరల వరకు అన్నీ పెరుగుతుండటంతో, ఆర్థిక కష్టాలు తీవ్రతరమవుతున్నాయి. సంక్షేమ పథకాల పేరిట నిధుల మళ్లింపు, ప్రభుత్వాలు ఉద్యోగులకు ఇవ్వాల్సిన వేతన బకాయిలు,కరువు భత్యం వంటి చెల్లింపులను వాయిదా వేస్తూ, ఆ సొమ్మును సంక్షేమ పథకాల పేరిట వేరే



అవసరాల కు వినియోగిస్తున్నాయి. ఆదాయపు పన్నులు, వివిధ వనరుల నుండి వచ్చే రాష్ట్ర ఆదాయం,అలాగే రిజర్వ్ బ్యాంకునుండి అప్పులు తీసుకుని, ఉచిత పథకాల రూపంలో ప్రజలకు సబ్సిడీలు అందించడం రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగపడుతున్నా,వేతనజీవుల హక్కుల విషయంలో మాత్రం నిర్లక్ష్యం కొనసాగుతోంది. ఉద్యోగుల ఆవేదన, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పుడు ద్వంద్వ సమస్యలను ఎదుర్కొంటున్నారు. చెల్లించని కరువు భత్యం, తగిన లాభంఇవ్వని వేతన సవరణ ఇవి రెండూ కలిసి వారి వాస్తవ వేతనాన్ని తగ్గిస్తున్నాయి. పెరుగుతున్నద్రవ్యోల్బణం, గృహరుణాలు, విద్యఖర్చులు, వైద్య వ్యయాలన్నీ కలిపి వేతన జీవుల జీవన ప్రమాణాన్ని దెబ్బతీస్తున్నాయి. పరిష్కారంకోసం అవసరమైన చర్యలు చెల్లించని బకాయిలను వెంటనే విడుదల చేయాలి. భవిష్యత్తులో ఈ చెల్లింపులను కేంద్ర ప్రభుత్వ విధానానికి అనుగుణంగా సమయానికి ఇవ్వాలి. వేతన సవరణలను వాస్తవ ద్రవ్యోల్బణానికి అనుగుణంగా, ఉద్యోగుల కొనుగోలు శక్తినికాపాడేలా రూపకల్పన చేయాలి. ఉద్యోగుల హక్కులను సంక్షేమ పథకాల నిధుల మళ్లింపుకు బలిచేయరాదు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ఆర్థిక పరిపాలన సుస్థిరంగా ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర పరిపాలనకు వెన్నెముక. వారిని ఆర్థికంగా బలహీనులను చేస్తూ, సంక్షేమం పేరుతో రాజకీయ ప్రాధాన్యత కలిగిన పథకాలకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడం సమాజానికి దీర్ఘకాలంలో నష్టం కలిగిస్తుంది. ఉద్యోగుల హక్కులను గౌరవించి, చెల్లించాల్సిన వేతనాలు,కరువుభత్యం సమయానికి చెల్లించడం ప్రభుత్వం ప్రాథమిక బాధ్యత కావాలి. •

# మానవాభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామా?

పూసాల సత్యనారాయణ

ఇండియాకు పోతున్నారా ! జాగ్రత్త సుమీ ! అక్కడ హత్యలు ,మానభంగాలు, దోపిడీలు ,రేప్‌లు రెచ్చిపోతున్నాయి అని అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ హెచ్చరిక. నాలుగు వేదాలు పుట్టిన భూమిలో రాముడు జన్మించిన పవిత్ర స్థలంలో బుద్ధుడి మూలాలు ఉన్న భారత్ లో ఘోరాలు నేరాలా ! దేశ ప్రతిష్ట అంతర్జాతీయ స్థాయిలో ఇంతకు దిగజారిందా? సుంకాల వజ్రాయుధం ఉన్నదని అందరిమీద ఎగబడతారా! అది ఎప్పుడో ఒకప్పుడు గోడకు కొట్టిన బంతిలా వచ్చి కంపు చేసి మట్టి కరిపిస్తుంది. మా అంతరంగిక వ్యవహారంలో తలదూర్చేరు తస్మాత్ జాగ్రత్త! అని మన దేశ రథసారథి ప్రధాని మోడీ అమెరికాకు తన వాయిస్ ను దిక్కులు పిక్కటిల్లేలా వినిపించాల్సిందే.ఇంతకు మన దేశం ఎటు వైపుపోతుంది ? ఏమి జరుగుతుంది? ఒక్కసారి దేశ పరిపాలన మైక్రోస్కోప్‌తో చూస్తే ఉన్నది ఉన్నట్లుగా దృశ్య మాలిక వీక్షించవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఐదు వసంతాలు గడిచినా దేశం అభివృద్ధి చెందుతూనే ఉందా ! ప్రధానమంత్రి మోడీ ప్రధానమంత్రి పదవి చేబట్టి పది సంవత్సరాలు దాటనున్నాయి. హిందూ భావజాలం నుండి వచ్చిన ప్రధాని మోడీ పరిపాలన మతంతో ముడిపడి ఉన్నందున అనేక విమర్శలను ఎదుర్కొంటున్నారు. లోకం చుట్టిన వీరుడుగా సమర్థమంతమైన నాయకుడిగా మహోన్నతమైన బిరుదులతో సన్మానాలు సత్కారాలు అందుకుంటున్నారు.అసలు ప్రధాన మంత్రి అంటే ఇలా ఉండాలి అనేలా ఉన్నారు. అసలు విషయానికి వస్తే స్వంత దేశంలో అనేకమైన బర్నింగ్ సమస్యలు పరిష్కారం చేయకుండా దేశాలు తిరిగి ఉపన్యాసలిస్తే దేశం అన్ని కోణాలలో అభివృద్ధి చెందినట్టేనా! 'ఇంట గెలిచి రచ్చ గెలవాలి' ముందు తనదేశాన్ని చక్కబెట్టుకోవాలి. మానవాభివృద్ధి సూచికలో 193 దేశాలలో భారతదేశం 130 స్థానంలో ఉంది. జిడిపి 2024-2025 ఆర్థిక సంవత్సరానికి 6.5 గత సంవత్సరాల కంటే అధికంగా ఉన్న అభివృద్ధి చెందిన దేశాలకంటే వెనుకబడి ఉందని చెప్పవచ్చు. మన దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉంది. తలసరి ఆదాయం, పారిశ్రామికీకరణ. అభివృద్ధి అంకెలు అందుకోలేదు. పేదరికం చుట్టుముట్టి ఆకలి కేకలతో అసువులు బాస్తున్నారు.గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు లేక నానా అవస్థలు పడుతున్నారు. కాలుష్యం కోరలు విప్పి బుసలు కొడుతూ కాటేస్తూ ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో శ్వాస తీసుకునే పరిస్థితి లేదు. పరిశోధన కేంద్రాలకు ప్రాముఖ్యత లేదు. కొత్త కొత్త ఆవిష్కరణలు అంతకన్నా లేవు. సాంకేతికంగా మెరుగ్గా ఉన్నా ఇంకా అభివృద్ధిచెందాల్సిన అవసరం ఉంది. ముక్కోటి దేవతలున్న దేశాల కంటే లక్ష్మీ,సరస్వతి, ఊసే లేని నాస్తిక దేశాలు అభివృద్ధి చెంది ఉన్నాయి.'అందుకే అన్నారు అన్నీ తెలిసినవాడు అమావాస్య రోజు చస్తే ఏమి తెలియని వాడు ఏకాదశిరోజు చచ్చినట్లు'గా ఉంది మన పవిత్ర దేవుళ్ల దేశం. కెనడా, నార్వే ఆస్ట్రేలియా, బెల్జియం,జపాన్, డెన్మార్క్ దేశాలలో ప్రార్థనా మందిరాలు లేవు. పూజలు,యజ్ఞ యాగాదులు కుంభమేళాలు ఉంటే ఒట్టు మానవతావాదం, హేతువాద భావజాలంతోపాటు పరిశోధనలు కొంగ్రొత్త ఆవిష్కరణలు విరాజిల్లుతున్నాయి. స్థూలదేశీయ ఉత్పత్తి,తలసరి ఆదాయం, పారిశ్రామికీకరణ, భవిష్యత్ అభివృద్ధి, ప్రజల జీవనకాలం, విద్యాస్థాయి మానవ వనరుల అభివృద్ధి



విద్యుత్ రవాణా సౌకర్యాలు 'మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతున్నాయి' మోదీ నాయకత్వం వహించే మనదేశం అభివృద్ధి అంకెల అందాలను అందుకోవాలి. మన ప్రజాప్రతినిధులు ఎలా ఉన్నారంటే, 'గొర్రెల మందకు తోడేలును కాపల పెట్టిన' రీతిలో ఉన్నారు. ఆర్థిక క్రమశిక్షణ లేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత సంక్షేమ పథకాలతో ఆదాయానికి మించిన ఖర్చులు పెట్టి అప్పుల పాలవుతున్నాయి. నిత్యావసరాల ధరలు పెరగడానికి కారణం అవుతున్నారు ప్రభుత్వ ఆర్థిక నిపుణులు, ప్రభుత్వ సలహాదారులు, యంత్రాంగం అంతా ఏమిచేస్తున్నట్లు? రాజకీయ నాయకులు అధికారం కొరకు అర్రులు చాచి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజలకు సమాధానం చెప్పలేక పాలకులు మొఖం చాటేస్తున్నారు.ఉచిత పథకాలు 'సోమరిని సోకు' చేస్తున్నాయి. దేవాలయాలలో తిష్టవేసిన దేవుళ్ళ వద్ద గుట్టలుగా పడి ఉన్న సంపద గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలకు కేటాయించి వారి మన్ననలను పొందవచ్చు కదా! కాషాయ వస్త్రదారుల ధనమంతా విద్య కొరకు పరిశోధనా సంస్థలకు ఖర్చు పెట్టీ స్మార్ట్ విధానాలు కనిపెట్టి చైనాతో పోటీపడి మీసం మెలయవచ్చు కదా ! నిరుద్యోగులకు నైపుణ్యాలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించి చైనా మేడ్ వస్తువులను నిషేధించి ఇండియా మేడ్‌నే గర్వంగా ఎందుకు వాడరాదు. ఎగుమతులు పెంచి దిగుమతులు తగ్గించి ఆదాయం పెంచే నిపుణత మనకేమి తక్కువ .కార్పొరేట్ దిగ్గజాలకు రుణమాఫీలు ఎందుకు? పన్ను ఎగవేతదారులకు కఠిన శిక్షలు ఎక్కడా ? దేశానికి కీలకమైన వ్యవసాయానికి పెద్దపీటవేస్తే రైతులకు అండగా నిలిస్తే ఆత్మహత్యలుండేనా? ఆదాయానికి మించి ఖర్చు పెట్టకుండా ఆర్థికమంత్రి బాధ్యత ఎందుకు వహించడం లేదు? ప్రభుత్వ ముఖ్యసలహాదారులు లోటు బడ్జెట్‌కు సలహాలు ఇవ్వడానికేనా? ఇలా ఉంటే దేశం ఎలా? కూడలిలో అంబేద్కర్ విగ్రహాలవద్ద లెక్చర్ దంచితే దేశం అభివృద్ధి దిశగా పయనించేనా! హేతుబద్ధత, శాస్త్రీయ దృక్పథం లేకుండా అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడడం అందని ద్రాక్ష పండ్లే! దేవతలుగా ఆరాధించబడే స్త్రీలు దేవుని దూతలైన పూజారుల, బాబాల,మఠాధిపతుల పాస్టర్ల బిగి కౌగిలిలో కర్పూరంలా కరిగిపోతున్నారే! ఇది ఎవరి తప్పు అంటే మహిళలదే అని చెప్పక తప్పదు. వారి గుడ్డి నమ్మకాలకు పరాకాష్ట. ఇంకెప్పుడు మారేది మహిళాలోకం! శాస్త్రీయ దృక్పథం లేని చదువులెందుకు? ప్రశ్నించే తత్వం లేని పనులెందుకు? ప్రభుత్వం మాత్రం ఏమి చేస్తుంది ? సమాజంలో మార్పు రావాలి మన జీవితాలకు మనమే బాధ్యులం. జైలులో జీవచ్ఛములా కాలం గడుపుతున్న బాబాలు పూజారుల అతీత శక్తులు ఏమైనావి? ఏ దేవుడు కూడా కాపాడలేదు. ఈ మాత్రం తెలియని చదువుకున్న మేధావులు ఎందుకు? ప్రతి పౌరుడు తనకు తానే ప్రశ్నించుకునే తత్వం అలవరచుకోవాలి. సమర్థమైన నీతినిజాయితీ గల నాయకుడికి ఓటు వేసి గెలిపించాలి. నోటుకు ఓటు అమ్ముడుపోయే మనుషులు ఆలోచించాలి. గారడి చేసే రాజకీయనాయకుల మాటలకు లొంగిపోయేరు సుమీ! నేటి రాజకీయ నాయకులు అధికార ఆధిపత్యం కొరకు మాట్లాడే భాష కొట్లాడే తీరుచూస్తే వీధిలో కుక్కల అరుపులు గుర్తుకు వస్తాయి. సొంత టీవీ చానల్స్, వార్త సంస్థలు పెట్టుకొని నిబంధనలు పాటించకుండా తన పార్టీ గొప్పదని మిగతా పార్టీల పై అభియోగాలు మోపడం ఆమోదయోగ్యం కాదు. ఉన్నతాధికారులు సమాచార చట్టం ఉల్లంఘించి అడిగిన వారికి సరైన సమాచారం ఇవ్వకుండా నిజాలను దాచడం చట్ట విరుద్ధం కాదా?యువత ఆలోచన విధానం మారాలి. మహిళలకు రక్షణ లేకుండా పోయింది. మహిళా సాధికారత ఎక్కడుంది? లింగ వివక్ష చెలరేగుతోంది కులమతాల చిచ్చు రగులుతుంది. నీతి ,నిజాయితీ, ధర్మం, సత్యం అహింస, చెట్టాపట్టాలేసుకొని దిక్కులు తోచక చుక్కల దారి పట్టాయి. పాలకులు ప్రజాసంబంధాల పత్రికల వార్తలు ప్రజల నాడిగా భావించి కుల మతాల కతీతంగా సుపరిపాలన చెయ్యాలి. అప్పుడే ప్రజాస్వామ్య పాలన చిగురులు తొడుగుతుంది. దేశం అన్ని కోణాలలో అభివృద్ధి చెంది సకల జనులు సంపూర్ణ ఆరోగ్య జీవితం గడుపుతారు .ఆ దిశగా అందరం కలిసి అడుగులు వేద్దాం. •

13-8Pg5.qxd:13-8Pg5.qxd 1/1/02 7:09 AM Page 1



# జస్టిస్ వర్మ అభిశంసన ప్రక్రియ మొదలు



## • తీర్మానంపై లోక్‌సభలో చర్చకు ఆమోదించిన స్పీకర్ ఓం బిర్లా • ఆరోపణలపై విచారణకు త్రిసభ్య కమిటీ • విచారణ ప్రక్రియ పారదర్శకంగా ఉందన్న 'సుప్రీం'

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** భారత న్యాయవ్యవస్థ చరిత్రలో అత్యంత అరుదైన, రాజ్యాంగపరంగా కీలకమైన పరిణామం చోటుచేసుకుంది. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన ప్రక్రియకు లోక్‌సభ మంగళవారం శ్రీకారం చుట్టింది. ఆయన అధికారిక నివాసంలో కాలిపోయిన స్థితిలో భారీగా నగదు కట్టలు లభ్యం కావడం ఈ పరిణామాలకు దారితీసింది. ఈ అభిశంసన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభలో అధికారికంగా చదివి వినిపించారు. ఈ ఏడాది మార్చిలో ఢిల్లీలోని జస్టిస్ వర్మ ప్రభుత్వ నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు కాలిపోయిన కరెన్సీ నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఈ ఘటనపై జరిగిన అంతర్గత న్యాయ విచారణలో, ఆ నగదుపై జస్టిస్ వర్మకు రహస్య లేదా క్రియాశీలక నియంత్రణ ఉందని తేలింది. ఈ నివేదిక ఆధారంగా, భారత ప్రధాన న్యాయమూర్తి ఆయనను పదవి నుంచి తొలగించాలని సిఫార్సు చేశారు.

దీనిని అనుసరించి, రవిశంకర్ ప్రసాద్‌తో పాటు లోక్‌సభ నుంచి 146 మంది, రాజ్యసభ నుంచి 63 మంది సభ్యులు సంతకాలు చేసిన అభిశంసన తీర్మాన నోటీసును జులై 31న స్పీకర్‌కు అందజేశారు. ఈ తీర్మానంలో ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని భావించి, దానిని చర్చకు స్వీకరిస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. నిబంధనల ప్రకారం ఈ తీర్మానంలో తగిన బలం ఉందని నేను భావిస్తున్నాను. అందుకే దీనిని స్వీకరించి, ఆరోపణలపై విచారణకు ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నానని ఆయన తెలిపారు. జడ్జిల విచారణ చట్టం 1968 ప్రకారం ఏర్పాటైన ఈ త్రిసభ్య కమిటీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, కర్ణాటక హైకోర్టు సీనియర్ న్యాయవాది వి.వి. ఆచార్య సభ్యులుగా ఉంటారని స్పీకర్ వెల్లడించారు.

ఈ కమిటీ నివేదిక ఇచ్చేంత వరకు తీర్మానం పెండింగ్‌లో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు, అంతర్గత విచారణ నివేదికను సవాలు చేస్తూ జస్టిస్ వర్మ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన పిటిషన్‌ను గత వారం సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

విచారణ ప్రక్రియ పారదర్శకంగా, రాజ్యాంగ బద్ధంగా ఉందని పేర్కొంది. స్వతంత్ర భారత చరిత్రలో ఒక సిట్టింగ్ జడ్జిపై అభిశంసన ప్రక్రియ ప్రారంభం కావడం ఇది కేవలం మూడో సారి. ఒకవేళ విచారణ కమిటీ ఆరోపణలు నిజమేనని తేలిస్తే, ఈ తీర్మానం పార్లమెంటు ఉభయ సభల్లో ప్రత్యేక మెజారిటీతో సభలో హాజరై ఓటు వేసిన వారిలో మూడింట రెండొంతుల మంది, సభ మొత్తం సభ్యుల్లో మెజారిటీతో ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఆ తర్వాత తుది ఆమోదం కోసం రాష్ట్రపతికి పంపుతారు.



## అల్జీమర్స్ సీక్రెట్స్ ఛేదించేందుకు పిల్లులపై అధ్యయనం!

**ఎడిన్‌బర్గ్, ఆగస్టు 12:** మనుషుల్లో తీవ్రమైన మతిమరుపునకు కారణమయ్యే అల్జీమర్స్ వ్యాధి చికిత్స దిశగా శాస్త్రవేత్తలు ఒక కీలక ముందడుగు వేశారు. ఈవ్యాధి రహస్యాలను ఛేదించేందుకు పెంపుడు పిల్లులు ఒక అద్భుతమైన మార్గాన్ని చూపగలవని తాజా అధ్యయనంలో తేలింది. యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్‌కు చెందిన శాస్త్రవేత్తలు మంగళవారం ఈ ఆసక్తికర వివరాలను వెల్లడించారు. వయసు పైబడిన పిల్లుల్లో కనిపించే మతిమరుపు (డిమెన్షియా) లక్షణాలకు, మనుషుల్లో అల్జీమర్స్‌కు మధ్య బలమైన సంబంధం ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. వృద్ధాప్యంలోకి అడుగుపెట్టిన పిల్లులు తరచుగా అరవడం, గందరగోళానికి గురవడం, నిద్రలేమి వంటి సమస్యలతో బాధపడతాయి. ఇవే లక్షణాలు అల్జీమర్స్ బాధితుల్లో కూడా కనిపిస్తాయి. ఈ నేపథ్యంలో, మరణించిన 25 పిల్లుల మెదళ్లను పరిశీలించగా, మనుషుల్లో అల్జీమర్స్‌కు కారణమయ్యే అమైలాయిడ్ బీటా అనే హానికర ప్రోటీన్ వాటి మెదళ్లలోనూ పేరుకుపోయినట్లు కనుగొన్నారు. శక్తివంతమైన మైక్రోస్కోపీ ద్వారా చేసిన ఈ పరిశీలనలో, నాడీ కణాల మధ్య సమాచారాన్ని చేరవేసే కీలక ప్రాంతాలైన సినాప్సెస్ వద్ద ఈ ప్రోటీన్ నిల్వలు అధికంగా ఉన్నట్లు తేలింది. అల్జీమర్స్ వ్యాధిలో జ్ఞాపకశక్తి తగ్గడానికి ఈ సినాప్సెస్ దెబ్బతినడమే ప్రధాన కారణం. అంతేకాకుండా, మెదడులోని సహాయక కణాలైన ఆస్ట్రోసైట్లు, మైక్రోగ్లియా ఈ దెబ్బతిన్న సినాప్సెస్‌ను తొలగిస్తున్నట్లు కూడా శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ ప్రక్రియను సినాప్టిక్ ప్రూనింగ్ అంటారు. ఇది మెదడు అభివృద్ధి దశలో అవసరమైనప్పటికీ, వ్యాధి బారిన పడినప్పుడు మాత్రం నష్టాన్ని కలిగిస్తుంది. ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన రాబర్ట్ ఐ. మెక్‌గెచన్ మాట్లాడుతూ, గతంలో అల్జీమర్స్ పరిశోధనల కోసం జన్యుపరంగా మార్పులు చేసిన ఎలుకలపై ఆధారపడేవారు. కానీ వాటికి సహజంగా మతిమరుపు రాదు. పిల్లులు సహజంగానే ఈ సమస్యను ఎదుర్కొంటాయి. అందువల్ల, పిల్లులపై చేసే అధ్యయనాలు మనుషులకూ, పిల్లులకూ ఉపయోగపడే కొత్త చికిత్సల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ఈ ఆవిష్కరణతో భవిష్యత్తులో అల్జీమర్స్ వ్యాధికి మరింత మెరుగైన చికిత్సలు అందుబాటులోకి వస్తాయని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ అధ్యయన వివరాలు యూరోపియన్ జర్నల్ ఆఫ్ న్యూరోసైన్స్‌లో ప్రచురితమయ్యాయి.

# గుజరాత్ 'రిల్' రిఫైనరీ టార్గెట్‌చేస్తాం!

## అమెరికా గడ్డపైనుంచి పాక్ ఆర్మీచీఫ్ వార్నింగ్



**ఫ్లోరిడా, ఆగస్టు 12:** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ అమెరికా వత్తాసుతో భారత్‌పై ప్రేలాపనలకు దిగుతున్నారు. మరోసారి తన వాచాలత్వాన్ని బయటపెట్టుకున్న ఆసిమ్‌మునీర్ గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్‌ఐఎల్) రిఫైనరీని లక్ష్యంగా చేసుకుంటామని బెదిరించారు. ఈ రిఫైనరీ ప్రపంచంలోనే అతిపెద్ద సింగిల్‌సైట్ రిఫైనింగ్ కాంప్లెక్స్‌గా గుర్తింపు పొందింది. అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన ఒక విందు సమావేశంలో, మునీర్ ఆర్‌ఐఎల్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ చిత్రంతో పాటు ఖురాన్ శ్లోకాన్ని ప్రస్తావిస్తూ ఒక సోషల్ మీడియా పోస్ట్‌ను ప్రస్తావించారు. అంతేకాదు, భారత్‌కు అణు హెచ్చరికలు కూడా చేశారు.

అమెరికా నేలపై నుంచి మునీర్ చేసిన ఈ వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యాఖ్యలు పాకిస్థాన్ యొక్క యుద్ధోన్మాద వైఖరిని స్పష్టంగా చూపిస్తున్నాయని భారత్ అభిప్రాయపడింది. కాగా, మునీర్ న్యూక్లియర్ వార్నింగ్ నేపథ్యంలో... భారత్, పాకిస్థాన్ దేశాల సైనిక, అణు సామర్థ్యంపై చర్చ మొదలైంది. ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ ప్రకారం, భారత్ సైనిక బలం పాకిస్థాన్ కంటే చాలా ఎక్కువ. భారత్‌లో సుమారు 14 లక్షల మంది సక్రియ సైనిక సిబ్బంది ఉన్నారు, వీరిలో 12.3 లక్షలు ఆర్మీ, 75,500 నౌకాదళం, 1,49,900 వైమానిక దళం, మరియు 13,350 కోస్ట్ గార్డ్‌లో ఉన్నారు. దీనికి విరుద్ధంగా, పాకిస్థాన్‌లో 7 లక్షల కంటే తక్కువ సైనిక సిబ్బంది ఉన్నారు. 5,60,000 మంది ఆర్మీ, 70,000 మంది వైమానిక దళం, మరియు 30,000 మంది నౌకాదళంలో ఉన్నారు.

అంతేకాక, భారత్‌లో 25 లక్షల మంది పారామిలటరీ బలగాలు ఉండగా, పాకిస్థాన్‌లో కేవలం 5 లక్షలమంది మాత్రమేఉన్నారు. రెండు దేశాలు న్యూక్లియర్ ఆయుధాలను కలిగి ఉన్నప్పటికీ, గత 20 ఏళ్ల గణాంకాలను పరిశీలిస్తే భారత్‌లో 180 న్యూక్లియర్ వార్‌హెడ్‌లు ఉండగా, పాకిస్థాన్‌లో 170ఉన్నాయని అంచనా. భారత్ అగ్ని5 క్షిపణులు బహుళ లక్ష్యాలను ఒకేసారి ఛేదించగల మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీఎంట్రీ వెహికల్స్ (ఎంఐఆర్‌వీ) సాంకేతికతను కలిగి ఉన్నాయి. అగ్ని5 రేంజ్ 5,000 నుంచి 8,000 కి.మీ. వరకు ఉండగా, పాకిస్థాన్ యొక్క షాహీన్3 క్షిపణి రేంజ్ 2,750 కి.మీ. మాత్రమే.

# బంగ్లాదేశ్ జనపనార ఉత్పత్తులపై భారత్ బ్యాన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** బంగ్లాదేశ్‌తో వాణిజ్య సంబంధాలు క్షీణిస్తున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. బంగ్లాదేశ్ నుంచి దిగుమతి అయ్యే మరిన్ని జనుము సంబంధిత ఉత్పత్తులపై నిషేధం విధిస్తూ ఆంక్షల జాబితాను విస్తరించింది. భూ సరిహద్దుల ద్వారా ఈ ఉత్పత్తుల దిగుమతిని తక్షణమే నిషేధిస్తూ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్టీ) ఉత్తర్వులు జారీ చేసింది. డిజిఎఫ్టీ విడుదల చేసిన తాజా నోటిఫికేషన్ ప్రకారం బంగ్లాదేశ్ నుంచి వచ్చే జనుముతో చేసిన వస్త్రాలు, జనపనార దారాలు, తాళ్లు, గోనె సంచులు వంటి ఉత్పత్తులను ఇకపై భూమార్గం ద్వారా దిగుమతి చేసుకోరాదు. కేవలం నవీ ముంబైలోని నవా షేవా ఓడరేవు ద్వారా మాత్రమే వీటికి అనుమతి ఉంటుందని స్పష్టం చేసింది. పశ్చిమ బెంగాల్, అసోం, మేఘాలయ, త్రిపుర, మిజోరాం రాష్ట్రాల్లోని అన్ని భూ సరిహద్దు కస్టమ్స్ స్టేషన్లు, సమీకృత చెక్ పోస్టుల వద్ద ఈ ఆంక్షలు వెంటనే అమల్లోకి వచ్చాయి. అయితే, బంగ్లాదేశ్ నుంచి నేపాల్, భూటాన్‌లకు వెళ్లే ఎగుమతులకు ఈ నిబంధనలు వర్తించవని, కానీ ఆ దేశాల నుంచి తిరిగి భారత్‌లోకి ఈ వస్తువులను పునఃఎగుమతి చేయడానికి వీల్లేదని కూడా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇరు దేశాల మధ్య వాణిజ్య ఆంక్షలు విధించుకోవడం ఇదే మొదటిసారి కాదు. గత కొంత కాలంగా ఈ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో బంగ్లాదేశ్ ప్రభుత్వం భూమార్గాల ద్వారా భారత్ నుంచి నూలు దిగుమతిని నిషేధించింది. దీనికి ప్రతిగా భారత్ కూడా పలు కఠిన నిర్ణయాలు తీసుకుంది. మే నెలలో బంగ్లాదేశ్ నుంచి రెడీమేడ్ దుస్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు, ఫర్నిచర్‌వంటి సుమారు 770 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ. 6,600 కోట్లు విలువైన వస్తువుల దిగుమతిని భూమార్గాల ద్వారా నిషేధించింది. జూన్‌లో మరికొన్ని నార ఉత్పత్తులపైనా ఇలాంటి ఆంక్షలనే విధించింది. చైనా తర్వాత బంగ్లాదేశ్‌కు భారత్ రెండో అతి పెద్ద వాణిజ్య భాగస్వామి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం సుమారు 16 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో బంగ్లాదేశ్ భారత్‌కు 2 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను ఎగుమతి చేయగా, భారత్ నుంచి సుమారు 14 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను దిగుమతి చేసుకుంది. తాజా పరిణామాలు ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత దెబ్బతీసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అమిత్‌షాను పొగిడారని సిపిఎం, చర్చి పెద్దలమధ్య డైలాగ్ వార్!



**తిరువనంతపురం, ఆగస్టు 12:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ప్రశంసించినందుకు కేరళలో అధికార సిపిఎం, క్యాథలిక్ చర్చి మధ్య తీవ్ర వివాదం చెలరేగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారాన్ని రేపగా, చర్చి వర్గాలు తీవ్రంగా స్పందించి ఎదురుదాడికి దిగాయి. ఈ పరిణామంతో కేరళ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో తప్పుడు ఆరోపణలతో ఇద్దరు క్రిస్టియన్ నన్‌లను అరెస్ట్ చేశారు. ఈ విషయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకుని వారి విడుదలకు సహకరించారు. దీనిపై తలస్సరీ ఆర్చ్‌బిషప్ మార్ జోసెఫ్ పంప్లానీ, అమిత్ షాకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రశంసించారు. అయితే, ఆర్చ్‌బిషప్ తీరుపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. గోవిందన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నన్‌ల అరెస్ట్ సమయంలో బిజెపిని విమర్శించి, బెయిల్ వచ్చిన తర్వాత అమిత్ షాను పొగడటం ఆర్చ్‌బిషప్ అవకాశవాదానికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. గోవిందన్ వ్యాఖ్యలపై కేరళ క్యాథలిక్ కాంగ్రెస్, తలస్సరీ ఆర్చిడయాసిస్ తీవ్రంగా మండిపడ్డాయి.

గోవిందన్ వ్యాఖ్యలు ఆయన హోదాకు తగనివని, అవివేకంతో కూడుకున్నవని కేరళ క్యాథలిక్ కాంగ్రెస్ ప్రతినిధి ఫాదర్ ఫిలిప్ కవియిల్ విమర్శించారు. గోవిందన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటారో లేదో ఆయన ఇష్టం. కానీ, పినరయి విజయన్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలా వద్దా అనే విషయం కూడా ఆయన ఆలోచించుకోవాలంటూ తీవ్ర హెచ్చరిక చేశారు. తలస్సరీ ఆర్చిడయాసిస్ కూడా ఘాటుగా స్పందించింది. బిషప్‌లు సిపిఎం పార్టీ ప్రధాన కార్యాలయం ఎకెజి సెంటర్ ఆదేశాల ప్రకారం నడుచుకోవాలా అని ప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వం చేసిన సహాయానికి కృతజ్ఞతలు చెప్పడం తమ బాధ్యత అని స్పష్టం చేసింది.అవకాశవాది అనే పదం గోవిందన్‌కు సరిగ్గా సరిపోతుందని, ఆయన వ్యక్తిగత బలహీనతలను ఇతరులకు ఆపాదించవద్దని హితవు పలికింది. గోవిందన్ వ్యాఖ్యలు ఆయన ప్రతిష్ఠకే కాకుండా, పార్టీకి, ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు కూడా రాజకీయంగా ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయని హెచ్చరించింది.


## చాట్‌జిపిటికి కొమ్ముకాస్తున్న యాపిల్

### యాపిల్ యాప్‌స్టోర్‌పై ఎలాన్ మస్క్ ఫైర్

**సియాటెల్, ఆగస్టు 12:** టెక్నాలజీ రంగంలో కృత్రిమ మేధ (ఎఐ) ఆధిపత్య పోరు మరింత తీవ్రరూపం దాల్చింది. టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్, టెక్ దిగ్గజం యాపిల్‌పై సంచలన ఆరోపణలు చేస్తూ మంగళవారం న్యాయపరమైన చర్యలకు దిగుతామని హెచ్చరించారు. యాపిల్ తన యాప్ స్టోర్‌లో ఓపెన్ ఎఐకి చెందిన చాట్‌జీపీటీకి అనైతికంగా కొమ్ము కాస్తోందని, ఇది తమ సొంత ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ ఎదుగుదలను అడ్డుకుంటోందని ఆయన మండిపడ్డారు. యాపిల్ ప్రవర్తిస్తున్న తీరు వల్ల, ఓపెన్‌ఎఐ తప్ప మరే ఇతర ఎఐ కంపెనీ యాప్ స్టోర్‌లో నంబర్ వన్ స్థానానికి చేరుకోవడం అసాధ్యంగా మారింది. దీనిపై ఎక్స్ఎఐ తక్షణమే చట్టపరమైన చర్యలు తీసు కుంటుందని మస్క్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్‌చేశారు. యాపిల్ ఈ విషయంలో చిన్నపాటి పక్షపాతం చూపడం లేదు, ఏకంగా వాళ్ల బరువునంతా మోసిందంటూ తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎలాన్ మస్క్‌కు చెందిన ఎక్స్ఎఐ రూపొందించిన గ్రాక్, ఓపెన్‌ఎఐకి చెందిన చాట్‌జీపీటీ మధ్య పోటీ తీవ్రమవుతున్న తరుణంలో ఈ ఆరోపణలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# బంగారంపై సుంకాలు విధించం

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పష్టీకరణ



**వాషింగ్టన్, ఆగస్టు 12:** తమ దేశం దిగుమతి చేసుకునే వివిధ దేశాల వస్తువులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ స్థాయిలో సుంకాలు విధిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దిగుమతి చేసుకొనే బంగారు కడ్డీలపై సుంకాల పెంపు వర్తిస్తుందా? లేదా? అనే విషయమై సందిగ్ధతనెలకొంది. దీనిపై ట్రంప్ వివరణ ఇస్తూ సుంకాలు విధించబోమని స్పష్టం చేశారు. అమెరికా కస్టమ్స్ విభాగం గత వారం విడుదల చేసిన ప్రకటనలో.. ఒక కేజీతోపాటు 100 ఔన్సుల (2.8 కిలోల) బంగారు కడ్డీలు సుంకాల పరిధిలోకి వస్తాయని పేర్కొంది.

ఇదే సమయంలో బంగారంపై సుంకాల విధింపుపై ట్రంప్ క్లారిటీ ఇచ్చేందుకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేస్తారంటూ ఓ వైట్‌హౌస్ అధికారి వ్యాఖ్యలు చేయడం మార్కెట్ వర్గాల్లో మరింత గందరగోళానికి కారణమైంది. ఈ నేపథ్యంలో పసిడి ధర కూడా రికార్డు స్థాయి గరిష్ఠానికి చేరుకుంది. బంగారంపై సుంకాలు లేవంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్టు పెట్టిన వెంటనే ధర ఔన్సుపై 50 డాలర్ల మేర తగ్గింది. మరోవైపు స్విట్జర్లాండ్ నుంచి దిగుమతి చేసుకునే బంగారంపై 39 శాతం సుంకం విధించాలని అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల నిర్ణయించారు. అయితే, స్విస్ సహా అనేక దేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారం ఉత్పత్తులకు ప్రతీకార సుంకాల నుంచి మినహాయింపు ఉంటుందా? అనే విషయంపై స్పష్టం లేదని తెలుస్తోంది.



# గాజాలో మారణహోమానికి పాల్పడుతున్న ఇజ్రాయెల్

## ప్రియాంక గాంధీ తీవ్ర ఆరోపణ

### హమాస్ ఉగ్రవాదులనే చంపామన్న ఇజ్రాయెల్ రాయబారి

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడుతోందని, ఇప్పటికే వేలాది మంది మరణానికి కారణమైందని కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ ఆరోపించారు. వీటిని భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఖండించారు. గాజాలోని వేలాది మంది హమాస్ ఉగ్రవాదులనే తాము చంపామని బదులిచ్చారు. గాజాలో నెలకొన్న పరిస్థితులపై స్పందించిన ప్రియాంక 'ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడుతోంది. 60 వేల మందిని హత్య చేసింది. వారిలో 18,430 మంది చిన్నారులే. పిల్లలు సహా అనేక మంది ఆకలితో చనిపోయారు' అని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా ప్రపంచం మౌనంగా ఉండటాన్ని ఖండించిన ఆమె ఇలా ఉండటం కూడా నేరమేనంటూ భారత ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. ప్రియాంక గాంధీ వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ స్పందించారు. మీ వ్యాఖ్యలు అవమానకరంగా ఉన్నాయి. 25వేల మంది హమాస్ ఉగ్రవాదులను ఇజ్రాయెల్ చంపింది. సామాన్యుల వెనుక దాక్కొని హమాస్‌హేయమైన వ్యూహాలకు పాల్పడుతుండటం వల్ల ప్రాణనష్టం మరింత పెరుగుతోంది అని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ 20 లక్షల టన్నుల ఆహార పదార్థాలను గాజాలోకి పంపించిందని, హమాస్ మాత్రం వారిని నిర్బంధిస్తోందని ఆరోపించారు. ఇదే అక్కడ ఆకలికి కారణమవుతోందన్నారు. గాజాలో మారణహోమం లేదని, గడిచిన 50 ఏళ్లలో అక్కడి జనాభా 450 శాతం పెరిగిందన్నారు.

## పాక్ ఆర్మీచీఫ్ ఆసీం మునీర్ లాడెన్ వంటివాడు

### పెంటగాన్ మాజీ అధికారి మండిపాటు

**వాషింగ్టన్, ఆగస్టు 12:** అమెరికా పర్యటనలో ఉండగానే పాక్ సైన్యాధిపతి ఆసీం మునీర్ అణు బెరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ బెదరింపులపై పెంటగాన్ మాజీ అధికారి మైఖెల్ రూబిన్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆసీం మునీర్‌కు.. అల్‌ఖైదా మాజీ చీఫ్ ఒసామా బిన్ లాడెన్‌కు పెద్ద తేడా లేదని వ్యాఖ్యానించారు. ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేసారు. అమెరికా గడ్డపై ఉండి పాక్ ఆర్మీచీఫ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ సందర్భంగా ఆసీం మునీర్ ప్రవర్తన ఒసామా బిన్‌లాడెన్‌లా ఉందని వ్యాఖ్యానించారు. ఆయన మాటలను ట్రంప్ పరిపాలనాధికారులు వెంటనే ఖండించి.. దేశం నుంచి బహిష్కరించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. పాక్‌పై దౌత్యపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సగం ప్రపంచాన్ని అణ్వాయుధాలతో నాశనం చేస్తామని బెదరిస్తున్న పాక్.. చట్టబద్ధమైన దేశంగా ఉండే హక్కును కోల్పోయిందన్నారు.

ఇటీవల భారత దిగుమతులపై అమెరికా విధించిన సుంకాలపై కూడా రూబెన్ మాట్లాడారు. భారత ప్రధాని మోడీ దేశ హక్కులకు ప్రాధాన్యం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ న్యూఢిల్లీని లక్ష్యంగా చేసుకోవడాన్ని తప్పుబట్టారు. ప్రస్తుత పరిపాలనా విధానం మారిన తర్వాత భారత్-యుఎస్ సంబంధాలు గణనీయంగా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ట్రంప్ ఒక వ్యాపారవేత్త అని.. చెడు శాంతి ఒప్పందం యుద్ధాన్ని ముందుకు తీసుకెళ్తుందనే విషయం ఆయనకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు.

# || సంక్షిప్తంగా.. ||

## ఆగి ఉన్న విమానాన్ని ఢీకొట్టిన మరో విమానం

**కాలిస్పెల్ (యుఎస్), ఆగస్టు 12 :** అమెరికాలో మరోసారి విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మోంటానా విమానాశ్రయంలో ల్యాండ్ అవుతున్న ఓ చిన్న విమానం.. ఆగి ఉన్న మరో విమానాన్ని ఢీకొట్టింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు అలముకున్నాయి. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని అధికారులు తెలిపారు. నలుగురు ప్రయాణికులతో వెళ్తున్న సింగిల్ ఇంజిన్ విమానం కాలిస్పెల్ సిటీ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నదని కాలిస్పెల్ పోలీసు చీఫ్ జోర్డాన్ వెనెజియో, ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. సోకాటా టిబిఎం 700 టర్బోప్రాప్ విమానం అప్పటికే ఆగి ఉన్న ప్రయాణికులు లేని విమానాన్ని ఢీకొట్టిందని అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో ఉన్న పైలట్, ముగ్గురు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారని చెప్పారు. అయితే ఇద్దరు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారని, వారికి ఎయిర్‌పోర్టులోనే చికిత్స అందించామని వెల్లడించారు.

## ఉగ్రవాద సంస్థగా బిష్ణోయ్ గ్యాంగ్‌ను ప్రకటించాలి



**టొరంటో, ఆగస్టు 12:** కెనడాలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కోరుతూ కన్జర్వేటివ్ పార్టీ తాజాగా మార్క్ కార్నీ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ గ్యాంగ్ సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తోందని, వీరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు. కెనడాలో బిష్ణోయ్‌గ్యాంగ్ ఆగడాలు పెరుగుతున్నాయంటూ స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కపిల్ శర్మ కేఫ్‌పై రెండుసార్లు కాల్పులు జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ కాల్పుల్లో బిష్ణోయ్ గ్యాంగ్ పాత్ర ఉందనే వాదనలు వినిపించాయి. ఈ నేపథ్యంలో లారెన్స్ బిష్ణోయ్ సంస్థను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కన్జర్వేటివ్ పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నేర సామ్రాజ్యాన్ని విస్తరిస్తోందని, కెనడా పౌరులను దోచుకుంటోందని, హత్య కేసుల్లో వారి ప్రమేయం ఉందని కెనడా ఎంపీ ఫ్రాంకా కాపుటో ఆ లేఖలో పేర్కొన్నారు. స్థానికంగా, విదేశాల్లో పలు హింసాత్మక ఘటనలకు తామే బాధ్యులమని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించుకుందని గుర్తు చేశారు.

## మజీద్‌బ్రిగేడ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన అమెరికా

**క్వెట్టా, ఆగస్టు 12:** పాకిస్థాన్ నుంచి స్వేచ్ఛను కోరుతూ బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఎ) పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. స్వతంత్ర బలూచిస్థాన్ లక్ష్యంగా పాక్ ఆర్మీపై తీవ్ర దాడులకు కూడా తెగబడుతోంది. మరోవైపు బిఎల్‌ఎకు అమెరికా షాక్ ఇచ్చింది. బిఎల్‌ఎను, దానికి చెందిన మజీద్ బ్రిగేడ్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థలుగా అమెరికా ప్రకటించింది. బిఎల్‌ఎకు గతంలోనే ఇచ్చిన స్పెషల్లీ డిజిగ్నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్ క్లాసిఫికేషన్‌లో మజీద్ బ్రిగేడ్‌ను కూడా చేర్చింది. ఈ సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ 2019 నుంచి జరిగిన ఎన్నో దాడులకు బిఎల్ఎ బాధ్యత వహించిందని చెప్పారు. వీటిలో మజీద్ బ్రిగేడ్ చేసిన దాడులు కూడా ఎన్నో ఉన్నాయని తెలిపారు. బిఎల్‌ఎను 2019లో స్పెషల్లీ డిజిగ్నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్ గా అమెరికా గుర్తించింది. మరోవైపు 2024లో కరాచీ ఎయిర్ పోర్టు, గ్వాదర్ పోర్ట్ అథారిటీ కాంప్లెక్స్‌లో జరిగిన ఆత్మాహుతి దాడులు, 2025లో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను హైజాక్ చేయడం వంటివి తామే చేసినట్టు బిఎల్ఎ ప్రకటించుకుంది.

## బీహార్ ఓటరు జాబితాపై ఆగని నిరసనలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** బీహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్, ఆర్జేడి వంటి విపక్ష పార్టీలు ఢిల్లీలో నిరసన ర్యాలీ చేపట్టిన విషయం తెలిసిందే.మంగళవారం కూడా విపక్షాలు తమ నిరసనను కొనసాగించాయి. ఆందోళనల్లో భాగంగా కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీతో సహా పలువురు ప్రతిపక్ష నేతలు 'మింతాదేవి' అనే బీహార్ ఓటరు ఫొటోతో ఉన్న టీ షర్టులు ధరించి పార్లమెంట్ వెలుపల నిరసనలో పాల్గొన్నారు. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, ఇతర ప్రతిపక్ష ఎంపీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఓట్ల చోరీ అంశంలో ఇచ్చిన ప్రజెంటేషన్‌లో బీహార్‌కు చెందిన మింతాదేవి గురించి ప్రస్తావించారు. మింతాదేవి పేరుతో ఉన్న ఓటర్ల ఐడిలో ఆమె వయసు 124 అని ముద్రించినట్లు రాహుల్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత వృద్ధ వ్యక్తి వయసు కంటే ఇది ఎక్కువని ఆయన తెలిపారు.

## సాగర్ నగర్ ఇస్కాన్‌లో ఘనంగా జరగనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు



విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

తమ దేవాలయంలో ఈ నెల 15, 16, 17 తేదీలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని సాగర్ నగర్ ఇస్కాన్ శ్రీకృష్ణ దేవాలయం అధ్యక్షుడు సాంబదాస్ ప్రభు తెలిపారు. ఈ మేరకు నగరంలోని దసపల్ల ఎగ్జిక్యూటివ్ కోర్ట్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 15వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సోలో డ్యాన్స్ పోటీలు, సాయంత్రం 5 గంటల నుంచి మాయాపూర్ భక్త బృందం వారి భజన కార్యక్రమం, సాయం త్రం 6 గంటలకు కృష్ణ లీల తెలుగు ప్రవచనం తరువాత రాత్రి 6.30కి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే 16వ తేదీ, 17వ తేదీల్లో పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తామన్నారు. భక్తులకు మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవాల్లో శ్రీ రాధా కృష్ణుల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. ఈ మీడియా సమావేశంలో శ్రీకృష్ణాష్టమి ఫెస్టివల్ కోఆర్డినేటర్ మాతాజీ డాక్టర్ నితాయి సేవిని, ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్ పాల్గొన్నారు.

## డివైన్ టచ్ చిన్నారులచే విచిత్ర వేషధారణ పోటీలు

విశాఖపట్నం ఆగస్టు 12 ప్రభాతవార్త



ఆసిల్ మెట్ట వద్ద గల ఇస్కాన్ అనుబంధ విద్యా సంస్థ డివైన్ టచ్ పాఠశాల ప్రాంగణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారులచే విచిత్ర వేషధారణ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ డా.నితాయ్ సేవ్ని మాతాజీ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీకి చెందిన చిన్నారులు దైవభక్తికి చిహ్నంగా రాధలు, గోపికలు, శ్రీ కృష్ణుల వేషధారణలతో, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశభక్తికి చిహ్నంగా స్వాతంత్ర్య సమరయోధులు సిపాయిల వేషధారణతో అందరినీ అలరించారు. ముఖ్యఅతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 101గవర్నర్ కె.ద్వారకా నాథ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలలో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## గెలాక్సీ జెడ్ ఫ్లిప్7, జెడ్ ఫ్లిప్7 ఎఫ్‌ఈపై రాయితీల ప్రకటన

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శాంసంగ్, ఇటీవల ప్రారంభించిన గెలాక్సీ జెడ్ ఫ్లిప్7 మరియు జెడ్ ఫ్లిప్7 ఎఫ్ఈపై ఉత్తేజకరమైన పరిమిత కాల ఆఫర్లను ఈరోజు ప్రకటించింది. కొత్త ఆఫర్లతో, రూ. 12000 వరకు బ్యాంక్ క్యాష్‌బ్యాక్ లేదా అప్‌గ్రేడ్ బోనస్‌తో, గెలాక్సీ జెడ్ ఫ్లిప్7 కేవలం రూ. 97999కే లభిస్తుంది. అదేవిధంగా, రూ.10000 వరకు బ్యాంక్ క్యాష్‌బ్యాక్ లేదా అప్‌గ్రేడ్ బోనస్‌తో, గెలాక్సీ జెడ్ ఫ్లిప్7 ఎఫ్ ఈ కేవలం రూ. 85999కే లభిస్తుంది. గెలాక్సీ జెడ్ ఫ్లిప్7, జెడ్ ఫ్లిప్7 ఎఫ్ ఈ కొనుగోలు చేయాలనుకునే వినియోగదారుల కోసం ఈ డీల్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చడానికి, బ్యాంక్ క్యాష్‌బ్యాక్, అప్‌గ్రేడ్ బోనస్ ఆఫర్‌లను 24 నెలల నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్‌తో కలిపి పొందవచ్చు. శాంసంగ్, ఏడవ తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు భారతదేశంలో అపూర్వమైన డిమాండ్‌ను చూశాయి. జూలై, 2025లో ప్రారంభమైన మొదటి 48 గంటల్లోనే గెలాక్సీ జెడ్ ఫోల్డ్7, జెడ్ ఫ్లిప్7, జెడ్ ఫ్లిప్7 ఎఫ్ ఈ కోసం కంపెనీ 2.1 లక్షలకు పైగా ప్రీ-ఆర్డర్‌లను పొందింది.

## యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

గాజువాక,ఆగష్టు12,ప్రభాతవార్త



యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని, విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ప్రముఖ గ్రంథాలయాధికారి, సార్వత్రిక విశ్వవిద్యాలయం లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు డి.మురళీధర్ అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో మంగళ వారం నిర్వహించిన ఎస్.ఆర్. రంగనాథన్ జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ యువత ఎస్.ఆర్.రంగనాథంను స్ఫూర్తిగా తీసుకుని, జీవితంలో విజయాలు సాధించాలని, పోటీ పరీక్షలకు చదివి, ఉద్యోగాలను సంపాదిం చాలని అన్నారు. ఎస్.ఆర్.రంగనాథన్ 1892లో తమిళనాడులో జన్మించార ని, గ్రంథాలయాలకు కేటలాగును ఏర్పరిచారని, గ్రంథాలయ అభివృద్ధికి ఆయన చేసిన సేవలకు గాను 1957లో భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందని అన్నారు. మల్కాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎ. శ్రీనివాసరావు, జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు. ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంతా అంజలి ఘటించారు.

## ఎమ్మెల్యే గణబాబును కలిసిన గ్రామ నూతన కార్యవర్గం

గాజువాక, ఆగష్టు12, ప్రభాతవార్త



జీవీఎంసీ 62వ వార్డు గుడివాడ అప్పన్న కాలనీ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన మజ్జి జగన్నాధ రావు, ప్రధాన కార్యదర్శి మలిరెడ్డి మురళి కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పిజివి ఆర్ నాయుడు గణబాబు ని మర్యాదపూర్వకం గా కలిశారు. వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు గ్రామ కమిటీ సభ్యులను గణబాబుకు పరిచయం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కృష్ణ, పర్సరామ్, పంతులు నాయుడు, చందు, భైరగి, నాగరాజు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం

### జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య శాఖ అధికారులు




విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల నందు జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు చేతుల మీదుగా జాతీయ నులిపురుగుల నివారణ మాత్రలను విద్యా ర్థులతో మింగించి ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తం గా జాతీయ నులిపురుగల నిర్మూలన దినం సంద ర్భంగా విశాఖ జిల్లాలలో గల 1 నుంచి 19 సంవత్సరం గల బాలబాలికలు అంగన్వాడీ ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో చదివే విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన నిమత్తం ఆల్బెండజోల్ మాత్రాలను మింగించారు. అన్నీ విద్యా సంస్థలలోనుఅంగన్వాడీ కేంద్రాలలో ఉచితంగా ఇవ్వడం జరిగింది. విశాఖలో జిల్లాలో బాలబాలికలు 5,15,264 మంది వున్నారు. కళాశాలలో 310మంది విద్యార్థులకు గాను 301 మంది విద్యార్థులకు మాత్రాలను అందజేశారు. ఈ మాత్రలను 1సంవత్సరం నుంచి 2 సంవత్సరాలు వయసు గల పిల్లలకు సగము మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలని సూచించారు. 3 నుంచి 19 సంవత్సరాల వయసు గల వారికి పూర్తి మాత్రను చప్పరించేటట్లు చూడాలని భోజనం చేసిన ఆరగంట తరు వాత మాత్రలను వేయాలి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యాశాఖ మహిళా అభివృద్ధి శాఖ, శిశుసంక్షేమ శాఖ, ఇతర శేఖల సహకారంతో నిర్వహించను న్నారు. జిల్లా వైద్యాశాఖాధికారి ఇసుకతోటలో గల ప్రైమరీ స్కూల్ అంబేద్కర్ నగర్‌లో గల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్‌డిడి ముందస్తు ప్రణాళిక గురించి సమీక్ష చేసి సంతృప్తి చెందారు.జిల్లా విద్యాశాఖా ధికారి డా.పిజగదీశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అదికారి ప్రేమ్‌కుమార్, జిల్లా ఆర్బిఎస్కెప్రోగ్రామ్ అధికారి డా.బి హారిక, పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డా.ఎస్ ప్రశాంతి, యుపిహెచ్ సి మెడికల్ ఆఫీసర్లు చైతన్య, సేక్టట్కన్సల్టెంట్రాజ్కిరణ్ ఆర్ బిఎస్‌కెమేనేజర్లు శాంతిప్రియ పాల్గొన్నారు.

## మార్గదర్శకులు మాస్టర్ ఇ. కె !



మాధవధార, ఆగస్టు 12, ప్రభాతవార్త

అహోరాత్రాలు లోక క్షేమం కోసం తన జీవి తాన్ని సమర్పించి, భౌగోళికంగా వేలాది మంది కు సన్మార్గాన్ని చూపి, తరింప జేసిన మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య మార్గదర్శకులని ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ ( జగద్గురు పీఠం) జాతీయ సలహా మండలి సభ్యులు సిహెచ్.యస్.యన్.రాజు (మచిలీపట్నం) పేర్కొన్నారు. మాస్టర్ ఇ.కె.శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని తాడిచెట్లపాలెంలో గల మాస్టర్ ఇ.కె.సంస్కృతి సదన్ ప్రాంగణంలో ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ (జగద్గురు పీఠం) మంగళవారం నిర్వహించిన సభలో ఆయన ప్రధాన ప్రసంగం చేసారు. దేశ, విదేశాలలో 2026 ఆగస్ట్ 11వ తేదీ వరకు ఘనంగా ఈ శతజయంతి ఉత్సవాలను సంవత్సరంపాటు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రాక్ పశ్చిమ ఆధ్యాత్మిక సమన్వయ యజ్ఞ నిర్వహణా రమై 1971న నవంబరు 18న ది వరల్డ్ టీచర్ ట్రస్టును మాస్టర్ ఇకె.స్థాపించడం జరిగిందన్నారు. ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాస్టర్ ఇ.కె. శతజయంతి ఉత్సవాలు నేడు అనేక దేశాలలో ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను ట్రస్టు అందిస్తోందని రాజు చెప్పారు. రాష్ట్రంలో అనేక చోట్ల ఆయన జీవితకాలంలో "మాస్టర్ హోమియో వైద్యాలయాలను నెలకొల్పారని, తద్వారా నేడు వేలాది మందికి ఉచిత హోమియో సేవలు అందుతున్నాయన్నారు. ఆధునిక విద్యతో పాటు సంస్కృతీ, సంస్కారాలను నేర్పడానికి గాను ఆయన 1977 సం.లో బాలభాను విద్యాలయాలను నెలకొల్పారన్నారు. సభలో ట్రస్ట్ డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ మాట్లాడుతూ సామాన్య జనులకు నిస్వార్థంగా సేవలనందించడమే "మాస్టర్ ఇ.కె.సంస్కృతి సదన్ "పరమావధి అని అన్నారు. వృత్తి విద్యలలో. ఇంత వరకు రెండు వేల మందికి మహిళలకు ఉచితంగా శిక్షణ మివ్వడం జరిగిందన్నారు. మాస్టర్ ఇ.కె.రచించిన శతాధిక గ్రంథాలను కులపతి బుక్ ట్రస్ట్ ప్రచురించిందని ఆయన చెప్పారు. ట్రస్ట్ కార్యదర్శి బి.ఆర్.కె.రాజు మాట్లాడుతూ మాస్టర్ ఇ.కెలో గల నిరాడంబరత, సేవా దృక్పథం, త్యాగనిరతి, పరహితాది గుణాలు సాధకుల కుఅనుసరణీయ మన్నారు. మాస్టర్ ఇ.కె. నిర్వహించిన గురుపూజా ఉత్సవాలు నేడు అనేక కేంద్రాలకు విస్తరించాయన్నారు. మాస్టర్ ఇ.కె. జయంతి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన టైలరింగ్, ఫుడ్ అండ్ న్యూట్రిషన్, ఫేబ్రిక్ పేయింటింగ్ కోర్సులలో శిక్షణ పొందిన 65 మంది మహిళలకు ధృవ పత్రాలను, 11 మంది మహిళలకు కుట్టు మిషన్లను అతిధులు అందజేసారు. మాస్టర్ ఇకె రచించిన భారతీయ బాలశిక్ష -4 భాగాలను ఈ ఉత్సవసభలో ఆవిష్కరించారు. ఈ ఉత్సవ సభలో ట్రస్ట్ నిర్వాహక సభ్యురాలు బి.ఉషా రాణి, పప్పు రవిశంకర్, జనకులం ఫౌండేషన్ ధర్మకర్త సి.హెచ్.శ్రీనివాస రాజు రామానుజపీఠం స్థానిక కార్యదర్శి ఏజి.కె.రాజు, సంగీత జనకులం అధ్యక్షుడు ఐ.కాశీ ప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## 98 వార్డ్‌లో గిరిజన వారోత్సవాలు

సింహాచలం, ఆగస్టు 12, ప్రభాతవార్త



ప్రపంచ గిరిజనుల దినోత్సవంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గిరిజన వారోత్సవాల్లో 98 వార్డ్‌లో మంగళవారం పాత అడివివరం నుండి గోశాల వరకు ర్యాలీగా గిరిజనులు తరలివచ్చారు. వారోత్సవాల్లో భాగంగా గిరిజనులు డింసా, డోలాక్‌లతో నృత్యం చేస్తూ అందరిని ఆకర్షించారు. వారోత్సవాలు 9 నుండి 15 వరకు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ పి. వి. నరసింహం, మొగ్గ కిరణ్, సింహగిరి గిరిజన అధ్యక్షుడు అంబడి రాజయ్య, కోశా అధికారి జానికిరామ్, జనరల్ సక్రెటరీ గెడ్డపు సన్యాసి, లీగల్ అడ్వైషర్ కురుణాకర్, టీడీపీ నాయుకులు బూర్లి కనకరావు, బాడీత బోయన వెంకటరావు, పాల్గొన్నారు.

## నులి పురుగులతో పిల్లల్లో అనేక శారీరక రుగ్మతలు

### -చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రాష్ట కన్వీనర్ గొండు సీతారాం

జగదాంబ, ఆగస్టు 12, ప్రభాతవార్త

పిల్లల్లో నులిపురుగుల వల్ల అనేక శారీరక రుగ్మతలు సంభవిస్తాయని చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం అన్నారు. మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మద్దిలపాలెం అంగన్వాడీ సెంటర్ 4లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన ఆల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు మాత్రలు అందించారు. అనంతరం సీతారాం మాట్లాడుతూ పిల్లల కడుపులోని క్రిములు వల్ల కలిగే అనారోగ్య, దీర్ఘకాలిక సమస్యలు లెక్కకు మించి ఉంటాయని అన్నారు,ఒక సంవత్సరం నుండి 19 ఏళ్ళు లోపు వయస్సులోపు వయస్సున్నవారంతా ప్రతియేటా ఫిబ్రవరి, ఆగస్టు నెలల్లో రెండు మోతాదులు మాత్రలు నోటి ద్వారా వేసుకోవడం వల్ల ఆకలి మందగించడం, నీరసం, మందకొడి తత్వం,బరువుతగ్గడం, రక్తహీనత, మలద్వారం చుట్టూ దురద వంటి అనారోగ్య లక్షణాలను దూరం చేయొచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం నగర కన్వీనర్ కె.ఎల్లయ్య, అంగన్వాడీ సెంటర్ కార్యకర్త మాధవి, ఏ.ఎన్.ఎం,ముప్పల సుజాత,ఆశా కార్యకర్తలు రామానుజం లక్ష్మి కుమారి,కె.శ్రీదేవి,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఉచిత వైద్య సేవలు




ఆరిలోవ, ఆగస్టు 12, ప్రభాతవార్త

క్యాన్సర్ రోగం అనుమానితులు, క్యాన్సర్ రోగంతో బాధపడుతున్న వారు, అలాగే చికిత్స చేసుకున్న తర్వాత మందులు తీసుకుంటున్న వారి కోసం దేశంలో మొదటి సారిగా ఆరిలోవ అపోలో ఆసుపత్రి టోల్ ఫ్రీ నెంబర్ను మంగళవారం ప్రారంభించింది. ఈ సందర్భంగా అపోలో కాన్సర్ వైద్యులు మాట్లాడుతూ వ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే ఎటువంటి ప్రమాదం లేకుండా క్యాన్సర్ నుండి బయటపడవచ్చని చాలామందికి అవగాహన ఉన్నప్పటికీ క్యాన్సర్ లక్షణాలు కనిపించినా, అస్పత్రికి వెళ్ళి వైద్యులను సంప్రదించడానికి చాలామంది ముందుకు రావడం లేదన్నారు. వ్యాధి లక్షణాలు ముదిరి, కాన్సర్ అడ్వాన్స్ స్థాయి కి చేరుకొన్న రోగులు ఆలస్యంగా అస్పత్రికి రావడం వల్ల వారి ప్రాణాలకే ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇటువంటి వారి కోసం ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఎంతగానో ఉపయోగపడుతుందని క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తమను సంప్రదించి వివరాలు వెల్లడిస్తే,రోగ అనుమానితులుగా గుర్తించే వారికి ఆసుపత్రి వద్ద పరీక్షలు చేయడానికి వీలవుతుందని తద్వారా ప్రారంభ దశలోనే క్యాన్సర్ గుర్తించడానికి మార్గం సుగమనం అవుతుందన్నారు. అలాగే చికిత్స తీసుకొని ఇంటి వద్ద మందులు వాడుకుంటున్న వారు ఏవైనా శారీరక ఇబ్బందులు ఎదురైన,సందేహాలు వున్న టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సహాయం పొందడానికి వీలవుతుందన్నారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ 1800 203 1066 అన్నివేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అపోలో వైద్యులు డాక్టర్ బ్రహ్మజీ, డాక్టర్ ఆదిత్య నారాయణ, అపోలో సిఓ ఓ డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ రాకేష్ రెడ్డి బోయ, డాక్టర్ ధీరజ్ కొండమూడి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం గ్రామ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేస్తుంది..

పద్మనాభం,ఆగస్టు 12,ప్రభాతవార్త

మండలంలో కృష్ణాపురం ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు భూములు ఇచ్చిన గ్రామ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేస్తుందని పద్మనాభం తహాశీల్దారు కె.ఆనందరావు హామీ ఇచ్చారు. మంగళవారం ఆయనతో పాటు రెవిన్యూ అధికారులు గ్రామంలో సూదికొండ వద్ద సర్వే నెంబరు 88లో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణానికి సేకరిస్తున్న భూములను పరిశీలించిన అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు.గ్రామ సమీపంలో పరిశ్రమలు వస్తే గ్రామం అభివృద్ధి కావడమే కాకుండా పలువురుకి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. అలాగే దీనికి భూములు ఇస్తున్న రైతులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని, దీంతో పార్కు నిర్మాణానికి అడ్డుతగలు కూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం నాయకులు గాడు అప్పలరాజు, సుంకర నారాయణరావు, మొకర పైడినాయుడు, రైతులు పాల్గొన్నారు.



## ర్యాగింగ్ వద్దు -చదివే ముద్దు

### ర్యాగింగ్ పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు -500 మంది ఎన్సిసి విద్యార్థులతో యాంటీ ర్యాగింగ్ ర్యాలీని ప్రారంభించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




రాగింగ్ ఒక నేరం. విద్యా సంస్థలు రాగింగ్ లేని సురక్షిత వాతా వరణంగా ఉండేలా అందరూ కృషి చేయాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పిలుపునిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆగస్టు 12 నుండి 18 వరకు జరుపుతున్న యాంటీ రాగింగ్ వీక్ సందర్భంగా మంగళవారం ఏబీఎన్ కాలేజ్ ప్రిన్సిపాల్ సింహాద్రి నాయుడు సమన్వయంతో వన్ టౌన్ సీఐ జిడి బాబు ఆధ్వర్యంలో సుమారు 500 మంది యూనిఫామ్ ధరించిన ఎన్సీసీ క్యాడెట్స్‌తో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ఏబీఎన్ కాలేజ్ నుండి ప్రారంభమై, కలెక్టర్ ఆఫీస్ - జగదాంబ చౌక్ - పూర్ణా మార్కెట్ మార్గంలో తిరిగి కాలేజ్ వరకు కొనసాగింది. పోలీస్ కమిషనర్ స్వయంగా ర్యాలీకి శుభారంభం చేసి, ర్యాలీతో కలిసి నడుస్తూ ప్రజలకు "రాగింగ్ వద్దు - చదివే ముద్దు", "రాగింగ్ పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు" వంటి నినాదాలు అందించారు. ఈ సందేశం నగరమంతా ప్రతిధ్వనించింది. ఈ కార్యక్రమంలో డీసీపీ జోన్-2 మేరీ ప్రశాంత్, ఏసీపీ హార్బర్ కాళిదాసు, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జీ.డి.బాబు ఆధ్వర్యంలోని సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## కొవ్వాడ గ్రామంలో జరగనున్న ల్యాండ్ పూలింగ్ సర్వేకు రైతులు సహకరించాలి..

పద్మనాభం, ఆగస్టు 12, ప్రభాతవార్త



మండలంలో కొవ్వాడ గ్రామంలో ఈ నెల 13 నుండి జరగనున్న ల్యాండ్ పూలింగ్ సర్వే కార్యక్రమానికి రైతులు సహకరించాలని భీమిలి డివిజన్ ఆర్‌డిఓ సంగీత్ మాధూర్ అన్నారు. గ్రామంలో మండల తహశీల్దారు కె.ఆనందరావు రైతులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన ల్యాండ్ పూలింగ్‌పై అవగాహన కల్పించారు. గ్రామంలో నంది కొండ వద్ద సర్వేనెంబరు 237లో సేకరించనున్న సుమారు 350 ఎకరాల భూమిని సర్వే చేయడం, ఆభూములలో ఉన్న రైతులను గుర్తించే ప్రక్రియకి రైతులు సహకరించాలని ఆయన కోరారు.భూములను నష్టపోయిన రైతులకు అక్కడే అభివృద్ధి చేసిన భూమిని ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ , ఎంపిటీసీ , నాయకులు కోన శ్రీను, ఎ ఎం సి డైరెక్టర్ కరిమిరెడ్డి లక్ష్మి,రైతులు పాల్గొన్నారు.

## గౌరీ గ్రంథాలయం నూతన కమిటీకి చిరు సత్కారం



విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

దశాబ్దాల చరిత్ర కలిగిన అనకాపల్లి గవర పాలెం శ్రీ గౌరీ గ్రంథాలయంకి నూతన కమిటీకి అధ్యక్షుడుగా ఎన్నికైన బుద్ధ రమణాజి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ళ సురేంద్ర కలిసి అభినందనలు తెలియజేసి చిరు సత్కారం చేశారు. ఈ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైనా యల్లపు శ్రీను, జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన బుద్ధ జోగినాయుడుకి అభినందనలు తెలియజేసి వారిని సత్కరించారు. ఈసందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ ఏ పదవి చేపట్టిన దానికి సంపూర్ణ న్యాయం చేసే బుద్ధ రమనాజి ఆధ్వర్యంలో గౌరీ గ్రంథాలయంలో మరిన్ని మంచి కార్యక్రమాలు రూపుదిద్దుకుంటాయి అని ఆశిస్తున్నామని అన్నారు. నూతన కమిటీలో సెక్రటరీగా నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన కాండ్రేగుల రమణకి ఇతర కార్యవర్గ సభ్యులకి కూడా అభిందనలు తెలియజేస్తున్నాం అన్నారు. జగన్నాధ స్వామి ఆలయం ఛైర్మన్ దాడి బుజ్జి ఆంధ్రప్రదేశ్‌వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడుపి చందు, పీడి ప్రసాద్ తెలుగు దేశం పార్టీ మీడియా కో-ఆర్డినేటర్ భానుచందర్ (అఖి) తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవలో బాబు ష్యూరిటి- మోసం గ్యారంటీ

ఆరిలోవ, ఆగస్టు 12, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు నాయకత్వంలో స్థానిక 13వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో ఆరిలోవ, బూత్ నంబర్ 16, ఎస్ కె ఎం ఎల్ నగర్‌లో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి గడప గడపకు వెళ్లి కరపత్రాలు ఇచ్చి, కూటమి ప్రభుత్వం చేసిన మోసం ప్రజలకు ఇచ్చిన హామీలను మోసం చేసి అధికారంలోకి ఎలా వచ్చారు, సూపర్ సిక్స్ హామీలు ప్రజలకు ఏ విధంగా మోసం చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్యాల సాగరక, వానపల్లి ఈశ్వరరావు, బేతా దుర్గారావు, ప్రసంగి వాసు, పాండ్రంకి బంగారాజు, రాగోలు పోలరావు, ఓసెట్టి అప్పలనాయుడు, కాకర గోవిందు, పాండ్రంగి శ్రీను, వంకర బాబురావు పాల్గొన్నారు.

## ప్రోత్సహిస్తే నాటక రంగం ఉజ్వలంగా వెలుగొందుతుంది : దర్శకులు బొట్టా వేణు

జగదాంబ, ఆగష్టు 12, ప్రభాతవార్త



ఏ కొద్ది ప్రోత్సాహం ఇచ్చినా నాటక రంగం ఉజ్వలం గా వెలుగొందుతుందని ప్రముఖ దర్శకులు బొట్టా వేణు పేర్కొన్నారు. సాగర తీరంలో సైబర్ నేరాలు ఇతివృత్తంతో ప్రఖ్యాత నట శిక్షకులు, దర్శకులు, పలు అవార్డుల గ్రహీత నవరస మూర్తి దర్శకత్వంలో ముళ్ళ తీగలు వీధి నాటిక ప్రదర్శన జరిగింది. నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు సాయి, యశ్వంత్, నీరుపం, హర్షిని శ్రీ, ముకుంద, తేజ, మదన్, రోహిత్, నారాయణ తదితరులు నటించారు. వాయిద్య సహకారం దప్పు ప్రసాద్ అందించిన ఈ నాటికను ప్రఖ్యాత వీధి నాటిక సృష్టి కర్త, ప్రోత్సాహకాలు, దర్శకుల్లో విఖ్యాతి పొందిన, దండు నాగేశ్వరరావు రాశారు. ఈ సందర్భంగా బొట్టా వేణు మాట్లాడుతూ మాస్టర్ నవరస మూర్తి నిర్దేశకత్వంలో మరింత మంది నటులు రంగ స్థలం, బుల్లి తెర, వెండి తెరలకు పరిచయం కావాలన్నారు. సైబర్ నేరాలు ఆధారంగా ముళ్ళ తీగల మీద పడితే ప్రమాదం అని తెలిసి కూడా లెక్కచేయకుండా వాటి జోలికి వెళితే మనిషి మృత్యువాత పడే పరిస్థితి ఉందనేది ఇతివృత్తం. ఇప్పుడు యువత జీవితం అలానే తయారయింది. యువత కాదు పెద్దలు కూడా సెల్ ఫోన్లో విజ్ఞానం ఉంది అజ్ఞానం ఉంది. అంతేకాదు అంతుచిక్కని టెక్నాలజీ ఉంది. అది మంచికి వాడుకుంటే మల్లెపూల తోట చెడుకు వినియోగిస్తే ముళ్ళ తీగల బాట ఏది కావాలో నిర్ణయించుకోవాల్సింది మనమే అనే కథాంశంతో కొన్ని సన్నివేశాలతో బహుజన హితంగా జనరంజకముగా ముళ్ళ తీగలు నాటిక ప్రదర్శించడం ప్రబోధాత్మకంగా ఉంది. నవరసా తీయటం ఆర్ట్స్ అసోసియేషన్ నవరస మూర్తి విజయం సాధించారు. పోలీసుశాఖ సహకారంతో రెండు రోజులు మూడు ప్రదర్శనను కళాకారులు విజయవంతంగా ప్రదర్శించారు. ఇందులో రచయిత దండు నాగేశ్వరరావు దర్శకులు నవరస మూర్తి, హేమ ఇమేజ్ నవరస నటీనటులతో ప్రదర్శించడం ఆకట్టుకుంది. ప్రశంసలు అందుకుంది.



# భారత పోర్ట్ బిల్లు 2025.. దేశ ఆర్థికాభివృద్ధికి కీలకం" : ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్టు 12, ప్రభాతవార్త

భారత ఆర్థిక ప్రగతిలో సముద్ర వాణిజ్య మౌలిక సదుపాయాల ప్రాధాన్యతను ఉద్దేశిస్తూ, విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ పార్లమెంటులో జరిగిన చర్చలో భారత పోర్ట్ బిల్లు, 2025 కు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. లోక్‌సభలో మాట్లాడిన శ్రీభరత్ ఈ బిల్లును దేశవ్యాప్తంగా పోర్ట్ అభివృద్ధిని సులభతరం చేయడానికి, వ్యాపార సౌలభ్యం పెంచడానికి, వివాదాలను సమర్థవంతంగా పరిష్కరించడానికి, అలాగే పోర్ట్‌ల గుర్తింపు, నియంత్రణ కోసం ఏకీకృత విధానాన్ని ఏర్పరచడానికి అవసరమైన కీలక అడుగుగా పేర్కొన్నారు. 1,000 కి.మీ. కంటే ఎక్కువ తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ ప్రతినిధిగా ఆయన గత దశాబ్దంలో రాష్ట్ర పోర్ట్ రంగం సాధించిన విశేష పురోగతిని వివరించారు. "ముఖ్యమైన పోర్ట్‌లలో నౌకల టర్న్‌రౌండ్ సమయం 93 గంటల నుండి 48 గంటలకు తగ్గింది. భారత అంతర్జాతీయ షిప్‌మెంట్ ర్యాంకింగ్ కూడా గణనీయంగా 8వ పేజీలో

## స్వాతంత్ర్య స్ఫూర్తిని పెంపొందిస్తూ..

# మాతృభూమి రుణం తీర్చుకుందాం..



హర్ ఘర్ తిరంగా.. బైక్ ర్యాలీలో పిలుపునిచ్చిన కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్
-ఉత్సాహంగా పాల్గొన్న యువత, అధికారులు, సీఆర్పీఎఫ్, ఐటీబీపీ బెటాలియన్లు
-ప్రాథమిక హక్కులను కాపాడుకుంటూ.. ప్రాథమిక విధులను నిర్వర్తించాలని హితవు




విశాఖపట్టణం ప్రతినిధి, ఆగస్టు 12, ప్రభాతవార్త

భావితరాల్లో భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని పెంపొందిద్దామని, భారతమాత ముద్దుబిడ్డలుగా మాతృభూమి రుణం తీర్చుకుందామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. దేశం కోసం అహర్నిశలూ శ్రమించి, స్వాతంత్ర్య సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ వారి బాటలో పయనిద్దామని పిలుపునిచ్చారు. ఈ నెల 8వ తేదీ నుంచి జరుగుతున్న హర్ ఘర్ తిరంగా ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక బీచ్ రోడ్డులో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. కాళీమాత ఆలయం నుంచి వైఎంసీఏ వరకు ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లాలోని వివిధ విభాగాల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, క్రీడాకారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై... హర్ ఘర్ తిరంగా అంటూ నినదిస్తూ మువ్వెన్నల జెండా చేత బట్టి ముందుకు సాగారు. వీక్షకుల్లో జాతీయ భావాన్ని, స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేశారు. హర్ ఘర్ షెడ్యూల్‌లో భాగంగా మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ క్రమంలో యూసీడీ, ఐసీడీఎస్, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన హర్ ఘర్ వస్త్ర ప్రదరశన మేళాను తిలకించారు. అక్కడ ప్రదర్శనలో ఉంచిన వివిధ వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడకు విచ్చేసిన వారిని ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగించారు. యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు గాను ఈ రోజు తిరంగా బైక్ ర్యాలీని నిర్వహించామని గుర్తు చేశారు. "ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా భాగస్వామ్యమైన సీఆర్పీఎఫ్, ఐటీబీపీ బెటాలియన్ల అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు. భారత పౌరులుగా మనందరం దేశానికి తిరిగివ్వాల్సింది చాలా ఉంది. అది దేశ సరిహద్దులో ఉండే సైనికుడి మాదిరిగా కావొచ్చు.. సమాజంలో ఉండే బాధ్యతాయుతమైన పౌరుడిగా కావొచ్చు. కాబట్టి మనం ఆశించే అన్ని సమయాలలో దేశం నాకు ఏమి ఇచ్చింది అని కాకుండా కొన్నిసార్లు, పౌరులుగా మనం దేశానికి ఏమిచ్చామని ప్రశ్నించుకోవాలి. సరిహద్దులో ఉండి మాత్రమే కాకుండా... సరళమైన చర్యల ద్వారా కూడా మాతృభూమి రుణం తీర్చుకోవచ్చు. మంచి నడవడిక, సాటి పౌరుల పట్ల సోదరభావం, గౌరవ భావం కలిగి ఉండటం ద్వారా స్వాతంత్ర్య స్ఫూర్తిని కాపాడవచ్చు. బాధ్యతాయుతమైన పౌరుడిగా ఉండటం ద్వారా కూడా దేశానికి తిరిగి ఇవ్వవచ్చు. అది ఎలా అంటే నగరాన్ని శుభ్రంగా ఉంచడం ద్వారా, మీ పన్నులను క్రమం తప్పకుండా చెల్లించడం ద్వారా, మీ తోటి పౌరులను గౌరవించడం ద్వారా, మీరు ఆ బాధ్యతను నిర్వర్తించవచ్చు. రాజ్యాంగం మనకి ప్రాథమిక హక్కులను కల్పించింది. అలాగే మనకు కొన్ని ప్రాథమిక విధులు కూడా ఉన్నాయి. మనం ఆ విధులను ధర్మబద్ధంగా నిర్వర్తించగలిగితే, దేశానికి తిరిగి ఇస్తున్నట్లే. మీరంతా ఈ గొప్ప దేశానికి నిజమైన పౌరులు. కాబట్టి ఇతరుల ఆదర్శాలను 8వ పేజీలో

## 30 ఏళ్ల తర్వాత పులివెందులలో గెలిచిన

# ప్రజాస్వామ్యం



టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉపఎన్నికలు రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక చారిత్రాత్మక మలుపు అని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఈ రెండు ప్రాంతాల్లో నిజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. గతంలో నామినేషన్ వేయడం అంటే ప్రాణాలను పణంగా పెట్టినట్టేనని, అభ్యర్థుల పత్రాలు లాక్కోవడం, రోడ్లపై దాడులు, ఇళ్ల వద్ద బెదిరింపులు, పోలీసులు చూడనట్టు చూడటం ఇవన్నీ సాధారణమైపోయిన కాలమని గుర్తుచేశారు. ఏక గ్రీవాలే పాలనా చ్ఛందంగా మారిన ఈ భూ భాగంలో, ఈసారి పరిస్థితి తలకిందులైంద న్నారు. పులివెందులలోనే 11 మంది, ఒంటి మిట్టలో పలువురు అభ్యర్థులు స్వేచ్ఛగా నామి నేషన్లు దాఖలు చేయడం ప్రజాస్వామ్యం మళ్లీ శ్వాస తీసుకున్న సంకేతమని ఆయన అన్నారు. "వైసీపీ 'లక్కీ నంబర్' అని చెప్పుకునే 11 నామినేషన్లు పులివెందులలో రావ డం, ప్రజలు ఇక భయంకి లోబడరనే స్పష్టత ఇస్తోంది" అన్నారు. ఓటమి భయం ముందే పసిగట్టి వైసీపీ అడ్డగోలు ఆరోపణలకు దిగిందని, ఎన్నికల కమి షనర్ టీడీపీకి అనుకూలంగా వ్యవ హరించారనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. "నీలం సాహ్ని వైసీపీ ప్రభుత్వం లోనే నియమితులైనవారు ఈ వాస్తవం మర్చిపో కూడదు" అని గుర్తుచేశారు. ప్రజల ఓటు హక్కును కాపాడడంలో ఈసారి పోలీసులు తటస్థంగా, ధైర్యంగా వ్యవహరించారని ప్రశంసించారు. ఎక్కడా భయ భ్రాంతులు లేకుండా దాదాపు 85 శాతం పోలింగ్ జరగడం ప్రజల్లోని ఉత్సాహానికి నిదర్శనమని పేర్కొన్నారు. "ఇది ప్రజాస్వామ్యం గెలిచిన రోజు వైసీపీ ఏకగ్రీవ పాలనకు ముగింపు పలికిన రోజు. పులివెందుల, ఒంటిమిట్టలో టిడిపి అభ్యర్థుల ఘన విజయం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పునరుద్ధర ణకు ఇది ఆరంభమని, పార్టీ శ్రేణులు, ప్రజా స్వామ్యవాదులందరికీ అభినందనలు తెలిపారు.

# గంటాపై 2009 ఎన్నికల నాటి కేసు కొట్టివేత



విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్టు 12, ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో అనకాపల్లి టౌన్ పోలీసులు నమోదు చేసిన అభియోగాలు రుజువు కాకపోవడంతో విజయవాడలోని ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు ప్రస్తుత భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుపై ఆ కేసును కొట్టి వేస్తూ సోమవారం తీర్పునిచ్చింది. అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా 2009లో ప్రజారాజ్యం పార్టీ తరపున గంటా శ్రీనివాసరావు పోటీ చేసిన విషయం విదితమే. ఓటర్లకు పంచుతున్నారని 27 క్రికెట్ కిట్లు, 3 చీరలను, పార్టీ ప్రచార సామగ్రిని అనకాపల్లి టౌన్ పోలీసులు 8వ పేజీలో

# సింహాద్రినాధుని అన్నప్రసాదానికి 36 ఏళ్ళు

సింహాచలం, ఆగస్టు 12, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం ఉత్తరాంధ్ర భక్తుల హృదయంలో నిలిచిన పుణ్యక్షేత్ర శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి కటాక్షంతో, సుమారు 36 సంవత్సరాల క్రితం,అన్నిధానాల కంటే అన్నదానం శ్రేష్ఠమని అందునా భగవంతుడి సాన్నిధ్యంలో భక్తుల ఆకలి తీర్చడంకోసం అన్న ప్రసాదాన్ని అందించడం మరింత పుణ్యమని నమ్మకంతో నిత్యాన్నదాన పథకాన్ని సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలోనూ అమలుచేశారు. 1989 ఆగస్టు 14న తొలి సారి దేవాలయ ఉద్యోగులు రూ.50 వేలు విరాళంగా సమర్పించి, స్వామి వారి నిత్యాన్న ప్రసాదానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి అప్పటి ఆలయ కార్యనిర్వహణాధికారి జీవీ నరసింహమూర్తి వారి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం జరిగింది.

**అదే స్వామివారి "నిత్య అన్నప్రసాద పథకం".**

1989 ఆగస్టు 14న, అప్పటి దేవస్థానం ఉద్యోగులు తమ భక్తి భావంతో, తొలి విరాళంగా రూ.50,000 సమర్పించారు. ఆ చిన్న విత్తనం కాలక్రమేణా ఒక విశాల వృక్షంగా మారింది. భక్తుల అగాధ విశ్వాసం, కోట్ల రూపాయల విరాళాలు, వాటిపై వచ్చిన వడ్డీతో ఈ పథకం నిరాటకంగా సాగుతుంది.ఈ పథకాన్ని మరింత మెరుగుపరిచేందుకు ఆలయ అనువంశిక ధర్మకర్త కేంద్ర మాజీ మంత్రి గోవా రాష్ట్రం గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు సూచనల మేరకు పరిసరాల పరిశుభ్రత, 8వ పేజీలో



# సైబర్ నేరగాళ్ల చేతిలో పడి మోసపోవద్దు

(విశాఖ క్రైమ్ -ప్రభాత వార్త)

రాష్ట్రంలో ప్రప్రథమంగా సైబర్ క్రైమ్ పోలీసులు ఇన్స్టంట్ లోన్ యాప్ కేసులలో సీజ్ అయిన నగదును బాధితులకు అందజేస్తున్నామని నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత భాగ్చి తెలిపారు. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం పోలీస్ కమిషనరేట్ లో సీజ్ కాబడిన క్రిప్టో కరెన్సీ ను ఇండియన్ కరెన్సీ లోకి మార్చి సదరు నగదు మొత్తాన్ని యాప్ బాధితులకు తక్షణ సహాయంగా మేళా నిర్వహించి అందజేశారు. ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత భాగ్చి మీడియాతో మాట్లాడుతూ విశాఖ సైబర్ క్రైమ్ గణాంకాల ప్రకారం 295 లోన్ యాప్ బాధితులను గుర్తించడం జరిగిందన్నారు. అందులో సుమారు 100 మంది అధిక మొత్తంలో రుణాలు చెల్లించి డబ్బులు నష్టపోయారని తెలిపారు. లోన్ యాప్ కేసులో సీజ్ చేసిన క్రిప్టో కరెన్సీని కోర్టు పర్మిషన్ 8వ పేజీలో



పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి -సీజ్ చేసిన క్రిప్టో కరెన్సీ ను ఇండియన్ కరెన్సీ లోకి మార్చి బాధితులకు అందించిన సీపీ

# జగన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్




## బాలికతో అనుచితంగా ప్రవర్తించిన

# వ్యక్తిపై పోక్సో కేసు నమోదు

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘటన




# కారు ఢీకొనడంతో 15 నెలల పసికందు దుర్మరణం

## బిఆర్‌టిఎస్ రోడ్డులో విషాదకర సంఘటన

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

కారు ఢీకొనడంతో 15 నెలల బాబు దుర్మరణం పాలైన విషాద సంఘటన కంచరపాలెం పరిధిలో చోటు చేసుకుంది. స్థానిక సుభాష్ నగర్ ప్రాంతానికి చెందిన రాంబాబు బిందు దంపతులకు 15 నెలల హర్షిత్ ఉన్నాడు. రాం బాబు ప్లంబర్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకు వస్తున్నాడుడు. ఇదిలా ఉండగా మంగళవారం సాయం త్రం కంచరపాలెం సుభాష్ నగర్ బిఆర్‌టిఎస్ రోడ్డును బాబు హర్షిత్‌తో రాంబాబు బిందు కలిసి దాటుతుండగా ఐటిఐ జంక్షన్ నుండి వేగంగా వస్తున్న వోక్స్‌వగన్ కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో రోడ్డు దాటే ప్రయ త్నంలో తల్లి బిందు చేతిలో ఉన్న హర్షిత్‌ని కారు ఢీకొనడంతో రోడ్డుపై పడిన చిన్నారి హర్షిత్ అక్కడికక్కడే దుర్మర ణం చెం దారు. వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని ప్రమాదాల కారణమైన వోక్స్ వేగన్ కారు డ్రైవర్ను పట్టుకొని దేహశుద్ధి చేశారు. యాక్సిడెంట్ అనంతరం పెద్దఎత్తున ట్రాఫిక్ స్తంభించడంతో శాంతి భద్రతలకు విఘాతం కలగకుం డా కంచరపాలెం లా అండ్ ఆర్డర్ సిఐ కె రవికుమార్, ట్రాఫిక్ సిఐ దాశరథి పరిస్థితిని చక్కదిద్దారు. కళ్ళ ముందే కుమారుడు మృతి చెందడంతో తల్లి తండ్రి కన్నీరు మున్నీరుగా విలపించడం స్థానికులను కలిచి వేసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. కంచరపాలెం ట్రాఫిక్ సిఐ దాశరథి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## 13వ వార్డులో నులిపురుగుల మందుల పంపిణీ



ఆరిలోవ, ఆగస్టు 12, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డులో మంగళవారం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు అన్నా క్యాంటీన్, అంగన్వాడి కేంద్రం, వరల్డ్ విజన్ ఎంపీపీ స్కూల్, ఆరిలోవ కాలనీ ఎంపీపీ స్కూల్‌లో జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ హాజరై ఆమె చేతుల మీదుగా పిల్లలకు అలజండోల్ టాబ్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎమ్ లు ఆశ వర్కర్లు మహిళా పోలీసులు, వడిసెల శ్రీను, మనీ పాల్గొన్నారు.

## సెంట్రల్ జైల్లో గుండెపోటుతో ఖైదీ మృతి

ఆరిలోవ, ఆగస్టు12, ప్రభాతవార్త

కేంద్రకారాగారంలో ఒక శిక్ష పడిన ఖైదీ గుండెపోటుతో మృతి చెందినట్లు జైలు అదనపు పర్యవేక్షణ అధికారి సాయి ప్రవీణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం విశాఖ ఆరిలోవకు చెందిన కె బాలయోగి(76) అనే వృద్ధుడు పోక్సో కేసులో ముద్దాయిగా రుజువు కావడంతో న్యాయస్థానం అతనికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. దీనితో 2022 వ సంవత్సరంలో ఆయన విశాఖ కేంద్ర కారాగారంలో శిక్ష పడిన ఖైదీగా జైలు జీవితం అనుభవిస్తున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం జైల్ క్యాంటీన్ కి వెళ్లి బిస్కెట్ ప్యాకెట్ కొనుక్కుంటుండగా ఒకసారిగా కుప్పకూలాడు. సెంట్రల్ జైలు వైద్యులు గుండె పోటుగా నిర్ధారించి కేజీహెచ్ కు తరలించగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఆయన తెలియజేశారు.

## జగన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 12, ప్రభాతవార్త

తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన సందర్భంగా పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ నేరగాళ్ల చేతిలో పడి మోసపోవద్దు

7వ తరువాయి ..

ద్వారా ఇండియన్ కరెన్సీ లోకి 45 లక్షల రూపాయలు మార్చామన్నారు. 45 లక్షల రూపాయలను లోన్ యాప్ బాధితులకు తక్షణ సహాయం కింద లీగల్ ప్రాసెస్ ద్వారా అందజేసినట్టు వెల్లడించారు. ప్రజలలో ఎంత అవగాహన కలిగిస్తున్న రోజు రోజుకు సైబర్ నేరాలు పెరుగుతూనే ఉన్నాయని సిపి ఆవేదన వ్యక్తం చేశారు. సైబర్ క్రైమ్ నేరాలను అరికట్టేందుకు విశాఖ సిటీ సైబర్ క్రైమ్ పోలీస్‌లు నిరంతరం కృషి చేస్తున్నట్టు చెప్పారు. అనుమతి లేని ఆన్లైన్ యాప్స్‌లో లోన్‌లు తీసుకొని సైబర్ నేరగాళ్ల చేతిలో పడి మోసపోవద్దని ప్రజలకు ఆయన పితావు హితవు పలికారు. సైబర్ నేరగాళ్లు ఇచ్చే కమీషన్ డబ్బులకు ఆశపడి బ్యాంక్ ఖాతాలు ఓపెన్ చేసి వారికి సహకరించవద్దని సూచించారు. ఇలా బ్యాంకు ఖాతాలు తెరిచిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వైసిపి ఏడిసిపి ఏసిపి సైబర్ క్రైమ్ సీఐలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ లావాదేవీల గురించి డిపాజిట్ ఖతాల గురించి పూర్తిగా తెలుసుకోవాలి..

### ఎస్.ఎస్.టి డైరెక్టర్ వి.ఆంజనేయులు, రాంపురం ఎస్.బి.ఐ బ్యాంకు మేనేజర్ దుర్గారావు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ లావాదేవీల గురించి డిపా జిట్ ఖతాల గురించి పూర్తిగా తెలుసుకోవాలని ఎస్. ఎస్.టి డైరెక్టర్ వి.ఆంజనేయులు రాంపురం ఎస్.బి.ఐ బ్యాంకు మేనేజర్ దుర్గారావు అన్నారు. విశాఖపట్నం జిల్లా, పెందుర్తిలో ఉన్న విస్టమ్ ఇంజనీరింగ్ కాలేజీ నందు జరిగిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా పాల్గోని భారతదేశంలో ఆర్థిక అక్షరాస్యత రేటు దాదాపు 27 శాతం అన్నారు. దీని అర్థం జనాభాలో ఎక్కువమందికి తగినంత ఆర్థిక పరిజ్ఞానం లేదన్నారు. బాగా చదువుకున్న వారికి కూడా ఆర్థిక అక్షరాస్యత గురించి తెలియదన్నారు. ఇది మెరుగైన ఆర్థిక అక్షరాస్యత అవసరాన్ని హైలైట్ చేస్తుందన్నారు. అందువల్ల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకుల వంటి ఇతర ఆర్థిక సంస్థలు, ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడానికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నాయన్నారు.ప్రతి ఒక్క వ్యక్తికి కూడా బ్యాంకింగ్ సేవల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండా లన్నారు అదేవిధంగా నగదు రైతు లావాదేవీలు వినియోగించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్త పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా "ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బ్యాంకింగ్ ఫోల్డర్‌లో చేర్చబడాలి, ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి, బ్యాంకు ఉత్పత్తులను ఉపయోగించాలన్నారు. మరియు బ్యాంకింగ్ సేవలను తెలివిగా ఉపయోగించాలన్నారు. ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ అధ్వర్యములో, డైరెక్టర్ వి.ఆంజనేయులు, మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో పెందుర్తి టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.దేముడు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ "సైబర్ క్రైమ్స్ కి గురి కాకుండా ప్రతి విద్యార్థి జాగ్రత్తగా ఉండాలి అని తెలియచేసారు. ఈ వర్క్ షాప్‌లో రిసోర్స్ పర్సన్లు ఎస్.హరి ఎస్.బాలకృష్ణ, ట్రైనర్లు ఎ.వేదవతి, ఎన్.గణేష్ డిపాజిటర్ అభద్రత తొలగింపు,బ్యాంక్ వైపు మొదటి అడుగు, డిపోజిట్, డిపాజిట్ ఖాతాలు గురుంచి బ్యాంక్ ఖాతా తెరవడం, లావాదేవీలు నిర్వహించడం, డిపాజిట్ ఖాతాలతో అదనపు ప్రయోజనాలు, పిర్యాదులు పరిష్కార వ్యవస్థ, భారత దేశములో చెల్లింపు, పరిష్కార వ్యవస్థ గురుంచి వయోవృద్ధులకు బ్యాంకింగ్ సౌకర్యం, రిజర్వ్ బ్యాంక్ ఇటీవలే కలిపించిన సదుపాయాలు గురుంచి అవగాహన కల్పించారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తిని పెంపొందిస్తూ..

7వ తరువాయి ..

గౌరవించడం, పౌరులుగా మన ఉత్తమమైన సేవలను అందించాలి. జాతీయ జెండాతో సహా.. దేశం తాలూక చిహ్నాలను గౌరవించాలి. మనమంతా గౌరవిస్తున్న ఈ జాతీయ జెండాను మన తెలుగు వ్యక్తి రూపొందించటం నిజంగా గర్వకారణం. హర్ ఘర్ తిరంగా లాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి భారతీయ పౌరుడూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలి. దేశ ప్రయోజనాలు, సమాజ హితం కోసం అంకితభావంతో పని చేయాలి. పింగళి వెంకయ్య లాంటి మహానుభావుల బాటలో పయనించాలి" అని కలెక్టర్ సూచించారు.

### అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహ విద్యార్థులు థింసా నృత్యం చేయగా, గాజువాకకు చెందిన విద్యార్థులు భరతనాట్యం ఆడారు. దేశభక్తి గీతాలకు ప్రదర్శనలు ఇస్తూ చూపరుల్లో జాతీయ భావాన్ని పెంపొందించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారిణి జె.మాధవి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ కె.రామారావు, బెటాలియన్ కమాండెంట్ భగత్ సింగ్, 198, 234 బెటాలియన్లకు చెందిన ఇతర అధికారుల, సిబ్బంది, డివిజనల్ పీఆర్వో డి.నారాయణరావు, ఏవీ సూపర్ వైజర్ వెంకటరావు, ఏఈ రామకృష్ణ, టూరిజం అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రినాధుని అన్నప్రసాదానికి 36 ఏళ్ళు

7వ తరువాయి ..

ఆధ్యాత్మిక వాతావరణం ప్రతిబింబించేలా దృష్టిసారించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి, డిపాజిట్ మొత్తం 36,45,41,720.00 లక్షలు చేరింది. ఇందు పై వచ్చే వడ్డీ 2024 - 2025 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.2,09,33,275 కోట్లు సమకూర్చబడుతుంది. ఈ వడ్డీతో మాత్రమే స్వామివారి నిత్యాన్న ప్రసాదం పథకం నిరాటంకంగా, విజయవంతంగా కొనసాగుతోంది. దేవాలయ రికార్డుల ప్రకారం స్వామి వారి నిత్య అన్నప్రసాద పథకం ప్రారంభించినప్పటి లక్ష లేదా అంతకుమించి విరాళం సమర్పించిన వారు 1217 మంది దాతలు ఉన్నారని,ఈ ఏడాదిలోనే సుమారు పది లక్షలకు పైగా భక్తులు స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారని ఆలయం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు తెలిపారు. 1989లో ప్రారంభమైన ఈ యజ్ఞం, 2025 ఆగస్టు 14కు, 36 ఏళ్లు పూర్తి చేసుకొని, 37వ వసంతంలోకి అడుగుపెడుతున్న సేవా యజ్ఞం దాతల అచంచలమైన సహకారం, భక్తుల విశ్వాసం, సిబ్బంది శ్రమ ఎ ఈ మూడు కలిసి, సింహాచలం నిత్య అన్నప్రసాదం ఒక శాశ్వతమైన భక్తి చరిత్రగా నిలిచాయి.

## భారత పోర్ట్ బిల్లు 2025.. దేశ ఆర్థికాభివృద్ధికి కీలకం" : ఎంపీ శ్రీభరత్

7వ తరువాయి ..

మెరుగైంది" అని అన్నారు. రాష్ట్ర సముద్ర దృష్టికోణాన్ని ప్రశంసించిన శ్రీభరత్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రతి 50 కి.మీ.కు ఒక థీమ్ పోర్ట్‌ను పెట్రోకెమికల్స్, షిప్ రిపేర్, షిప్ బిల్డింగ్ వంటి రంగాలకు ప్రత్యేకంగా అభివృద్ధి చేసే ప్రణాళిక ప్రాంతీయ వృద్ధికి దోహదం చేస్తోందని అన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సముద్ర సదస్సులో కేంద్ర నౌకాశ్రయ, నౌకాశ్రయ రవాణా, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్, బంగాళాఖాతం తీరంలోని ఏడు దేశాల ప్రతినిధులు పాల్గొనడం, ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయ సముద్ర సహకారంలో పెరుగుతున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ఆయన గుర్తు చేశారు. "క్రూయిజ్ టూరిజంలో కూడా మా రాష్ట్రం ముందంజలో ఉంది. విజయవంతమైన క్రూయిజ్ సేవలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి, మరిన్ని ప్రాజెక్టులు రానున్నాయి" అని పేర్కొన్నారు. తన ప్రసంగం ముగింపులో, ఈ బిల్లును "జాతి నిర్మాణ భావనతో" ఆమోదించాలని సభను కోరుతూ, ఇది భారత సముద్ర సామర్థ్యాలను బలోపేతం చేస్తూ తీరప్రాంత సమాజాలకు దీర్ఘకాలిక లాభాలను అందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## గంటాపై 2009 ఎన్నికల నాటి కేసు కొట్టివేత

7వ తరువాయి ..

సీజ్ చేసి.. గంటా శ్రీనివాసరావుపై కేసు నమోదు చేశారు. పూర్తి విచారణ జరిపిన ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు స్పెషల్ జడ్జి.. గంటా శ్రీనివాసరావుపై అభియోగాలు నిరూపణ కాకపోవడంతో కేసు కొట్టి వేస్తూ తుది తీర్పును ఇచ్చారని సీనియర్ న్యాయవాది ఉగ్గిన సూర్యనారాయణ తెలిపారు.

## బాలికతో అనుచితంగా ప్రవర్తించిన..

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పదిహేడేళ్ల బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై విశాఖ స్టీల్ ప్లాంట్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం..స్టీల్ ప్లాంట్ ప్రాంతానికి చెందిన బాలిక మంగళవారం సాయంత్రం షటిల్ ఆడుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో పార్కింగ్ దగ్గర స్టీల్ ప్లాంట్ ఉద్యోగి ఏ కిరణ్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. అసభ్య పదజాలాలతో బాలికతో అనుచితంగా ప్రవర్తించడంతో బాధితురాలు తల్లిదండ్రులకు తెలియజేసింది.. వెంటనే బాలిక తల్లిదండ్రులు స్టీల్ ప్లాంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.. ఈ నేపథ్యంలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగి ఏ కిరణ్ పై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గంగవరం గ్రామంలో హర్ ఘర్ తిరంగా యాత్ర

గాజువాక,ఆగష్టు12,ప్రభాతవార్త



గంగవరం గ్రామంలో బిజేపి మండల అధ్యక్షుడు పేర్ల అప్పారావు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గరికిన పైడిరాజు అధ్యక్షతన హర్ ఘర్ తిరంగా యాత్రను మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి సిరసపల్లి నూకరాజు, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం మాజీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ, జాతీయ అధ్యక్షుడు నడ్డా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జిల్లా అధ్యక్షులు పరశురాం రాజు పిలుపు మేరకు నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల్లో హర్ ఘర్ తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి భారతీయుడు హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొని తన దేశ భక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 13 నుండి 15 వరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. సెల్ఫీ తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయాలని సూచించారు. స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలను శుభ్రపరిచి పూలతో అలంకరించి ఘనంగా నివాళులు అర్పించాలని కోరారు. అనంతరం జాతీయ జెండా పట్టుకుని వీధుల్లో తిరుగుతూ భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గిరికి మాధవి, నాయకులు సురేష్ రెడ్డి,నాయుడు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో కలిసి విజయోత్సవం సంబరాల్లో హెూం మంత్రి "అనిత "..

### తన పేరుపై పార్కు..అనితమ్మ ప్రారంభం.! ఖస్. రాయవరం నుంచి వెంకటాపురం వరకు ట్రాక్టర్ల ర్యాలీ.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)

ఎస్ రాయవరం మండలం వెంకటాపురంలో మంగళవారం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం నాయకత్వంలో ఏర్పాటు చేసిన రైతుల విజయోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు ఆ సందర్భంగా గ్రామానికి వచ్చిన హెూం మంత్రి వంగలపూడి అనిత లకు మహిళలు పార్టీ కార్యకర్తలు కూటమి నేతలు ఘనంగా పోలో వర్షం కురిపించి స్వాగతం పలికారు. ఆమె ముందుగా నూకాంభిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతులతో కలిసి ఆమె పూల అలంకరణతో సిద్ధం చేసిన ట్రాక్టర్ల ర్యాలీలో పాల్గొని ట్రాక్టర్ను నడిపారు. "అన్నదాత సుఖీభవ" విజయోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి అనిత స్వయంగా ఒక ట్రాక్టర్ పై కూర్చొని, రైతులకు మద్దతుగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ యస్ .రాయవరం నుంచి వెంకటాపురం వరకు సుమారు 5కి.మీ. మేర ఈ ర్యాలీ కొనసాగింది. 70కి పైగా ట్రాక్టర్లు, పెద్ద ఎత్తున రైతులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అమలకంటి అబద్ధం నాయకత్వంలో వెంకటాపురం గ్రామంలో పార్టీ శ్రేణులు ప్రతిష్టాత్మంగా నిర్మించిన గ్రామంలో అనితమ్మ పార్క్‌ను ఆమె ప్రారంభించి సంతోషం వ్యక్తం చేశారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ వ్యవసాయం కోసం రైతులు ఎంతగానో కష్టపడతారని, వారి కోసం ఎన్డిఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకి రూ.20,000 మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో రూ.13,500 మాత్రమే ఇస్తుండేవారు" అని గుర్తు చేశారు. వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించే దిశగా ఎన్డిఏ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. డ్రోన్స్ వినియోగం, టెక్నాలజీ ఆధారిత పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం ప్రోత్సాహం, వంటి కార్యక్రమాలు ఇప్పటికే అమలులో ఉన్నాయని చెప్పారు. అలాగే ఇప్పుడు ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతు ఖాతాల్లో నగదు జమ అవుతోందని, గతంలో ఇది 21 రోజులు పట్టేదని తెలిపారు. వెంకటాపురం గ్రామంలో రూ.3 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. ఉప్పరాపల్లి-వెంకటాపురం రోడ్డును ఒకే సంవత్సరంలో పూర్తి చేసినట్లు చెప్పారు. మహిళల ఉపాధిపై ప్రత్యేక దృష్టి సారించామన్న ఆమె, ఎంతమంది పిల్లలు ఉన్నా ప్రతి తల్లికి వందనం కార్యక్రమం అమలు చేసామని అన్నారు., రానున్న ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు పథకం అమల్లోకి రాబోతుందని ప్రకటించారు. బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా మహిళల భద్రతపై దృష్టి సారించామని తెలిపారు. వెంకటాపురం గ్రామంలో టీడీపీ కార్యాలయ ప్రారంభించి అనంతరం, పార్టీ జెండాను ఆవిష్కరించారు. వెంకటాపురం లో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా (రూ.226.30 లక్షలు) తారురోడ్ల నిర్మాణంతోపాటు (రూ.2.30 లక్షలు) నిధులతో మినీ గోకులం షెడ్ ను మంత్రి అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్, బత్తుల తాతయ్య బాబు నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ బాలాజీ, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, నాగేశ్వరరావు రాష్ట్ర పార్టీ నాయకులు వినోద్ రాజు, ఎంపీపీ బొలిశెట్టి గోవిందు ,నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, వంగలపూడి గోవిందు, కోన అప్పలరాజు, కోట ఊరట్ల మండల పార్టీ అధ్యక్షులు పైలా లింగం నాయుడు ,రమా కుమారి, మండల మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి లతోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.




VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, GANJI VENKATA SREE PADMA W/O GANJI RAMA GOPAL previously called GANJI SREE PADMA R/O 86-9-8/5, VIHANGA APTS., TILAK ROAD, RAJAHMUNDRY, now changed my name from GANJI SREE PADMA to GANJI VENKATA SREE PADMA Henceforth I will be called as GANJI VENKATA SREE PADMA for all purposes.
(Ro.No. 18349)

★ I, MUVVALA APPANNA S/O MUVVALA LAKSHMAN previously called MUVVALA CHINNA APPANNA R/O 1-60, BOYAPALEM, ANANDAPURAM, VIZAG now changed my name from MUVVALA CHINNA APPANNA to MUVVALA APPANNA Henceforth I will be called as MUVVALA APPANNA for all purposes.
(Ro.No.18351)

★ I, JYOTSNA PATNAIK W/O DEEPAK KUMAR PATNAIK previously called JYOSTNARANI RAY R/O 38-39-32, FF-1, SRI SAI RESIDENCY, 104 AREA, BAPUJI NAGAR, VIZAG now changed my name from JYOSTNARANI RAY to JYOTSNA PATNAIK Henceforth I will be called as JYOTSNA PATNAIK for all purposes.
(Ro.No. 18358)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యలమంచిలి బ్రాంచ్-06501
మెయిన్ రోడ్డు, యలమంచిలి, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్-531005
ఫోన్ నెం: 08931-231042, మెయిల్ ఐడి: ubin0806501@unionbankofindia.bank
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియచేస్తూ ఋణగ్రహీతకు నోటీసు

తేది : 28.07.2025
ప్రదేశం : యలమంచిలి
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME సెంటర్, కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్, మహారాణిపేట, విశాఖపట్నం జిల్లా-530002
ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం
ఋణగ్రహీత పేరు : శ్రీ వేద శర్వాణి ట్రావెల్స్

| రిజిస్ట్రేషన్ నెం. | కంపెనీ / ఫ్యూయల్ | మోడల్/కలర్ | కిలోమీటర్లు | రిజర్వు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| AP 39 UK 1784 | MARUTI ERTIGA SMART HYBRID VXI (O) / PETROL/HYBRID | 2022/ PEARL ARCTIC WHITE | 61532 | రూ. 6,30,000/- | రూ. 63,000/- |

ఇ-వేలం తేది మరియు సమయం : 29-08-2025 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 28-08-2025 సా॥ 04.00 గం॥లకు
బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.5,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

... M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
తేది : 12-08-2025, ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, SBI, SMEC, విశాఖపట్నం

Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్, 10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర), ఫోన్: 0891-2576003
స్కాన్ చేయగలరు నియమ నిబంధనల కొరకు
స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన (APPENDIX- IV-A [See proviso to Rule 6 (2) & 8 (6)] )
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలు ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" "రికోర్స్ లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ అస్తు(లు)/ బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ తెలుపబడినవి.

| ఋణగ్రహీత/హామీదారు/ తనఖాదారుల పేర్లు మరియు చిరునామా | స్థిరాస్తి వివరములు (శ్రీ. సాయి సిరి లాస్య మరియు శ్రీ. డూండీ ప్రియ వారిచే తనఖా పెట్టిన ఆస్తి) | మొత్తము బకాయి | ఇ-వేలం తేది మరియు సమయం | రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల |
|---|---|---|---|---|

Main tab page 62_Main tab page 62.qxd 8/12/2025 10:29 PM Page 1






# అరకులోయలో 100 ట్రాక్టర్లతో అన్నదాత సుఖీభవ భారీ ర్యాలీ

- చైర్మన్ దొన్నుదొర ఆధ్వర్యంలో నినదించిన రైతులు





**అరకులోయ, ఆగస్టు 12, ప్రభాతవార్త**

రైతే రాజు, రైతల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పేర్కొంటూ ఇటీవల అన్నదాత సుఖీభవ పథకం అమలు కావడంతో రైతుల్లో ఆనందం స్పష్టంగా కనిపిస్తుంది. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిన కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా రైతులు తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ భారీ ట్రాక్టర్ల ర్యాలీని చేపట్టారు. దీనిలో భాగంగా మంగళవారం అరకులోయ నియోజక వర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర ఆధ్వర్యంలో గిరిజన రైతులు 100 ట్రాక్టర్లతో అరకులోయ ప్రధాన రహదారి మీదగా 5 కిలోమీటర్ల దూరం భారీ ర్యాలీ నిర్వహించి కూటమి ప్రభుత్వానికి తమ ధన్యవాదాలు తెలియజేశారు. ర్యాలీలో జై తెలుగుదేశం జై చంద్రబాబు, జై కూటమి ప్రభుత్వం అంటూ రైతులు నినాదాలతో ర్యాలీని హోరెత్తించారు. ఈ సందర్భంగా చైర్మన్ దొన్నుదొర మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు సంక్షేమమే తమ కూటమి ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రైతు శ్రేయస్సు ను కోరుతూ కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ను అమలు చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా అన్న దాత సుఖీభవ పథకం ను అమలు చేసినట్లు స్పష్టం చేశారు. కాగా ట్రాక్టర్ల ర్యాలీతో అరకులోయ సందడిగా మారింది. ఈ కార్యక్రమం లో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, ఉప సర్పంచ్ విజయనిర్మల,పార్టీమండల అధ్యక్షుడు లోకోయి మహదేవ్, డుంబ్రిగుడ మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద్, ఎంసీఏ చైర్మన్ బిబి లక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు శెట్టి బాబురావు, బాలు, అమ్మన్న, మాజీ ఎంపీటీసీ కుమార్, మోహన్ దాస్, వెంకట్, నాగరాజు, వార్డు సభ్యులు త్రినాథ్, మహిళ నాయకులు నీరజ, ఆర్తి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ పర్యటన

**చింతపల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ మంగళవారం చింతపల్లి మండలంలో పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన లోతు గెడ్డ బాలుర ఆశ్రమ పాఠశాల, వంగసార బాలికల ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. బడి మానివేసిన పిల్లల విషయంలో ఆరా తీశారు. బడిని మధ్యలో మానివేసిన పిల్లలను తిరిగి పాఠశాలకు తీసుకుని వచ్చి చేర్పించాలని పిల్లలు ఎవరు చదువుకు దూరం కాకూడదని ప్రతి ఒక్కరూ విద్యలో ఎదగాలని పాఠశాలల యాజమాన్యా లకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే లోతుగెడ్డ, బొర్రి గ్రామాలలో బాల్య వివాహాలపై విచారణ జరిపారు. పాఠశాలలను పరిశీలించిన అనంతరం వాసవ్య మహిళా మండలి టీం గుర్తించిన స్కూల్ డ్రాప్ అవుట్ గిరిజన బడిలో చేర్పించా న్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బోడం నాయుడు, సిడిపిఒ శ్రీదేవి, వాసవ్య మహిళా మండలి ప్రాజెక్టు కోఆర్డినేటర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌పై విద్యార్థినులకు పోలీస్ అవగాహన

**కొయ్యూరు ఆగస్టు12 ప్రభాతవార్త**



జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సూచన మేరకు, కొయ్యూరు సీఐ వెంకటరమణ నేతృత్వంలో కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పి.మాకవరం జెడిపిహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పోలీసులు శక్తి యాప్ పై అలాగే మంచి స్పర్శ, చెడు స్పర్శ, పోక్సో చట్టం, మహిళా భద్రత, బాల్య వివాహాలు, సమాజంలో గంజాయి ప్రభావం గురించి అవగాహన కల్పించారు. మారుతున్న నేటి సమాజానికి అనుగుణంగా విద్యార్థినులు సామాజిక స్పృహ కలిగి ఉండాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సమాజంలో మంచిని గ్రహించి, చెడును గుర్తించి, ఆ మంచిని స్వీకరించి, చెడును విస్మరించడం విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆశ కార్మికులకు సిఐటియు అభినందనలు

**అరకులోయ, ఆగస్టు 12, ప్రభాతవార్త**

గ్రాట్యూటీ, మెటర్నటీ లీవు లను కార్యకర్తలు పోరాడి సాధించుకోవడంతో వారికి మంగళవారం సిఐటియు అభినందనలు తెలియజేసింది. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటాలతో గ్రాట్యూటీ, 180 రోజుల మెటర్నటీ లీవు, 62 సంవత్సరాల కు రిటైర్మెంట్ పెంపు జీఓ నెం. 94 ను ఆశా వర్కర్లు సాధించుకున్నారు. కాగా 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంపు మరియు ఏడాదికి రూ. 5 వేలు చొప్పున గరిష్ఠంగా రూ. 1 లక్షా 50 వేల గ్రాట్యూటీ లను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ 94 ను విడుదల చేయడం పై సిఐటియు జిల్లా కమిటీ అధ్యక్షులు బి సి హెచ్ పడాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావులు హర్షం వ్యక్తం చేశారు.

## మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

- మండల వ్యవసాయ అధికారి మధుసూదన్‌రావు

**చింతపల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త**



మండలంలోని కొమ్మంగి, రౌరింతాడ గ్రామాలలో పొలం పిలుస్తోంది రైతు సదస్సుల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి టి. మధుసూదన్ రావు తెలిపారు. ప్రస్తుతం వరి నాట్లు వేసుకుని సమయం కావడంతో రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. సేంద్రియ పద్ధతులు వ్యవసాయంపై మెలకువలను తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్ ఏ ఆర్ ఎస్ సైంటిస్ట్ వెంకటేష్, వెటర్నరీ డాక్టర్ సిహెచ్ శాలిని, కాఫీ ఏ ఈ ఓ ధర్మరాయి, అగ్రికల్చర్ అసిస్టెంట్ విశ్వేశ్వర రావు, వెటర్నరీ అసిస్టెంట్ గాంధీ, కోటేశ్వరరావు ,వకుపరి శ్రీను వనుపరి హంస రాజు, రైతులు నాయకులు హాజరయ్యారు.

## గుండెపోటుతో నీటి సంఘం చైర్మన్ మృతి

**కొయ్యూరు ఆగస్టు 12 ప్రభాతవార్త**



మండలంలోని మంప పంచాయతీ, గంగవరం గ్రామానికి చెందిన నీటి సంఘం చైర్మన్ గొల్లపల్లి చిన్నారావు (56) మంగళవారం సాయంత్రం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. గొల్లపల్లి చిన్నారావు మృతితో ఆయన కుటుంబ సభ్యులు, పలువురు రైతులు, స్థానిక రాజకీయ నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.


## నేడు మండలానికి రానున్న జిల్లా కలెక్టర్

**చింతపల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త**

నేడు చింతపల్లి మండలం లో జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేశ్ కుమార్ పర్యటించనున్నట్లు ఎంపీడీవో సీతామహాలక్ష్మి తెలిపారు. మంగళ వారం మండలంలోని గొందిపాకలు గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు బోనంగి పండు పండుపదాల్135వ జయంతి వేడుకల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

## అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా గ్రంథాలయ దినోత్సవం

**అరకు రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త**



అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో మంగళవారం గ్రంథాలయ దినోత్స వాన్ని డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ మొట్టమొదటి గ్రంథాలయాలు సుమీర్లో కనుగొన్నారని, గ్రంథాలయం అనేది ఒక విద్యా సంస్థ యొక్క గుండె అని, ఆత్మ ఒక కళాశాల లైబ్రరీగా నిర్ణయించబడుతుందని చెప్పారు. విద్యార్థులందరూ సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి, పుస్తకాలను చదువుతూ జ్ఞానాన్ని పెంచుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రంధాలయ ఇంచార్జ్ డాక్టర్ సుభాన్ బద్నాయక్ మాట్లాడి గ్రంధాలయ దినోత్సవం ఆవశ్యకత ను తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్ప మండలం ఏర్పాటు చేయాలని సాధన కమిటీ డిమాండ్

**హుకుంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త**



మండలంలోని ఓల్డ్ పంచాయతీ పరిధిలో ఉప్ప సాధన కమిటీ ఆధ్వర్యంలో ఉప్ప మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భారీ జనాలతో శాంతి ర్యాలీ, ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 21 పంచాయతీల సర్పంచులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని ఉప్ప మండలం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉప్పా సాధన కమిటీ సభ్యులు టి. నారాయణ రాజు, సిహెచ్. దేముడు, తౌడన్న, గోపాల్ పాత్రుడు మాట్లాడుతూ, కూటమీ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు జనాభా ఆధారంగా మండలాల విభజన ప్రతిపాదించారని, ఆ ప్రకారం ఉప్పను మండలంగా ఏర్పాటు చేయడం న్యాయమని కోరారు. ఉప్ప పరిధిలో 15 పంచాయతీలకు 250 గ్రామాలు, అనంతగిరి మండలం నుంచి 6 పంచాయతీలకు 220 గ్రామాలు ఉన్నాయని వివరించారు. హుకుంపేటకు 30-40 కిలోమీటర్ల దూర ప్రయాణం చేయాల్సి రావడం, ప్రభుత్వ కార్యాలయాలకు పనుల మీద వెళ్లాలంటే ఎంతో ఇబ్బందికరంగా తయారైందని అదేకాకుండా రాకపోకలు కష్టతరం కావడం వల్ల ప్రభుత్వ సేవలు అందుబాటులో లేవని, అత్యవసర వైద్య సేవలు అందక ప్రాణనష్టం జరిగిన సందర్భాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండలం ఏర్పాటు కోసం అవసరమైన భూములను గ్రామస్తులు స్వచ్ఛందంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఐటిడిఏ పీఓ, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఉప్ప మండలం ఏర్పాటు చేయాలని, లేకపోతే 21 పంచాయతీల ప్రజలతో పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి. సింహాచలం, పీ. మేరీ, కే. దేవుడమ్మ, కే. చిట్టిబాబు, కే. గణేష్, మీనా, ధర్మయ దొర, రవిశంకర్, అశోక్, మధుసూదన్, వెంకట్, కోటి, కొండబాబు, శంకర్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ మహిళ చట్టాలపై అవగాహన కార్యక్రమం

**హుకుంపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త**




మండల కేంద్రంలోని గిరిజన సంఘం కార్యాలయంలో హుకుం పేట మండల మహిళ సంఘం మహాసభ, మహిళా సంఘం నాయకులు కె.అరుణ, ఎస్.ప్రమీల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా న్యాయవాది శెట్టి ఉష హాజరై మహిళా చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. జిల్లా మహిళ సంఘం అధ్యక్ష కార్యదర్శి ఎస్.హైమావతి, కౌసల్యలు హాజరై వివిధ తీర్మానాలు చేశారు. వాటిలో ప్రధానంగా: జివో నంబర్ 3 చట్టబద్ధత కల్పించాలి ఇంటింటికి రేషన్‌లో 12 రకాల సరుకులు, బియ్యం పంపిణీ చేయాలి ఉపాధి హామీ కింద 200 రోజులు పని కల్పించి, రోజుకు 600(రూపాయలు) కూలి ఇవ్వాలి అర్హులకు ఉచిత గ్యాస్ పథకం అందించాలి 50 ఏళ్ల పూర్తి చేసిన ఆదివాసీ మహిళలకు పెన్షన్ అందించాలి ఇల్లులు, మంచినీరు, రహదారి సదుపాయాలు కల్పించాలి ఈ కార్యక్రమంలో పాడి కీర్తన, కూడా సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకై దరఖాస్తులు ఆహ్వానం

**కొయ్యూరు ఆగస్టు 12 ప్రభాతవార్త**

మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 202526 విద్యా సంవత్సరానికి ప్రవేశం కొరకు ఇంటర్ లో ఉత్తీర్ణులైన విద్యార్థినుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. కె. సుధ ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో బిఏ (ఎకనామిక్స్), బీకాం( కంప్యూటర్ అప్లికేషన్స్), బీ.ఎస్సీ (ఫిజిక్స్,), బీ.ఎస్సీ (జువాలజీ), బీ.ఎస్సీ (మ్యాథ్స్) గ్రూప్స్ ఉన్నాయన్నారు. కళాశాల ఆవరణ లో హాస్టల్ సదుపాయం ఉందని, కళాశాలలో అనుభవజ్ఞులైన ఉపన్యాసకుల బృందంచే బోధన చేయబడుతుందని వివరించారు. కావున ఇంటర్ ఉత్తరులైన విద్యార్థునులు పైన తెలిపిన గ్రూపులకు గాను నేరుగా కళాశాల నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## 10 లక్షల జడ్పీ నిధులతో సిసి డ్రైన్ శంకుస్థాపన

- ఎంపీపీ కోరాబుఅనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ

**చింతపల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త**



మండలంలోని కొత్తపాలెం పంచాయతీ ఉరిసింగి మరియు మామిడిపల్లి గ్రామాలలో స్థానిక సర్పంచ్ వనగల సోమరత్నంతో కలిసి ఎంపీపీ కోరాబు అనూష దేవి జడ్పిటిసి పోతురాజు బాలయ్య సిసి డ్రైన్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్పీ మండల పరిషత్ నిదురతో గత నాలుగు సంవత్సరాల కాలంలో లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా మండలంలోని మంచినీటి సమస్య తీర్చడానికి సుమారు 40 కి పైనే మంచినీటి బోర్లు వేయించడం జరిగింది అన్నారు. అలాగే సీసీ రోడ్లు సిసి డ్రమ్స్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అంతేకాకుండా పార్లమెంట్ సభ్యులతో మాట్లాడి చింతపల్లిలో 40 కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయించి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. సమన్వయంతో పని చేస్తూ మండలంలో గల ఏకలవ్య ఆశ్రమ పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారుచేసి పార్లమెంటు సభ్యులు గుమ్మా తనుజరానికి సమర్పించామని దీనికి ఆమె సానుకూలంగా స్పందించి ఎంపీ నిధులతో ఆర్ ఓ ప్లాంట్లు మంజూరు చేస్తారని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అడిగిన వెంటనే నిధులను సమకూర్చిన జిల్లా పరిషత్ అధ్యక్షులు జల్లిపల్లి సుభద్రకు అలాగే పార్లమెంటు సభ్యులు బొమ్మ తనూజారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోపి నాయక శారద, వైస్ సర్పంచ్ పాంగిమోహనరావు ,జేఈ స్వర్ణలత, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వనగల బెన్ని బాబు, వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి జల్లీ సుధాకర్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్ ,వార్డు సభ్యులు భీమరాజు మరియు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## నులిపురుగుల మందులు పంపిణీ

**డుంబ్రిగుడరూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త**



జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని డుంబ్రిగుడ, కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామల్లో వైద్య అధికారులు పి రాంబాబు, నజీబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు నులిపురుగుల మాత్రాలను మంగళ వారం పంపిణి చేశారు. గసభ పంచాయితీ మొర్రిగుడ గ్రామంలో స్థానిక సిపిఎం సర్పంచ్ పి సునీత చిన్నారులకు నులిపురుగుల మాత్రాలను వేయించారు. అరమ, గేదలబంద పంచాయతీల్లో వైద్య అధికారి పి రాంబాబు నులి పురుగుల మందులను వేయించారు. మండల వ్యాప్తంగా అన్ని సబ్ సెంటర్ గ్రామల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిల్లోగుడ పి హెచ్ సి పీహెచ్‌ఎన్ జానకి, ఎం పి హెచ్ ఈ ఓ సంజీవ్, హెల్త్ అసిస్టెంట్ లు ఎస్ ప్రభాకర్, మండి సంజీవ్, ఎం ఎల్ హెచ్ పి హెచ్ పి లత, ఏఎన్ఎం రత్న కుమారి ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న అప్పాలును పరామర్శించిన ఎమ్మెల్సీ రవిబాబు

**అరకులోయ, ఆగస్టు 12, ప్రభాతవార్త**



వైఎస్ఆర్‌సీపీ జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు ను మంగళవారం ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు పరామర్శించారు. వైసిపి సీనియర్ నాయకుడైన శెట్టి అప్పాలు కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బెంజిపూరు లోని తన ఇంటి వద్ద వైద్యుల సలహా మేరకు విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు , వైసిపి నాయకులతో కలిసి శెట్టి అప్పాలు ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు . వైద్యుల సలహా మేరకు విశ్రాంతి తీసుకుని, తొందరగా కోలుకొని పార్టీ కార్యకలాపాలలో పాల్గొనాలని ఈ సందర్భంగా రవిబాబు అన్నారు. అప్పాలు ను పరామర్శించిన వారిలో వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు, భూర్జ సుందరరావు, మాజీ సర్పంచులు గుడివాడ ప్రకాష్, గొల్లోరి గోపాల్ రావు, పెద్దమజ్జి అర్జున్, , గొల్లోరి ప్రసాద్, ఏఎంసి డైరెక్టర్ మజ్జి గురు, నాయకులు వంతల బేసు, తామల చిన్నయ్య, సాగర రామారావు, లొక్కొయి సీతారాం, గొల్లోరి పైడన్న, వంతల అప్పన్న, కొర్రా గురుమూర్తి, జన్ని సన్యాసి, పాంగి సింహాద్రి, కొర్రా బాబురావు, కొర్రా ధర్మనాయుడు, అప్పన్న, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రూ. 5 లక్షలతో బస్సు షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన..

- ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రమ్మకు కృతజ్ఞతలు తెలిపిన వనుగుమ్మ పంచాయతీ ప్రజలు, ఒడిశా వాసులు

**ముంచంగిపుట్టు, ఆగస్టు 12, ప్రభాతవార్త**



ఒడిస్సా ఆంధ్ర సరిహద్దు దుడుమ డ్యాం వద్ద రూ.5 లక్షల జిల్లా పరిషత్తు నిధులతో బస్ షెల్టర్ నిర్మాణానికి మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు శంకుస్థాపన చేశారు. ముంచంగిపుట్టు మండలం వనగుమ్మ పంచాయతీ సంగడ గ్రామ ఒడిస్సా ఆంధ్ర సరిహద్దు దుడుమ డ్యామ్ వద్ద బస్సు షెల్టర్ నిర్మాణానికి ముంచంగిపుట్టు మండల వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి. పద్మారావు అధ్యక్షతన, ఆధ్వర్యంలో సర్పంచ్ కిరసాని మిల్కి, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు సిరిగం. భాగ్యవతి కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుడుమ డ్యామ్ వద్ద బస్ కోసం నిరీక్షించే వారంతా చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితులను ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి. సుభద్ర దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు అయినా ఆంధ్ర ప్రాంత ప్రజలతో పాటు ఆంధ్ర ప్రాంతంలో పలు సందర్శక ప్రాంతాలకు వచ్చే టూరిస్టులకు అటుగా వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం దుడుమ డ్యామ్ వద్ద బస్సు షెల్టర్ నిర్మించాలని తామంతా జెడ్పీ చైర్ పర్సన్ సుభద్రకు వివరించడంతో ఆమె సానుకూలంగా స్పందించారన్నారు. బస్సు షెల్టర్ నిర్మాణానికి రూ. 5 లక్షలు జిల్లా పరిషత్తు నిధుల నుండి మంజూరు చేశారని తెలిపారు. తామంతా కోరిన వెంటనే నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేసి బస్సు షెల్టర్ అందుబాటులోకి తీసుకురావాలని నిధుల మంజూరు చేసిన సమయంలోనే అధికారులకు ఆమె ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం శంకుస్థాపన చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రమ్మకు ధన్యవాదాలు తెలిపారు. మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం ఆమె చేస్తున్న కృషి ఎనలేనని పేర్కొన్నారు. కుల మత వర్గ పార్టీ విభేదాలు లేకుండా తన పర భేదం లేకుండా పార్టీలతో పని లేకుండా సమస్య ఉందని తెలియజేస్తే తనకున్న అవకాశం మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ అరబీరు.జగబంధు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లిపల్లి .మూర్తి ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ కమిటీ అధ్యక్షులు రాజేంద్ర , పంచాయతీ కార్యదర్శులు గోపాల్సు భాష్,గెనువ,గురుమూర్తి,బుద్దు,గురుమూర్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి ,మండల పార్టీ నాయకులు రాంప్రసాద్, రామరాజు, సింహాచలం, గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు సీతారాం, రాంచందర్, రాజారావు, రాంచందర్ ,భాస్కర్ ,జిన్ను తదితరులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణానికి రూ. 75 లక్షల ప్రతిపాదన మండల ఇంజనీరింగ్ అధికారి రామకృష్ణ వెల్లడి

**కొయ్యూరు ఆగస్టు 12 ప్రభాతవార్త**



మండలంలోని నడింపాలెం పంచాయతీ, నడింపాలెం నుండి లంక వీధి, తీగలమెట్ట గ్రామాలకు వెళ్లే రహదారి మధ్యలో ఉన్న వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో, ఈ వంతెన స్థానే నూతన వంతెన నిర్మించేందుకు రూ. 75 లక్షల అంచనా వ్యయంతో ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్టు మండల ఇంజనీరింగ్ అధికారి రామకృష్ణ తెలిపారు. మంగళవారం తమ సిబ్బందితో కలిసి ఆయన శిథిలావస్థలో ఉన్న వంతెనను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాల దృష్ట్యా ఈ వంతెన నిర్మాణం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రతిపాదనలు పరిశీలించిన మీదట ఉన్నతా ధికారులు నిధులు విడుదల చేసిన మరుక్షణమే వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు.




# పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించండి..

- అచ్చుతాపురం ఎంఎస్ఎంఈ భవన్లో పారిశ్రామికవేత్తలతో పిఫోర్ సమావేశం
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, హోం మంత్రి అనిత, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, విజయ్‌కుమార్

**ఎలమంచిలి, ఆగస్టు 12, ప్రభాతవార్త**

నియోజకవర్గం అచ్యుతాపురంలోని ఎం ఎస్ ఎం ఈ భవనంలో పారిశ్రామికవేత్తలతో పి ఫోర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హోం మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యేలు సుందరపు విజయ్ కుమార్, కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ పేదరికం లేకుండా చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యం అని, ఈ కార్యక్రమంలోని ఎప్పటికీ చాలామంది ముందుకు వస్తున్నారని. పేదరికం నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవసరమని, ఎన్డీఏ ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలు కూడా ఒక భాగమే అని పరిశ్రమలకు ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని అన్నారు. పి ఫోర్ ముఖ్య ఉద్దేశం అట్టడుగును ఉన్న పేదవారిని దత్తత తీసుకొని ఆ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రథమ ఉద్దేశమని అన్నారు. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలు అనేక ఇబ్బందులు పడ్డారని, పరిశ్రమలు ఏర్పాటు





చేయాలంటే ఎన్నో త్యాగాలు చేయాలని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్లోని ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని అన్నారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేదని, టిఏ,డిఎ, కూడా గత ప్రభుత్వంలో చెల్లించలేదని. ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీకే జీతాలు ఇస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న అభివృద్ధి, సంక్షేమం పథకాల అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కంపెనీ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు

**పాయకరావుపేట ఆగస్టు 12,ప్రభాతవార్త**



నులి పురుగుల నివారణకు అందజేసే అల్బెండజోల్ మాత్రలు ఉపకరణీయం కానున్నందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థాని కపీహెచ్సీ వైద్యులు డాక్టర్ విఎస్.సౌందర్య విజ్ఞప్తి చేశారు.జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం ఆమె వైద్య సిబ్బందితో కలిసి విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ సౌందర్య మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 14955 పిల్లలు ఉండగా 14581 మంది పిల్లలకు మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు.మండల వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాలలు, కళాశాలలు సహా ఐటిఐ లో 1 నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఇందులో గైర్హాజరైన పిల్లలకు తదుపరి 20 తేదీన నిర్వహించే కార్యక్రమంలో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందజేస్తారని వైద్యులు డాక్టర్ సౌందర్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ డి.నెహ్రూ,ఆరోగ్య పర్యవేక్షకులు (హెచ్ ఎస్) నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, సమయవంతుల రెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.జాన్ ప్రసాద్,అధ్యాపకులు పి.నానాజీ, సిహెచ్.సతీష్ ఉపాధ్యాయులు ఐటిఐ ప్రిన్సిపల్ వి.నాగేశ్వరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్తు స్తంభాలను తొలగించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

**కసింకోట, ఆగస్టు 12, ప్రభాతవార్త**



మండలంలోని కొబ్బరి పంచాయతీ పరిధిలో గల కెత్తయ్య చెరువులో అనుమతులు లేకుండా భారీ వేసిన విద్యుత్తు స్తంభాలను తొలగించాలని గొబ్బూరు కు చెందిన బుద్ధ వెంకటరమణ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. తాళ్లపాలెం వద్ద నిర్మాణం జరుగుతున్న నాగర్జున సిమెంట్ కంపెనీకి నాలుగు భారీ విద్యుత్ స్తంభాలు కెత్తయ్య చెరువులో వేశారని ఫిర్యాదుల పేర్కొన్నారు. దీనివలన చెరువు ఆక్రమితకు గురిఅవని, ఆయ కట్ట రైతులకు కూడా ఇబ్బందులు కలుగుతున్నదని ఫిర్యాదులో పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటుపై ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫిర్యాదు చేసిన విద్యుత్ స్తంభాలు వేశారని పేర్కొన్నారు. ఆక్రమంగా వేసిన భారీ విద్యుత్ లైన్లు తొలగించాలని బుద్ధ వెంకటరమణ అధికారులకు ఫిర్యాదు చేశారు.

## నులిపురుగుల ప్రభావం చిన్నారుల ఆరోగ్యంనే... డాక్టర్ శ్యామ్ కుమార్

**గొలుగొండ ఆగస్టు 12, ప్రభాతవార్త**



చిన్న పిల్లలపైనే నులిపురుగుల ప్రభావం అధికంగా ఉంటుందని ఆదిలోనే నివారిస్తే జీర్ణ ప్రక్రియ మెరుగుపడుతుందని వైద్యాధికారులు డాక్టర్ శ్యామ్ కుమార్, గాయత్రి, వనిత అన్నారు. డి వార్మింగ్ కార్యక్రమాన్ని మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. శాఖ ఆదేశాల మేరకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. చిన్నపిల్లలపైనే నులిపురుగుల ప్రభావం అధికంగా ఉంటుందని ఆ వయసులో తీపి వస్తువుల ఎక్కువగా తీసుకుంటారని అన్నారు. దీంతో పేగుల్లో నులిపురుగులు తయారై పలు ఇబ్బందులు, అనారోగ్యాలకు కురిచేస్తాయన్నారు. ప్రభుత్వమే ఉచితంగా మందులు పంపిణీ చేసే వైద్యాధికారుల సలహాలు మేరకు పిల్లలకు పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి పిల్లవాడు ఈ మాత్రలను వేసుకోవాలని సూచించారు. కార్యక్రమం గొలుగొండ యూపీ స్కూల్, ఏ ఎల్ పురం హై స్కూల్, బీబీనమ్మల పాఠశాలలో మంగళవారం పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 కృష్ణ ప్రసాద్, డాక్టర్ శ్రీరి, సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనుల సాగు భూముల్లో తప్పుడు నమోదులు

**గొలుగొండ ఆగస్టు 12, ప్రభాతవార్త**



బుడ్డడపాడు గ్రామ గిరిజనులు సాగు చేస్తున్న భూములనుండి దూరం చేయడానికి తప్పుడుగా నమోదు చేసిన వివరాలను రద్దు చేయాలని గిరిజనులు ఆందోళనకు దిగారు. సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఆందోళనలో భూములు సాగులో లేరని చూపించి నమోదు చేసిన పంచనామాను రద్దు చేయాలి, గిరిజనులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ తహశీల్దార్ బుడ్డడపాడు గిరిజనలను తరతరాలు సాగు చేస్తున్న భూములను గిరిజనేతరలకు కట్టబెట్టేందకు తప్పుడు పంచనామ రిపోర్టులను తయారి చేశారన్నారు. బుడ్డడపాడు గ్రామానికి 10కిలోమిటర్ల దూరంలో పంచాయితి కేంద్రం పాత మల్లంపేట లో పంచనామ చేశారని ఆరోపించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ తో విచారణ జరిపి ఈ తప్పుడు పంచనామ రిపోర్టులను రద్దు చేసి,తాహిశీల్దార్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. అలాగే సాగులో ఉన్నా గిరిజన రైతుల పేరున ఎంజాయ్ మేంట్ (సాగు) నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ అడిగర్ల రాజు, సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, మండల కార్యదర్శి రాజబాబు, బాలరాజు, రాజబాబు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం

**చోడవరం, ఆగస్టు 12, ప్రభాతవార్త**



చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మంగళవారం జాతీయ సేవా పథకము ఆధ్వర్యంలో" జాతీయ నులిపురుగుల దినోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు పిల్స్ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ఆరోగ్య శాఖ, రాష్ట్ర ఆరోగ్య శాఖ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు అందరికీ డి వార్మింగ్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రత్నభారతి బి పిచ్చమ్మ, డీమాల్యాద్రి, గాంధీ గ్రామ ఆరోగ్య సిబ్బంది, వైస్ ప్రిన్సిపాల్ ఐవివి సత్యవతి, హెచ్ సుధీర్, ఏఎన్ఎం శ్రీదేవి, ఈశ్వరమ్మ, లక్ష్మీ,కళాశాల అధ్యాపకులు సమన్వయకర్త నారాయణమూర్తి, డాక్టర్ మల్లిబాబు, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ సంధ్య శ్రీ, రామలక్ష్మీ, కోమల, శ్రీనివాసరావు, గాంధీ గ్రామ ఆశా వర్కర్లు గౌరీ శంకరి, కామలక్ష్మీ, అప్పలనరస తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూకాలమ్మ ఆలయ భూముల శిస్తుదారుడు పిజిఆర్‌ఎస్‌లో ఫిర్యాదు

**గొలుగొండ ఆగస్టు 12, ప్రభాతవార్త**



లింగంపేట శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవాలయ భూముల సాగుశిస్తూ కౌలు పొందిన తోకల కన్నబాబు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు భూమికి దారి చూపాలంటూ ఫిర్యాదు చేశాడు. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన అమ్మవారి భూమి కౌలు సిస్తూ వేలంపాటలో ఐదు ఎకరాలు భూమిని ఎకరాకు 30, 000 శిస్తు రూపాన చెల్లించేందుకు ఆరేళ్లపాటు హక్కు పొందాడు. పాట నిర్వహించే సమయంలోనే దారి చూపిస్తామంటూ అప్పటి ఆలయ ఈవో దివ్య తేజ కౌలు రైతుకు మాట ఇచ్చి పాట అప్పగించారు. తీరా పంట వేసేందుకు భూమిని సాగు చేసే సమయానికి ఆ భూమికి ఆనుకొని ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు కు ఆనుకొని అక్రమణ దారులు పాకలు నిర్మించారని ఫిర్యాదును పేర్కొన్నారు. దీంతో కౌలు పొందిన భూమికి వెళ్లేందుకు దారి లేక పంట వేసే సమయం దగ్గరపడటంతో తాను చేసేది లేక ఈ ఫిర్యాదులో వివరాలను వ్యక్తపరుసున్నారని పేర్కొన్నాడు. ఆరు ఏళ్ళు పాటు లీజుపొందిన తాను కౌవులుసిస్తూ ఎలా చెల్లించగలనని, అధికారులు తాను సాగు భూమి ని పరిశీలించి గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఆర్ అండ్ బి రోడ్డు నుండి రహదారి కల్పించాలని కోరాడు. లేని పక్షంలో తన లీజున్ రద్దుచేసి తాను చెల్లించిన సొమ్మును వడ్డీతో సహా తనకి చెల్లించాలని, లేని పక్షంలో కేటాయించిన భూమికి దారి సౌకర్యం కల్పించే విధంగా తక్షణ చర్యలకు అభ్యర్థించాడు.ఇదే విషయంపై నెలరోజుల క్రితం దేవాలయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తే వచ్చి పరిశీలించి వెళ్లిపోయారని ఈ విషయాన్ని కూడా ఫిర్యాదులో తెలియజేశారని అన్నారు.

### ప్రతి ఇంట మూడు రంగుల జాతీయ జెండా ఎగరాలి రమాకుమారి..

## హర్ గర్ తిరంగా పతాక ర్యాలీ..

**ఎలమంచిలి, ఆగస్టు 12, ప్రభాతవార్త**




భారత స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలో బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రామాకుమారి ఆధ్వర్యంలో తిరంగా పతాక ర్యాలీ ఘనంగా నిర్వహించారు. స్థానిక బిజెపి కార్యాలయం నుండి కాంప్లెక్స్ వరకు ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో బిజెపి నాయకులతోపాటు పలు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లా రమాకుమారి మాట్లాడుతూ 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు అన్నిచోట్ల తిరంగా ర్యాలీ నిర్వహించి, స్వతంత్ర దినోత్సవం రోజుకి ప్రతి ఇంటిపైన మువ్వన్నెల జాతీయ జెండా ఎగరవేసి భారతజాతి సౌభాతృత్వాన్ని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ భారత ప్రధాని పిలుపుమేరకు జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో ఈ త్రీరంగ ర్యాలీ నిర్వహించి జాతి గౌరవాన్ని చాటుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, పట్టణ, గ్రామీణ పార్టీ అధ్యక్షులు బొద్దపు శివ, అగ్రహారపు కుమారస్వామి, స్థానిక బిజెపి నాయకులు ఆడారి శ్రీధర్, మల్ల కొండబాబు, సుందరపు బాబ్జి, పప్పు ఈశ్వరరావు, పిట్ట దాసు, రాజాన సత్య నారాయణ,నక్క శివశంకర్, వేగినాయుడు, కళాశాలలా, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధవాకానాలో రోగుల నిరీక్షణ..

**- ఇంజక్షన్ చేసే సిబ్బంది, బీపీ చూసే సిబ్బంది లేకపోవడంతో గంటల తరబడి నిరీక్షించిన రోగులు..**

**ఎలమంచిలి, ఆగస్టు 12, ప్రభాతవార్త**



పట్టణములో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు గంటల తరబడి నిరీక్షిస్తున్న వైద్యం అందించాల్సిన సిబ్బంది అంతా అక్కడ లేకపోవడంతో సహనం కోల్పోయిన రోగులు ఏమి చేసేది లేక విలేకరులకే సమాచారంచేశారు.అక్కడకు చేరుకున్న విలేకరులుకు కూడా గుంపుగా ఉన్న పేషెంట్లు తప్ప వైద్య సిబ్బంది కనిపించలేదు. విలేకరులు వచ్చేరు అన్న సంగతితెలుసుకొనిఅక్కడకుచేరుకున్నారు. ఇంజక్షన్లు ఇచ్చే కౌంటర్, బీపీ చూసే కౌంటర్ వద్ద అధిక సంఖ్యలో రోగులు వీరి కోసం వేచి చూడాల్సి వచ్చింది. దీనిపై సదరు సిబ్బందిని అడగగాపూర్తిస్థాయిలో సిబ్బందిలేరనిఉన్నవారమేచూస్తున్నామని అందువలన కొద్దిగా ఆలస్యమైందే తప్ప గంటలతరబడిఆలస్యంఅవ్వలేదని చెబుతున్నారు. కానీ రోగులు మాత్రం తాము గంటల తరబడి నిరీక్షించిఇంజక్షన్ కోసమేఇంతసేపునిరీక్షిస్తున్నామనిబదిలించారు, ఇప్పటికైనా వైద్య అధికారులు స్పందించిఇలాంటిసంఘటనలుపునరావతం కాకుండా చూసుకోవాలంటూ రోగు తరుపు బంధువులు కోరుకుంటున్నారు.

## అయ్యన్న చొరవతోనే పారిశ్రామిక అభివృద్ధి

**మాకవరపాలెం ఆగస్టు 12 ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలంలో పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్న నర్సీపట్నం ఎమ్మెల్యే, (స్పీకర్)చింతకాయల అయ్యన్నపాత్రుడు మండల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పార్టీ అధ్యక్షులు ఆర్ వైపాత్రుడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం తామరం టిడిపి నాయకులు ప్రభాకర్ రాజు ఇంటి వద్ద మండల తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అయ్యన్నకు ధన్యవాదాలు తెలిపారు. మాకవరపాలెం మండలంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కోట్లాది రూపాయలు ఖర్చుతో గ్రామ గ్రామాన సర్వతాముకాఅభివృద్ధి చేస్తున్న ఘనత అయ్యన్నకే చెందుతుందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు మాట్లాడుతూ అయ్యన్న అంటే అభివృద్ధి అనే నినాదం ఎన్నికల ముందు గ్రామ గ్రామాన ప్రజలకు తెలియజేశామన్నారు. ప్రజలకు చెప్పిన విధంగానే అయ్యన్నపాత్రుడు చొరవతో పారిశ్రామిక అభివృద్ధికి తొలి అడుగు పడిందన్నారు. దీనిలో భాగంగానే శెట్టిపాలెంలో రూ,10 కోట్ల వ్యయంతో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేయించిన ఘనత అయ్యన్నకే చెందుతుందన్నారు. శెట్టిపాలెంలో యూనిట్ మంజూరు చేసినందుకు స్థానిక సర్పంచ్ గా గ్రామ ప్రజలు, మండల ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యకర్త తరఫున అయ్యన్నపాత్రుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలానికి సంక్షేమం, అభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి మండల ప్రజలు ఆజన్మాంతం ఆకుటుంబానికి రుణపడి ఉండాలన్నారు. మన ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న అయ్యన్నపాత్రుకి ప్రతిపక్షం నాయకులు సైతం అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు శీరంరెడ్డి వెంకట నాగ చినబాబు, మండల కార్యదర్శి వబ్బలరెడ్డి గోవింద, నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యర్రంశెట్టి వెంకటరమణ, మండల తెలుగు మహిళ రుత్తల రమణమ్మ, టిడిపి నాయకులు, రుత్తల నందకిషోర్, పోతల రాంబాబు, సబ్బవరపు వెంకటరమణ, దుబాసి వెంకటగిరి, కోసూరు శీను పాల్గొన్నారు.

## పాఠశాలలలో జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలో పెదబోదు గల్లం హైస్కూల్ తోపాటు అన్ని పాఠశాలల్లో మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవాన్ని ఆయా పాఠశాలలలో ఎంపీడీవో దెందుకూరు సీతారామ రాజు, ఎంఈఓ నరేష్, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు ,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గొడిచర్ల, పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. హెచ్.ఎమ్. ఎస్.జయశ్రీ తో పాటు నక్కపల్లి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి పర్యవేక్షణలో ఎంఈఓ నరేష్.స్థానిక వైద్య సిబ్బంది, ఎం ఎల్ హెచ్ పి పి.నాగమణి విద్యార్థులకు దీనిపై అవగాహన కల్పించారు.నులిపురుగులు శరీరంలో చేరకుండా ఉండాలంటే ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని, ఇప్పటికే పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మనం ఉపయోగించే ఆహార పదార్థాలు,నీటిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, ఆకలిలేకపోవడం, బరువుతగ్గడం వంటి లక్షణాలు ఎక్కువగా ఉంటాయన్నారు. హెచ్.ఎమ్.ఎస్.జయశ్రీ మాట్లాడుతూ చేతి గోళ్ళను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవా లని, ఆహారం తిన్న తరువాత, తినకముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని అన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బయట తిరిగేటప్పుడు చెప్పులు ధరించాలని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఏ.ఎన్.ఎమ్.నాగమణి, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫాల్గుణరావు, కుమారి,వి.పద్మావతి తదితరులు పాల్గొని విద్యార్థులకు ఆరోగ్యసూచనలు అందించారు.

## ఒకటవతరగతిలో ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా ప్రవేశాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



విద్యాహక్కు చట్టం ద్వారా అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవతరగతిలో ఉచితంగా ప్రవేశాలు కల్పనకు అర్హత కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు స్థానిక మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్ తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు మంగళవారం స్థానిక పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆయన వీటి వివరాలను వెల్లడించారు.సమగ్రశిక్షా ఆధ్వర్యంలో ఈ ఎంపికలు ఉంటాయన్నారు.ఈనెల 12 నుండి 20 వరకు దరఖాస్తు చేయడానికి సమయం ఉందన్నారు .తమ నివాసానికి ఐదు కిలోమీటర్ల దూరంలో పాఠశాలల్లో మాత్రమే ప్రవేశాలు కల్పిస్తారన్నారు.దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 31 న సీట్లు కేటాయింపు జరుగుతుందన్నారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న పేద, బలహీన వర్గాల విద్యార్థులకు సీబీఎస్సీ స్టేట్, ఐ సి ఎస్, సి ఐ సి, సిలబస్ ను అనుసరిస్తున్న అన్ని ప్రైవేట్, ఎయిడెడ్, పాఠశాలల్లో 25 ఉచితంగా 1 వ తరగతిలో ప్రవేశాలు కల్పించడం ఒక వరం గా పేర్కొన్నారు. సీబీఎస్సీ, ఐసిఎస్ ఈ సిలబస్ వారికి 2ఏప్రియల్ 2019 నుండి 31 మార్చి 2020 మధ్య జన్మించి 5 సంవత్సరాలు పూర్తయి ఉండాలన్నారు . స్టేట్ సిలబస్ చదువుతున్నవారికి జూన్ 2. 2019 నుండిమే 31. 2020 మధ్య ఐదు సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. తల్లి దండ్రుల చిరునామా కొరకు తండ్రి ఆధార్ కార్డు, ఓటరు, రేషన్ కార్డు, తదితర పత్రాలతో పాటు పిల్లల వయస్సు ధృవీకరణ పత్రం సమర్పించాలన్నారు.ప్రవేశాల ఎంపికకు సంబంధించి విద్యార్థులు/తల్లిదండ్రులు/ సంరక్షకులు ద్వారా ప్రాథమిక వివరాలతో సంబంధిత పోర్ట ల్ లో సమర్పించాలి. ఎంపికైన విద్యార్థుల జాబితా వివరాలను వారి మొబైల్ కు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు.ముందుగా పాఠశాలకు ఒక కిలో మీటరు లో నివాసం ఉన్నవారి దరఖాస్తులను పరిగణన లోకి తీసుకుంటారు. అనంతరం 5 కిలో మీటర్ల దూరం వారికి సీట్లు కేటాయిస్తారు.దరఖాస్తులను సి ఎస్ సి అంతర్జాలంలో కానీ ,సమీప సచివాలయంలో గానీ,ఇంటర్నెట్, మీసేవా కేంద్రాలు, మండలవిద్యాశాఖాధికారి కార్యాలయాలలో గాని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఈ అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థులచే తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## చిన్నారుల్లో నునుపురుగుల నివారణకు ప్రత్యేక చర్యలు

**మాకవరపాలెం ఆగస్టు 12 ప్రభాతవార్త**




చిన్నపిల్లలకు ఆకలి మందగించడం, వాంతులు విరోచనాలు తరచూ రావడానికి నులిపురుగులు కారణమని దీని నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జాతీయ నులిపురుగుల నివారణ ప్రత్యేక అధికారి బి. సుజాత తెలిపారు. ఈమేరకు మాకవరపాలెం మండలంలో పలు పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలు పరిశీలించిన ఆమె నునుపురుగుల నివారణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. సందర్భంగా తామరం అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు డివార్మింగ్ చేసే విధానంపై వైద్య సిబ్బందికి అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో నునుపురుగుల నివారణకు ఆల్బెండసర్ మాత్రలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. చిన్నారులకు నునుపురుషుల విధానంపై వైద్యాధికారి సిబ్బందికి అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. సందర్భంగా వైద్యాధికారి సీతాలక్ష్మి మాట్లాడుతూ నునుపురుగుల నివారణకు ఆల్బెండజర్ మాత్రలు వేయడం ద్వారా నివారించవచ్చు అన్నారు. పాఠశాల అంగనవాడి కేంద్రాలలో చిన్నారులకు మాత్రలు వేసిన రెండు గంటల వరకు కార్యకర్తలు పర్యవేక్షణలోనే ఉంచాలన్నారు. చిన్నపాటి ఇబ్బందులకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. అవసరమైతే పీహెచ్సీలో తనను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో వీరజ్యోతి, ఎం పి హెచ్ ఓ సత్తిబాబు, సూపర్వైజర్ ప్రభాకర్ ఆరోగ్య, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక ఘాట్‌లో సమస్యలు పరిష్కరిస్తా

**అనకాపల్లి, ఆగస్ట్ 12, ప్రభాతవార్త**



వినాయక చవితి ఉత్సవాలకు నిమజ్జనోత్సవ కార్యక్రమాలకు ఏ ఆటంకం లేకుండా అన్ని ఏర్పాట్లను చేపడతామని జోనల్ కమిషనర్ చక్రవర్తి అన్నారు. వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ. అనకాపల్లి పరిసర ప్రాంతాలలో వినాయక చవితి రోజున శారదా నది వద్ద గల వినాయక ఘాట్ నుంచి సుమారు 20,000 మంది భక్తులు తమ ఇళ్లల్లో ఉన్న గణపతిని నిమజ్జనం చేయుటకు ఇక్కడికి వస్తారని భక్తులకు నదిలోకి దిగి గణపతిని నిమజ్జనం చేయడానికి ఏ రకమైన ఆటంకాలు లేకుండా చూడాలని సామూహిక వినాయక నిమజ్జనోత్సవ కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి విజ్ఞప్తి మేరకు కమిషనర్ వచ్చి ఘాట్ పరిశీలించారు. అత్యంత ముఖ్యమైన శానిటేషన్ ని పూర్తిస్థాయిలో పరిశుభ్రం చేయాలని సంబంధించిన అధికారులను శానిటేషన్ సిబ్బందిని ఆదేశించాలని కుమారస్వామి కోరారు. ఈ 11 రోజులు చక్కటి లైటింగ్ మంచినీటి సదుపాయం పోలీస్ రక్షణ హిందూ సాంప్రదాయాలకి ఏ ఆటంకం కలగకుండా అన్ని ఏర్పాట్లను చూడాలని కోరారు. ప్రజల తరఫున స్థానిక శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యులు మరియు ప్రజాప్రతినిధుల సహకారంతో చేస్తున్న ఈ కార్యక్రమాలకు పూర్తి సహాయ సహకారాన్ని అందించాలని జోనల్ కమిషనర్‌ని ఆడారి కుమారస్వామి కోరారు.

Main tab page 8_Main tab page 8.qxd 8/12/2025 10:28 PM Page 1



## విధినిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు..

### - జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు, ఆగష్టు 12, ప్రభాతవార్త**



విధినిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. ఐసిడిఎస్, వైద్యా ఆరోగ్య శాఖల పురోగతి పై కలెక్టరేట్ నుండి మంగళవారం వీడికాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. మండలాల వారీగా పనితీరుపై ఆరా తీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధినిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని, సమస్యత్మక అంగన్వాడీలపై దృష్టి సారించాలని, అంగన్వాడీల్లో డేటా ఎంట్రీ తప్పులు, దిద్దుబాట్లు లేకుండా ఎంట్రీ వేగవంతం చేయాలన్నారు. ఎంపిడిఓలు, సిడిపిఓలు, సూపర్వైజర్లు, సచివాలయాలు, అంగన్వాడీలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి నెలా సమస్యత్మక అంగన్వాడీలు సందర్శించి డేటా అందజేయాలన్నారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ ఆఫీసర్స్ తో సమీక్షించి పనులపై, లో బర్త్ వెయిట్ పై ఆరాతీశారు. వెయిట్ తక్కువ ఉన్న వారికి వెయిట్ పెంచడానికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారో ఆరాతీశారు. లో బర్త్ వెయిట్ ఉన్న పిల్లల డేటా అప్డేట్గా ఉండాలన్నారు. అనంతగిరిలో చిన్నారి మరణంపై ఎంపిడిఓ ఎంక్వయిరీ చేసి నివేదిక అందజేయాలన్నారు. మెడికల్ ఆఫీసర్, అంగన్వాడీ, ఎఎన్ఎమ్ లు, ఆశా అందుబాటులో ఉన్నా ఇలా జరగడం సరికాదని, ఇటువంటివి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించినప్పుడు గర్భిణీలు, పిల్లలు వచ్చేలా ఎఎన్ఎమ్లు, ఆశా వక్కర్స్ చూడాలన్నారు. ఇమ్యూనైజేషన్ నిర్వహణపై మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణ ఉండాలన్నారు. స్కూల్ హెల్త్ నిర్వహణపై సమీక్షించి పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహించాలన్నారు. నిర్లక్ష్యం వహించకుండా విధులు నిర్వహించాలన్నారు. జిల్లాలో జ్వరాలతో సంభవించిన మరణాలపై సమీక్షించగా జిల్లా మలేరియా అధికారి వివరించారు. సమావేశంలో గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో అన్ని సచివాలయాలలో బంగారు కుటుంబాలలో అత్యంత నిరుపేద కుటుంబాలను గుర్తించి వారిని మార్గదర్శులు దత్తత తీసుకోనేట్లు కార్యాచరణ చేపట్టాలి. ఈ కార్యక్రమంలో ఎవరికీ ఏ విధమైన ఒత్తిడి లేదు. పి4 నీడ్ అసెస్మెంట్ సర్వే నూటికి నూరు శాతం తొందరగా పూర్తి చేయాలి. అందరూ ఎంపిడిఓ లకు మార్గదర్శిల జాబితా, బంగారు కుటుంబాలు జాబితాలను తెలియజేయమని సిపిఓని ఆదేశించారు. ఈ సమావేశంలో రంపచోడవరం ఐటిడి ఏపిఓ కె. సింహచలం, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. టి.విశ్వేశ్వర నాయుడు, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎంవిఎస్ లోకేశ్వర రావు, సిపిఓ పి. ప్రసాద్ పాల్గొన్నారు.

## చింతపల్లి డిగ్రీ కళాశాలలో అల్లూరి విగ్రహం ఏర్పాటు

### - విగ్రహ ఆవిష్కరణ చేసిన పంచకర్ల రమేష్ బాబు

**చింతపల్లి ఆగష్టు 12 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం, చింతపల్లి డిగ్రీ కళాశాలలో అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులు స్థానిక హనుమాన్ జంక్షన్ నుండి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ బాబు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. అల్లూరి సీతారామరాజు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కంకణం పూనుకోవాలన్నారు. అల్లూరి సీతారామరాజు వల్లనే మన్యానికి వన్నె వచ్చిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యానికి చెమటలు పట్టించడమే కాక, దేశ స్వాతంత్రంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న మహోన్నత వ్యక్తి అల్లూరి అని కొనియాడారు. అల్లూరి సీతారామరాజు విద్యార్థి దశ నుండి సమాజం పై అవగాహన ఏర్పాటు చేసుకొని పోరాటపటిమా కలిగి ఉండేవారన్నారు. అటువంటి నాయకత్వ లక్షణాలను విద్యార్థి ని విద్యార్థులు పుణికి పుచ్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ వంపురు గంగులయ్య, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, కళాశాల ప్రిన్సిపల్ ఎం విజయ భారతి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస పాత్రుడు, జనసేన సీనియర్ నాయకుడు ఉగ్రంగి లక్ష్మణరావు , దునబోయిన రమణ, నాయకుడు ఉల్లి సీతారాం, గొర్లె వీర వెంకట్, గాజుల శ్రీను, సుర్ల వీరేంద్ర, జనసేన మండల నాయకుడు వంతల బుజ్జిబాబు, కృష్ణమూర్తి భారీ ఎత్తున జనసైనికులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన ఏపీసి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ఉన్న కేజీబీవీ పాఠశాలను మంగళవారం ఎపిసి జయ ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులు బోధన పద్ధతులు తెలుసుకున్న ఆయన ప్రిన్సిపాల్ షేక్ సలీమా, వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మీలతో పాటు ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం బోధన సిబ్బందితో మాట్లాడిన ఆయన విద్యార్థులు బోధన విషయంలో మెలకువలు పాటించాలని సమయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా నూతనమైన పద్ధతుల్లో వారికి బోధించే విధంగా ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.

## మూలపర్రలో నిరసన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులలో ఇళ్లు కోల్పోయిన కుటుంబాలలో వివాహం అయిన ఆడ పిల్లలకు భూ సేకరణ సందర్భంగా అధికారులు అందరు తో పాటు గా ప్యాకేజీ చెల్లిస్తామని హామీ లు ఇచ్చి యున్నారు. ఆ హామీ లకు కట్టుబడి అమలాపురం పంచాయతీ మూలపర్ర గ్రామంలో గల వివాహం అయిన ఆడపిల్లలకు ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ, ఐదు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సాయంత్రం మూలపర్ర లో నిరసన తెలిపారు. మగ పిల్లలు లేని కుటుంబాలలో తల్లి దండ్రులు వయోభారం పెరిగాక అడ పిల్లలే తల్లి దండ్రులు యొక్క యోగక్షేమాలు చూడాలి, అప్పుడు ఆ కుటుంబానికి ఆడ పిల్లలే పెద్ద దిక్కు అవుతారు, ఆస్తి పాస్తులు పంపకాలు, అనేక విషయాలు రిజర్వేషన్లు ఇతర అంశాలలో ప్రాధాన్యత కల్పిస్తున్న ప్రభుత్వం, సర్వం కోల్పోతున్న మా కుటుంబాలలో ఆడపిల్లలకు ఎందుకు ప్యాకేజీ ఇవ్వరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పాయకరావుపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర హోం మంత్రి గారు కూడా మహిళే కాబట్టి మా జీవనోపాధిని దృష్టిలో పెట్టుకుని మాకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సిపిఎం మండలం కార్యదర్శి ఎం.రాజేష్, మాడుగుల నాగలక్ష్మి, సూరకాసుల స్రుజన, తుమ్మల భవాని, ఉప్పలూరి మానస, సూరకాసుల కుమారి మణి రాజు, సూరకాసుల మోహిణి, మడుగుల నూకరత్నం, కుప్పిన పల్లవి, మడుగుల నాగదుర్గ పాల్గొన్నారు.

## దేవవరంలో శానిటేషన్ పనులను పర్యవేక్షించిన డిపిఓ సందీప్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని దేవవరం సచివాలయం పరిధిలో ఒడ్డిమెట్టతో పాటు పలు వార్డుల్లో మంగళవారం ఉదయం జరుగుతున్న శానిటేషన్ పనులను ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు ల ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ అధికారి సందీప్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త సేకరించే విషయంలో పలు సూచనలు చేశారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై కార్యదర్శులతో ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఇంటింటికి చెత్త సేకరణకు సంబంధించి సమీక్షించారు. పలు బావుల్లోని ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించి మంచినీటి విషయమై మహిళలతో మాట్లాడారు. గ్రామాల్లో ఎక్కడ కూడా చెత్త ఉండకుండా చూసుకోవాలని కార్యదర్శితో పాటు సచివాలయం సిబ్బందికి తెలియచేశారు. గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు. కూలీలకు సంబంధించిన జాబ్ కార్డు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ రాఘవ కుమారి, మాజీ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, కార్యదర్శి, సిబ్బంది ఉన్నారు.

## రైతుల ఆర్థిక అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### - రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, ఆగష్టు 12, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో అన్నదాత సుఖీభవ తొలివిడత రైతుల ఖాతాలో జమ కావడంతో టిడిపి ఆధ్వర్యంలో తలారిసింగి నుండి పాతబస్టాండ్ వరకు రైతు సంబర భారీ ర్యాలీలో సాగింది ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం వర్థిలాలి అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీ సూపర్ సిక్స్ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తుచా తప్పకుండా అమలు చేస్తుందని రైతులకు రైతు బంధుగా అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందాని రైతుల ఖాతాలో నేరుగా ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా డబ్బులను ప్రతి రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని రైతులకు భరోసా గా రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు విడతల వారీగా రైతు ఖాతాలో జమ చేస్తామని చెప్ప మాట తప్పకుండ అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నదాతలకు అండగా నిలవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి మాట్లాడుతూ గతంలో రైతులకు వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడ కృష్ణారావు, బీజేపీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతి కుమారి, బీజేపీ నాయకుడు కురుసా ఉమామహేశ్వరరావు, పీ ఏ సి ఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ, ఎ ఎం సి ఛైర్పర్సన్ మచ్చల మంగతల్లి, సూపర్ ఎంపీపీ రమణ మూర్తి, జి.మాడుగుల అప్పలరాజు, చింతపల్లి మండల అధ్యక్షులు పూర్ణచ్చందర్ రావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి, శోభకోట సర్పంచ్ పలాసీ శశి భూషణం నాయుడు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, టీడీపి నాయకులు రాధాకృష్ణ, డి,వి కుమారి, మర్ల మణి, కుమారి, సుబ్బలక్ష్మి, త్రినాథ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## 56,713 మందికి డీ వార్మింగ్ మాత్రలు వేయడానికి చర్యలు..

### - అడిసినల్ డి.యం.అండ్ హెచ్. ఓడా. డేవిడ్

**రాజవొమ్మంగి, ఆగష్టు 12, ప్రభాతవార్త**

రంపచోడవరం డివిజన్ పరిదిలో 56, 713 మందికి నులిపురుగులు నివారణకు ఆల్బం డిజల్ మాత్రలను వేయడానికి ప్రత్యేక చర్యలను చేపట్టడం జరిగిందని రంపచోడవరం అడిసినల్ డి. యం. అండ్ హెచ్. ఓ డా. డేవిడ్ అన్నారు. మంగళవారం జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో గల ఏకలవ్య మోడల్ పాఠశాల కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మాత్రలను ఆయన వేసి అవగాహన కల్పించారు. అనంతరం జడ్డంగి పి. హెచ్.సి ని తనిఖీ చేశారు. రోగుల వార్డును చూసారు. మంచాలకు రంగులు వేయించాలని సూచించారు. పి. హెచ్. సి లో సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ప్రమాదానికి గురై పి. హెచ్.సి లో నిరూపయోగంగా 108 వాహనాన్ని చూసారు. 108 వాహనం మండలంలో అత్సవసరమని జిల్లా అధికారులతో ఆయన ఫోన్లో సమస్యను తెలిపారు.



అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ డివిజన్ లో 1సం. నుండి 19 సం. వారిలో నులిపురుగులు నివారణకు 56, 713 మందికి 74,200 మాత్రలు రాగా అన్ని పి. హెచ్. సి లకు పంపామన్నారు. ప్రతీ పి. హెచ్. సి లో ప్రసవాల సంఖ్యను పెంచడానికి చర్యలు తీసుకొంటున్నామని అన్నారు. తల్లి పాలు పట్టడంలో తగు జాగ్రత్తలను పాటించాలన్నారు. ఎక్కువ కాన్పుల వల్ల కూడా హైరిస్క్ సమస్య వస్తుందని అన్నారు. జడ్డంగి ఆసుపత్రిలో ఉన్న అడిసినల్ డి. యం. అండ్ హెచ్. ఓ ని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు కలిశారు. రాజవొమ్మంగి ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిని సి. హెచ్. సిగా మార్పు చేయాలని పెద్దిరాజు కోరారు. రాజవొమ్మంగి ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె నొప్పికి ఇంజక్షన్ లు అందుబాటులో ఉంచాలని, అంబులెన్సు లు మరమ్మత్తులకు అయిన వెంటనే చేయించాలని పెద్దిరాజు పలు సమస్యలను అయన దృష్టికి తెచ్చారు. ఈకార్యక్రమంలో అడిసినల్ డి. యం. అండ్ హెచ్. ఓ డా. డేవిడ్, డా. రాకేష్, రాజవొమ్మంగి డా. సుష్మ, జడ్డంగి ఇన్ ఛార్జి డా.. సతీష్, యం. పి. హెచ్. ఇ. ఓ గొడుగు నాగవాసు, హెచ్. వి నీలాద్రి లక్ష్మి, స్టాఫ్ నర్స్ శిరీష, పార్మాసిస్ట్ దుర్గ, ఎల్. టి. తమ్మారావు (పండు), అంబులెన్సు డ్రైవర్ ప్రకాష్, టిడిపి నేతలు పెద్దిరాజు, జెట్టి మధు, పెది రెడ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

## రెండు పంచాయతీ గ్రామాల్లో రైతు సదస్సులు

### - మూడు శాఖల అధికారులు గైర్హాజరు.. సర్పంచ్ ఎల్. రామారావు

**రాజవొమ్మంగి, ఆగష్టు 12, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు సదస్సులకు మొదటి రోజు మూడు వ్యవసాయ అనుభంద శాఖలయిన హార్టికల్చర్, సెరీకల్చర్, పశు వైద్య అధికారులు గైర్హాజరు కావడం వల్ల రైతు సమస్యలను ఎవరుకి చెప్పాలని లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు అన్నారు. మంగళవారం లోదొడ్డి గ్రామంలో సర్పంచ్ రామారావు అధ్యక్షతన రైతు సదస్సుల కార్యక్రమాలు ఏ. ఓ చక్రధర్ ఆధ్వర్యంలో జరిగాయి. వ్యవసాయ అధికారి చక్రధర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకలబ్ధికి ఇ. కె. వై. సి, ఎన్.పి.సి.ఐ. లింక్ లేకపోవ్వడ వల్ల చాలా మందికి డబ్బులు పడలేదని జాబితాను చదివి వివరించారు. వరి పంటకు అందరూ ఇన్సూరెన్స్ కట్టుకోవాలన్నారు ఎకరం వరికి రూ.647లు బ్యాంక్, పోస్టాఫీసు ద్వారా గాని ప్రీమియంను చెల్లించవచ్చునని అన్నారు. వాతావరణం వల్ల పంట నష్టం వస్తే రూ.42,000 లు ఇన్సూరెన్స్ పొందవచ్చునని ఏ. ఓ చక్రధర్ వెల్లడించారు. ఎరువులు వాడకాన్ని తగ్గించుకుని, సేంద్రియ వ్యవసాయం చెయ్యాలని తెలిపారు వరి నారు చివరలు త్రుంచి నాటుకోవలని దాని వలన కాండం తొలచు పురుగు ఉధృతి తగ్గుతుందన్నారు. పంట నమోదు చెప్పుకోవాలని అన్నారు, ఈకార్యక్రమంలో సర్పంచ్ లోతా రామారావు, మాజీ ఎంపిపి రెడ్డి రమణ, వి. ఏ. ఏ రాజు, ఏ. పి. సి. ఎన్ ఎఫ్ సిబ్బంది, టాటా ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు. రైతు సదస్సులు జరిగే గ్రామాల వివరాలు ఇలా ఉన్నాయి. 13 న వంచంగి, జి. కొత్తపల్లి, 14 న జడ్డంగి, 19న అమ్మిరేకుల, కిమ్మలగడ్డ, 20 తేదీన చేరుకుంపాలెం, బోర్నగూడెం, 21 తేది రాజవొమ్మంగి, సూరంపాలెం, 26న శరభవరం, వనకరాయి, 29 న కొమరాపురం, ఒకుర్తి, సెప్టెంబరు రెండో తేదీన బడదనాంపల్లి, చినరెల్లంగిపాడు, 3న మారేడుబాక, బలిజిపాడు, 4న కొండపల్లి, దాకరాయి, 9న వెలగలపాలెం, రేవటి పాలెం, 10న ముంజవరప్పాడు, బొడ్లగొంది, అనంతగిరి, 11న తాళ్ళపాలెం, దమనపాలెం, 16న అప్పన్నపాలెం, 17న ఒగిపాలెం గ్రామాలతో రైతు సదస్సులు ముగుస్తాయని అన్నారు.

## రహదారులపై దమ్ము ట్రాక్టర్లు నడిపితే చర్యలు: ఎస్.ఐ చిన్నబాబు

**రాజవొమ్మంగి, ఆగష్టు 12, ప్రభాతవార్త**

బిటి రహదారులపై వీల్స్తో దమ్ము ట్రాక్టర్లు నడిపితే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు వాతంగి, లోదొడ్డి పంచాయితీలకు చెందిన ట్రాక్టర్ల డ్రైవర్స్, యజమానులను హెచ్చరించారు. దమ్ము ట్రాక్టర్ల వలన రహదారులు ఛిద్రమవుతున్నాయని లోదొడ్డి సర్పంచ్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు జడ్డంగి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ వారికి పిర్యాదు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం జడ్డంగి పోలీస్ స్టేషన్ లో సమావేశాన్ని నిర్వహించారు. ఇక నుండి దమ్ము ట్రాకరతో రోడ్లపై నడిపి రహదారులను పాడైతే చట్టప్రకారం చర్యలు తీసుకొంటామన్నారు. ప్రతీ ఒక్కరూ సామాజిక భాద్యతగా దమ్ము ట్రాక్టర్లు రోడ్లపై నడుపుతున్నట్లు చూసిన వెంటనే 9440900766 నెంబర్ కు ఫోన్ చేయాలని ఎస్. ఐ చిన్నబాబు తెలియజేస్తున్నారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ చిన్నబాబు, మాజీ ఎంపిపి రెడ్డి రమణ, వాతంగి మాజీ సర్పంచ్ కోసూరి బాబూరావు, ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.



## నాటు సారా వద్దు... ఆరోగ్యమే ముద్దు

### - నవోదయం 2.0 కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీరామచంద్ర మూర్తి. అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్

**చింతపల్లి ఆగష్టు 12 ప్రభాతవార్త**




మండలంలోని లంబసింగి, కొర్రు బయలు గ్రామాలలో నిర్వహించిన నాటు సారా వద్దు.. ఆరోగ్యమే ముద్దు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీరామచంద్రమూర్తి అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో నాటుసారాయిపై అవగాహన సదస్సులలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా సుఖంగా ఉండాలని ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా ప్రజలను మత్తు పానీయాలపై చైతన్యం చేపడుతున్నట్టు తెలిపారు. నాటు సారాలు తయారు చేసిన అమ్మకాలు చేపట్టిన అలాగే నల్ల బెల్లం అమ్మోనియాబట్టి పదార్థాలు వ్యాపారులు విక్రయించినట్లయితే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రజల నుంచి ఎటువంటి ఫిర్యాదు వచ్చిన స్వీకరిస్తామని ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోపియంగా ఉంచుతామని తెలిపారు. ఈ ప్రాంతాలలో వివిధ రంగాల వారితో కమిటీలు ఏర్పాటు చేసి నాటు సారాయి గంజాయి వంటి మహమ్మారులను అరికట్టేందుకు ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని వారు కోరారు. ఈ ప్రాంతంలో యువత ఎంతో మంది మత్తు పదార్థాలకు బానిసై అనారోగ్య పాలవుతున్నారన్నారు. సారాయి కేసులో పట్టుబడితే సంవత్సర కాలం జైలు జీవితం, లక్ష రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు . ప్రజలు ఎవరు నాటు సారాయి జోలికి వెళ్లకూడదని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ జే కూర్మారావు, ఎస్సై వెంకటరమణ, డిప్యూటీ తహసిల్దార్, సచివాలయ కార్యదర్శి అప్పలరాజు, సర్పంచ్ రఘునాథ్, ఇలా పోలీస్ మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండలం లోని పలు పాఠశాలలో మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, ఎంఈఓ నరేష్ ,డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు ,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గొడిచర్ల ,పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు .హెచ్.ఎమ్. ఎస్.జయశ్రీ తో పాటు నక్కపల్లి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి పర్యవేక్షణలో ఎంఈఓ నరేష్.స్థానిక వైద్య సిబ్బంది విద్యార్థులకు దీనిపై అవగాహన కల్పించారు. నులిపురుగులు శరీరంలో చేరకుండా ఉండాలంటే ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని, ఇప్పటికే పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మనం ఉపయోగించే ఆహార పదార్థాలు, నీటిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, ఆకలిలేకపోవడం, బరువుతగ్గడం వంటి లక్షణాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మాట్లాడుతూ చేతి గోళ్ళను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, ఆహారం తిన్న తరువాత, తినకముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బయట తిరిగేటప్పుడు చెప్పులు ధరించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త తో పాటు పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్‌గా గంగులయ్య నియామకం

**పాడేరు, ఆగస్ట్ 12, ప్రభాతవార్త**



అరకు పార్లమెంట్ పాడేరు అసెంబ్లీ నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్యను రాష్ట్ర ప్రభుత్వం జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. గంగుల య్యజనసేన పార్టీ ఆవిర్భావం నుంచి జనసేన పార్టీ నీ పాడేరు, అరకు అసెంబ్లీ నియోజక వర్గాల్లో బలోపేతానికి అలాగే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, జనసే నపార్టీ అధిష్టానం పిలుపు నీచ్చిన ప్రతి కార్యక్రమాన్ని అమలు చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రావడమే కాకుండా 2019 సాధారణ ఎన్నికల్లో అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఎంపి అభ్యర్థిగా పోటీ చేసి గంగులయ్య ఓటమి చెందారు. అయినా అరకు పార్లమెంట్ నియోజక వర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ వస్తూ ఉన్న గంగులయ్య కు పాడేరు అసెంబ్లీ టిక్కెట్ ఆశీస్తూ పాడేరు నియోజక వర్గంలో ఉన్న అన్ని మండలాల్లో కమిటీలు వేస్తూ గ్రామ స్థాయిలో పార్టీ నీ బలోపేతానికి వచ్చారు. అయితే 2024 సాధారణ ఎన్నికల్లో పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగాలని ఆశగా ఉన్నా టిడిపి, జనసేన, బిజెపి పొత్తులో భాగంగా టిడిపి కి పాడేరు అసెంబ్లీ టిక్కెట్ కేటాయించడంతో నిరాశతో ఉన్నా కూటమి టిడిపి అభ్యర్థి కోసం ్నగులయ్య ప్రచారంలో పాల్గొంటూ తన కేడర్తో ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నారు. గంగులయ్య కు చైర్మన్ హోదాలో పదవి వస్తుందని ఆశగా ఉన్నా జీసీసీ డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించగా ఆపదవి నాకొద్దని అధిష్టానం కు స్పష్టం చేయడంతో మళ్ళీ ్నగులయ్య కు ట్రైకార్ డైరెక్టర్ గా నియమించింది. డైరెక్టర్ పదవులు కాకుండా చైర్మన్ హోదాలో పదవి కావాలని అధిష్టానాన్ని అభ్యర్థించడంతో ఎట్టకేలకు జనసేన పార్టీ అధిష్టానం సూచనల మేరకు ప్రభుత్వం పునరాలోచన చేస్తూ జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ గా డా.వంపూరు గంగులయ్య నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 31 నామినేటెడ్ చైర్మన్ పదవుల్లో ఎస్టీ కేటగిరిలో గంగులయ్య కు ఈ పదవి దక్కింది.

## ఆరోగ్యభద్రతకు ఆల్బండిజల్ మాత్రలు ఉపయోగం: డా. సతీష్

**రాజవొమ్మంగి, ఆగష్టు 12, ప్రభాతవార్త**



ప్రతీ విద్యార్థిని ఆరోగ్యభద్రతలో నులిపురుగులు నివారణకు ఆల్బండిజల్ మాత్రలను ఏడాదికి రెండుసార్లు తప్పనిసరిగా వేసుకోవాలని జడ్డంగి పి. హెచ్. సి. ఇన్ ఛార్జి వైద్యాదికారి డా. సతీష్ అన్నారు. జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో మంగళవారం డీ వార్మింగ్ డే కార్యక్రమం హెచ్. యం. శైలజ అధ్యక్షతన జరిగింది. కడుపులో నులిపురుగులు వలన ఆకలి మందగించి, రక్తహీనత సమస్య ఏర్పడుతుందని వైధ్యాధికారి డా. సతీష్ అవగాహన కల్పించారు. అనంతరం డా. సతీష్, హెచ్. యం. శైలజ విద్యార్థినులకు మాత్రలను వేశారు. ఈకార్యక్రమంలో హెచ్. యం వారాత్రి శైలజ, యం. పి. హెచ్. ఇ. ఓ గొడుగు నాగవాసు, హెల్త్ అసిస్టెంట్ సింగిరెడ్డి పద్ధరాజు, ఏ. ఎన్. యం. మంగరాజు, ఆశవర్కర్ గొర్లె వసంతకుమారి, వార్డెన్ కారం సత్యనారాయణమ్మ ఉపాధ్యాయులు నూకరత్నం, విన్నయ, శ్రీదేవి, ఆశ, సత్యవతి, వెంకటరత్నం, పద్మ, హైమ, 180 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి..
### వైసిపి జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు

చీపురుపల్లి,ఆగస్టు 12 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళ వారం చీపురుపల్లి వెలుగు మండల మహిళా సమాఖ్య డి.ఆర్.డి.ఏ. ఏపిఎం అప్పలనాయుడు ఆధ్వర్యంలో చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవర్ణలో హర్ ఘర్ తిరంగా ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిగా పూర్తి చేయాలి.. జనసేన జిల్లా కోఆర్డినేటర్ కోట్ల కృష్ణ

చీపురుపల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త



గత మూడు సంవత్సరాలుగా నత్తనడకగా కొనసాగుతున్న చీపురుపల్లి రైల్వే పై ఓవర్ బ్రిడ్జి పనులను త్వరితగతన పూర్తి చేయాలని జనసేన పార్టీ జిల్లా కోఆర్డినేటర్ కోట్ల కృష్ణ అన్నారు. మంగళవారం చీపురుపల్లి పట్టణంలో జరుగు తున్న పై ఓవర్ బ్రిడ్జి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లుగా బ్రిడ్జి పనులు పూర్తి కాకపోవడం వలన ప్రజలు నానా అవస్థలు గురవు తున్నారని, ప్రజల అవస్థలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తారని వివరించారు. ప్రస్తుత జాప్యానికి గల కారణాలు ఎన్ని ఉన్నా సమస్యలను పరిష్కరించే దిశలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## ప్రతి కార్యకర్త ఆదర్శనీయంగా పనిచేయాలి...

చీపురుపల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త

అంగన్వాడి కేంద్రాల్లో గల ప్రతి కార్యకర్త ఆదర్శనీయంగా పనిచేస్తూ పిల్లలకు సకాలంలో పౌష్టికాహారం అందజేయాలని చీపురుపల్లి సెక్టార్ సూపర్వైజర్ పి.శశికళ సూచించారు. చీపురుపల్లి పట్టణంలోని విజయ కాలనీ, లావేరు రోడ్డు, రామాంజనేయ కాలనీ, కేంద్రాలను మంగళవారం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లా డుతూ కార్యకర్తలు రికార్డుల నిర్వహణతో పాటు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అవసరమైన పౌష్టికాహారాన్ని సకాలంలో అందజేయాలని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా స్ఫూర్తి ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయి తీసుకెళ్లండి..

బొబ్బిలి ఆగస్టు 12 ప్రభాతవార్త



జాతీయ జెండా స్ఫూర్తి క్షేత్ర స్థాయికి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్క కార్యకర్త నిమగ్నం అవ్వండి అని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్వీఎస్ కేకే రంగారావు కార్యకర్తలు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దేశవత్తు చేస్తుందని జాతీయ జెండా స్ఫూర్తిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ కృషి తప్పనిసరిగా చేయాలని అన్నారు. విద్యార్థులు తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులతో పాటు కార్య కర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణ పురవీధులలో రాలి సాగిస్తూ జాతీయ జెండా ఔన్నత్యాన్ని భావి భారత పౌరులకు తెలిసే విధంగా నినాదాలు చేశారు కార్యక్రమంలో బిజెపి నాయకులు అనిల్ పెద్ద ఎత్తున కార్యకర్తలతో వచ్చి ర్యాలీ నిర్వహించడం సూపర్ ఆకట్టుకుంది.

## ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన తహశీల్దార్ వ్యవసాయ అధికారి

పాచిపెంట, ఆగస్టు 12 ప్రభాతవార్త



మండలంలో ఉన్న ఎరువులు దుకాణాలను, మండల తహసిల్దార్ రవి, మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్మిస్తున్నామని లేఖర్లకు తెలిపారు. ఎరువుల డీలర్లకు పలు సూచనలు జారీ చేశారు. లైసెన్స్ తప్పకుండా షాపుల్లో ప్రదర్శించాలని అధీకృత కంపెనీల నుంచి మాత్రమే ఎరువులు కొనుగోలు చేసి మండలంలో ఉన్న రైతులకు మాత్రమే విక్రయించాలని బిల్లు ఇన్వాయిసులు రిజిస్టర్లు పక్కగా నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం వరి పంటకు ఎరువులు అవసరం ఉన్నాయని మొక్కజొన్న మరియు పత్తి పంటలకు దాదాపు ఎరువుల విక్రయం పూర్తి చేయబడిందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగమణి పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం

లక్కవరపుకోట, ఆగస్టు 12 ప్రభాతవార్త



మండలంలో జాతీయ నులు పురుగుల దినోత్సవం ప్రభుత్వ పిఎచ్సి డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఎల్.కోట మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ కేర్రు పార్వతి విద్యార్థులకు మాత్రలు వేసి ప్రారంభించారు. మోడల్ స్కూల్ కేజీ బివి ఇతర స్కూల్స్లో జరిగినది. హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఇన్చార్జి ఎమ్మార్వో రమేష్ ఎంఈఓలు కూర్మారావు శ్రీనివాసరావులు స్టేట్ కన్సల్టెంట్ డా.సత్యవతి వైద్యాధికారి, వైద్య సిబ్బంది స్కూల్‌హెచ్ ఎం.వేణు గోపాలరావు సిబ్బంది పాల్గొన్నారు.



## తిమిడిలో రెవెన్యూ గ్రామ సదస్సు

శృంగవరపుకోట,ఆగస్టు12,ప్రభాతవార్త

మండలంలోని తిమిడి గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మండల రీసర్వే ఉప తహశీల్దార్ కీర్తి పాల్గొని మాట్లాడుతూ ఫీల్డ్ ప్యూరిఫికేషన్ ఆఫ్ లాండ్ రికార్డ్స్ చేయించుకోవాలని రైతులకు ఆమె పిలుపునిచ్చారు. తిమిడి రీసర్వే ల్యాండ్ కు 13 నోటిఫికేషన్ ఇవ్వనందున మ్యుటేషన్ పెట్టు కొని మీభూమి ఆన్ లైన్ చేసుకోవాలని అందువలన ఎవెర్నస్ కలిగించేందుకు గ్రామసభ పెట్టమని ఆమె తెలిపారు. ఈఅవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలన్నారు.సర్పంచ్ వబ్బిన త్రినాధమ్మ,ఎంపిటీసీ పదాల ధర్మారావు, వి.రాంబాబు,సచివాలయం సర్వేయర్ సాయి,విఆర్ఏ జ్యోతి,రైతులు పాల్గొన్నారు.

## ఓటరు అక్షరాస్యత వేదికగా వ్యాసరచన పోటీలు..

శృంగవరపుకోట,ఆగస్టు12,ప్రభాతవార్త



ఓటరు అక్షరాస్యత వేదిక ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా ఎస్.కోట పట్టణ కేంద్రంలోని ఏజీఎల్ కళాశాలలో భారత స్వాతంత్ర ఫలం జాతీయ నాయకుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన లో కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో వందమంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆగష్టు15న నిర్వహించనున్న ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవ లో బహుమతులు అందజేస్తామని ఎస్.కోటకు చెందిన వేదిక వ్యవస్థాపకులు దొడ్డి సూర్యారావు తెలిపారు. ఈకార్యక్రమంలో వేదిక ప్రతినిధి లంక సాంబమూర్తి,ఏజీఎల్ కళాశాల కోఆర్డినేటర్ నాగరాజు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం షాపులు ఆకస్మిక తనిఖీలు ఎక్సైజ్ సిఐ డి.పద్మావతి

బలిజిపేట ఆగష్టు 12 ప్రభాతవార్త



బలిజిపేట మండలంలో గల వివిధ మద్యం దుకాణాలు మంగళ వారం అసిస్టెంట్ కమీషనర్ విజయ నగరం, పార్వతీపురం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆఫీసర్ వారి ఆదేశాలను అనుసరించి సీతానగరం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి సిబ్బందితో కలిసి బలిజిపేట మండలంలో గల ప్రైవేట్ మద్యం దుకాణాలు వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సదరు షాప్ యజమానులకు చట్టంలో గల నియమ నిబంధనలను పాటించాలని, మద్యాన్ని ఎంఆర్పీ ధరలకే విక్రయించాలని, ఎక్కడైనా గొలుసు దుకాణాలు ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 14405కి లేదా 9440902373, 94914 8467 నెంబర్లకి తెలియపరచాలని ఈ సందర్భంగా తెలియజేసినారు.

## ఘనంగా జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

రామభద్రపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త



జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ఘనంగా జరిపారు. రామభద్రపురం పరిధిలో జాతీయ డి వార్మింగ్ డే సందర్భంగా జెడ్పీ హైస్కూల్ రొంపల్లి పాఠశాలలో విద్యార్థులకి ఆల్బండజోల్ టాబ్లెట్స్ వేయడం జరిగినది ప్రధానోపాధ్యాయులు తెలిపారు. హెల్త్ వర్కర్ ఎస్.జయంతి, హెచ్ఎం జేబి దర్ రాజు, స్టాఫ్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

కురుపాం ఆగస్టు 12 ప్రభాతవార్త



విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సబ్ ఇన్స్పెక్టర్ పి.నారాయణరావు అన్నారు. మంగళవారం కురు పాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు చట్టా లపై అవగాహన కల్పిస్తూ విద్యార్థి దశ నుంచే మంచి లక్ష్యాలు అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఆయన మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, వాటికి సంబంధించిన పత్రాలు వాహనం వద్ద ఉండాలని అన్నారు.

## ప్రతి ఇంటిపైన మువ్వన్నెల జెండా ఎగరాలి..

దత్తిరాజేరు ఆగస్టు12 ప్రభాతవార్త



ప్రతి ఇంటి పైన మువ్వన్నెల జెండా రెపరెపలాడాలని వెలుగు ఏపీఎం రమణ అన్నారు. మండల కేంద్రంలోగల వెలుగు సమాఖ్య కార్యాలయం ముందు విధివిధిగా హార్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీఎం మాట్లాడుతూ ప్రతి భారతీయుడు తమ ఇళ్లలోకి తిరంగను తీసుకువచ్చి మన దేశ స్వతంత్ర వేడుకల్లో గర్వంగా ఎగరవేయమని ఆహ్వానిస్తుంది. భారత జాతీయ జెండా కేవలం ఒక చిహ్నం మాత్రమే కాదు మన సమిష్టి గౌరవం, ఐక్యతకు లోతైన ప్రతి నిధ్యం భారతీయులంతా ఒకటే అని భావం ముందుకు తీసుకుపోవాలని అన్నారు. సీసీలు వివో ఏలు పాల్గొన్నారు.

## పోలమాంబ ఆలయంలో కుంకుమ పూజ

మక్కువ, ఆగస్టు12 ప్రభాతవార్త



శంబర గ్రామంలో గోముఖి నదీ తీరమున వెలసిన ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత అయిన శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం చదురుగుడి నందు స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం శ్రావణమాసం సందర్భంగా ఈనెల 15వ తేదీన 4వ శుక్రవారం సామూహిక ఉచిత కుంకుమ పూజలు ఉదయం 9గంటలకు ప్రముఖ ముత్తైదువచే జరుపబడునని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాస్ తెలిపారు. కావున భక్తులు, స్త్రీలు అందరూ కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీ పోల మాంబ అమ్మవారి దివ్య ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదములు స్వీకరించాల్సిందిగా కోరారు.

## మృతి చెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు పరామర్శించిన వీరేష్ దేవ్

కురుపాం ఆగస్టు 12 ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గంలో కురుపాం, జియమ్మవలస మండలాల్లో ఇటీవల పార్టీ కార్యకర్తలు మృతి చెందిన కుటుంబాలకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ పరామర్శించారు.చినమేరంగి గ్రామంలో ఇటీవల బైక్ ప్రమాదంలో మరణించిన సిద్ధాంతం నాగరాజు, ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూన్న సిద్ధాంతం వెంకటేష్ కుటుంబాలని పరామర్శిం చారు. అలాగే కురుపాం గ్రామం శివాల వీధి లోని ఇటీవల మరణించిన టీడీపీ కార్యకర్త ముంజేటి శంకర్రావు, మనోజ్, రజక వీధి లోని టీడీపీ కార్యకర్త లఖనపురం రమణ, కర్ణాల వీధి లోని టీడీపీ కార్యకర్త ఎట్టి ప్రసాద్ కుటుంబాలని పరామర్శించి ధైర్యం చెప్పి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

## నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ.. మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, ఆగస్టు 12, ప్రభాతవార్త



నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి, అం దుకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, ఎన్నారై వ్యవహారాల శాఖమాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎంపీడీ వో కార్యాలయంలో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికల రూప కల్పనలో భాగంగా నియోజవర్గ పరిధిలో గల మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం మంత్రి కొండపల్లి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా స్వర్ణాంధ్ర విజన్ 2029, స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికల రూపొందించాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పి.వి.వి గోపాలరాజు, పిఏసిఎస్ అధ్యక్షులు లెంక బంగారు నాయుడు, స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ స్పెషల్ ఆఫీసర్ ప్రమీల గాంధీ, ఎంపీడీవో బి.కళ్యాణి, గంట్యాడ, బోండపల్లి, దత్తి రాజేరు, జామి మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, నియోజకవర్గం విజన్ డాక్యుమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్ జగదేశ్వరి

కురుపాం, ఆగస్ట్12,ప్రభాతవార్త



కురుపాం గ్రామానికి చెందిన బెంకిలి శివున్నాయుడుకు ముఖ్యమంత్రి సహాయనిది నుండి వచ్చిన చెక్ ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదేశ్వరి మంగళవారం అందజేశారు. శివున్నా యుడు అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే తోయక జగదేశ్వరి దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.48,079 ల ఆర్థిక సహాయం అందేలా కృషిచేసారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ చెక్‌ను కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అందజేశారు. కార్యక్రమంలో కురుపాం మండల కన్వీనర్ కె.వి కొండయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, నాయకులు భూషణ్ రావు, సుకేష్ చంద్ర, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## బాడంగిలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై అవగాహన ర్యాలీ

బాడంగి, ఆగస్ట్12,ప్రభాతవార్త

హర్ ఘర్ తిరంగాకార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంపొం దించుటకు మంగళవారం వెలుగు మండల సమాఖ్య ప్రాంగణంలో అవగాహన ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వెలుగు ప్రాజెక్ట్ మేనేజర్ డా.రత్నాకర్ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డా.రత్నాకర్ మాట్లాడుతూ హర్ ఘర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం చెబుతూ గ్రామాల్లో ఉన్న స్వయం సహాయక సంఘాల్లో ఉన్న సభ్యులందరికి దీనిపై అవగాహన కల్పించాలని ప్రతి ఇంటిపై జాతీయ పతకాన్ని ఎగురవేయాలని తెలిపారు. ఏపిఎం రత్నకుమార్, హేమలత, విజయ్‌కుమార్, సీసీలు, విఓఏలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

బాడంగి, ఆగస్ట్12, ప్రభాతవార్త



బాడంగి మండలంలో ప్రాథమికపాఠశాలలో విద్యార్థులకు మంగళవారం ఉచితంగా నోట్ పుస్తకాలను దీక్ష మహిళల వెల్ఫేర సొసైటీ మండలి, హెల్పింగ్ సొసైటీ సంయుక్తంగా ఆయా పాఠ శాల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. మండలంలో గల ప్రాథమిక పాఠశాలల విద్యార్థులందరూ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందన దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ సీఈవ ఎల్ శాంతి తెలిపారు. మండలంలో గల వివిధ పాఠశాలలకు ఇచ్చే నీ పుస్తకాలు పిల్లలకు పాఠశాలలో చాలా ఉపయోగపడతాయని మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ ధర తెలిపారు. బాడంగి సర్పంచ్ కె రమేష్ మాట్లా డుతూ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు ఇవ్వడం వల్ల వారు ఈ పుస్తకాలను పాఠ్యాంశాలు చెప్పినప్పుడు విషయాలు నోట్ పుస్తకాలపై రాసుకునేందుకు వీలు కలుగుతుందని ఆయన అన్నారు. స్థానిక ఎంపీటీసీ దేవరపల్లి శ్రీను మాట్లాడుతూ పాఠశాలలో నోట పుస్తకాలు పంపిణీ వలన పేద విద్యార్థులకు చాలా ఉపయోగమని ఆయన అన్నారు దీక్షా సిబ్బంది శ్రీరామ్ మూర్తి ఈశ్వర రావు, ఆయా గ్రామా లా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల పెద్దలు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని దీక్ష మహిళ వెల్ఫేర్ సొసైటీ, మండలి ఎన్జీవో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వారు కొనియాడారు.

## రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఫోర్ట్ సిటీ పాఠశాల విద్యార్థులు

విజయనగరం, ఆగస్టు 12, ప్రభాతవార్త ప్రతినిధి




జిల్లాస్థాయి యోగ పోటీలలో నగరంలోని ఫోర్ట్ సిటీ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా యోగ అసోసియేషన్ తోట పాలెం గాయత్రి విద్యాసంస్థల ఆవరణలో నిర్వహించిన యోగా పోటీలలో ఫోర్ట్ సిటీ పాఠశాల కు చెందిన పి వర్షిణి కే. శ్రావ్య, యు.దేవాన్ష్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రోయిన ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో సెప్టెంబర్ 5వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరుగునున్న రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో వీరు ముగ్గురు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారని ఆమె తెలిపారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ కేఏపి రాజు (శివ), వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ డాక్టర్ రోయినా ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ తదితరులు అభినందించారు.

## 15వ తేదీ లోపు వరి పంట రైతులు బీమా చెల్లించాలి..

గజపతినగరం, ఆగస్టు 12, ప్రభాతవార్త

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం వర్తింపునకు వరి పంట రైతులు ఈనెల 15వ తేదీ లోపు బీమా ప్రీమియం చెల్లించాలని మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ మంగళవారం కోరారు. రూ.200 ప్రీమియం మొత్తం చెల్లించి బీమా సదుపాయం పొందాలన్నారు. రైతులకు ఇది ఎంతో మేలు కరంగా ఉంటుందన్నారు. కౌలు రైతులు మొదట వీఆర్వోలను సంప్రదించి సి.సి.ఆర్.సి పత్రం తీసుకోవాలని, ఆ తర్వాత మీసేవ ద్వారా బీమా ప్రీమియం మొత్తం చెల్లించుకోవచ్చన్నారు.

## పింఛనుదారుల సంఘ కార్యవర్గం ఎన్నిక

నెల్లిమర్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నెల్లిమర్ల శాఖ అధ్యక్షులుగా కెల్ల చిన్నం నాయుడు, ప్రధాన కార్యదర్శిగా బొమ్మన ఈశ్వర రావు, గౌరవ అధ్యక్షులుగా నల్లా సోమరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెన్షనర్ల భవనంలో మంగళవారం ఈ ఎన్నిక జరిగింది. సంఘం జిల్లా నాయకులు జమ్ము చిన్నమనాయుడు, ఆర్ బ్రహ్మానందం, సత్యం నాయుడు హాజరై ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు చిన్నమనాయుడు ఈశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. పింఛన్దారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని, అందరి సహకారంతో ముందుకు వెళ్తామని అన్నారు.

## విద్యార్దులంతా డివార్మింగ్ మాత్రలు వేసుకోవాలి

వేపాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త



విద్యార్థినీ - విద్యార్థులంతా ఉచితంగా అందిస్తున్న డివార్మింగ్ మాత్రలను వేసుకొని ఆరోగ్య వంతంగా ఉండాలని వేపాడ పిహెచ్సి వైద్యాధికారి డాక్టరు వేణు కోరారు. జాతీయ డివార్మింగ్ డే సందర్భంగా మంగళవారం పిహెచ్సి పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు నులిపురుగు నివారణ మందులు వేశా రు. జడ్పిటిసి ఎస్ అప్పారావు, ఎంఇఓ బాల భాస్కరరావు, సిహెచ్ఓ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## మెరకముడుదాంలో "హర్ ఘర్ తిరంగ్"

మెరకముడిదాం, ఆగస్టు 12, ప్రభాతవార్త

మండల కేంద్రమైన మెరకముడిదాంలో హర్ ఘర్ తిరంగా కార్యక్ర మం మండల అభివృద్ధి అధికారి జి.భాస్కరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. జెండాకు సంబంధించి మెటీరియల్‌ను ప్రదర్శనగా పెట్టి కొనుగోలు చేశారు. ఎండిఓ మాట్లాడుతూ నేషన్ ఒక్కటే అనే భావనతో ప్రతి ఒక్క ఇంటిపై జెండా ఎగురు వేయాలని సూచించారు. డి.డి.ఒ.కె.హేమసుందర్‌రావు, మండల రెవెన్యూ తహశీల్దార్ ఆకుల సులోచన రాణి, మండల అభివృద్ధి అధికారి జి.భాస్కరరావు, ఎస్‌హెచ్‌జి సభ్యులు, ఎస్.హెచ్.జి.సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని పాఠశాలలో నేషనల్ డి వార్మింగ్ డే

మెరకముడిదాం, ఆగస్టు 12, ప్రభాతవార్త



మండలంలో మెరకముడిదాం పీహెచ్సీ పరిధి లో ఉన్న అంగన్వాడి కేంద్రాలు, అన్ని యాజమాన్య పాఠశాలలు, కస్తూర్బా పాఠశాల, కళాశాలల్లో నేషనల్ డి వార్మింగ్ కార్యక్రమం సందర్భంగా ఆల్బెండ్ జోల్ మాత్రలు పంపిణీ చేశారు. పిహెచ్సి పరిధిలో 2723 మంది బాలబాలికలకు గాను 2695 మందికి 99% మాత్రలు వేయడం జరిగిం దని మెరకముడిదాం పిహెచ్సి వైద్యాధికారి కె.అజిత్ బాబు తెలిపారు. డి వార్మింగ్ డే మండల అభివృద్ధి అధికారి జి.భాస్కరరావు, మండల విద్యాశాఖ అధికారులు ఎం.చంద్రశేఖర్, ధర్మశ్రీలు, ఐసిడిఎస్ వారి పర్యవేక్షణలో జరిగింది. బాలబాలికలు అందరికీ హ్యాండ్ వాష్ పైన, సీతనుల వ్యాధులు పైన అవగాహన కల్పించడం జరిగింది. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కాచి చల్లార్చిన నీరు మాత్రమే త్రాగాలని తెలిపారు. ఎంఎల్ హెచ్పీలు, ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## ర్యాగింగ్ చట్టం పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలి : భోగాపురం రూరల్ సిఐ రామకృష్ణ

నెల్లిమర్ల, ఆగస్టు12, ప్రభాతవార్త



ర్యాగింగ్ చట్టం పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని భోగాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి రామకృష్ణ అన్నారు. స్థానిక మిమ్స్ మెడికల్ కళాశాలలో నెల్లిమర్ల ఎస్ఐ బి గణేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ర్యాగింగ్ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. సిఐ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్కు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమ్స్ వైద్య కళాశాల డీన్ డాక్టర్ లక్ష్మీ కుమార్, నెలిమర్ల ఎస్సై గణేష్ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



## బయో రిసోర్స్ కేంద్రాలు బలోపేతం కావాలి..
### ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు శ్రావణ్ కుమార్ నాయుడు

గరుగుబిల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త

బయో రిసోర్స్ కేంద్రాలు బలో పేతం కావాలని పార్వతీ పురం మన్యం జిల్లా పరి కృత వ్యవసాయ ప్రబంధకలు ఎం.శ్రావణ్ కుమార్ నాయుడు అన్నారు. మండల పరిధిలోని తోటపల్లి జట్టు ట్రస్ట్ నూతన కార్యాలయంలో శ్రీకాకుళం, విజయ నగరం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన దాదాపు 40 మంది బయో రిసోర్స్ కేంద్రాల యజమానులు, రైతులకు పలు అంశాలపై మంగళవారం నుంచి నాలుగు రోజులు పాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంను జట్టు ట్రస్టు వ్యవస్థాపకులు డా.డొల్లు పారినాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డా.డొల్లు పారినాయుడు అధ్యక్ష తన జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు ఎం.శ్రావణ్ కుమార్‌నాయుడు మాట్లాడుతూ నిరంతర పంటలు, నిరంతర ఆదాయం, నిరంతర ఆరోగ్యం పొందాలంటే బయో రీసోర్స్ కేంద్రాల పాత్ర ప్రముఖమైన దని పేర్కొన్నారు. స్టేట్ కన్సల్టెంట్ ప్రవీణ్ కుమార్, రమా ప్రభ, ఎన్ఎఫ్ఏ, ట్రైనర్‌లు సిహెచ్ రవికుమార్, బి శంకర్రావు, గొల్లు అన్నపూర్ణ, పాపారావు, మాస్టర్ ట్రైనర్లు, రైతులు, పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో మన్యం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు
### జిల్లా ప్రకృతి వ్యవసాయ డిపిఎం ఎం.శ్రావణ్ కుమార్ నాయుడు

గరుగుబిల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయం ద్వారా రాష్ట్రంలో పార్వతీపురం మన్యం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు ఎం.శ్రావణ్ కుమార్ నాయుడు వెల్లడించారు. మండల పరిధిలోని తోటపల్లి జట్టు ట్రస్ట్ నూతన కార్యాలయ ప్రాంగణంలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జిలతో జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు అధ్యక్షతన బయో గ్రామాలపై సమీక్ష సమావేశంను నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ ప్రభందకులు శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనుబంధశాఖ అయినటువంటి నీతి అయోగ్ మన్యం జిల్లాను ప్రకృతి వ్యవసాయ ఆశాజనక జిల్లాగా ఎంపిక చేయడం గర్వకారణంగా ఉందని ఇందుకు ప్రతి ప్రకృతి వ్యవసాయ కార్యకర్త రైతులకు అందుబాటులో ఉంటూ ఏవిధమైన విష పదార్థాలు ఉపయోగించకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. జట్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ ప్రహరాజ్, స్టేట్ కన్సల్టెంట్ రమాప్రభ, ప్రవీణ్‌కుమార్, సిలబస్ కన్సల్టెంట్ టి.శివాజీ, జట్టు సిబ్బంది మార్కొండ నూకం నాయుడు, గొళ్ళు మురళీమోహన్, మరడాన గౌరీశంక ర్రావు, యూనిట్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తిని పరామర్శించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

దత్తిరాజేరు, ఆగస్టు 12, ప్రభాతవార్త



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన తూమురోతు కృష్ణను రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్. మంగళవారం పరామర్శించారు. రామచంద్రపురంలో ఉన్న కృష్ణ నివాసానికి మండల టిడిపి నాయకులతో కలిసివెళ్లి పరామర్శించి ప్రమాదం గల కారణాలు అడిగి తెలుసు కొన్ని మనోధైర్యాన్ని అందించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి పార్టీ ఎప్పుడు కార్యకర్తలకు అండగా ఉంటాదని నేనున్నానని భరోసా కల్పించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ క్లస్టర్ ఇన్చార్జిలు పెద్దింటి మోహన్ మిత్తి రెడ్డి ఈశ్వరరావు బోడసింగి సత్తిబాబు బంగారు నాయుడు గుసిడి వేణు పాల్గొన్నారు.

## పది అడుగుల కింగ్ కోబ్రా.. పట్టుకున్న స్నేక్ క్యాచర్స్, భయాందోళనలో ప్రజలు

కురుపాం, ఆగస్ట్12, ప్రభాతవార్త



ఇంటి వాష్ రూమ్‌లో కింగ్ కోబ్రా చొరపడి సంచలనం రేపింది. మంగళవారం మండలం కిచ్చాడా గ్రామంలో ఆగూరు శివ ఇంట్లో గల వాష్ రూమ్ డోరు తెరిచేసరికి సుమారు పది అడుగుల కింగ్ కోబ్రా కనిపించడంతో శివ కుటుంబ సభ్యులు భయాందోళన చెందారు. వెంటనే కురుపాం రేంజ్ అధికారి గంగరాజుకు సమాచారం అందివడంతో స్నేక్ క్యాచర్లను పిలిపిం చారు. కింగ్ కోబ్రాను స్నేక్ క్యాచర్లు పట్టుకొని అడివిలో విడిచిపెట్టారు. దీనితో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## డీవార్మింగ్ డే కార్యక్రమం విజయవంతం

బలిజిపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సంద ర్భంగా మంగళవారం మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం తెలిపారు. మంగళవారం ఆయన బలిజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్ క్రాంతి కిరణ్మయి, మాధురిలతో కలిసి ప్రారంభించారు. ఇన్చార్జ్ హెచ్ఎం బి.వెంకట రమణ, స్టాఫ్ సెక్రటరీ నారాయణ స్వామి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమశాఖ ఈఎన్సీ శ్రీనివాస్ నేరాలు - ఘోరాలు ...!
### రాష్ట్ర ఎస్టీ ఎంప్లాయిస్ లీగల్ అడ్వైజర్ రేగు మహేష్

సాలూరు, ఆగస్ట్ 12 ప్రభాతవార్త



గిరిజన సంక్షేమశాఖ ఎఫ్.ఎ.సిగా పనిచేసిన చీఫ్ ఇంజనీర్ అయిన సబ్బవరపు. శ్రీనివాస్ 25 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ వలవేసి పట్టుకోవడం అందరికీ తెలిసిన విషయమేనని రాష్ట్ర ఎస్టీ లీగల్ అడ్వైజర్ రేగు మహేశ్ తెలిపారు. ఆయన ఆఫీసులో విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ కాంట్రాక్టర్ కృష్ణంరాజు వద్ద నుండి 5 కోట్లు లంచం డిమాండ్ చేసి మొదటి దఫగా 25 లక్షలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే 35 కోట్ల బిల్లు పైన ఇంకా గతంలో చెల్లించిన బిల్లులు సమగ్రవిచారణ విజిలెన్స్ చేయాలని సీఎంకు ఈ ఏడాది మే 9న కంప్లైంట్ చేయడం జరిగిందన్నారు. ఆయన రెండవ కుమారుడు సాలూరుకు చెందిన మామిడిపాక రఘు కుమార్తె ఈయన ఇక్కడ పెద్ద ఫైనాన్సర్ అందువలన రఘును కూడా ఎంక్వయిరీ చేస్తే నిజాలు వెలుగు చూస్తాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చెల్లించవలసిన బిల్లులు చేసిన పనులపై విజిలెన్స్ ఎంక్వైరీ చేసి చిల్లించాలని లేదంటే గిరిజనులకు చాలా అన్యాయం జరుగుతుందని రేగు స్పష్టం చేశారు.

## జాతీయ జెండా స్ఫూర్తి అందరికీ తెలియజెప్పాలి : నగర పంచాయతీ చైర్పర్సన్ సరోజిని

నెల్లిమర్ల, ఆగస్టు 12, ప్రభాతవార్త



జాతీయ జెండా స్ఫూర్తిని ప్రతి ఒక్కరికి తెలియ చెప్పాలని నగర పంచాయితీ చైర్పర్సన్ బంగారు సరోజినీ అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్థానిక మెప్మా కార్యాలయం లో సిఎంఎం గేదెల రాము ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్పర్సన్ సరోజిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ జెండాలోని మూడు రంగులతో తయారుచేసిన పలు పిండివంటలు, ఆహార పదార్థాలు ప్రదర్శనను ఆమె తిలకించారు. నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయతీ కమిషనర్ టి.జయరాం, జనసేన నాయకుడు బంగారు శంకరరావు, మెప్మా సిఎం ఎం.గేదెల రాము, సిఓ నీలిమ, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాల్లో అభివృద్ధిపై సమీక్ష

శృంగవరపుకోట, ఆగష్టు12, ప్రభాతవార్త



అమరావతిలో ఏపీ టూరిజం డెవల్మెంట్ బోర్డు చైర్మన్ నూకసాని బాలాజీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి పాల్గొన్నారు. రాష్ట్రంలో పలు పర్యాటక ప్రాంతాల్లో కొత్తగా జరుగుతున్న ఆధునికీకరణ పనులు, మరమ్మ తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. బోర్డు డైరెక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

కొమరాడ, ఆగష్టు12, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి హామీ ఇచ్చారు. ఇటీవల కొమరాడ కేజీబీవీ పాఠశాల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను సోమవారం కొరిశీలలో కొమరాడ టీడీపీ కన్వీనర్ శేఖర్ పాత్రుడుతో కలిసిబిప రామర్శించారు. రోడ్డు ప్రమాదంలో ఉదయ్ కిరణ్, కార్తీక్, జగన్ మృతి చెందడం బాధాకరమన్నారు. ఆమె బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని చేశారు. ప్రభుత్వం కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.

13-08pg6exHMNWJQEP.qxd:13-08pg6exHMNWJQEP.qxd 1/1/02 9:02 AM Page 1



# దొంగ ఓట్లు.. దొంగ నోట్లతోనే ఎన్డీయే ప్రభుత్వం అడ్డదారులు తొక్కుతోంది

**- వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకొని పెత్తనం చేస్తున్న మోడీ - అమరావతి పేరుతో అప్పులు తెస్తున్న చంద్రబాబు : అనంతపురం జిల్లా సిపిఐ మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ**




**అనంతపురం, ఆగస్టు 12, (ప్రభాతవార్త బ్యూరో** కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా దొంగ ఓట్లు దొంగ నోట్లతో అధికారాన్ని కైవసం చేసుకుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ తీవ్ర స్థాయిలో కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా 25వ మహాసభలు జిల్లా కార్యదర్శి సి. జాఫర్ అధ్యక్షయత జరిగాయి.సందర్భంగా బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ 140 కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో వేలాది కులాలు, మతాలు భాషలు మాట్లాడే వ్యక్తులు ఉంటే హిందుత్వాన్ని పాటించాలని, ఆరెస్సెస్, బజరంగ్దళ్ పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. ఎలక్షన్ కమిషన్ ను తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని, రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల ఓట్లను తొలగించి ఎన్డీఏ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఓటర్లను మాత్రం జాబితాలో చేర్చి ఎన్నికల నిర్వహించడం ఈసీ కి పరిపాటిగా మారిందని, దీనికి సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం చార్జి సీట్లు వేయడం బెదిరింపులకు దిగడం ఎన్డీఏ పెద్దలకు పరిపాటిగా మారిందని అన్నారు. గతంలో ఎలక్షన్ బూతుల్లో రిగ్గింగ్ జరిపే వాళ్ళని ఇప్పుడు ఓటరు జాబితాలోనే పేర్లు లేకుండా చేయడం చేస్తున్నారని గుర్తు చేశారు. బీహార్లో 65 లక్షల ఓట్లు గల్లంతయితే దీనిపై పార్లమెంటు స్తంభింప చేస్తూ ఉంటే మోడీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బెంగళూరులో మహదేవపుర లోక్సభ నియోజకవర్గంలో లక్ష ఓట్లకు పైగా గల్లంతయ్యాయని కాంగ్రెస్ అభ్యర్థి 34 వేల ఓట్ల మెజార్టీతో ఓడిపోవడం ఇందుకు నిదర్శనం అన్నారు. రాహుల్ గాంధీ బయటపెట్టిన ఆధారాలకు ఈసీ సమాధానం చెప్పాలని నిలదీశారు. ఎలక్షన్ కమిషన్ అధికారులు తేలు కుట్టిన దొంగలు లాగా ఉన్నారని గతంలో టిఎన్ శేషన్ చేపట్టిన సంస్కరణలను గుర్తు చేశారు. మోడీ , అమిత్షాలకు లొంగిపోయిన ఈసీ ప్రతిపక్ష ఆందోళనలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. సిబిఐ, ఈడి , ఐటి , ఎలక్షన్ కమిషన్ లాంటి వ్యవస్థలు అన్నిటినీ తమ గుప్పెట్లో పెట్టుకొని ప్రతిపక్షాలను నోరు మెదుపుకుండా చేస్తున్నారని అక్రమ కేసులు బనాయిస్తున్నారని , సిపిఐ మాత్రమే ధైర్యంగా మాట్లాడుతున్నారని గుర్తు చేశారు. రైతుల సమస్యలు, ధరలు పెరుగుదల, ఉద్యోగాల కల్పన, నల్లధనం ఎక్కడికి పోయాయని నిలదీశారు. కమ్యూనిస్టులు రాబోవు రోజుల్లో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆగస్టులో జరిగే రాష్ట్ర మహాసభలు డిసెంబర్లో జరిగే జాతీయ మహాసభల్లో పలు తీర్మానాలు చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. చంద్రబాబు సర్కార్ తో ప్రజలకు ఒరిగిందేమిటి? రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదని రామకృష్ణ అన్నారు. 164 సీట్లు ఇచ్చిన ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి చూపడం లేదన్నారు.



# విద్యుత్ లేని ఊరు నుంచి వచ్చాను

# విద్యుత్ సంస్కరణలు తెచ్చాను

**విజన్ తోనే అభివృద్ధి వెలుగులు సాధ్యం**

**యంగ్ ప్రొఫెషనల్స్ ప్రభుత్వానికీ.. నాకూ బలంగా ఉండాలి..**

**స్వర్ణాంధ్ర విజన్2047 యంగ్ ప్రొఫెషనల్స్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**విజయవాడ. ఆగస్టు 12,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ లేని ఊరు నుంచి వచ్చాను.. ఉమ్మడి రాష్ట్రంలోనే విద్యుత్ సంస్కరణలు తెచ్చానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. నిత్య విద్యార్థిగా ఉంటూ.. అభివృద్ధి గురించి నిరంతరం ఆలోచించడం వల్లే ఇది సాధ్యమైందని ముఖ్యమంత్రి వివరించారు. నియోజకవర్గాల వారీ సమగ్రాభివృద్ధిపై దృష్టి సారించిన ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి పీజీ చేసిన ఒక యంగ్ ప్రొఫెషనల్ ను నియమిచింది. స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా రూపొందించిన నియోజకవర్గాల వారీ విజన్ డాక్యుమెంట్లకు అనుగుణంగా పనిచేసేందుకు నియమితులైన ఈ యంగ్ ప్రొఫెషనల్స్ కు ప్రణాళిక శాఖ వారం రోజుల పాటు శిక్షణ ఇచ్చింది. మంగళవారం సచివాలయంలోని ఐదో బ్లాకులో శిక్షణ ముగించుకున్న యంగ్ ప్రొఫెషనల్స్ తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో యంగ్ ప్రొఫెషనల్స్ కు సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.."నియోజకవర్గానికో యంగ్ ప్రొఫెషనల్ నియమించడం కొత్త విధానం. నేను తొలిసారి సీఎం కాగానే ప్రాధాన్యతాంశాలను గుర్తించి.. దానికి అనుగుణంగా ప్లానింగ్ చేసుకున్నాను. యంగ్ ప్రొఫెషనల్స్ కూడా వారికి కేటాయించిన నియోజకవర్గాల అభివృద్ధికి ప్రాధాన్యతాంశాలను గుర్తించాలి. స్థానికంగా ఉండే ఎమ్మెల్యే సహా మిగిలిన వారితో సంప్రదింపులు జరిపి నియోజకవర్గాల అభివృద్ధికి కచ్చితంగా ప్లానింగ్ చేసుకోవాలి. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికకు అనుగుణంగా పనిచేస్తే... సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజలకు ఏది మంచిదో చెప్పాలి.. సరైన విధానాలు అవలంభించకపోతే ఎలాంటి పరిణామాలు వస్తాయో ప్రజలకు యంగ్ ప్రొఫెషనల్స్ వివరించాలి. ఎక్కడెక్కడ ఏయే సమస్యలు వస్తాయనే అంశంపైనా ముందుగా అంచనాలు వేయగలగాలి. ఈ ఏడాది వర్షపాతం చాలా తక్కువగా ఉంది.. అయినా ముందు చూపుతో నీటిని సద్వినియోగం చేసుకుని రిజర్వాయర్లను నింపాం. రికార్డు సమయంలో హంద్రీనీవా కాల్వల వెడల్పు పనులు పూర్తి చేసి.. నీటిని విడుదల చేశాం. ఫలితంగా రాయలసీమ సహా అన్ని ప్రాజెక్టుల్లో నీళ్ల సమృద్ధిగా ఉన్నాయి. రాష్ట్రంలోని మొత్తం ప్రాజెక్టులకున్న కెపాసిటీలో 80 శాతం మేర నీటిని నిల్వ చేసుకోగలిగాం. దీని వల్ల భూగర్భ జలాలు పెరిగాయి." అని సీఎం చెప్పారు. ప్రతి నియోజకవర్గానికీ ఓ బలం ఉంటుంది. అభివృద్ధికి దోహదపడే సహజ వనరులు ఉంటాయి. అలాంటి వాటిని యంగ్ ప్రొఫెషనల్స్ గుర్తించి.. అధ్యయనం చేయాలి. ఆ వనరుల ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కావాల్సిన చర్యలన్నీ మేం చేపడుతున్నాం. రాష్ట్రంలోని రోడ్ల నిర్మాణం కోసం పెద్ద ఎత్తున ఖర్చు పెడుతున్నాం.. పాత్ హోల్స్ నిమిత్తమే రూ.1000 కోట్లు ఖర్చు పెట్టాం. జాతీయ రహదారులను పెద్ద ఎత్తున నిర్మిస్తున్నాం.. ఏపీలో రోడ్లు అమెరికా స్థాయిలో ఉంటాయని నితిన్ గడ్కరీ చూడా చెప్పారు. విద్యుత్ రంగంలో గ్రీన్ ఎనర్జీకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. టెక్నాలజీని అన్ని రంగాల్లో వినియోగించుకుంటున్నాం. రాష్ట్ర సమగ్ర, సుస్థిరాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం. ఇలా జరుగుతున్న అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలను యంగ్ ప్రొఫెషనల్స్ నిరంతరం చూసుకుంటూ ఉండాలి. యంగ్ ప్రొఫెషనల్సుకు ఇదో అద్భుతమైన అవకాశం.. మంచి అనుభవం కూడా వస్తుంది. ఇన్నాళ్లు సీఎంగా పని చేసిన నాకు ఎంత అనుభవం వచ్చిందో... మీకూ అంతే అనుభవం వస్తుంది. యంగ్ ప్రొఫెషనల్స్ గా విధులు చేరాక.. ఇబ్బందులూ ఎదురవుతాయి.. ప్రజా ప్రతినిధులను అధికారులను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి.



## భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం

**సమగ్ర విచారణకు ఆదేశించిన జిల్లా ఎస్పీ**

**అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్తబ్యూరో** రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం వేపచర్ల సమీపంలోని కొండగుట్టల ప్రాంతాల్లో పేలుడు పదార్థాలు ఉన్న డంప్ను మంగళవారం కనుగొని ఎస్ఐ పి.లక్ష్మణరావు సీజ్ చేసినట్లు సమాచారం. 90 డిటోనేటర్లు, 9 ఎంఎం రౌండ్ల 70, ఐరన్బాల్స్ 20 ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కొండగుట్ట ప్రాంతంలో పేలుడు పదార్థాలను ఎవరు డంప్ చేశారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ సీఎం కిరణ్కుమార్రెడ్డిపై సిడబ్ల్యూసి సభ్యుడు రఘువీరా ఫైర్

**- గవర్నర్ పదవి ఆశతో రాహుల్పై ఆరోపణలు చేస్తున్నావా.. కిరణ్**

**- మీరు సిఎం ఎలా అయ్యారో మీకు నాకు తెలుసు**



**అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్తబ్యూరో** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నేత నల్లారి కిరణ్కుమార్రెడ్డిపై రాష్ట్ర మాజీ మంత్రి సీడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి ఫైర్ అయ్యారు. కిరన్కుమార్రెడ్డిపై శటైర్లు వేశారు. ఒక వీడియోద్వారా రఘువీరారెడ్డి కిరణ్కుమార్రెడ్డిపై ఆరోపణలు సందించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి తెలివితేటలు లేవని మాలాంటివారిని తన పక్కన పెట్టుకోవాలని కిరణ్కుమార్రెడ్డి ఆరోపణలు చేయడాన్ని రఘువీరారెడ్డి తప్పుబట్టారు. కిరణ్కుమార్రెడ్డిని సీఎం స్థానంలో కూర్చోబెట్టింది కాంగ్రెస్ పార్టీ అన్న విషయం గమనించాలన్నారు. మీ తెలివి తేటలతో పార్టీని వదిలేసి మరో పార్టీకి వెళ్లారని మీరు సీఎం ఎలా అయ్యారో మీకు నాకు తెలుసని, ఇప్పుడు ఏదో పదవి కోసం ఇంత కక్కుర్తి పడాలా కిరణ్ అంటూ మాజీ మంత్రి రఘువీరారెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శిస్తే ఏదో చిన్న రాష్ట్రానికి గవర్నర్ పదవి వస్తుందని ఆశతో ఉన్నట్లు ఉన్నావని ఆయన ఆరోపించారు. మీకు అన్నం పెట్టిన చేతిని నరికి వేయడం అనేది ముమ్మాటికి తప్పు కిరణ్ కుమార్రెడ్డి అంటూ ఆయన ధ్వజమెత్తారు. పదవులు వస్తాయి పోతాయి, కాని గౌరవాన్ని కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తున్నది ఎలక్షన్ కమిషన్ను ప్రశ్నిస్తుంటే మీకేమిటి నొప్పి అని అడుగుతున్నానంటూ మాజీ మంత్రి రఘువీరారెడ్డి నిలదీశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫైటర్ అని అతను పదవుల కోసం ఆరాటపడటం లేదని, ఎన్నో త్యాగాలకు వారి కుటుంబం సిద్దపడిందని ఆయన గుర్తు చేశారు.

## వేదోక్తంగా సంకటహర చతుర్థి పూజలు



**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 11, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో సంకటహర చతుర్థి పూజాదికాలు వేదోక్తంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గణేశ హోమంలో ఇఒ వికె శీనా నాయక్ పాల్గొన్నారు. దేవస్థానం స్థానాచార్యులు, వైదిక కమిటీ సభ్యులు ఆగమశాస్త్ర ప్రకారం గణేశునికి అభిషేకం నిర్వహించి చూడముచ్చటగా అలంకరించారు. అనంతరం ధూప, దీప నివేదనలను సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

## గుండెపోటుతో హెడ్కానిస్టేబుల్ కామరాజు మృతి



**తిరుపతి,ఆగస్ట్ 12ప్రభాత వార్త:** తిరుపతి జిల్లా అలిపిరి పోలీస్ స్టేషన్ హెడ్కానిస్టేబుల్ కామరాజు గుండె పోటుతో మంగళవారం ఉదయం మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయన పోలీస్శాఖలో మంచి వ్యక్తిగా, సమర్ధవంతమైన విధులు నిర్వహించారు. పై అధికారుల ఆదేశాలను పాటించి విధుల్లో నిజాయితీగా వ్యవహరించారు. ఆయన మృతి పట్ల తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్రాజు, ఏఎస్పీలు వెంకట్రావ్, రవిమనోహరచారి, తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, వెంకట నారాయణ(ఎస్బి),అలిపిరి సిఐ రామ్కిశోర్, స్టేషన్ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సానుభూతితెలిపారు. మంచి ఉద్యోగిని కోల్పోయామని కన్నీటిపర్యంతమయ్యారు. ఆయన తిరుపతి జిల్లాలో వెస్ట్, తిరుచానూరు పోలీస్స్టేషన్లలో పనిచేశారు. అలిపిరి స్టేషన్లో హెడ్కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నారు.

## ప్రపంచస్థాయి ఆధునిక మ్యూజియంగా అభివృద్ధి

**- అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలలోని ఎస్వీ మ్యూజియంను ప్రపంచస్థాయి ఆదునీక మ్యూజియంగా అభివృద్ధిచేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి సూచించారు. తిరుమల ఆలయం సందర్శన అనంతరం అదే అనుభూతి భక్తులకు కలిగేలా ఇక్కడ ఆలయానికి సంబంధించిన, స్వామివారికి చెందిన అన్ని వస్తువులు ప్రదర్శన ఉండాలన్నారు. ఎస్వీ మ్యూజియం అభివృద్ధిపై మంగళవారం రాత్రి ఆయన అన్నమయ్యభవనంలో అధికారులతో కలసి సమీక్షించారు. పనులను నిర్ధేశిత గడువులోపు పూర్తిచేయాలన్నారు. మ్యూజియం గైడ్స్,భద్రత, పారిశుద్యం, ఇతర సౌకర్యాలను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో ఐటి జిఎం ఫణికుమార్నాయుడు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, చీఫ్ మ్యూజియం అధికారి సోమన్నారాయణ,పిఆర్ఒ నీలిమ తదితరులుపాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఫ్లయింగ్ ఐసియు అమలుకు చర్చలు

**విజయవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్లో ట్రామా కేర్ను వేగవంతం చేయడానికి ఫ్లయింగ్ ఐసియు ఎయిర్ అంబులెన్స్ను ప్రారంభించాలని ఏపి ప్రభుత వ్యంకు ఐసిఎటిటి ప్రతిపాదన చేసింది. ఈ మేరకు చర్చలు జరుగుతున్నట్లు వ్యవస్థాపక డైరెక్టర్లు డా రాహుల్సింగ్ సర్దార్, డా శాలిని నల్వాడ్ లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ హెలికాప్టర్ ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ప్రారంభించడానికి సిద్ధంగా వున్నామన్నారు. ఇప్పటికే మధ్యప్రదేశ్లో ప్రభుత్వ నిధులతో నడిచే పిఎం శ్రీ ఎయిర్ అంబులెన్స్ సేవగా విజయవంతంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ మోడల్కింద ప్రమాద బాధితులను ఉచితంగా ఎయిర్ లిఫ్ట్ చేస్తామన్నారు. దక్షిణ చత్తీస్ఘడ్లో ఏరో మెడికల్ రెస్క్యూ ఆపరేషన్లలోని పూర్వ అనుభవంతో ఇదే మోడల్ను ఇతర రాష్ట్రాల్లో అమలు చేయాలని లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. యుకెలో శిక్షణ పొందిన వ్యవస్థాపకులు తమ సుశిక్షుతులైన ఏరో మెడికల్ కమాండోలు ప్రమాదస్థలం లోని రోగిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ చేసి 30 నిముషాల్లో ఆసుపత్రికి తరలిస్తామన్నారు.


ఎయిర్ అంబులెన్స్లో మెడికల్ సర్వీసెస్ అందిస్తున్న దృశ్యం

## ఎయిర్పోర్టులో 13 కిలోల గంజాయి స్వాధీనం

**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 12. ప్రభాతవార్త :** డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు శంషాబాద్లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ వద్ద 13.3 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిర్దిష్ట నిఘా సమాచారం ఆధారంగా, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, హైదరాబాద్ జోనల్ యూనిట్ అధికారులు, బ్యాంకాక్ నుండి హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంత ర్జాతీయ విమానాశ్రయా నికి వస్తున్న ఒక భార తీయ మహిళా ప్రయాణి కురాలిని అదు పులోకి తీసుకున్నారు. ప్రయాణి కుడి చెక్ఇన్ బ్యాగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, ఆ వస్తువులో ఆకుపచ్చని ముద్ద పదార్థం ఉన్న 20 ప్యాకెట్లు బయటపడ్డాయి. క్షేత్ర పరీక్షలో ఆ పదార్థం గంజాయిగా నిర్ధారించ బడిందని తెలిపారు. నిం దితుల వద్ద స్వాధీ నం చేసుకున్న పదార్థం విలు వ బహిరంగ మార్కెట్లో 713.3 కోట్ల చేస్తుందని తెలిపారు. ప్యాకేజింగ్ మెటీరియల్తో పాటు స్వాధీనం చేసుకు న్నారు. 1985 నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్స్టాన్సెస్ చట్టంలోని నిబంధనల కింద ప్రయాణీకుడిని అరెస్టు చేసి, జ్యుడీషియల్ కస్టడీకి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## రికార్డు టైమ్లో రాజధాని నిర్మాణాలు పూర్తి చేయండి

- రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ. ఆగస్టు 12 ,ప్రభాతవార్తప్రతినిధ:** రికార్డు టైమ్ లో రాజధాని అమరావతి నిర్మాణ పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువు కంటే ఆరు నెలల ముందే పనుల్ని పూర్తి చేసి నగర నిర్మాణం పూర్తవ్వాలని సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాజధాని నిర్మాణ పనుల పురోగతి సహా, వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు తదితర అంశాలపై ముఖ్యమంత్రి సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో పాటు రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరంగా అమరావతి నిర్మాణం జరగాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానిలో ఎల్పీఎస్ లే అవుట్లలో అభివృద్ధి పనుల పురోగతి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఉద్యోగులు, న్యాయమూర్తుల నివాస భవనాలు, రహదారులు, డక్ట్ లు లాంటి ట్రంక్ ఇన్ఫ్రా, వరద నియంత్రణ పనులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాజధానిలో ప్రస్తుతం ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని 74 పనులు ప్రారంభమయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. కాంట్రాక్టు సంస్థలు ఆయా పనుల్ని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చి చెప్పారు. రాజధానిలో చేపడుతున్న నిర్మాణ పనుల ప్రగతి ప్రజలకు కనిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ నెలా అమరావతి పనుల పురోగతిపై సమీక్ష చేస్తానని సీఎం అన్నారు. సమయం ప్రకారం పనులు పూర్తి కాకపోతే ఎందుకు కాలేదన్న అంశంపై సదరు కాంట్రాక్టు సంస్థతో పాటు అధికారులు కూడా బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. దీంతో పాటు రియల్ టైమ్ లో పనుల పురోగతిని కూడా పర్యవేక్షిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఆటో పైలట్ మోడ్ లో పనులు జరగాలని సూచించారు. రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో రైతుల విజ్ఞప్తులను పరిశీలించి మాస్టర్ ప్లాన్ కూడా ప్రభావితం కాకుండా ఆయా సమస్యల్ని పరిష్కరించాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ వారం రోజుల్లోగా ఈ అంశాన్ని కొలిక్కి తెస్తామని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని పనులు జరగక పోవటంతో నిర్మాణానికి తెచ్చిన ఇనుము, సామాగ్రి తుప్పు పట్టి పోయిందని కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నిర్మాణం కోసం సేకరించిన ఇసుక నిల్వల్ని కూడా గత పాలకులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఇసుకను భర్తీ చేయాల్సిందిగా మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాజధాని అమరావతిలో కార్యాలయాల నిర్మాణాలు చేపట్టనున్న వివిధ సంస్థలకు వేగంగా అనుమతులు ఇవ్వాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. బిట్స్ పిలానీ, ఎక్స్ ఎల్ఆర్ఐ తదితర సంస్థలకు త్వరితగతిన భూమిని కేటాయించాలని సూచించారు. అలాగే ఇప్పటి వరకూ రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన 72 సంస్థలు ఏమేరకు నిర్మాణాలు చేపడుతున్నాయో నిరంతరం పర్యవేక్షించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సంస్థలకు స్థలం ఇచ్చేస్తేనే పని పూర్తి కాదని వీటికి అనుసంధానంగా పెట్టుబడులు, వెంచర్లు కూడా రావాలన్నారు. ఒక్కో ఇటుకా పేరిస్తేనే రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని సీఎం అన్నారు. రాజధాని నగరంలో పెట్టుబడులతో పాటు నగరాభివృద్ధి కూడా జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. పెద్ద ప్రాజెక్టులను సీబీఎన్ మాత్రమే సమర్ధంగా చేయగలుగుతారని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీ కూడా చెప్పారని.. ఈ క్రెడిబిలిటికి నష్టం కలగకుండా చూడాలన్నారు. అమరావతిలో స్పోర్ట్ సిటీ, పర్యాటక ప్రాజెక్టులు, ఎయిర్ పోర్ట్, బయోటెక్నాలజీ, విద్యాసంస్థలు, ఆస్పత్రులు ఇలా వివిధ రంగాల్లో పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు.

# రాముడు మతిస్థిమితం లేకనే వాలిని వధించాడా!

**తమిళ కవి వైరముత్తు వివాదాస్పద వ్యాఖ్యలు**

**హిందూ వ్యతిరేకి అంటూ ధ్వజమెత్తిన బిజెపి**

**చెన్నై, ఆగస్టు 12:** ప్రముఖ తమిళ కవి, సినీ గేయ రచయిత వైరముత్తు శ్రీరాముడిపై చేసిన వ్యాఖ్యలు తమిళనాడులో తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. సీతాదేవితో విడిపోయిన తర్వాత శ్రీరాముడు తన మానసిక సమతుల్యతను కోల్పోయాడని ఆయన చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ తీవ్రంగా స్పందించింది. చెన్నైలో కంబర్ కజగం నిర్వహించిన ఒక కార్యక్రమంలో వైరముత్తు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంబ రామాయణంలోని ఒక కోణాన్ని వివరించారు. వాలిని శ్రీరాముడు చాటుగా దాడి చేసి చంపినప్పుడు ఎవరూ క్షమించలేదు. కానీ కవి కంబన్ మాత్రం రాముడిని క్షమించాడు. ఎందుకంటే, సీతా వియోగంతో రాముడు మతి స్థిమితం కోల్పోయాడని, అందుకే అలా ప్రవర్తించాడని కంబన్ భావించాడు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 84 ప్రకారం మానసిక స్థితి సరిగా లేని వ్యక్తిని శిక్షించలేమని కంబన్ ఆనాడే చెప్పకనే చెప్పాడని వైరముత్తు పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై తమిళనాడు బిజెపి అధ్యక్షుడు నాయినార్ నాగేంద్రన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరముత్తు వ్యాఖ్యలు పూర్తిగా హిందూ వ్యతిరేకమని, హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. లౌకికవాదం గురించి మాట్లాడే డిఎంకె పార్టీ, ఈ వ్యాఖ్యలను ఎందుకు ఖండించడం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైరముత్తు వివాదాల్లో చిక్కుకోవడం ఇది మొదటిసారి కాదు. గతంలో ఆయన ఆండాళ్ను 'దేవదాసి'గా అభివర్ణిస్తూ చేసిన వ్యాఖ్యలు కూడా పెను దుమారం రేపాయి. తమిళనాడు రాజకీయాల్లో శ్రీరాముడిపై వివాదాస్పద వ్యాఖ్యలు కొత్తేమీ కాదు. గతంలో మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం. కరుణానిధి సైతం రామసేతు నిర్మాణంపై స్పందిస్తూ, అంత గొప్ప బ్రిడ్జి కట్ట డానికి రాముడు ఏ ఇంజనీరింగ్ కళాశాలలో చదివాడు అని వ్యంగ్యంగా ప్రశ్నించడం చర్చకు దారితీసిన విషయం తెలిసిందే.

## కేంద్రమంత్రి బండి సంజయ్కి మాజీమంత్రి కెటిఆర్ లీగల్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 12:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇటీవల సిట్ విచారణకు హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్పై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కెటిఆర్.. బండి సంజయ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే బండి సంజయ్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆయనకు కెటిఆర్ లీగల్ నోటీసులు పంపించారు. ఒక ప్రజాప్రతినిధిపై ఇలా అసత్య ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసమని అని కెటిఆర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సంజయ్ అసత్యాలు మాట్లాడారని నోటీసులో పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా బాధ్యతా యుతమైన పదవిలో ఉండి.. బాధ్యతరహిత్యంగా మాట్లాడారు.

## సోనియా, రాహుల్గాంధీతో పిసిసి ఉపాధ్యక్షుడు అజారుద్దీన్ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ నుంచి టికెట్ ఆశిస్తున్న పిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ మహమ్మద్ అజారుద్దీన్ మంగళవారం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, విపక్ష నేత రాహుల్గాంధీలో భేటీ అయ్యారు. ఈసందర్భం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును వివరించారు. ఈసందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాబోయే ఉప ఎన్నికపై ఎవరికి సందేహం అవసరం లేదని కాంగ్రెస్ అధిష్టానం టికెట్నుతనకే కేటాయిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## బడ్జెట్ స్కూళ్లకు ప్రభుత్వ సహకారం అవసరం

**హైదరాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బడ్జెట్ స్కూళ్లకు ప్రభుత్వ సహకారం అందడం లేదని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ(బి స్మార్ట్) సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్రెడ్డి, రాష్ట్ర ఉపా ధ్యక్షులు గుజ్జ సత్యం, ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి అన్నారు. మంగళ వారం నిజామాబాద్ జిల్లా,ఆర్మూరులో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసో సియేషన్ ఆఫ్ తెలంగాణ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.

13 -8pg 9.qxd:13 -8pg 9.qxd 1/1/02 7:12 AM Page 1



# తెలియకుండానే ఖర్చు ..



**ఆన్‌లైన్‌లో తగ్గింపు అని కనిపించినా, సరదాగా బయటికి వెళ్లినా ఒకటో రెండో డ్రెస్సులు వెంట బెట్టుకొచ్చేస్తారు.** అప్పటికే బోలెడు క్రీములు ఇంట్లో ఉన్నా.. ఎవరో సిఫారసు చేశారనో, తక్కువకే వస్తున్నాయనో మరిన్ని తెచ్చేస్తుంటారు. అప్పుడు అమ్మల నుంచి ఎదురయ్యే ప్రశ్న ఇప్పటికే ఉన్నాయిగా? మళ్లీ ఇవన్నీ ఎందుకు? దండగ ఖర్చు కాకపోతే' అనే కదూ! నిజంగానే ఎందుకిలా కొనేస్తాం?

కొన్ని వస్తువులు, దుస్తులు ఎంత నచ్చినా ఆర్థిక పరిస్థితి అనుకూలించక కొనలేరు కొందరు. అతలా మనసులో నాటుకుపోతుందేమో.. సొంతంగా సంపాదించడం మొదలు పెట్టాక తెలియకుండానే అలా ఖర్చు చేస్తుంటారు. కొందరికి ఆర్థిక పరిస్థితులు బాగున్నా అలమరాలు నింపేస్తారుగా అంటే.. దానికీ కారణముంది అంటున్నాయి కొన్ని పరిశోధనలు. ఆత్మ విశ్వాసంగా కనిపించడానికి అమ్మాయిలు ఎంచుకునే మార్గాల్లో దుస్తులూ ఒకటి. వాళ్ల వ్యక్తిత్వం, స్టైల్‌ని వాటి ద్వారా వ్యక్తపరుస్తారట. అందుకే ఎన్ని ఉన్నా తాజా ధోరణులను తెలుసుకుని మరీ వేసుకున్నా వేసుకోక పోయినా దుస్తులు, చెప్పులు వగైరా కొంటూనే ఉంటారు. ఇంకొందరైతే అలా కొనడం ద్వారా ఒత్తిడి దూరమైనట్లుగా భావిస్తారు. అందుకే 'ఎందుకింత ఖర్చు' అన్నా తీరు మాత్రం మార్చుకోలేరు. బ్యూటీ ఉత్పత్తుల మాటేంటి? ముఖ్యమైన సందర్భం.. అందంగానో, నలుగురిలో ఉత్తమంగానో కనిపించాలనుకుంటారు. తీరా ఏ కాటుకో, మరేదో కనిపించదు.. చూసేవాళ్లకు చిన్నగానే కనిపిస్తుంది. మనసులో ఆ లోటు వాళ్లకి తెలుస్తూనే ఉంటుంది. సందర్భమేదైనా 'పర్‌ఫెక్ట్'గా ఉండాలనుకునే అమ్మాయిలే ఎక్కువ. అలాంటివాళ్లు వీటినెలా తట్టుకుంటారు చెప్పండి. అందుకని ముందుగానే సిద్ధంగా ఉండాలన్న తాపత్రయంలో తెలియకుండానే ఇలా ఖర్చు చేస్తుంటారు..

ఈ తీరు ఇబ్బంది కదా! అంటే.. అవుననే అంటున్నాయి అధ్యయనాలు. ఖర్చు పెట్టే స్థోమత ఉందన్న ధైర్యం, అందుబాటులో ఉన్న క్రెడిట్ కార్డు అనవసర ఖర్చేమో అన్న ఆలోచనే రానీయడం లేదట. కాబట్టి, నెలకి దుస్తులు, సౌందర్య ఉత్పత్తులకు ఇంత అని బడ్జెట్ పెట్టుకోవాలి. దాన్ని తు.చ. తప్పకుండా పాటించడమే దీనికి సరైన పరిష్కారం అంటున్నారు నిపుణులు. ఒకవేళ దానిలో మిగిలితే మరుసటి నెలకు బదిలీ చేసుకోవచ్చు. పరిధి దాటితే మాత్రం అడ్డుకట్ట వేసుకోవడం ఒక్కటే మార్గం.

ప్రయత్నిస్తారా మరి? □

# భారతీయ వీరనారి అహల్యాదేవి హోల్కర్




ప్రస్తుతం మహారాష్ట్రాలో ఉన్న అహల్యానగర్ జిల్లాకు చెందిన చోండీ గ్రామంలో పాటిల్ లేదా చీఫ్ అయిన సుశీల మంకోజి షిండే దంపతులకు 31 మే 1725న జన్మించింది అహల్యాబాయి. నాటి కాలంలో బాలికలు పాఠశాలకు వెళ్లే వారుకానప్పటికీ తల్లితండ్రుల చొరవతో చదవడం, రాయడం నేర్చుకుంది. నిరాడంబర కుటుంబంలోంచి ఎదిగిన 8 ఏండ్ల అహల్యాబాయి ఆలయ సేవలను, భక్తిని, ప్రవర్తనను గమనించిన మాల్యా ప్రాంత సైనిక కమాండర్ మల్హర్ రావు వెంటనే తన 10 ఏండ్ల కుమారుడు ఖండేరావుకు తగిన వధువుగా ఎంపిక చేసుకొని వివాహం జరిపించారు. 1745లో ఆ యువ జంటకు మలేరావు అనే కుమారుడు, 1748లో ముక్తాబాయి అనే కూతురు జన్మించారు.

**మహారాణిగా ఎదిగిన:** 1754లో కుంబేర్ ముట్టడి సమయంలో జరిగిన ఫిరంగుల కాల్పుల్లో ఖండేరావు మరణించగా నాటి ఆచారం ప్రకారం సతీ సజీవ దమనం చేసుకోవడానికి సిద్ధపడిన అహల్యాబాయిని మామ గారైన మల్హర్‌రావు ఒప్పించి తన కోడలిని కాపాడారు. విధవరాలైన అహల్యాబాయికి రాజ నీతి, రాజ్య పాలన, యుద్ధ నైపుణ్యాలు, ప్రజా సంక్షేమాల్లో శిక్షణ ఇవ్వడంతో ఆమె రాజ్య వ్యవహారాలను చక్కగా చూసుకోవడంజరిగింది. 1766లో మామగారైన మల్హర్‌రావు మరణించడంతో తన కుమారుడు మలేరావు రాజ్య బాధ్యతలను తీసుకోవడం, మానసిక అనారోగ్యంతో తన కుమారుడు మరణించడంతో దెబ్బ మీద దెబ్బ పడినట్లు అహల్యాబాయిని సమస్యలు వెంటాడాయి. నాడు స్త్రీలను రాజ్య పాలనకు అనర్హులుగా పరిగణించాడే వారు. కాని అహల్యాబాయి శక్తి, యుక్తి, పాలనా పటిమ, ప్రవృత్తిలాంటి పలు సామర్థ్యాన్ని గుర్తించిన నాటి మరాఠా ముఖ్యులు ఆమె సింహాసనం స్వీకరించడానికి అంగీకారించడం విశేషం. మహారాణిగా అహల్యాబాయి హోల్కర్ మహారాణిగా పదవి చేపట్టిన తర్వాత తన సైన్యాన్ని ఆధునీకరిస్తూ బలోపేతం చేయడం, దౌత్య సంబంధాలను పటిష్ట పరచడం,పరిపాలనలో తనదైన ముద్రను చూపడంతో పాటు నిర్మాణ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇచ్చేది. ఆమె సమర్థవంతమైన పాలనలో ప్రజలు శాంతి, స్థిరత్వం, పురోగతి, ఆధ్యాత్మిక వికాసం లాంటి అంశాలను రుచి చూడగలిగారు. ప్రజలతో మమేకం అవుతూ వారి యోగక్షేమాలు చూసుకుంటూ రామరాజ్య స్థాపన చేసిన అహల్యాబాయి మహారాణి నాటి ప్రజల ఆరాధ్య దైవంగా మారిపోయారు. నాడు మహిళలు పాటించే పర్దా లేదా స్త్రీల ఏకాంతవాసం ఆచారాన్ని పాటించకుండా ప్రజలతో నేరుగా ప్రత్యక్ష సంబంధాలను కలిగి ఉండేది. వివాదాల పరిష్కారం కోసం కోర్టులను కూడా స్థాపించడం అహల్యాబాయి మహారాణికి మాత్రమే ప్రత్యేకం. యుద్ధ భూమిలో తనసామర్థ్యాన్ని ప్రదర్శించిన ఒక సామాన్య వ్యక్తికి తన కూతురును ఇచ్చి వివాహం జరిపించడం అహల్యాబాయి దార్శనికతకే నిదర్శనం.

**దేవాలయాల పునరుద్ధరణ:** మహారాణిగా అహల్యాబాయి అనేక కోటలు, రోడ్లు, బావులు, ధర్మశాలలు, హిందూ దేవాలయాలు, విశ్రాంతి గృహాలను నిర్మించడంతో పాటు నర్మదా నది ఒడ్డున తన రాజధానిగా మహేశ్వర్(శివుని నివాసం, నేటి మధ్యప్రదేశ్‌లో)ను నిర్ణయించింది. అనేక మంది కళాకారులు, శిల్పులకు ఉపాధి కల్పించడమే కాకుండా వారణాసి, ఘృష్ణేశ్వర్, త్రయంబక్, గయా, పుష్కర్, ద్వారక, ఉజ్జయిని, రామేశ్వరం, అయోధ్య, హరిద్వార్, మథుర, శ్రీశైలం, బృందావన్, నాథద్వారా, బద్రీనాథ్, కేదార్‌నాథ్ లాంటి పలు ఆలయాలను పునర్నిర్మించడం జరిగింది. శివుడికి నివాళిగా దేశవ్యాప్తంగా జ్యోతిర్లింగాలను పునరుత్థానం చేసింది. మొగుల్ చక్రవర్తి ఔరంగాజేబు కాశీ ఆలయాన్ని నాశనం చేసిన శతాబ్దం తర్వాత, ఆమె 1780లో కాశీ ఆలయాన్ని పునర్నిర్మించింది. మహేశ్వర్‌లో వస్త్ర పరిశ్రమను స్థాపించడం జరిగింది. 13 ఆగష్టు 1795న అహల్యాబాయి హోల్కర్ మహారాణి మరణించడంతో మల్హర్ రావు దత్తపుత్రుడు తుకోజీ రావు సింహాసనం అధిష్టించిన రెండు ఏండ్ల తర్వాత తన కుమారుడు జస్వంత్ రావుకు సింహాసనం అప్పగించారు. 1804లో బ్రిటీష్ వారితో యుద్ధంలో ఓడిపోయిన చివరి హోల్కర్ పాలకుడిగా మిగిలి పోయారు. మహారాణి అహల్యాబాయి హోల్కర్ బహుముఖ ప్రజ్ఞకు గుర్తుగా ఇండోర్ విమానా శ్రయానికి అహల్యాబాయి హోల్కర్ విమానాశ్రయంగా, ఇండోర్‌లోని విశ్వవిద్యాలయానికి దేవి అహల్యాబాయి యూనివర్సిటీగా, సోలాపూర్‌లోని విశ్వవిద్యాలయానికి పుణ్యశ్లోక్ అహల్యాదేవి హోల్కర్ యూనివర్సిటీగా పేరు పెట్టడం జరిగింది. పాలనలో దాతృత్వం, సామాజిక సంస్కరణలు, కళలు, సంస్కృతికి మద్దతుగా నిలిచిన అహల్యాబాయి నేటి ఇండోర్ నగర అభివృద్ధికి నాడే పటిష్ట బీజాలు నాటారు. వితంతువులకు ఆస్తి హక్కు, మహిళా సాధికారతలకు పెద్ద పీట వేశారు. రాజమాత అహల్యాదేవి హేల్కర్‌గా ప్రసిద్ధి గాంచి భారత స్వాతంత్ర్యానికి ముందు అత్యంత శక్తివంతమైన మహిళగా రుజువు చేసుకున్నారు. తత్వవేత్తగా, మహారాణిగా, సమర్థురాలైన పాలకురాలిగా కీర్తించబడిన అహల్యాబాయి భక్తురాలిగా, ధైర్యం కలిగిన నాయకురాలిగా కీర్తించబడ్డారు. ఆమె విలక్షణ సుపరిపాలన, సామాజిక సంస్కరణలు, సైనిక విజయాలను విస్మరించిన నాటి పాలకులు చరిత్ర పుస్తకాల్లో అహల్యాబాయి హోల్కర్ ప్రస్తావనలకు చాలా తక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. అహల్యాబాయి 300వ వర్ధంతి సందర్భంగా నేటి యువత, ముఖ్యంగా యువతులు ఆమె జీవిత చరిత్రను ఆకళింపు చేసుకొని ఆమె చూపిన బాటలో పయనించాలని కోరుకుందాం.

- బి.ఎం.ఆర్

# ఎంత డిటర్జెంట్ వాడుతున్నారు?




**దుస్తులు చేత్తో ఉతుకుతున్నా, వాషింగ్ మెషీన్లో వేస్తున్నా... మోతాదుకు మించి డిటర్జెంట్ వాడొద్దు. అలా చేస్తే డబ్బుతోపాటు వనరుల్నీ వృథా చేస్తున్నట్టే!**

బట్టలకు మురికి, చెమట, మరకలు ఎక్కువగా పడితే చేత్తో ఉతికినా, వాషింగ్ మెషీన్లో వేసినా డిటర్జెంట్ కాస్త ఎక్కువ వేయడానికి చూస్తాం. ఈ అదనపు డిటర్జెంట్ వల్ల అదనపు శుభ్రత లభిస్తుందన్న ఆలోచనతో ఇలా చేస్తాం. నిజానికి దీనివల్ల లాభంకంటే నష్టమే ఎక్కువ. ఎక్కువ డిటర్జెంట్ వాడటంవల్ల నురుగు అధికంగా తయారవుతుంది. కానీ దాన్ని పోగొట్టడానికి అవసరమైనట్లు వాషింగ్మెషీన్ ఎక్కువసార్లు తిరగలేదు. మెషీన్ లోపల దుస్తులు ఒకదానికొకటి రుద్దుకోవడంవల్లనే వాటికుండే మురికి పోతుంది. ఎక్కువ డిటర్జెంట్ ఉండటంవల్ల దుస్తులు అలా రుద్దుకోకుండా జారిపోతాయి. దాంతో అది బట్టలపైనా, వాషింగ్ మెషీన్లోనూ మిగిలి పోతుంది. చేత్తో ఉతికినప్పుడు ఎక్కువ డిటర్జెంట్ ఉంటే ఎక్కువ నీటిని ఉపయోగించాల్సి వస్తుంది. దీనివల్ల నీరు, విద్యుత్ వృథాతోపాటు పర్యావరణానికీ నష్టమే. ఎక్కువ డిటర్జెంట్ సరఫరా ఎలా తెలుస్తుందంటారా? ఉతకడం కాస్తా ఉంటాయి, దుస్తులను పట్టుకుంటే జిడ్డుగా, చేతికి అంటుకుంటున్నట్లు. బట్టలు రంగులు పోయి త్వరగా వెలిసిపోతాయి. సాధారణంగా ఒక లోడ్ వేసేటప్పుడు టేబుల్ స్పూన్ లిక్విడ్ డిటర్జెంట్ లేదా పావు కప్పు పౌడర్ వేయాలి. జాగ్రత్తగా గమనిస్తే తక్కువలో ఎంత వేయొచ్చో మీకే నిర్ధారణ అవుతుంది. □

**చెలి చిట్కా** చపాతీలు చేసేటప్పుడు గోధుమపిండిలో నీళ్లకు బదులుగా పాలు కలిపి చపాతీలు చేసి చూడండి చాలా రుచిగా ఉంటాయి. □

# స్నేహితురాలు ఉండాల్సిందే..

**పనిలో బిజీగా ఉన్నా, కుటుంబ బాధ్యతల్లో పడిపోయినా కొంతమంది అమ్మాయిలు మొదట త్యాగం చేసేది స్నేహితులనే కానీ, మనల్ని మన మలుచుకోవా లన్నా,**



భావోద్వేగాలను పంచుకోవాలన్న స్నేహానికి మించిన బంధం ఏముంటుంది చెప్పండి. నిజానికి అమ్మాయిల మధ్య ఉండే స్నేహం ఒకింత ప్రత్యేకమైంది. ఎందుకంటే, మనసువిప్పి మాట్లాడుకోవడానికి ప్రతిఒక్కరికీ ఓ స్నేహితురాలు ఉండాల్సిందే. యూసిఎల్ఎ పరిశోధన ప్రకారం, మహిళలకు ఒత్తిడి కలిగినప్పుడు.. దాన్ని ఎదుర్కోవడంలో భాగంగా మెదడులో కొన్ని రసాయనాలు విడుదలవుతాయి. వాటిలో ఆక్సిటోసిన్, ఈస్ట్రోజన్ కొన్ని. అవే మనం పిల్లలతో ఆడుకునేలా, ఇతర మహిళలతో స్నేహం చేయడానికి కారణమవుతాయట. దాంతో ఒత్తిడి దూరమై ప్రశాంతంగా ఉండగలుగుతాం. అయితే, ఈ కామింగ్ ఎఫెక్ట్ మగవారిలో ఉండదట. ఎందుకంటే వాళ్లు ఒత్తిడికి గురైనప్పుడు టెస్టోస్టిరాన్ హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తయ్యి, ఆక్సిటోసిన్ ప్రభావాన్ని తగ్గిస్తుందట. కాబట్టి, ఒత్తిడి ఎదురైనప్పుడు అబ్బాయిలూ, అమ్మాయిలూ వేరుగా స్పందిస్తారట. అంతేకాదు, స్నేహితులతో ఎక్కువ సమయం గడిపే మహిళల్లో వయసు పైబడ్డాక వేధించే శారీరక బలహీనతలు వచ్చే అవకాశం తగ్గుతుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధనలో తేలింది. అంతేనా, మన భావాలు పంచుకునే స్నేహితులు లేకుంటే, ఒత్తిడి గూడుకట్టుకు పోయి బరువు పెరిగే అవకాశాలు ఉన్నాయట. ఇక, సుమారు తొమ్మిదేళ్లపాటు స్నేహితులతో నాణ్యమైన సమయం గడిపిన వారిలో మరణించే ప్రమాదం 60శాతానికి పైగా తగ్గిపోతుదనీ పరిశోధనలు చెబుతున్నాయి. దీన్నిబట్టి దీర్ఘాయుష్షును అందించే జీవనమంత్రం స్నేహమే అని అర్థమవుతుంది. □


# క్యాలీఫ్లవర్ పకోడీ

**కావలసిన పదార్థాలు :** చిన్నగా తుంచిన క్యాలీఫ్లవర్ పూలు-రెండు కప్పులు, శనగపిండి-కప్పు, ఉప్పు, పసుపు-పావు చెంచా చొప్పున, అల్లం వెల్లుల్లి ముద్ద-అరచెంచా, కొత్తిమీర తరుగు చారెడు, కచ్చాపచ్చాగా నూరిన పచ్చిమర్చి-చెంచా, నూనె- వేయించేందుకు సరిపడా. **తయారీ :** ఒక పాత్రలో శనగ పిండి,ఉప్పు, పసుపు, అల్లం వెల్లుల్లి ముద్ద, నూరిన పచ్చిమర్చి, కొత్తిమీర తరుగు వేసి కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ కొంచెం గట్టిగా కలుపుకోవాలి పూలను పిండిలో ముంచి తీసి కాగిన నూనెలో దోరగా వేయించుకుంటే సరిపోతుంది. కమ్మటి క్యాలీఫ్లవర్ పకోడీ చిన్నా పెద్దా అందరికీ నచ్చుతాయి. □



# వానలో పిల్లలు జాగ్రత్త !

**చిటపట చినుకుల్లో తడవడం.. బురద నీటిలో గంతులేయడం. పారే నీటిలో పడవలు చేసి వదలడం!** ఎంత వద్దన్నా చిన్నారులు చేసే పనులే ఇవి. నిజానికి నీటితో తనివితీరా ఆడుకోవచ్చనే ఈ కాలం అంటే ఇష్టపడతారు కూడా. వర్షాకాలమంటే వానలేనా..వాటితో మోసుకొచ్చే అనారోగ్యాలూ బోలెడు. వాటి బారిన మన పిల్లలు పడొద్దంటే..



**నీళ్లు గుర్తుచేయండి...** వాతావరణం చల్లగా ఉంటే మనకే నీళ్ల సంగతి గుర్తుండదు. ఇక పిల్లల మాట వేరే చెప్పాలా? అలాగని అశ్రద్ధ చేయొద్దు. తప్పక తాగించండి. అప్పుడే శరీరంలోని మలినాలు బయటకు పోతాయి. ఈ కాలంల నీళ్లే డయేరియా, కలరా వంటి అనారోగ్యాలకు ప్రధాన కారణం. కాబట్ట, శుభ్రమైన వాటికే ప్రాధాన్యమివ్వండి. అవసరమైతే కాచి వడకట్టి ఇవ్వండి. చలిగా ఉంటే గోరువెచ్చని నీటిని తాగిస్తే ఇంకా మంచిది. గొంతు ఇన్‌ఫెక్షన్లు, జలుబు, దగ్గు వగైరా దరిచేరకుండానూ ఉంటాయి.

**ఆహారం జాగ్రత్త...** ఈ కాలం జంక్‌ఫుడ్, బయటి ఆహారాలకు చిన్నారులను దూరంగా ఉంచండి. పొరపాటున పాడైన నిల్వ ఉన్న ఆహారం తిన్నారంటే అనారోగ్యాల బారిన పడతారు. కాబట్టి ఇంటి భోజనానికే ప్రాధాన్యమివ్వండి. వేడి వేడి సూపులు, పాలు పెరుగు స్మూతీలు, వంటివీ ఇవ్వాలి. కాలానికి అను గుణంగా దొరికే పండ్లు, కాయగూర లను ఎక్కువగా తినిపించండి. ముఖనయంగా సి విటమిన్ ఎక్కువగా దొరికే నిమ్మ, నారింజ, జామ, క్యారెట్ వంటివాటికి ఎక్కువ ప్రాధాన్య మివ్వండి. ఇవి శరీరానికి కావాల్సన పోషకాను అందివ్వడమే కాదు, రోగ నిరోధకతను పెంచడంలోనూ సాయపడ తాయి. చల్లదనానికి స్తబ్దుగా అనిపిస్తుంది. అలాగని ఊరుకుంటే ఆకలి మందగించడమే కాదు బద్ధకం గానూ తయారవుతారు. కాబట్టి, వ్యాయామం తప్పనిసరి. ఇంట్లోనే డ్యాన్స్, చిన్న చిన్న వ్యాయామాలు ప్లాన్ చేయండి. ఆటలూ ఆడనివ్వండి. అయితే బయటికే వెళ్లనీయొద్దు. బదులుగా ఇంట్లోనే బోర్డు గేమ్స్, పజిల్స్, క్రాఫ్ట్ వంటివి ఇస్తే మేలు. కథలు, యాక్టివిటీ పుస్తకాలు తెచ్చిస్తే బోరు కొడుతుందంటూ నస పెట్టరు. □

# ఆ మాయలో పడ్డారో..

ఆ బుల్లి పెట్టెలో ఏ మాయ ఉందో కానీ, నెలల పిల్లాడైనా కళ్ల ముందు మొబైల్ కనపడితే దానివైపు సమ్మోహ్నంగా చూస్తాడు. ఆ రంగుల కాంతి సహజంగానే వారిని ఆకర్షించేస్తుంది. అంతెందుకు ఒక అబ్బాయికి ఏడాదే. ఫోన్ చకచకా వాడేస్తాడు. తనకు నచ్చిన వీడియోలు వాడే పెట్టుకుంటాడని గొప్పగా చెప్పుకొంటాం కానీ అది ఆ చిన్న బుర్రలపై చూపే చెడు ప్రభావం చాలానే. జపాన్‌కి చెందిన ఓ విశ్వవిద్యాయలం చేసిన అధ్యయనం.. ఫోన్‌కి అలవాటుపడ్డ రెండేళ్లలోపు చిన్నారుల్లో కమ్యూనికేషన్, సమస్యా పరిష్కార నైపుణ్యాల్లో లోపాలు కనిపిస్తున్నాయని చెబుతోంది. రోజులో గంటకు మించితే చుట్టూ ఉన్నవాళ్లతో గడపడానికీ చిన్నారులు ఇష్టపడటం లేదంటోంది మరో పరిశోధన. మరీ చిన్నపిల్లల్లోనే ఈ సమస్య కాస్త పెద్దవాళ్లకు పర్లేదు అనుకుంటున్నారేమో!



కాస్త ఆ ఫోన్ పక్కనపెట్టు అన్నప్పుడు పిల్లలు మనకే ఎదురు తిరగడం, ఏడవడం, అరవడం లాంటివి గమనించారా? అది వాళ్ల మెదడుపై చూపుతున్న తీవ్ర ప్రభావానికి నిదర్శనమే అంటారు నిపుణులు. ఫోన్ టివి, ట్యాబ్, కంప్యూటర్ అన్నీ ఈ కోవలోకి వచ్చేవే. చదువు, పరిజ్ఞానం పెంచుకుంటారని మనం చేతికందించే ఆ సాంకేతికత ఒత్తిడి, ఊబకాయం, నిద్రలేమి లాంటి ఎన్నో తీవ్ర ప్రభావాలకు కారణమవుతోంది.

**ఎలా దూరం చేద్దాం ?...** ఇంట్లో స్క్రీన్ ఫ్రీ జోన్స్ ఏర్పాటు చేయండి. భోజనం, పడక గదుల్లో ఫోన్ వాడటం నిషిద్ధమ నండి. అయితే అది పెద్దవాళ్లూ పాటించాలి. వారానికోసారి మీరు 'డిటాక్స్ డే పాటించి, వాళ్లతో గడిపితే సరి. మిమ్మల్ని ఆదర్శంగా తీసుకొని వాళ్లూ పాటిస్తారు. ఏమీ తోచడం లేదు అతి ఏదైనా ప్రమాదమే! పిల్లలు తెర సమయం కోసంచూపే సాకే ఇది. దాన్ని దూరం చేయడానికి ఇతర వ్యాపకాలను పరిచయం చేయండి. పుస్తకాలు చదివించండి. వాళ్లకు నచ్చినవి వాళ్లనే ఎంచుకోనిస్తే సరి. మరీ చిన్నపిల్లలైతే రంగు వేయడాన్ని ప్రోత్స హించొచ్చు. దెబ్బలు తగిలించు కుంటారు. అలర్జీలొస్తాయని ఆటలకు దూరం చేయొద్దు. ఆడనివ్వండి. నలుగురితో కలవనివ్వండి. శరీరానికి వ్యాయామం, సామాజిక నైపుణ్యాలూ అలవడతాయి. షాపింగ్‌కి వెళ్లినపుడో, ఇంటికెవరైనా అతిథులొస్తేనో మిసిగించకుండా ఉంటారనీ ఫోన్ చేతికిస్తాం. కానీ సైబర్ వలలో పడేది అప్పుడు. తీరా వాళ్లేదో తెలియక నొక్కినా, డబ్బులు పోయినా నిందిస్తూ కూర్చుంటాం. ఇల్లంతా చెత్త అనుకోకుండా బొమ్మలు, వాళ్ల మెదడును పరీక్షించే ఆటవస్తువులు, పజిళ్లు కొనిస్తే సరి. వీలుండే సంభాషణల్లో వస్తువుల ఎంపికలో వాళ్ల అభిప్రాయాలకీ చోటివ్వండి. ఖర్చు, నాణ్యత వంటివి చర్చిస్తే భవిష్యత్తులో వాళ్లకే ఉపయోగపడతాయి. వద్దు అన్నవి పిల్లలను మరింత ఆకర్షిస్తాయి. అందుకే అవే కావాలంటారు. కాబట్టి, వద్దన్న రోజులో స్క్రీన్ సమయం ఇంతసేపే'నన్న నిబంధన పెడితే. అయితే అదీ గంటకు మించొద్దు. దీనికోసం సమయం పూర్తయ్యాక ఫోన్ దానంతట అదే ఆఫ్ అయ్యేలా, ఏం చూస్తున్నారో అన్న బెంగ లేకుండా పేరెంటల్ కంట్రోల్ యాప్‌లు ప్రయత్నించవచ్చు. □




# జీవితాంతం నేర్చుకోవాలి



ఆధ్యాత్మిక గురుస్వామి రామతీర్థ ఒకసారి ఓడలో జపాన్ బయల్దేరారు. అదే ఓడలో 90 ఏళ్ల జపాన్ దేశస్థుడు ఉన్నాడు. అంత వయసులోనూ ఆయన చైనా భాషలో ఏదో రాసుకుంటూ వేస్తున్నాడు. రామతీర్థ ఆశ్చర్యంగా ఆయన వద్దకు వెళ్లి 'మహాశయా! ఇంతవార్ధక్యంలోనూ ఏదో రాస్తున్నారు? ఏమైనా సాయం కావాలా? అనడిగారు. అప్పుడా పెద్దాయన 'అయ్యా' నేను చైనా భాష నేర్చుకుంటున్నాను. పలుకుతూ గనుక రాస్తే.. ఏ భాష అయినా చక్కగా ఉంటుంది కదా అని చిరునవ్వుతో సమాధానమిచ్చారు. ఈ వయసులో మీరు విశ్రాంతి తీసుకోకుండా ఇంత కష్టపడాలా? పైగా చైనా భాష చాలా కష్టమంటారు! అన్నారు. రామతీర్థ. ఆ కాగితాన్ని మడిచి, పక్కన పెట్టి.. జీవితమంటే ప్రవాహం, అది ఆగితే పాకుడు పడుతుంది. నిరంతరం సాగుతుండాలి. నేర్వాలన్న తపనే ఆ ప్రవాహాన్ని తేటగా ఉంచుతుంది. జ్ఞానం కూడా ఆధ్యాత్మికతలో భాగమే. బతికినన్నాళ్లూ ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉండాలి. ఇవి మాటలు కాదు.. మా జెన్ గురువు ప్రబోధాలు, అందుకే.. నేను సజీవంగా ఉన్నంత వరకూ నేర్చుకుంటూనే ఉంటాను అని వివరించారు. ఆ మాటలు విన్న స్వామి రామతీర్థకు ఓ కొత్తపాఠం. నేర్చుకున్నట్లయింది. రామకృష్ణ పరమహంస చెప్పిన ఎంత కాలం జీవిస్తానో, అంతకాలం నేర్చుకుంటూనే ఉంటాను అన్న బోధ మనసులో మెదిలింది. □

# కెరియర్ మారాలంటే భయమా !



చేస్తోన్న ఉద్యోగం నచ్చడం లేదు. జీతం సరిపోవడం లేదు. రోజుకి పది కిలోమీటర్లు ప్రయాణం చేయలేకపోతున్నా. కొత్తగా, ఏదైనా ప్రయత్నించాలి. ఇలా వేరే ఉద్యోగం వెతుక్కోవడానికి కారణాలెన్నో. కానీ మారాలంటేనే భయం. రక్షణ, పనివేళలు, కొత్త బాధ్యతలు, వర్క్ లైఫ్ బ్యాలెన్స్ లాంటి విషయాలను ఆలోచిస్తూ ఆగిపోతున్నారు మహిళలు. 'హ్యాపియెస్ట్ ప్లేస్ టు వర్క్' ఆర్గనైజేషన్ 2024లో విడుదల చేసిన నివేదికల ప్రకారం... మనదేశంలో దాదాపు 70 శాతం మంది మహిళలు పనిమీద, ఆఫీస్ వాతావరణం మీద ఆసక్తి లేకుండానే కార్యాలయాలకు వెళ్తున్నారట. వీరిలో 54 శాతం మంది ఉద్యోగాలు వదిలేయాలని కూడా అనుకుంటున్నారట. కానీ ఆది నుంచి మొదలు పెట్టాలంటే ఎవరికైనా కష్టమే. అందుకే చాలామంది ఉద్యోగినులు రాజీనామా చేయడానికి సంకోచిస్తున్నారట. అయితే, ఈ ఆలోచనలు ఇచ్చే ఒత్తిడి కన్నా వేరే దానికి వెళ్లడమే మంచిది అంటున్నారు కెరియర్ నిపుణులు. కాకపోతే, పక్కా ప్రణాళికతో ముందడుగు వేయమంటున్నారు. □

# అందరు చూడాల్సి న సినిమా 'యూనివర్సిటీ పేపర్ లీక్': త్రివిక్రమ్



**ఒకే హీరోయిన్** రెండు వెర్షన్‌లా చూడాల్సి వస్తే అది అనుపమ పరమేశ్వరం అనేలా చేసుకుంది అమ్మడు.అఆ, ప్రేమమ్ సినిమాలతో తెలుగు తెరకు పరిచయమైన అనుపమ తెలుగులో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. యువ హీరోల నుంచి టైర్ 2 హీరోల దాకా అనుపమ జత కడుతూ వచ్చింది. అమ్మడు ఇచ్చిన పాత్రలకు న్యాయం చేస్తూ మెప్పిస్తూ వచ్చింది. ఐతే ఎందుకో అమ్మడు ఆశించిన స్థాయి పాపులారిటీ తెచ్చుకోలేదు. అంతకుముందు అనుపమ గ్లామర్ షోకి దూరంగా మంచి రోల్స్ చేస్తూ వచ్చింది. టిల్లు స్క్వేర్‌లో లిప్ లాక్, స్కిన్ షో.. ఐతేసి ్లఅయ్యాక అనుపమపూర్తిగామారి పోయింది. ఆమెగ్లామర్ షోతో ఫోటో షూట్స్ చేయడమే కాదు టిల్లు స్క్వేర్ లో తన లిప్ లాక్, స్కిన్ షోతో షాక్ ఇచ్చింది. టిల్లు స్క్వేర్ లో అనుపమని అలా చూసిన వాళ్లు షాక్ అయ్యారు.. నా ఫ్యాన్స్‌కి ఆ రోల్ నచ్చలేదని తెలుసు. నేనుకూడా ఆ సినిమా చేయడానికి చాలా టైం తీసుకున్నా.. చెయ్యాలా వద్దాఅని ఆలోచించా.. కానీ చేసినా తప్పేముంది అనిపించింది. 'వార్ 2లో' వాడకం.. లిప్ సింక్ తో న్యూస్ట్రాటజీ! ఐతే డెసిషన్ తీసుకున్నాకూడా అలా చేయడం కాస్త కష్టమైంది. అందుకే ఆ సినిమాలో 100 శాతం కాన్ఫిడెంట్‌గా చేయలేదని అంటుంది అనుపమ. సినిమాలోనే కాదు ప్రమోషన్స్‌లో కూడా అలాంటిడ్రస్సులువేసు కోవడం కంఫర్ట్ అనిపించలేదు.ఐతేదాని ఒక ఛాలెంజ్‌లా తీసుకునిచేశాఅన్నది అనుపమ .ఆరోల్‌చేస్తే ఏమనుకుంటారా అన్న డౌట్ ఉంది. సినిమాలో ఆ రోల్ చాలా స్ట్రాంగ్ అని భావించే చేశానని అన్నది అనుపమ. అనుపమ పరమేశ్వరన్ విమర్శలకు రెడీ టిల్లు స్క్వేర్ రిలీజ్ అయ్యాక హీరోకి ఈక్వల్‌గా ఉందని అన్నారు. అందుకే అలాంటి పాత్రలు వదుకోదల్చుకో లేదని అన్నది అనుపమ. ఐతే సినిమా చేయడానికి ఫిక్స్ అయినప్పుడే విమర్శలకు తాను రెడీ అయ్యానని చెప్పుకొచ్చింది అమ్మడు. మొత్తానికి అనుపమ పరమేశ్వరన్ టిల్లు స్క్వేర్ పై తనకున్న ఒపీనియన్‌ని బయట పెట్టింది.

## టిల్లుస్క్వేర్‌లో 100శాతం కాన్ఫిడెంట్‌గా చేయలేదు



ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు వస్తున్న పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి యూనివర్సిటీ పేపర్ లీక్.. స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్ లో ఆర్ నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం యూనివర్సిటీ (పేపర్ లీక్). ఈ చిత్రం ఆగస్టు 22 న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా ప్రసాద్ ల్యాబ్ లో ప్రత్యేకంగా వీక్షించిన స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మీడియా తో మాట్లాడారు. స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ: ఆర్ నారాయణ మూర్తి అది ఆయన తాలూకు శైలి. అది ప్రత్యేకం. ఈ సినిమాకి వచ్చినప్పుడు కూడా నేను ఈ యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా ఎలా వుంది అని చెప్పాలి అంటే కార్డు పడిన వెంటనే రెండున్నర గంటలపాటు సినిమా చూడాలా అనిభయపడ్డాను. ఎందుకంటే కరోనా తరువాత అందరూ కూడా ఏ సినిమా అయిన ఇరవై నిమిషాలు ముప్పై నిమిషాలు చూడలేకపోవడం అనే ఒక ఆసహానంలో వుంది ప్రపంచం. అలాంటి సినిమా రెండు గంటలు చూస్తే అలా పరిగెత్తుకెళిపోయింది. పేపర్ లీక్ లు యూనివర్సిటీలు లేదంటే కాలేజీ రోజులు నుంచి విద్యాబోధన ఇంగ్లీషులో జరగాలా? తెలుగులో జరగాలా? విద్యార్థులు ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్స్ కోసం వెయిట్ చేయడం, అక్కడ కూడా లంచాలు ఇచ్చిన వాళ్ళకే ఉద్యోగాలు వస్తుంటే మిగతా వాళ్ల తాలూకు స్టూడెంట్స్ నిస్పృహఇందులో ఏది కూడా మనల్ని ఇమిడేట్ గా ఉత్తేజ పరిచే అంశాలు కాదు. ఆలోచింప అంశాలు లేకపోతే నిరాశపరిచే అంశాలు అయినప్పటికీ కూడా సినిమాని బలంగా పట్టుగా నడిపించారు. నేను అనుకోవడం నారాయణ మూర్తి సిన్సియారిటీ అనుకుంటున్నా. కేవలం మీ సిన్సియారిటీ మూలంగానే దాన్ని మేము దాన్ని మాట అనలేకపోతున్నాము. నారాయణమూర్తిని అందరం ఎందుకు గౌరవిస్తారు అంటే వారి అభిప్రాయం నచ్చే నచ్చకో ఈ రెండు కాదు. ఆయన చెప్పే తీరు. మీ అభిప్రాయాన్ని మీరు ముందుకు తీసుకెళ్లడంలో మీకున్న నిబద్ధత మీకున్న సిన్సియారిటీ దాన్ని మాత్రం ఎవ్వరు ప్రశ్నించలేరు. అది మాత్రం నారాయణ మూర్తి సొంతం. అలాంటి వాటి కోసమే నేను ఇపుడు వచ్చి మీ పక్కన నుంచున్నాను. కేవలం మీ నిబద్ధత నచ్చే దానికి గౌరవం ఇచ్చే. ఇంతలా రాజీ పడకుండా బతకడం అందరి వల్ల కాదు నేను చాలా సార్లు రాజీ పడ్డాను. . ఏర్ సినిమా గురించి మాట్లాడమని అవకాశం కల్పించినందుకు నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియపరుస్తున్నాను. ఈ సినిమా ఆగస్టు 22 న రిలీజ్ అవుతోంది. దీన్ని థియేటర్స్ లో చూడండి. ఇలాంటి సినిమాలు ఎందుకు బతకాలి అంటే ఆర్ నారాయణ మూర్తి మరిన్ని సినిమాలు తీయాలి. . నేను కూడా రెండు గంటలపాటు ఎందుకు గౌరవించి చూసి ఇక్కడకొచ్చి మాట్లాడుతున్నాను అంటే దానికోసమే. ఈ సినిమా ఆడాలి. నెక్స్ట్ సినిమా ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టి ఇంకా మంచి ప్రీడక్షన్ వాల్యూస్ తో తీయడానికి అవకాశం కలిగేలా ఈ సినిమా మీకివ్వాలి అని అలాంటి సక్సెస్ వస్తుందని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో గద్దర్ పాట నాకు బాగా నచ్చింది. నేను కూడా ఇంజనీరింగ్ లో ప్రవేట్ కాలేజ్ లో ర్యాంక్ వచ్చింది. మేము నలుగురు పిల్లలం. మా నాన్న చదివించలేను అన్నారు. ఆయన తేలికగా చెప్పారో లేక నేను తేలికగా తీసుకున్నానో పట్టించుకోకుండా నేను బియాస్సీ చదివేశాను. కానీ ఇప్పుడు చూస్తుంటే అప్పుడున్నంత తేలికగా సమాజం లేదు మనుషులు కూడా అంత తేలికగా సుఖంగా లేరు ఎందుకంత బరువుగా వున్నారు. అంటే మనం పిల్లలమీద అంతా ఒత్తిడిపెట్టేస్తున్నాం. ఈ సినిమాలో పెట్టారు అన్నం తినే టైమ్ లో పుస్తకం చదివితే బెటర్ కదా అని మదర్ చెప్పడం ముద్ద నేను కలిపి పెడతాను నువ్వు చదువుకో అంటుంది. అంతా ఒత్తిడి పిల్లల మీద ఎందుకు పెట్టేస్తున్నారు? పిల్లల భవిష్యత్ గురించి పెద్ద వాళ్ళ వర్తమానాన్ని ఎందుకు తాకట్టు పెట్టేస్తున్నారు? ఆ పాయింట్ నాకు బాగా నచ్చింది ఈ సినిమాలో. అందరూ ఈ సినిమా తప్పకుండా చూడండి అని అన్నారు.పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ: నేను అడిగిన వెంటనే ఒప్పుకొని ఇక్కడకు వచ్చి నేను తీసిన యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా చూసిన ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ గారి కి ధన్యవాదములు. సినిమా నచ్చింది అని చెప్పారు సంతోషం. విద్యను ప్రవేటు మాఫియా కబంధ హస్తాల నుంచి విముక్తి చేసి విద్యను జాతీయం చేయాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి.అని చాటి చెప్పేదే ఈ యూనివర్సిటీ పేపర్ లీక్ చిత్రం. ఆగస్టు 22 న ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నాము అని అన్నారు.నటీనటులు ఆర్. నారాయణ మూర్తి, వైఎస్ కృష్ణేశ్వర్ రావు, తిరుపతి నాయుడు, విజయ్ కుమార్ , నూతన తారాగణం.పాటలు : గద్దర్ జలదంకి సుధాకర్, వేల్పుల నారాయణ.మోటపలుకులు రమేష్, ఎడిటింగ్ : మాలిక్ కెమెరా: బాబూరావు దాస్,కథస్క్రీన్ ప్లే , మాటలు , సంగీతం : దర్శకత్వం: నిర్మాత: ఆర్. నారాయణ మూర్తి.

## మెలోడీ ట్యూన్‌తో ఆకట్టుకుంటున్న ..చిత్తూరు పిల్ల సాంగ్..!



**లావణ్య త్రిపాఠి** కొణిదెల, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న చిత్రం సతీ లీలావతి ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి) ఫేమ్ తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. భార్య, భర్త మధ్య ఉండే అనుబంధాన్ని ఎమోషనల్‌గానే కాకుండా ఎంటర్‌టైనింగ్‌గానూ తెరకెక్కించినట్టుగా ఆ మధ్య విడుదలైన టీజర్‌ను చూస్తే అందరికీ అర్థమై ఉంటుంది.

ఇక తాజాగా ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు...చిత్తూరు పిల్ల..అంటూ సాగే ఈ పాటను చిత్ర యూనిట్ తాజాగా రిలీజ్ చేసింది.

ఈ పాటను వనమాలి రచించగా.. నూతన మోహన్, కృష్ణ తేజస్వీ, రితేష్ జి రావు సంయుక్తంగా ఆలపించారు. మిక్కీ జే మేయర్ అందించిన బాణీ సుతిమెత్తగా అందరినీ గుండెల్ని తాకేలా ఉంది. ఇక బృందా మాస్టర్ కొరియోగ్రఫీతో ఈ లిరికల్ వీడియో ఎంతో చూడముచ్చటగా మారింది. పెళ్లి సంబరాల్లో ఈ పాటను ప్లే చేసేలా మేకర్లు తెరకెక్కించారు.షూటింగ్ పూర్తి చేసుకున్న ..సతీ లీలావతి.. సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. అనుకున్న ప్లానింగ్ ప్రకారం మేకర్స్ సినిమాను శరవేగంగా పూర్తి చేసి విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఫీల్ గుడ్ మూవీగా అందరినీ ఆకట్టుకునేలా, అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

## 'రావు బహదూర్'‌ మెజస్టిక్ ఫస్ట్‌లుక్



**జీఎంబీ** ఎంటర్‌టైన్‌మెంట్ ప్రజెంట్స్, సత్య దేవ్, వెంకటేష్ మహా ఎ+ఎస్ మూవీస్ శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ 'రావు బహదూర్'‌ మెజెస్టిక్ ఫస్ట్‌లుక్ రిలీజ్, ఇండిపెండెన్స్ డే కి "నాట్ ఈవెన్ ఎ టీజర్" రిలీజ్‌సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రతా శిరోద్కర్ జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్, దిగ్ని కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్యచిత్రాలతో పేరు తెచ్చుకున్న డైరెక్టర్ వెంకటేష్ మహా తాజా చిత్రం 'రావు బహదూర్'‌ను గర్వంగా ప్రజెంట్ చేస్తున్నారు. వర్సటైల్ యాక్టర్ సత్య దేవ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఎ+ఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్నాయి. ఇవి తెలుగు సినిమాలోని అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థలు. ఎ+ఎస్ మూవీస్ ఇంతకుమందు పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ మేజర్‌లో జీఎంబి ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి పనిచేశాయి, శ్రీచక్రాస్ ఎంటర్ టైన్‌మెంట్స్ విమర్శకుల ప్రశంసలు పొందిన క కి మద్దతు ఇచ్చాయి.

రావు బహదూర్ కథ నచ్చి మహేష్ బాబు, నమ్రత ప్రొడక్షన్‌లోకి వచ్చారు.మంచి కంటెంట్ ఉన్న కథలకు వీరి మద్దతు ఎప్పుడూ వుంటుంది. సక్సెస్ ఫుల్ బ్యానర్స్ కలిసి రావడంతో ఈ సినిమా ను భారీబడ్జెట్‌తో, అద్భుతమైన ప్రొడక్షన్ విలువలతో, వరల్డ్ క్లాస్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో రూపొందిస్తున్నారు.రావు బహదూర్ ఓ సైకలాజికల్ డ్రామా. ఓ రాజవంశం నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం, ఎడిటింగ్ వెంకటేష్ మహా. గొప్ప విజువల్స్, భావోద్వేగాలు, చరిత్రాసంస్కృతి కలిపిన ప్రపంచాన్ని చూపించబోతున్నారు. తెలుగు కథ గ్లోబల్ ఆడియెన్స్ కోసం రెడీ అవుతోంది.ఈరోజు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సత్యదేవ్‌ను అరిస్టోక్రాటిక్ డ్రెస్‌లో, చుట్టూ నెమలి పింఛాలు, తీగలు, చిన్నచిన్న బొమ్మల మధ్య కనిపించడం చాలా క్యురియాసిటీని పెంచింది.

ఆగస్టు 15న థియేటర్స్‌లో "నాట్ ఈవెన్ ఎ టీజర్.. అనే స్పెషల్ వీడియో రిలీజ్ అవుతుంది. ఆ తర్వాత ఆగస్టు 18న డిజిటల్‌లో వస్తుంది.దర్శకుడు వెంకటేష్ మహా మాట్లాడుతూ.. ఇది ప్రపంచానికి వినిపించాల్సిన తెలుగు కథ.సత్యదేవ్ మాట్లాడుతూ, ఒక యాక్టర్‌గా, రావు బహదూర్ లాంటి సినిమా దొరకడం అరుదు. ప్రతి ఉదయం ఐదు గంటల మేకప్.నేను కేవలం నటించలేదు, నిజంగానే రావు బహదూర్‌గా బతికాను. ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం ఈ సినిమా పని చేస్తున్నారు. కార్తీక్ పర్మార్ సినిమాటోగ్రఫీ, స్మరణ్ సాయి సంగీతం, రోహన్ సింగ్ ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్నారు.

పవర్‌ఫుల్ ప్రొడ్యూసర్స్, విజనరీ డైరెక్టర్, అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇస్తున్న హీరో ఇవన్నీ కలిపి రావు బహదూర్ మోస్ట్ అవైటెడ్ ఇండియన్ సినిమాలలో ఒకటిగా నిలిస్తోంది.ఈ చిత్రాన్ని 2026 వేసవిలో తెలుగు, మల్టీపుల్ లాంగ్వేజెస్ సబ్‌టైటిల్స్‌తో గ్లోబల్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.

తారాగణం: సత్య దేవ్

సాంకేతిక సిబ్బంది:

రచన, దర్శకత్వం, ఎడిటర్: వెంకటేష్ మహా

ప్రజెంట్స్: మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ జీఎంబి ఎంటర్‌టైన్‌మెంట్

నిర్మాతలు: చింతా గోపాలకృష్ణ రెడ్డి, అనురాగ్ రెడ్డి శరత్ చంద్ర

ప్రొడక్షన్ బ్యానర్స్: ఎ+ఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎగ్జిక్యూటివ్ నిర్మాత: దినేష్ యాదవ్ బి

డీవోపీ: కార్తీక్ పర్మార్

సంగీతం: స్మరణ్ సాయి

ప్రొడక్షన్ డిజైనర్: రోహన్ సింగ్

పిఆర్ఓ: వంశీశేఖర్,

పబ్లిసిటీ డిజైన్స్: ఎల్లో టూత్స్.



## కుటుంబం కోసమే దీపిక స్పీడ్ తగ్గిస్తుందా..

దీపికా పదుకొణే సినిమాల స్పీడ్ తగ్గించిందా కొత్త కమిట్ మెంట్ల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది దీపికా పదుకొణే సినిమాల స్పీడ్ తగ్గించిందా? కొత్త కమిట్ మెంట్ల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ఏడాది కానీ ఎనిమిది నెలల కాలగా దీపిక స్తబ్దుగా ఉంది. ఇటీవలే సొంత నిర్మాణ సంస్థలో అమెరికన్ కామెడీ డ్రామా ది ఇన్ టెన్ ని రీమేక్ చేస్తున్న ట్లు ప్రకటించింది. ఇదే సినిమాలో దీపిక కూడా నటిస్తుందని ప్రచారం జరిగింది. లెజెండరీ నటుడు అమి తాబచ్చన్ భాగమవ్వడంతో ఆయనతో దీపిక కూడా తెరను పంచుకుంటుందని అభి మానులు ఆశించారు. దీపిక కూడా సానుకూలంగానే స్పందించింది. కానీ అమ్మడిప్పుడు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పు కున్నట్లు వార్తలొస్తున్నాయి.కానీ సొంత నిర్మాణ సంస్థలో సినిమాకు కూడా మ్యాకప్ వేసుకోవడానికి సిద్ధంగా లేకపోవడం సర్వత్రా చర్చకు దారి తీస్తోంది. దీంతో దీపిక కుటుంబం కోసమే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుందా? అన్న అంశం తెరపైకి వస్తోంది.


## 'సుందరకాండ ఆగస్టు 27న విడుదల

**సందీప్ పిక్చర్ ప్యాలెస్** సుందరకాండ హిలేరియస్ ఫన్ లవ్ రైడ్ ర్యాప్ ట్రైలర్ హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'‌ ఆగస్టు 27న విడుదలకు సిద్ధమవుతోంది. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (ఎస్‌పిపి బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. టీజర్, పాటలు స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ సుందరకాండ ర్యాప్ ట్రైలర్ లాంచ్ చేశారు. ట్రైలర్ హిలేరియస్ ఫన్ లవ్ రైడ్ ని ప్రామిస్ చేసింది.ఓ మిడిల్ ఏజ్ బ్యాచిలర్



తన లైఫ్ పార్ట్‌నర్‌లో ఉండాల్సిన అయిదు క్వాలిటీస్ కోసం సెర్చ్ చేయడం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఈ జర్నీ లో అతని కాలేజీ డేస్ లవ్ స్టోరీ, ప్రజెంట్ లవ్ స్టోరీ.. ఇలా రెండు ప్రేమకథలతో హిలేరియస్ గా సాగుతుంది . ట్రైలర్‌లో ఈ రెండు టైమ్‌లైన్‌ల మధ్య లవ్ టగ్‌ఆఫ్‌వార్‌ని ఫన్, మనసుని హత్తుకునే ఎమోషన్‌తో అద్భుతంగా చూపించారు. ర్యాప్ స్టైల్లో కట్ చేసిన ఈ ట్రైలర్ ఫ్రెష్‌గా, సినిమా లైట్‌హార్టెడ్ వైబ్‌ని ప్రజెంట్ చేసింది. నారా రోహిత్ కామెడీ టైమింగ్ అదిరిపోయింది. ఆయనకి తోడు నరేశ్, సత్య, వీటీవీ గణేష్,అభినవ్‌గోమటంస్క్రీన్ మీద ఎంటర్‌టైన్‌మెంట్ పుష్కలంగాఎండించారు. డైరెక్టర్ వెంకటేశ్ రాసిన సీన్‌లు క్రిస్ప్‌గా, సిట్యుయేషనల్ కామెడీ, ఎమోషనల్ బీట్స్‌కి స్మార్ట్ బ్యాలెన్స్ చేశాయి. పదీప్ ఎం. వర్మ సినిమాటోగ్రఫీ కలర్ ఫుల్‌గా వుంది, లియాన్ జేమ్స్ మ్యూజిక్‌లో రాప్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి స్పెషల్ ఫీల్ ఇచ్చింది. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్వాలిటీలో వున్నాయి. రాజేష్ పెంటకోట ఆర్ట్ డైరెక్టర్‌గా, సుందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు.ఇంకో రెండు వారాల్లో రానున్న సినిమాపై మంచి అంచనాలు పెంచింది. తారాగణం: నారా రోహిత్, వృతి వాఘాని, శ్రీ దేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్, సత్య, అజయ్,వీటీవీ గణేష్, అభినవ్ గోమటం, విశ్వంత్, రూప లక్ష్మీ, సునైనా, రఘు బాబు, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వెంకటేష్ :నిమ్మలపూడి,నిర్మాతలు: సంతోష్ చిన్నపోళ్ల, గౌతమ్‌రెడ్డి, రాకేష్ మహంకాళి,బ్యానర్:సందీప్‌పిక్చర్ ప్యాలెస్ (ఎస్‌పిపి) డిఒపి:ప్రదీష్‌ఎంవర్మ, సంగీతం: లియోన్ జేమ్స్,ఎడిటర్: రోహన్ చిల్లాలేఆర్ట్ డైరెక్టర్: రాజేష్ పెంటకోటసాహిత్యం: శ్రీహర్ష,

## ఇలాంటి ఆదర్శమైన చిత్రాలు మరెన్నో రావాలి




సముద్ర, శివిక, కుసుమ, సుప్రి య, నవీన్ మట్టా, రోహిల్, ఆదిల్, రూపేష్, కీలక పాత్ర ధారు లుగా తెరకెక్కుతున్న చిత్రం అన్నపూర్ణ తల్లి బువమ్మ. గోరి బ్రదర్స్ మీడియా, బ్లాక్ అండ్ వైట్ మూవీ మార్క్ వ తాకాలపై సిరాజ్ ఖాదరన్ గోరి నిర్మిస్తున్నరు.సురేష్ లంకలపల్లి దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలినేని శ్రీనివాసరెడ్డి, రాధికాపతి దాస్ ప్రభు, సాయి విజయేందర్ సింగ్ తదితరులు హాజరయ్యారు. బాలినేని శ్రీనివాసరెడ్డి టీమ్ అందరికీ షీల్డ్‌లు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ,అన్నపూర్ణమ్మ అయిన డొక్కా సీతమ్మ గురించి ఇంతకు ముందు ఎవరికీ పెద్దగా తెలీదు. పవన్ కల్యాన్ వల్ల ఆమె పేరు ఇప్పుడు అందరికీ తెలిసింది. ఏ సమయంలో అయిన ఆమె వండి వార్చి వడ్డించేదని చెబుతుంటారు. అలాంటి వ్యకి కథతో సినిమా చేయడం ఆనందంగా ఉంది. ఆంధ్రాలో మధ్యాహ్నం పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం హర్షించదగ్గ విషయం.

పవన్‌కల్యాణ్‌గారి స్ఫూర్తితో నేను కూడా ఒంగోలులో డొక్కా సీతమ్మ పేరున అన్నదానం మొదలుపెడతారు. ఈ సినిమా విషయానికొస్తే.. ఇలాంటి మంచి వ్యక్తి కథలు జనాలకు తెలియాలి. పవన్‌కల్యాణ్ స్ఫూర్తితో చక్కని సందేశంతో తీసిన ఈ సినిమా విజయవంతం కావాలి. ఇలాంటి ఆదర్శవంతమైన చిత్రాలు నేటి సమాజానికి అవసరం అని అన్నారు.డొక్కా సీతమ్మ పాత్రధారి శివిక మాట్లాడుతూ,నా తొలి చిత్రమది. నటిగా లాంచ్ అవ్వడానికి ఇంతకన్నా మంచి టీమ్ దొరకదు. అద్భుతమైన పాత్ర ఇచ్చారు. న్యాయం చేశాననే అనుకుంట ున్నా అన్నారు. వి. సముద్ర మాట్లాడు తూ,డొక్కా సీతమ్మగారి జీవిత కథ ఈ సినిమా.ఇలాంటి సినిమాలు తీయడంకొందరు నిర్మాతలకే దక్కుతుంది. ఈ నిర్మాతలకు జీవిత కాలం చెప్పుకునే సినిమా అవుతుంది.ఇందులో సీతమ్మ గారి భర్తగా నటించడం అదృష్టం. నేను ఎంతోమంది స్టార్‌లను డైరెక్ట్ చేశాను. కానీ సినిమా లో నటించ ్డం ఆనందంగా ఉంది. దర్శకుడు సురేశ్ బాగా తీశాడుఅని అన్నారు.

దర్శకుడు సురేశ్ లంకలపల్లి మాట్లా డుతూ, మంచి టీమ్ కుదిరింది. నా టీమ్ బాగా చేసిందని చేను చెప్పను. తెరపై వాళ్ల పెర్‌ఫార్మెన్స్ చూసి ప్రేక్షకులే చెబుతారు. మంచి సినిమా తీశానని ,ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్మకంగా చెప్పగలను అని అన్నారు. నిర్మాతలు మాట్లా డుతూ, సినిమా పూర్తయింది. గుమ్మడి ్ ాయ కొట్టేశాం. త్వరలో పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసి సినిమాను విడుదల చేస్తాంఅని అన్నారు.నటీనటులు సాంకేతిక నిపుణులు: సముద్ర, శివిక, కుసుమ, సుప్రియ, నవీన్ మట్టా, రోహిల్,దిల్,రూపేష్, వైష్ణవి,సిరాజ్, ఖాదర్ గోరి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎం. నాగేశ్వరి,సంగీతం: సాకేత్ వేగి, కెమెరా: ఆర్యసాయి కృష్ణ,డైలాగ్స్: రాంప్రసాద్,పి.ఆర్.ఓ: విఆర్ మధు, స్క్రీన్ ప్లే దర్శకత్వం: సురేష్, లంకలపల్లి.




**టాలీవుడ్‌లో** తెరకెక్కిన లేటెస్ట్ చిత్రం 'పరదా'‌ ఇప్పటికే షూటింగ్ పనులు ముగించ ుకుని రిలీజ్‌కు రెడీఅయింది. ఈ సినిమాను దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల డైరెక్ట్ చేస్తుండగా అందాల భామ అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన

## పరదాపై పూర్తి కాన్ఫిడెన్స్.. వెనకడుగు వేయనంటున్న అనుపమ

ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో సక్సెస్ అయింది. ఇక ఈ సినిమాను ఓ సామాజిక అంశంతో దర్శకుడు తెరకెక్కించినట్లు ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఈ సినిమా కథపై చిత్ర యూనిట్ పూర్తి ధీమాగా ఉన్నారు. అందుకే ఈ చిత్ర ప్రమోషన్స్‌ను తామే నిర్వహిస్తూ బిజీగా ఉన్నారు. అయితే, ఇదే విషయంపై తాజాగా అనుపమ కూడా ఓ క్లారిటీ ఇచ్చింది. తమ సినిమా కంటెంట్‌పై తాము పూర్తి నమ్మకంగా ఉన్నామని.. అందుకే పీఆర్ ప్రమోషన్స్ కాకుండా తామే చేసుకుంటున్నామని ఆమె ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. దీంతో ఈ సినిమాపై ఆమె ఎంత కాన్ఫిడెంట్‌గా ఉందో అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో దర్శన రాజేంద్రన్, సంగీత ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ చిత్రాన్ని ఆగస్టు 22న గ్రాండ్ రిలీజ్ చేస్తుండగా యూఎస్‌లో ఆగస్టు 21న ప్రీమియర్స్ వేస్తున్నారు.

## వరల్డ్ గేమ్స్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు సౌరవ్, శివం

**న్యూఢిల్లీ:** వరల్డ్ గేమ్స్-2025లో భారత్ క్యూయిస్టులు సౌరవ్ కొఠారి, శివం అరోరా క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకోగా, కమల్ చావ్లా, నటాషా చేతన్ ఎలిమినేట్ అయ్యారు. ప్రపంచ క్రీడల్లో తీవ్రమైన పోటీ నెలకొన్న మంగళవారం భారత క్యూయిస్టులు సౌరవ్ కొఠారి, శివం అరోరా తమ తమ విభాగాల్లో క్వార్టర్ ఫైనల్స్ లో తమ స్థానాలను కైవసం చేసుకున్నారు. అయితే, వారి సహచర కమల్ చావ్లా, నటాషా చేతన్ ఓటమితో నిష్క్రమించారు. ఉత్కంఠభరితంగా సాగిన స్నూకర్ ప్రిలిమినరీ గ్రూప్ మ్యాచ్‌లో చివరి బ్లాక్ వరకు, సౌరవ్ కొఠారి, గ్రేట్ బ్రిటన్‌కు చెందిన డారిల్ హిల్ చేతిలో 1-2 తేడాతో ఓడిపోయినప్పటికీ, చివరి ఎనిమిది స్థానాలకు చేరుకున్నాడు. హిల్, జాక్ కాస్కర్‌లతో జరిగిన త్రీవే టైలో అత్యుత్తమ ఫ్రేమ్ యావరేజ్ (+1) ఫలితంగా కొఠారి పురోగతి సాధించాడు. గతంలో కొఠారి చేతిలో ఓడిపోయిన కాస్కర్, హిల్‌ను 2-0 తేడాతో ఓడించి గ్రూప్‌లో రెండవ స్థానంలో నిలిచాడు. హేబాల్‌లో కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్ రజత పతక విజేత శివమ్ అరోరా తన ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో స్వీడన్‌కు చెందిన కెవిన్ జరేకానిని 5-1 తేడాతో ఓడించి ఆధిపత్య ప్రదర్శన ఇచ్చాడు. మహిళల 6రెడ్ స్నూకర్‌లో మరో ఇద్దరు భారత క్యూయిస్టులు కమల్ చావ్లా, నటాషా చేతన్ ముందుకు సాగలేకపోయారు.

## మహిళల ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి దీప్తి

**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్ లో భారత స్టార్ బౌలర్ దీప్తి శర్మ రెండో స్థానానికి చేరుకోగా, బ్యాట్స్ మెన్‌లో ఓపెనర్ స్మృతి మంధాన రెండో స్థానానికి పడిపోయింది. పాకిస్థాన్‌కు చెందిన సాదియా ఇక్బాల్‌తో కలిసి ఆ స్థానాన్ని పంచుకున్న దీప్తి 732 రేటింగ్‌తో 2వ స్థానానికి ఎగబాకింది.




ఆస్ట్రేలియాకు చెందినఅన్నాబెల్ సదర్లాండ్ కంటే నాలుగు పాయింట్లు వెనుకబడి. తొలిసారి టీ20 బౌలర్‌గా నంబర్ 1గా నిలిచింది. పాకిస్తాన్ మహిళలు 1-2 తేడాతో ఓడిపోయిన ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో కేవలం మూడు వికెట్లు మాత్రమే తీసిన తర్వాత ఇక్బాల్ రేటింగ్ పాయింట్లు కోల్పోయి అగ్రస్థానాన్ని వదులుకుంది. మార్చిలో న్యూజిలాండ్‌పై నాలుగు వికెట్లు తీసిన తర్వాత సదర్లాండ్ ఈ చిన్న ఫార్మాట్‌లో ఆడలేదు, కానీ ఆమె రేటింగ్ పాయింట్లు (736) మారలేదు. దీప్తి 387 రేటింగ్ పాయింట్లతో ఆల్‌రౌండర్ జాబితాలో వెస్టిండీస్‌కు చెందిన హేలీ మాథ్యూస్ (505), న్యూజిలాండ్‌కు చెందిన అమేలియా కెర్ (434) తర్వాత మూడవ స్థానంలో నిలిచింది. స్టైలిష్ సౌత్‌పా స్మృతి మంధాన 728 రేటింగ్ పాయింట్లతో రెండవ స్థానానికి పడిపోయింది. ఇంగ్లాండ్‌కు చెందిన నాట్ స్కీవర్‌బ్రంట్ (731) తర్వాత భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 10 స్థానాలు ఎగబాకి టాప్ 10లో నిలిచింది. ఆమె ప్రస్తుతం 11వ స్థానంలో ఉంది. ఐర్లాండ్ ఆల్ రౌండర్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్ 19వ స్థానానికి చేరుకుంది.



ఆట

## సబలెంకాకు సిన్సినాటి టైటిల్

### ఎమ్మా రాడుకానుపై మారథాన్ విజయం

**న్యూఢిల్లీ:** ఎమ్మా రాడుకానుపై 7-6 (3), 4-6, 7-6 (5) తేడాతో మారథాన్ విజయం సాధించిన అరినా సబలెంకా సిన్సినాటి టైటిల్‌ను కాపాడుకుంది. మంగళవారం దాదాపు మూడు గంటల తొమ్మిది నిమిషాలు పాటు జరిగిన ఈ మ్యాచ్ సబలెంకా కెరీర్‌లో నాల్గవ అతి ఎక్కువ సమయం కలిగినదిగా నమోదైంది. రాడుకాను వరుసగా ఎనిమిది పాయింట్లు గెలుచుకోవడం ద్వారా మ్యాచ్‌ను ప్రారంభించి డబుల్ ఫాల్ట్ అయింది. వరుసగా నాలుగు గేమ్‌లను కోల్పోయిన తర్వాత, రాడుకాను సర్వీస్‌ను నిలబెట్టుకుని స్కోరును 4-3తో ముగించింది. సబలెంకా బ్యాక్‌హ్యాండ్ తప్పిదం తర్వాత, మ్యాచ్ ముప్పై నిమిషాల్లోనే, రాడుకాను స్కోరును 4-ఆల్‌తో సమం చేసింది. రెండు బ్రేక్ పాయింట్లను ఆదా చేసుకుని, రాడుకాను 5-4 ఆధిక్యంలో నిలిచింది. 5-ఆల్ వద్ద సర్వ్ చేస్తూ, రాడుకాను తన అత్యుత్తమ ఆటను ఆడి, భారీ క్రాస్‌కోర్ట్ ఫోర్‌హ్యాండ్ విన్నర్, ఏస్‌తో ముగించింది. సబలెంకా కూడా టైబ్రేక్‌లోకి ప్రవేశించి రెండవ సెట్ ఆరు ఆటల పాటు స్థిరంగా సాగేలా చేసింది. అయితే రాడుకాను మూడు బ్రేక్ పాయింట్లు సంపాదించి చివరిదాన్ని గోల్‌గా మార్చే వరకు. రెండవ సెట్‌లో నమోదైన ఏకైక బ్రేక్ ఇది. మూడవ సెట్ వరుసగా ఏడు సులభమైన సర్వీస్ హోల్డ్‌లతో ప్రారంభమైంది. రడుకాను నాలుగు బ్రేక్ పాయింట్లను సేవ్ చేసి మొదటి సర్వ్‌ను కొట్టినా, సబలెంకా మూడవ సెట్‌లో ఎటువంటి విరామాలు లేకుండా సబలెంకా ముగించింది. దీంతో టైబ్రేకర్లలో ఆమె 11-0కి మెరుగుపడింది. ఆమె బుధవారం వైల్డ్ కార్డ్ టేలర్ టౌన్‌సెండ్‌పై 6-4, 6-1 విజేత అయిన జెస్సికా బౌజాస్ మనీరోతో రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్ ఆడనుంది.

# టీ20లో హ్యాట్రిక్ బౌలర్లు

### లిస్టులో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంక.. టీమిండియాకు నో హ్యాట్రిక్ రికార్డు




**న్యూఢిల్లీ:** టీ20 క్రికెట్ అంటేనే ఫాస్ట్ బ్యాటింగ్, ఫోర్లు, సిక్సర్లు. కానీ ఒక బౌలర్ వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు తీసినప్పుడు మ్యాచ్ మలుపు తిరుగుతుంది. అటువంటి అంతర్జాతీయ క్రికెట్‌లో హ్యాట్రిక్ సాధించడం చాలా కష్టం. అయితే, ఒక బౌలర్ వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు తీసి హ్యాట్రిక్ సాధించినప్పుడు, మ్యాచ్‌లో ఉత్కంఠ పతాక స్థాయికి చేరుకుంటుంది.
కొందరు బౌలర్లు ఇటువంటి అరుదైన ఘనత సాధించి చరిత్రలో తమ పేరును లిఖించుకున్నారు. ఈ అద్భుతమైన విక్టరీని సాధించి చరిత్ర సృష్టించిన టాప్ బౌలర్లు ఉన్నారు. టీ20 క్రికెట్‌లో ఒకే ఓవర్‌లో మూడు వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించిన ఐదుగురు దిగ్గజ బౌలర్లలో ఆస్ట్రేలియాకు చెందిన బ్రెట్ లీ ఒకడు. 2007లో బంగ్లాదేశ్‌పై తొలి టీ20 హ్యాట్రిక్ సాధించారు. అతని బౌలింగ్ వేగానికి బంగ్లాదేశ్ బ్యాట్స్ మెన్ తలవంచక తప్పలేదు. ఈ రికార్డు ఇప్పటికీ బ్రెట్ లీ పేరు మీదే ఉంది.
అలాగే, 2009లో న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ జాకబ్ ఓరమ్, శ్రీలంకపై అద్భుతాన్ని సాధించాడు. అతని కచ్చితమైన యార్కర్లు, నియంత్రిత బౌలింగ్‌తో శ్రీలంక బ్యాట్స్ మెన్‌లను వెనువెంటనే పెవిలియన్‌కు పంపించారు. ఈ జాబితాలో మరో న్యూజిలాండ్ బౌలర్ టిమ్ సౌథీ కూడా ఉన్నారు. అతను 2010-11లో పాకిస్తాన్‌పై హ్యాట్రిక్ సాధించాడు. ఫామ్‌లో ఉన్న యూనిస్ ఖాన్, మహమ్మద్ హఫీజ్, ఉమర్ అక్మల్ వంటి కీలక బ్యాట్స్ మెన్‌లను అవుట్ చేసి పాకిస్తాన్‌ను కష్టాల్లోకి నెట్టాడు. శ్రీలంకకు చెందిన తిసారా పెరెరా, 2015-16లో భారత్‌పై హ్యాట్రిక్ సాధించారు. ఒకే ఓవర్‌లో హార్దిక్ పాండ్యా, సురేశ్ రైనా, యువరాజ్ సింగ్ వంటి దిగ్గజాలను అవుట్ చేయడం అతని కెరీర్‌లో చిరస్మరణీయమైన ఘట్టం. ఈ జాబితాలో చివరిగా, లసిత్ మలింగ ఉన్నాడు. తన అరుదైన బౌలింగ్ శైలి, యార్కర్లతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లసిత్ మలింగ, 2016 -17లో బంగ్లాదేశ్‌పై హ్యాట్రిక్ సాధించారు. ఆ తర్వాత మరో వికెట్ తీసి వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు సాధించి చరిత్ర సృష్టించారు.
ఇక, ఎక్కువమందిఆటగాళ్లు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంక జట్ల నుంచి ఒక్కో బౌలర్ ఉన్నారు. ఈ విధంగా ఈ మూడు దేశాలు సమానంగా ఉన్నాయి.భారతబౌలర్లకు ఇప్పటి వరకు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో హ్యాట్రిక్ రికార్డు లేదు.



## బాక్సింగ్‌లో భారత్‌కు 27 పతకాలు

### అండర్ 19, 20లో 2, 4వ స్థానాలు

**న్యూఢిల్లీ:** ఆసియా అండర్ 19, అండర్ 22 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్-2025లో మొత్తం 27 పతకాలతో భారత్ ప్రచారం ముగిసింది.
10 రోజుల పాటు జరిగిన ఈ రెండు కేటగిరీల ఛాంపియన్‌షిప్‌ల్లో భారత్ అండర్ 19 స్టాండింగ్స్‌లో మొత్తం మీద రెండవ స్థానంలోను, అండర్ 22లో నాల్గవ స్థానంలో నిలిచింది. అలాగే అండర్ 19 గ్రూప్ విభాగంలో మూడు స్వర్ణాలు, ఏడు రజతాలు, నాలుగు కాంస్య పతకాలతో సహా మొత్తం 14 పతకాలతో స్వదేశానికి చేరుతోంది. స్వర్ణాలలో ఉజ్బెకిస్తాన్ (ఏడు) కంటే రెండవ స్థానంలో ఉంది. ఇక అండర్ 22 బృందం నాలుగు రజత పతకాలను గెలుచుకుని మొత్తం 13 పతకాలతో తమ ప్రచారాన్ని ముగించింది. మహిళల 80+ కిలోల ఫైనల్లో రితిక ద్వారా ఏకైక స్వర్ణం లభించింది, అక్కడ ఆమె కజకిస్తాన్‌కు చెందిన అస్సెల్ టోక్టాసిన్‌ను ఓడించింది. చివరి రోజు ఉదయం సెషన్‌లో, మహిళల 57 కిలోల విభాగంలో యాత్రి పటేల్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఖుమోరబోను మమజోనోవా చేతిలో ఓడిపోయి రజతంతో సరిపెట్టుకోగా, 60 కిలోల ఫైనల్‌లో చైనాకు చెందిన యు టియాన్‌తో ప్రియా చేసిన పోరాటం 2-3 తేడాతో ఓడిపోయింది. పురుషుల 75 కిలోల ఫైనల్‌లో నీరజ్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన షావ్‌కట్జోన్ బోల్టేవ్ చేతిలో, 90+ కిలోల స్వర్ణ పతక పోరులో ఇషాన్ కటారియా ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఖలీమ్జోన్ మమసోలీవ్ చేతిలో ఓడి ఇద్దరూ రజత పతకాలు సాధించారు. ఈ సంవత్సరం ప్రారంభంలో, ఆసియా ఛాంపియన్‌షిప్‌లలో అండర్ 15, అండర్ 17 జట్లు కలిసి మొత్తం 43 పతకాలు సాధించాయి. అండర్ 15 పోటీలో భారత్ అత్యధిక స్వర్ణాలు సాధించింది. 15 బంగారు పతకాల పోరులో 10 కైవసం చేసుకుంది.

## వాణిజ్యం

## సెన్సెక్స్ నిఫ్టీలపై అమ్మకాల ఒత్తిళ్లు

**ముంబయి, ఆగస్టు 12:** దేశీయ స్టాక్ మార్కెట్‌సూచీలు మంగళవారం నష్టాల్లోముగిసాయి. లాభాల్లో ప్రారంభం అయిన సూచీలు రోజంతా ఒత్తిళ్లకు లోనయ్యాయి. చివరికి నష్టాల్లోనే ముగిసాయి. ఫైనాన్షియల్, ఎఫ్ఎంసిజి, రియాల్టీ షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావంచూపించాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు షేర్లలో అమ్మకాలుసూచీలుపై ఒత్తిడిని పెంచాయి. జూలై నెలకు సంబంధించి భారత్ అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనుండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉన్నారు. వడ్డీరేట్ల అంశాన్ని ఈ గణాంకాలుప్రభావితంచేస్తాయి. అమె రికా రష్యా మధ్య ఈనెల 15న జరగనున్న చర్చలపైనా ఇన్వెస్టర్లుఫోకస్ పెంచారు.



ఉక్రెయిన్ యుద్ధంపై ఇరువురు దేశాధినేతల భేటీలో ఎలాంటినిర్ణయం వెలువడుతుం దన్న ఆసక్తికూడా పెరిగింది. సెన్సెక్స్ ఉదయం 80,.508.51 పాయింటల్వద ప్రారంభం అయింది. కాసేపటికే లాభాల్లోకి వచ్చిన సూచీ 80,997.67 పాయింట్లవద్ద గరిష్టాన్ని తాకింది. కాసేపటికే మళ్లీ నష్టాల్లోకివెళ్లింది. ఇంట్రాడేలో ఒడిదొడు కులు ఎదుర్కొన్న సూచీలు చివరిలో అమ్మకాల ఒతిత్డఇతో 368.49 పాయింట్ల నష్టంతో 80,235.59వద్ద ముగిసింది. నిఫ్టీ 97.65 పాయింట్ల నష్టంతో 24,487.40 పాయింట్లవద్దస్థిరపడింది. డాలరుతోరూపాయి మారకంవిలువ 87.71 గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలు బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, హిందూస్థాన్ యూని లీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎటర్న ల్‌షేర్లు నష్టపోయాయి. మారుతిసుజుకి, టెక్‌మహీంద్ర, మహీంద్ర అండ్ మహీంద్రా, ఎన్టీపీసీ, టాటాస్టీల్ కంపెనీలషేర్లు లాభాల్లోముగిసాయి. అంతర్జాతీయ మారెనకట్‌లో బ్రెంట్ ముడిచమురు ధర బ్యారెల్‌కు 64 డాలర్లుగాట్రేడ్ అయితే బంగారం ఔన్స్ ఒక్కింటికి 3349 డాలర్లవద్ద కొనసాగింది.

# ప్రత్యక్ష పన్నువసూళ్లు 6.64 లక్షలకోట్లు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** దేశంలో ప్రత్యక్షపన్నుల నికరరాబడులు ఈ ఆర్థికసంవత్సరంలో ఇప్పటివరకూ 6.64 లక్షలకోట్లరూపాయలు వసూళ్లు అయ్యాయి. గత ఏడాదితోపోలిస్తే 3.95శాతం తగ్గినట్లు తేలింది. ఎక్కువగా రీఫండ్‌లు వెళ్లడం వల్లనే పనన్నురాబడుల్లో తగ్గుదల ఉందని ప్రభుత్వం మంగళవారం డేటా విడుదలచేసింది. కంపెనీలు, వ్యక్తులు, వృత్తినిపుణులు, ఇతర సంస్థలు చెల్లించినపన్నులు ప్రత్యక్ష పన్నుల పరిధిలోకి వస్తాయి. నికర కార్పొరేట్ ట్యాక్స్ వసూళ్లు రూ.2.29 లక్షలకోట్లుగా ఉంది. నాన్‌కార్పొరేట్ ట్యాక్స్ రూ.4.12 లక్షలకోట్లుగా ఉన్నట్లు వెల్లడి అయింది. సెక్యూరిటీస్ లావాదేవీలపన్ను 22,362 కోట్లవరకూ ఉన్నట్లు తేలింది. ఈ ఏడాది ఏప్రిల్ 1నుంచి ఆగస్టు 11 వరకూ చూస్తే కొంతమేర తగ్గుదలనమోదయింది.




మొత్తంగా నికర వసూళ్లు రూ.6.64 లక్షలకోట్లుగా ఉన్నాయి గత ఏడాది ఇదేకాలంలో 6.91 లక్షలకోట్లు వసూళ్లుకాగా ఈఏడాది తగ్గుదల నమోదయింది. ఇక రీఫండ్‌ల పరంగాచూస్తే పదిశాతం పెరిగాయి. రూ.1.35 లక్షలకోట్లవరకూ ఉన్నట్లు తేలింది. రీఫండ్‌లకు ముందు స్థూల పన్నువసూళ్లు రూ.7.99 లక్షలకోట్లుగా ఉన్నాయి. 1.87శాతం తగ్గి 8.14 లక్షలకోట్లుగా ఉంది. స్థూల వ న్ను ల వ న వా ళ్ల లో కూ డా రీఫండ్‌లకారణంగానే తగ్గుదల ఉన్నట్లు తేలింది. ప్రభుత్వం ప్రత్యక్షపన్నుల వసూళ్లు ఈ ఏడాది రూ.25.20 లక్షలకోట్లుగా ఉంటాయని అంచనా వేస్తోంది. గత ఏడాదికంటే 12.7శాతంపెరుగుతాయని చెపుతోంది. ఎస్‌టిటిద్వారా రూ.78వేల కోట్లు రాబట్టాలన్న టార్గెట్ విధించింది.

## మైక్రోఫైనాన్స్‌రంగానికి 220 బిలియన్ డాలర్ల క్రెడిట్ గ్యారంటీ అవసరం!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** భారత్‌లోని సూక్ష్మఫైనాన్స్ రంగం కేంద్ర ప్రభుత్వంనుంచి 220 బిలియన్ డాలర్ల క్రెడిట్‌గ్యారంటీ మద్దతుఅవసరం అవుతుందని ఈ రంగ నిపుణులు అంచనావేస్తున్నారు. దీనివల్ల మైక్రోఫైనాన్స్ రంగంలో రుణాల వృద్ధిపెరుగుతుందని అంచనావేస్తున్నారు. ఈ నెట్‌వర్క్‌లో బ్యాంకులనుంచి తీసుకున్న రుణాల్లో 75శాతం డిఫాల్ట్ గ్యారంటీ కవరేజ్ కేంద్రం ఇస్తే కొంతమేర కోలుకుంటుందని, మైక్రోఫైనాన్స్ సంస్థ సిఇఒ అలోక్‌మిశ్రా వెల్లడించారు. మైక్రోఫైనాన్స్ రుణపరపతి మార్చి 2024లో అత్యంత గరిష్టానికి వెళ్లింది. 4.3 లక్షలకోట్లరూపాయలు రుణపరపతినిచ్చినట్లు తేలింది. ఈ రంగంలో మొత్తం బకాయిలు రూ.3.5 లక్షలకోట్లుగా ఉన్నాయి. 2024 జూన్‌తోపోలిస్తే 16.7శాతం తగ్గినట్లు మైక్రోఫైనాన్స్ నెట్‌వర్క్ చెపుతోంది. ఎలాంటి హామీలేని రుణాలకు మైక్రోఫైనాన్స్ పెట్టిందిపేరు. రుణగ్రహీతలకు రెండువేల డాలర్లకు తగ్గకుండా రుణపరపతి కల్పిస్తుంది. అందువల్లనే అల్పాదాయ రంగాల



కుటుంబాలు మైక్రోఫైనాన్స్‌పై ఎక్కువ ఆధారపడుతున్నాయి. మైక్రోఫైనాన్స్ నెట్‌వర్క్ చీఫ్ వినీత్ ఛాత్రీ మాట్లాడుతూ ఈ స్కీం వల్ల బ్యాంకులకు రిస్కుతగ్గుతుందని, తక్కువ వడ్డీలకు మైక్రోఫైనాన్స్‌లకు రుణాలివ్వడం, రికవరీ కూడా సులువవుతున్నందున మైక్రోఫైనాన్స్‌కు క్రెడిట్ గ్యారంటీకి కూడా ప్రభుత్వం మద్దతిస్తున్నదని చెపుతున్నారు.
కరోనా కాలంలోకూడా మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీని సంరక్షించేందుకుగాను కేంద్రం 750 కోట్లరూపాయలు క్రెడిట్ సపోర్టు ఇచ్చింది. ప్రస్తుతం ఈ రంగానికి అధిక వడ్డీరేట్ల సమస్య ఎక్కువగా ఉంది. ఇందుకోసం రుణపరపతిల్లో సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని ఆర్థికరంగ నిపుణులు సైతం చెపుతున్నారు.




## 312 బ్రోకరేజి సంస్థలపై సెబీ తనిఖీలు!

**ముంబయి, ఆగస్టు 12:** స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ 2025లో తనిఖీలు ముమ్మరంచేసింది. స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్ల సొమ్ముకు భద్రత కల్పించడంలో విఫలం అయిన బ్రోకరేజి సంస్థలపై నిఘా పెంచింది. ఈ ఏడాది ఇప్పటివరకూ 312 బ్రోకరేజి సంస్థలను తనిఖీచేసింది. గత ఏడాది ఇదేకాలంలో 146 సంస్థలను పరిశీలించింది. మొత్తం రీసెర్చి అనలిస్టులపైనా 149 ఇన్‌స్పెక్షన్లు నిర్వహించింది. 2024లో కేవలం 15 తనిఖీలుమాత్రమేచేసిన సెబీ ఇన్వెస్ట్‌మెంట్ సలహాదారులపైనా 207 మందిపై తనిఖీలునిర్వహించింది. గత ఏడాది 21 మందిపైనే తనిఖీచేసింది. ఇక మ్యూచువల్‌ఫండ్ ఇన్‌స్పెక్షన్స్‌పరంగా చూస్తే స్థిరంగా ఉన్నాయి.
24 ఫండ్ సంస్థలపై తనిఖీలుచేసినట్లు సెబీవార్షిక నివేదికలో వెల్లడించింది. ఇక ఎన్‌ఫోర్స్‌మెంట్‌పరంగా సెబీ 287 విచారణలుచేసింది. ఇన్‌సైడర్‌ట్రేడింగ్‌కేసులపై ఎక్కువ ఫోకస్‌పెంచి వీటిపైనే విచారణచేసింది. ఇక ధరల రిగ్గింగ్‌కేసులపరంగాచూస్తే గత ఏడాది 77 వరకూ ఉంటే సెబీ నిఘా వల్లనోఏమోకాని 61కి తగ్గాయి. ఇక స్టాక్‌ట్రేడింగ్‌లో సహేతకమైన విధానాలు అనుసరించకపోవడం నిబంధనలు ఉల్లంఘించడం వంటి వాటిపై 106 దర్యాప్తులుచేసింది. అదే గత ఏడాది 160 వరకూ చేసింది. స్టాక్ మార్కెట్లపై తరచూ ఇన్‌సైడర్‌ట్రేడింగ్, స్టాక్ ధరలను అనూహ్యంగాపెంచి రికార్డుల్లో చూపించడం, సంస్థల విలువలనుకూడా వాస్తవానికి భిన్నంగా చూపించడం వంటివి ఎక్కువ కొనసాగుతుంటాయి. వీటిని ఆసరాగాచూసుకుని స్టాక్‌బ్రోకరేజి సంస్థలు ఇన్వెస్టర్లను ఊరించడం ఆపై ఇన్వెస్టర్లు మోసపోవడం వంటివిజరుగుతున్నాయి. వీటిని అరికట్టేందుకే సెబీ ప్రతిఏటా తన జూలు విదిలిస్తోంది.



## జులై రిటైల్ ద్రవ్యోల్బణం 2.1%

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** భారత్‌రిటైల్‌ద్రవ్యోల్బణం జులై నెలలో 1.55శాతంగా నమోదయింది. జూన్‌లో 2.1శాతం ఉన్న రిటైల్‌ద్రవ్యోల్బణం జులైలో గణనీయంగా తగ్గింది. దీనితో వరుసగా తొమ్మిదోనెలలోకూడా ధరల సవరణకు మార్గం ఏర్పడింది. రిజర్వుబ్యాంకు వేసిన అంచనాలు 2-6 మధ్యలో ఉంటుందన్న అంచనాలకు కూడా తగ్గి నమోదుకావడం మంచిపరిణామంగా ఆర్థికనిపుణులు చెపుతున్నారు. 2017 జూన్‌తర్వాత మొదటిసారిగా అతితక్కువ ద్రవ్యోల్బణం నమోదయింది. పప్పుదినుసులు, రవాణా, కమ్యూనికేషన్, వెజిటబుల్స్, తృణధాన్యాలు, విద్య, కోడిగుడ్లు, చక్కెర వంటి వాటిధరలు తగ్గడమే ఇందుకుకారణం. అలాగే ఆహార ఉత్పత్తుల ధరలు మాత్రం ప్రతికూలంగా ఉన్నాయి. వినియోగరంగ ఆహార ఉత్పత్తులధరలసూచీ సిఎఫ్‌పిఐ పరంగాచూస్తే మైనస్ 1.76శాతంగా జులైలో నమోదయింది. అంతకుముందునెలలో మైనస్ 1.01గా ఉన్న ఈ ద్రవ్యోల్బణం మరింతగాపెరిగింది. గ్రామీణ, పట్టణ ధరలపరంగా ద్రవ్యోల్బణం గ్రామీణ ప్రాంతాల్లో జులైనెలకుగాను 1.72నుంచి 1.18శాతానికి దిగివచ్చింది. అలాగే పట్టణప్రాంతాల్లో రిటైల్‌ద్రవ్యోల్బణం 2.56 శాతంనుంచి 2.05శాతానికి దిగివచ్చింది. గ్రామీణప్రాంతాల్లో ఆహార ఉత్పత్తులదరలు మరింత క్షీణించాయి. మైనస్1.76గా ఉన్నాయని అంచనావేసింది. ఇక హెల్త్‌కేర్ వ్యయాలు కొద్దిగాపెరిగాయి. 4.57శాతంగా ఉంది. ఇంధనం, విదునయత్ వంటి కూడా కొంతమేర ఎగువకు నమోదయ్యాయి. 2.55శాతంనుంచి 2.67శాతంగా ఉన్నాయి. ఇక విద్య, రవాణా వ్యయాలు సరళం అయ్యాయి. విద్యరంగపరంగా 4.37శాతంనుంచి 4శాతం, రవాణాపరంగా 3.90శాతంనుంచి 2.12శాతానికి దిగివచ్చాయి. హౌసింగ్ వ్యయాలు స్థిరంగా ఉన్నాయి. 3.17శాతంవద్దనే నమోదయినట్లు తేలింది. ఇక కేరళలో అయితే అత్యధికద్రవ్యోల్బణం జులైలో 8.89శాతంగా నమోదయింద.ఇ జమ్ముకాశ్మీర్‌లో అతితక్కువ అంటే 3.77శాతం, పంజాబ్‌లో 3.53శాతంగా రిటైల్‌ద్రవ్యోల్బణం నమోదయింది. ఇందుకు అనుగుణంగా అస్సాం, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాలు ప్రతికూల ద్రవ్యోల్బణం నమోదుచేసాయి.

## కుటుంబ వ్యాపారాల్లో గుప్తా, అగర్వాల్‌లే అధికం!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** భారత్‌లోని టాప్ కుటుంబ వ్యాపార సంస్థల్లో అగర్‌వాల్, గుప్తా ఇంటిపేర్లే అధికంగా ఉన్నట్లు బార్‌క్లేస్‌ప్రైవేట్‌క్లయింట్స్, హరూన్ ఇండియా సంస్థలు వెల్లడించాయి. 2025 ప్రైవేట్‌క్లైయిట్స్ జాబితాలో ఎక్కువశాతం అగర్వాల్, గుప్తా కుటుంబాలే ఉన్నాయి. ఈ ఇంటిపేర్లతో చెరొక 12 కుటుంబాలున్నాయి. అనిల్ అగర్వాల్ హిందూస్థాన్ జింక్ 2.6 లక్షలకోట్లు ఉంటే అనిల్‌రాయ్‌గుప్తా హ్యావెల్స్ ఇండియా 97,400 కోట్లు విలువైన కంపెనీగా ఉంది. ఇక పటేల్ ఇంటిపేరుతో కూడా పదికుటుంబాలున్నాయి. పంకజ్‌పటేల్ జైడస్‌లైఫ్‌సైన్సెస్ రూ.1.1 లక్షలకోట్ల విలువైన సంస్థగా నడుస్తోంది. ఇక జైన్‌కుటుంబాలుకూడా తొమ్మిది బిజినెస్ సంస్థలున్నాయి. వివేక్‌జైన్స్ ఐనాక్స్ జిఎఫ్ఎల్‌గ్రూప్ విలువలు రూ.57,600 కోట్లవరకూ ఉన్నట్లు అంచనా. కుటుంబ వ్యాపారాల్లో అగర్వాల్, గుప్తా, పటేల్ ఈ మూడుకుటుంబాలే ఎక్కువ ఉన్నాయి. కొన్ని తరాలుగా ఈ కుటుంబాలు బిజినెస్‌లో నిమగ్నం అయ్యాయి. ఆ తర్వాత మెహతా, గోయంకా, షా కుటుంబాలు కూడా ఐదేసి సంస్థలచొప్పున నడుపుతున్నాయి. టొరెంట్‌ఫార్మా, ఫస్ట్‌సోర్స్ సొల్యూషన్స్, ఫైన్ ఆర్గానిక్ ఇండస్ట్రీస్ వంటివి ఉన్నాయి. ఇతరత్రా సింగ్; రావ్, దోషి ఇలాంటిపేర్లు కూడా ఉన్నాయి. రాజీవ్‌సింగ్ డిఎల్ఎఫ్ ఇపుడు రూ.2.1 లక్షలకోట్లతో ఉంది. విహెచ్‌పిఎల్ రాంవ్ కుటుంబంనుంచే వచ్చింది. ఎక్జై ఇండస్ట్రీస్ దోషి కుటుంబంనుంచి నడుపుతున్నారు. వచ్చే ఐదేళ్లలో ఈ వానయపారసంస్థలు 130 లక్షలకోట్ల సంపదను భావితరాలకు బదలీచేయనున్నట్లు అంచనా. మొత్తం 71 కుటుంబాలు ఇప్పటికీ కుటుంబ వ్యాపారసంస్థలు నిర్వహిస్తున్నారుని బార్లేక్స్ ప్రైవేట్ బ్యాంక్ హెడ్ నితిన్‌సింగ్ చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.